# ముందుమాట

శ్రీ సాయిబాబా పరిపూర్ణ కటాక్షములే పూజ్యశ్రీ బి.వి. నరసింహ స్వామిజి వారు 1956 సం॥ వరకు జరిగిన సాయిబాబా మహాసమాధి ఉత్సవ వేడుకలను (Saibaba Mahasamadhi Messages) ఆంగ్లమున వ్రాసి భక్తులందరికి కానుకగా యివ్వడమైనది.

ఆంగ్లమున వ్రాయబడిన ఈ పుస్తకమును ఆంధ్రీకరణ చేసి భక్తులకు అందించవలెనని సాయిబాబాచే ప్రేరేపింపబడి సాయిబాబాను ఈ ఆంధ్రీకరణకు కావలసినంత శక్తిని యివ్వమని ప్రార్థించి, నాకు తెలిసినంత మేరకు అనువదించడమైనది.

ఈ పుస్తక ముద్రణ యందు తప్పొప్పులను సవరణ చేసిన శ్రీయుతులు చిల్లర కృష్ణమూర్తి గారికి కృతజ్ఞతలు.

ఇట్లు
మీ విధేయుడు
పెండ్యాల శ్రీనివాస్
(Pendyala Srinivas)
9444408264



# 1వ అధ్యాయము
# మహారాష్ట్ర సాధువు

**నీవు అగపడెదవు మానుషముగ మరియు దైవికముగ**
**అత్యంతోన్నతముగ సుపావనత్వ మనుష్యత్వము, నీవె.**

– సాయి నీకు మా విన్నపము / విజ్ఞప్తి
(In Memorium)

సాయిబాబా యెవరు? కొందరు ఈ ప్రశ్న లేపెదరు. వారు సాయిబాబాను సత్పురుషుడని పిలిచెదరు, మరియు వారు దానిని అర్థము చేసుకొనెదరని నమ్మెదరు. కాని కొందరు ప్రశ్నలడిగెదరు. వారికి జవాబివ్వవలసియున్నది.

ప్రారంభమున ఎలాగైనను పలు విధములైన అడ్డంకులను యెదుర్కొనవలసి వచ్చును. ప్రత్యేకముగ అత్యుగ్రహేతువాదులకు సత్పురుషులనే పేరు, మూఢ విశ్వాసములు, అలౌకిక ఉన్మాదముతో మరియు డబ్బు కాజేయడముతో కూడుకున్నది. అత్యాసక్తిగల నాస్తికులు వున్నారు. వారలకు అది ఒక ఊహయే. వారు నిజముగ దైవనిందకు పాలగుచున్నారు. సత్పురుషులను అవగాహన చేసికొనజాలరు. ఇలాంటి వ్యక్తి ఒకరు, ఈ రచయిత (పూజ్యశ్రీ నరసింహస్వామిజి) మహారాష్ట్ర దేశములోని సాధువుల చరిత్రను అధ్యయనము చేయాలని ప్రారంభించినపుడు, ఈయనను కలిసి యిలా చెప్పారు, "నా ప్రియమైన మానవుడా నీవు సత్పురుషులను అధ్యయనము చేసి, అర్థము చేసికొనవలెనని కోరుచున్నావా దానిని వదిలిపెట్టుము. నీవు సత్పురుషులను అర్థము చేసికొనజాలవు. ఒక వక్తకు, సత్పురుషుడు అనంతమైన కీర్తి నిండి వుంటాడు మరియు దైవత్వముతో పరిపూర్ణుడై వుంటాడు. భగవంతుడు స్వతంత్రుడు అజ్ఞేయుడుగా ప్రకటింపబడియున్నాడు. అతి ప్రకాశవంతమైన సత్పురుషుని సాహసించి చూసి మరియు పలుచని పదములతో తమకు అనుకూలముగ రూపొందింపబడిన పదజాలముతో కూడిన భాషణతో (ప్రసంగముతో) ఆయన అసలైన రూపురేఖలు వర్ణించవలెనని తలచిన యెడల అది వారి చదివిన మూర్ఖత్వమేయగును.

తన సహజ వ్యక్తిత్వమును గురించి గ్రహించి దానిని తెలుపుట మిక్కిలి కష్టతరమైన సంగతి. దీనిని అందరు ఒప్పుకొనవలసిన విషయమే కదా. అలాగైనచో ఒక సాధువు యొక్క వ్యక్తిత్వమును గురించి తెలుపుట కష్టతరమేయగును. చక్కగ విచారణజేసి తరువాత రూపురేఖలు ప్రతిపాదించిన అవి ఆధ్యాత్మికమును కోరువారికి వుపయోగించును.

**యువకుడుగ :**

సాధారణముగ సాధువుల జీవితచరిత్ర సంకటములతో కూడుకొని వుండును. సాయిబాబా జీవితచరిత్ర దాటరాని ప్రయాసలతో కూడుకొని వుండును. సాయిబాబా జీవితములోని అన్ని విషయములందున నిగూఢత అను మేఘము ఆవరించియున్నది. ఆయన యొక్క జననమును, తల్లిదండ్రుల ఆచూకీ, మరియు ఆయన పూర్వజీవితము పూర్తిగ ముసుగుతో కప్పబడియున్నది. సాయిబాబా హఠాత్తుగ వేరొక లోకమునుండి దిగివచ్చినట్లు, షిరిడీలో (అహమ్మదు నగరుజిల్లా) 16 యేండ్ల పసిబాలుడుగ కనిపించిరి. కొంతతడవు అక్కడ, యిక్కడ తిరిగి యువ ఫకీరు, శిరిడీలో, మొదట వేప చెట్టు క్రిందను తరువాత మసీదులోను నివాసమేర్పరచుకొనిరి. ఆయన ఏవైన సాధనలు చేయుచున్నారా యని యెవ్వరును కనిపెట్టలేకుండిరి. కాని ఒక మంచి రోజున, దీపముల (ప్రమిధలలో)లో నూనె లేనప్పుడు నీళ్లను నూనెగా మార్చి, రాత్రియంతా దీపములు వెలుగునట్లు జేసి అలజడి లేపిరి. తానే మందులు తయారుచేసి, రోగుల వద్ద నుండి డబ్బు పుచ్చుకొనకయే చికిత్స చేయుచుండిరి. తొందరగానే, మందులు యిచ్చుటను మాని, రోగులకు, దీనులకు, పేదలకు ఎల్లప్పుడు మండుచున్న ధునినుంచి ఊదిని యిచ్చువారు. దీనివలన, దయ్యములు, వ్యాధులు, అరమరికలు మరియు అన్ని విధములైన సమస్యలు పరిష్కారమగుచుండెను.

**సందర్శకుల ప్రవాహము :**

సాయిబాబా యెల్లప్పుడు భక్తులు వాంఛించు అనుగ్రహములను వుచితముగా యిచ్చువారు. మరియు యివి సంతానములేని వారికి సంతానమును, నిరుద్యోగులకు వుద్యోగములను యిచ్చుటలో చాలా శక్తివంతముగా





ఋజువగుచుండెను. మొదట పిచ్చి ఫకీరుగా కొందరు గ్రామస్తులచే అహంకారముతో తిరస్కరింపబడిన, సాయిబాబా, శిరిడిలో తాను వొక ఆకర్షణ కేంద్రమై, దూరముగ నుండి, దగ్గిరనుండి, జన సమూహమును తనవైపు లాగుకొనిరి యనుటలో ఆశ్చర్యము లేదు. అలా వచ్చిన వారిలో కలెక్టరు చిట్నిస్, నానాసాహేబ్ చందోర్కరు మరియు కానిస్టేబులు దాసుగణు, ప్రసిద్ధి చెందిన కీర్తనాకారుడు. దాసుగణు తన కీర్తనల ద్వారా బాబా కీర్తిని అన్నిచోట్ల వ్యాపింపజేసెను. బొంబాయి నుండి ప్రజలు తండోపతండములుగా రాసాగిరి. శిరిడి గ్రామము వివిధ ఆరాధన ప్రక్రియలతో మార్పు చెందెను.

**ధన ప్రవాహము :**

బాబా సందర్శకులలో శ్రీమతి మరియు శ్రీ కర్టిస్ (సర్ జార్జ్ సేమూర్ కర్టిస్) రెవెన్యూ కమీషనర్, మరియు శ్రీయుతులు లోకమాన్య బాల గంగాధర తిలక్ గార్లు గలరు. జనప్రవాహముతో, ధనప్రవాహము, వస్తువులు, ఆడంబర ప్రదర్శనకు గాబోలు యన్నట్లు నిండెను. ముందటి "పేదఫకీరు", "మహరాజ్"గా (బాబా యిష్టమునకు వ్యతిరేకముగ) మారిపోయిరి. వెండిపల్లకి, ఛత్రము, రథము, గుఱ్ఱము యితర సరంజామాలు మొదలైనవి, బహూకరింపబడెను. వీటికి ముందుగ వెండి గదలు పట్టుకొని కొందరు వరుసగ నిలుచుని వుండిరి. సాయిబాబాగారి కడపటి పది సంవత్సరముల జీవితకాలములో వేలకొలది రూపాయలు దక్షిణరూపముగా వచ్చెను. కాని బాబా యొక్క నిరాడంబరము, పవిత్ర పేదరికము, ఉదాసీనత మరియు వారి పవిత్ర జీవనము, యీ ధనము మరియు ఆడంబరములకు ప్రతిగా వుండెను. బాబాగారు, వాస్తవముగ ఈ ధనమునంతను, తన చుట్టు మూగిన జనులకు వెదజల్లుచుండిరి. (పంచిపెట్టుచుండిరి).

సాయిబాబాగారి దానము వుదయము ప్రారంభమయి, సాయంత్రము అగుసరికి వారు పేదఫకీరగుచుండిరి. రోజు వుదయమున కావలసినంత డబ్బు ప్రవహించు చుండెను, మరియు అంతయు శీఘ్రముగ ఖర్చగుచుండెను. బాబాగారి కడపటి రెండు సంవత్సరముల జీవితములో యెవరెవరు ఆయన వద్ద నుంచి ప్రతిరోజు

పైకము గ్రహించుచుండిరో, వారికి రాబడి పన్ను (Income Tax) విధించబడెను. అయినను బాబాగారి జీవితపు అంతిమ దశవరకు, ఆయనకు జీవన ఆధారములు భిక్షచే గడించిన రోటి, మరియు కాయగూర ఆహారము, ధరించిన వస్త్రము, చిరిగిన కఫ్నీ, తలపైచుట్టబడిన వస్త్రము, మరియు ఆయన నివాసగృహము మశీదు నేల.

**తరచు జరుగు ఒక అద్భుతము :**

బాబాగారి యితర లక్షణములు – అనగా వారి సర్వాంతర్యామిత్యము, ఆయనకు దూరముగ కాలమునకు, అంతరమునకు, అతీతముగ జరుగు విషయముల సంఘటనల అద్భుత జ్ఞానము, వీటినిచూచి సాధారణ ప్రేక్షకులు కూడ ఆశ్చర్యమగ్నులగుచుండిరి. భవిష్యత్తు సంఘటనలను తెలుపుటలో ఆయన గొప్ప శక్తి లేక సంఘటనలను ఆయన ఇచ్చానుసారము జరుపుట వీటిని కూడ చూసి జనులు అచ్చెరువునొందుచుండిరి. సాయిబాబాగారు తరచుగ, వారి వద్దకు వచ్చు భక్తుల ఆంతరంగిక భావములను బాహ్యాటముగాను లేక కథల జోడనతోను, చాలాకాలము పూర్వము జరిగిన సంఘటనలను, వేటిని గూర్చి బాబాకు ఎవ్వరు చెప్పి వుండజాలరో వాటిని గూర్చి, తెలుపుటను జూచి ఆశ్చర్యచకితులగుచుండిరి. బాబాను సందర్శించువారు మరియు భక్తుల పెదవుల నుంచి "బాబా మా హృదయమునుండి పలికెదరు' (అంతర్యామి అను మాటలు విశేషముగ వెలువడుచుండును.) సాయిబాబా తాను కోరినది ఏదైనను నెరవేర్చవలెననిన, దానికి శక్తి సామర్థ్యములు, ఆయన దయకు ఉపకారమునకు సమానముగా వుండెడిది. అవి, జాతిమత భేదములకు అతీతముగ విశాలముగ, గూఢముగ వుండెడిది. తమ జ్ఞానమునకు గర్వించు వివేకవంతులు కూడ సాయిబాబాకు తమ్ములను పూర్ణముగ సమర్పించు కొనుచుండిరి, అనుటలో ఆశ్చర్యము లేదు. సాయిబాబా పరమున నుండు, జ్ఞానము మరియు కరుణను(శక్తిని) ఆయనకు భగవంతుడు యను నామమును తప్ప యితర మేదియు తెలుపటలో నిష్ఫలులయిరి.

సాయిబాబా తన శరీరమును వదలిన తరువాత కూడ దివాన్ బహదూర్ జి.యస్. ఖాపర్డే, రాష్ట్ర కౌన్సిలు సభ్యుడు, సాయిబాబాను గూర్చిన చిన్న పుస్తకము,





తొలిపలుకులో "సాయిబాబా భూమిపై వెలసిన భగవంతుడు" యను నా భావమును రూఢిపరిచిరని యని తెలిపియున్నారు. నిజముగ, ఖాపర్డే మరియు యితర విద్యావంతులు, బాబా దర్బారులో సేవలొనరించుట యందు, ఆరతులలో, ఊరేగింపులలో, యెక్కడ బాబాను సాక్షాత్తు భగవంతుడు యని కొలుచుచుండిరో, ఆయా ప్రదేశములలో ఫంకాలు, మరియు యితర సరంజామాలు అమర్చుటలో పోటీ చేయుచుండిరి. మరియు యిప్పుడు కూడ, బాబా శరీరమును శిరిడీలో సమాధిలో వుంచి, చాలా సంవత్సరములు పొరలిపోయిన తరువాత కూడ, ఆరతులు, ఊరేగింపులు కొనసాగుతూనే వున్నాయి. మరియు పురుషులు, స్త్రీలు, హిందువులు, ముసల్మానులు, ధనికులు, పేదలు, విద్యావంతులు, గ్రామీణులు, యింకను ఉత్సాహముతో సాయిదర్బారులో సేవలు చేయుటకు గుమిగూడుచున్నారు. వారు క్రింద సూచించబడిన బేడిల్, సింధుపరమగు సూఫీ పదములలో సాయిబాబా యింకను జీవించియున్నారనియు, తమ జీవితములలో సాయిబాబాగారి చొరవ, దయాపూరితమగు ఆసక్తి గొనుటను, వ్యక్తిగతముగ, నిస్సందేహముగ, అనుభవములు పొందివున్నాయని తెలిపియున్నారు.

**ఈ వ్యక్తులకు మరణము లేదు**
**వారు కీర్తి గడించినవారలు**
**వారు ప్రపంచముపైన వేయి చేతులతో కరుణను చిందించెదరు.**
**వారు నిస్సహాయులకు సహాయము చేసెదరు.**
**వీరు దీనులను ఆదరించెదరు**
**వారలను అనుసరించువారిని ఆపదసమయములలో విడిచిపెట్టరు.**
**వారు నామమునకు మాత్రము మానవులు**
**నిజముగ వారు భగవంతుడే!**
**ఈ ఏకాంతవాసులు విస్మయకరమైనవారలు."**

**వ్యక్తిగత అనుభవములు :**

ఇటువంటి మహాపురుషుని పవిత్ర జీవిత అధ్యయనము, క్లిష్టముగా వున్నప్పటికీ, సత్య అన్వేషకులకు మిక్కిలి ఆకర్షణీయకరముగా వుండును – ఇంకను విశేషముగ

ఎవడు తనయొక్క ఆవిష్కరణలను, తనయొక్క భౌతిక మరియు ఆధ్యాత్మిక వున్నతి కొరకు అనుభవ మార్గములో మలచుటకు వుద్దేశించునో అటువంటి వానికి ఆకర్షణీయమగును. అటువంటి అధ్యయనము చేయువారికి తోడ్పడుట ఈ లేఖరి లేక అనుభవములను ఈ అధ్యాయమునందు మరియు రాబోవు శీర్షికలలో ప్రోగుచేసిన సంగ్రహకుని యొక్క లక్ష్యమగును. చాలామంది, చెఱకు రసమును త్రాగుట కన్న, చెఱకుగడలను నమిలి తినుట యందు ఎక్కువ ఆనందమును పొందెదరు. పెక్కుమంది, సాయిభక్తుల, ప్రత్యక్ష అనుభవములను స్పష్టత, సొంపులతో కూడియున్న వివరణలను. వినుటకు తోటిభక్తులు ఆసక్తి జూపెదరు. సాయిభక్తులు కూడ శ్రద్ధాయుతులగు శ్రోతలకు తమ అనుభవములను చెప్పుటకు కోరుచుందురు. కాబట్టి అనుభవములను ఆధారముగా గొని, వ్యాసకర్త, చక్కగ వ్రాసిన సారాంశములను విని వారు తృప్తి చెందెదరు. అందువలన సాయిబాబాను పఠితులకు (విశేషముగ బొంబాయి రాష్ట్రము వెలుపల నుండు వారలకు) పరిచయ మొనర్చుటకు వివిధ భక్తుల యొక్క యదార్థమైనట్టిదియు, విశ్వాసనీయమైనట్టిదియు, దురాపేక్షణలకు దూరమైన యోగ్యతా పత్రికలకిచ్చిన భక్తుల యొక్క ఆకర్షణీయమైన యనుభవముల ద్వారా పరిచయమొనర్చుటకు యిప్పుడీ వ్యాసకర్త వుపక్రమించు చున్నారు.





# ౨. సాయిబాబా యొక్క నిగూఢవచనములు.

## పూనా ఇంజినీరింగ్ ప్రధానాచార్యుని యనుభవములు.

శ్రీ బి.వి.నరసింహ స్వామిగారు, శ్రీ సాయిబాబా యొక్క జీవిత చరితమును వ్రాయుటకు సమకూర్చిన విషయములలో పూనా ఇంజనీరింగ్ కళాశాలలోని భూగర్భశాస్త్రాచార్యుడై వుండిన కీ.శే.జి.జి. నార్కే ఎమ్.ఎ.ఎం.యస్.సి గారి యనుభవమును ఆయన వద్దనుండి గ్రహించిరి.

ప్రధానాచార్యుడు జి.జి. నార్కే మాంచెస్టర్ నుండి మరలి వచ్చిన వెంటనే 1913 సం॥వ సాయిబాబాను మొట్టమొదటిసారి దర్శించెను. ఆయనను పరిచయమొనర్చినప్పుడు, సాయిబాబాగారు యిలా పలికిరి "నువ్వు అతనిని నాకు పరిచయమొనరించెదవా? నేను ఈయనను ముప్పది తరముల నుండి యెఱుగుదును."

ఇంగ్లండు నుండి తిరిగివచ్చిన వ్యక్తికి యిది వింతగా తోచెను. కాని అతనికి త్వరలో యింకొక ఆశ్చర్యకరమగు సంఘటన జరిగెను. అతని నోటి నుండి వెలువడిన పలుకులు యివిగో- "హారతి సమయములో ఒకనాడు సాయిబాబా మిక్కిలి కోపోద్దీపితులై వుండిరి. అకారణముగ వారు కోపించుచు, శపించుచు, భయపెట్టుచుండిరి. ఆయన పిచ్చివాడాయేమను సంశయము నా మనసులో మెదలెను".

ఆనాటి మధ్యాహ్నము, నా తలను నిమురుచు సాయిబాబా "నేను పిచ్చివాడనుకాను" అనిరి. ఎంత ఆశ్చర్యము! వారికి తెలియకుండ మనము ఏ రహస్యములను దాచజాలము. ఆయన అంతర్యామి.

### ఫకీరు కఫ్నీ లేదు :

నా వుద్యోగ విషయమై, నా తల్లి, మిక్కిలి ఆతురతో వుండెను. నన్ను ఒక స్థలమునుండి, యింకొక స్థలమునకు బదిలీచేయుచుండిరి. కొన్ని సందర్భములలో నేను నిరుద్యోగిగ కూడా వుండేవాడిని. నేను నాకు ఫకీరు జీవితమే మేలని సరదాగా చింతించేవాడిని.

1914 సం॥న ఒకరోజు సాయిబాబా కొన్ని కఫ్నీలను ఫకీర్లకు పంచిపెట్టుచుండిరి. నేను దీనిని దూరముగ నుండి గమనించుచుంటిని. నాకు కూడ ఒక కఫ్నీ యివ్వబడునని అనుకున్నాను. సాయిబాబా, నన్ను పిలిచి, నా తలను నిమురుచు యిలా పలికిరి–"నీకు కఫ్నీ యివ్వలేదని నన్ను నిందింపకుము. ఆ ఫకీరు అనగా భగవంతుడు నీకు కఫ్నీ నిచ్చుటకు నాకు అనుమతి యివ్వలేదు".

**ఉద్యోగము కొఱకు వాగ్దానము నిచ్చుట :**

నా బంధువులు సాయిబాబాను నా భవిష్యత్తుని గూర్చి ప్రశ్నింపగ, బాబా వారితో యిలా చెప్పిరి – "నేను వానిని పూనాలో స్థిరపరచెదను". గనులకు సంబంధమైన చాలా వుద్యోగములు వచ్చినవి. ప్రతిసారి బాబావద్దకు ఆయన భవిష్య సూచనపై ఆధారపడి వెళ్లాను. బాబా స్థలమును ఎంపిక జేసి, చివరన పూనా యని ముగించుచుండిరి. (పూనా యను పదమును చివరన చేర్చి చెప్పువారు)

1916 సం॥న కాశీలో ఆచార్యపదవి, బర్మాలో అభివృద్ధికి రాదగిన ఒక వుద్యోగము, వీటితో ఒక దానిని యెన్నుకొనవలసివచ్చెను. అప్పుడు బాబా నాతో "బర్మాకు వెళ్లుము మరియు పూనాకు" యనిరి. నేనా గనులకు సంబంధించిన యింజనీరు మరియు పూనాలో నాకు వుద్యోగ ప్రాప్తికి యెట్టి అవకాశములు లేవు కావున, బాబా పూనాను చివర చేర్చి పలుకుటను జూసి, నేను నాలో నవ్వుకొనేవాడిని.

**శీఘ్రముగ పరిష్కరింపబడెను :**

1917సం॥న ఇంజనీరింగ్ కాలేజి పూనాలో భూగర్భశాస్త్ర ప్రధానాచార్య పదవికి ప్రకటన చేయబడెను. నేను బాబాను ఈ పదవికై ప్రయత్నము చేయుటకు అనుమతి కోరాను. బాబా "సరి"యని పలికిరి. నేను పూనాకు వెళ్లాను. నేను శిరిడి వదలిపెట్టిన తరువాత బాబా "నార్కే ఎక్కడికి వెళ్లెను" యని అడిగిరి. అక్కడున్నవారు, నేను వుద్యోగములో చేరడానికి వెళ్లాను యని చెప్పారు. బాబా "అల్లా ఆశీర్వదించును" అని పలికిరి.

"1918 సం॥న పూనా ఇంజనీరింగ్ కాలేజిలో భూగర్భ శాస్త్ర ప్రధానచార్యుడుగా వుద్యోగము చేయుచున్న ప్రస్తుత పదవిని బాబాగారు యింకను 1913 సం॥లోనే





చూడడమయినది."

**గుప్తభాష :**

బాబాగారి భాష భావ గర్భితముగ, సంకేతములతో నిండియుండెడిది. అల్పజ్ఞానులు ఆ భాషకు శబ్దార్థమును మాత్రమే గ్రహించి, దానిని బట్టి బాబాగారు సామాన్య ప్రాపంచిక వ్యక్తియేయనియు, అత్యాశగలవారనియు, నిశ్చయించెదరు.

**ఇచ్చట ఒక ఉదాహరణను పేర్కొనెదము :**

ఒక వ్యక్తి బాబా వద్దకు వచ్చి, కొంత తడవు ఆయనను కనిపెట్టి చూచుచుండెను. అతని అభిప్రాయమునను అడిగినప్పుడు, అతను "నేను, ఏ సాధువు రోజంతయు డబ్బు గురించియే మాట్లాడుటను యింతవరకు చూడలేదు" అని చెప్పెను. ఆ వ్యక్తి, బాబా పైసలను వినియోగించినది పుణ్యమును గురించి తెలుపుటకే యని గ్రహించలేదు.

ఒకరోజు బాబా నన్ను చాలాసార్లు, 15 రూ॥లు దక్షిణ యివ్వమని కోరిరి. నా దగ్గర డబ్బు లేదన్న సంగతి బాబాకు తెలియును. నేను బాబా వద్ద ఏకాంతముగ వున్నప్పుడు, నేను బాబాతో "బాబా నాదగ్గర పైసలు లేదని మీకు తెలియును మరియు నన్నేల దక్షిణ కోరెదరు?"

**దక్షిణ గురించి :**

బాబా ప్రత్యుత్తర మొసంగిరి – "నీ దగ్గర డబ్బు లేదను సంగతి నాకు చక్కగ తెలియును" కాని, ఆయన కొనసాగించిరి – "నీవిప్పుడు ఒక పుస్తకము చదువుచున్నావు. నీవిప్పుడు చదువుతున్న భాగము మిక్కిలి ముఖ్యమైనది. నాకు 15రూ॥లు దక్షిణను అందులోనుంచి యిమ్ము".

నేను యోగవాసిష్ఠము చదువుచుంటిని. దీనినుంచి దక్షిణ యివ్వడమనునది, గ్రంథమునుండి నేర్చుకొనిన విలువైన విషయములను జాగ్రత్తగా హృదయములో దాచుకొనుట యని యదార్థముగా గ్రహించాను.

# 3. సాధువులు-సర్వజ్ఞులు

## (భవిష్యత్తును మనము చూచుమేరకు ఆవల చూచెదరు)

## (ఎప్పుడు కోరికలు తిరస్కరింపబడును?)

సాధుపురుషుల మార్గములు నిగూఢములు. కొన్ని సందర్భములలో వారు ఒసగు అనుగ్రహములు విభ్రాంతము చేయును. అదే మోస్తరు వారి అనుగ్రహ తిరస్కారములు గూడ అర్థముగావు. సాధువులు, భవిష్యత్తును దూరతరముగ చూచెదరని చాలాకాలము తరువాతనే భక్తులకు గ్రహించ వీలగును.

ప్రధానాచార్యులు (ప్రొఫెసర్ జి.జి. నార్కేగారు పైన చెప్పబడిన సంఘటనలను బాబా వద్ద ప్రత్యక్షముగ చూసిన వాటిని పేర్కొనియున్నారు. ఇచ్చట ఒకటి చూడవచ్చును.

ఇంచుమించు 1914 సం॥న ధనికుడైన ఒక వయోవృద్ధుడు హోర్డా నుంచి, ఒక స్త్రీతో శిరిడికి వచ్చెను. ఆయన క్షయ వ్యాధితో బాధపడుచుండెను. ఒక నెల సమయములో ఆయన ఆరోగ్యములో అభివృద్ధి కనిపించెను. అందువలన శిరిడీ తన నివాసముగ చేసుకొనెను. రెండవనెల చివరలో ఆయన ఆరోగ్యము క్షీణించెను. మరణము ఆసన్నమగునట్లు కనుపించుచుండెను. ఒకరోజు ఆ యింటిలోని స్త్రీలు మరియు వారి స్నేహితులు ఆయన పరిస్థితి క్షీణించుచున్నది. మగవారెవ్వరు లేరు కనుక, నన్ను బాబా వద్దకు ఊదికై పంపిరి. బాబా నాతో, అతనికి మరణము మేలు. ఊదియేమి చేయగలదు? వారు కోరినందువలన ఊదిని తీసుకొని వెళ్లుము అని పలికిరి. నేను ఊది తీసుకొని వెళ్లి వారికి యిచ్చాను. కాని బాబా ఆడిన మాటలు ఎవరికి చెప్పలేదు.

**బాధనుండి తప్పించుట :**

ఆయన పరిస్థితి క్షీణించెను. తరువాత ఆయన యింకొక బంధువు బాబాగారి వద్దకు వెళ్ళి ఆయనకు మరణము తప్పదనెను. బాబా యిలా చెప్పారు: "ఆయన యెట్లు మరణించును- ఉదయమున సజీవుడగును". ఆయన బంధువులు బాబా పలుకులను ఆ వృద్ధుడు మరణించడు అని అర్థము చేసుకొనిరి. అందువలన





శవము చుట్టు దీపపు ప్రమిధల నుంచిరి. మధ్యాహ్నము వరకు వేచియుండిరి. ప్రాణము రాలేదు. అంత్యక్రియలు జరిపిరి. హోర్డా ధనవంతుని బంధువులు బాబా అపనమ్మకము కలిగించారని షిరిడి నుంచి వెళ్లిపోయిరి. మూడు సం॥ల వరకు రాలేదు.

మరణించిన ఆ ధనవంతుని బంధువొకడు సాయిని కలలో గాంచెను. మరణించిన ఆ ధనికుని శిరస్సు బాబా శిరస్సుపై వుండెను. బాబా క్రుళ్లిపోయిన ధనవంతుని ఊపిరితిత్తులను చూపి, ఈ బాధలనుంచి నేను ఆయనను కాపాడాను అని పలికిరి. తరువాత బంధువులు శిరిడికి మరల వెళ్లుటకు ప్రారంభించిరి. బాబాగారి పలుకులు "ఆయన ఎట్లు మరణించును? మరల జీవించును" అనునవి జీవుని యొక్క అవినాశత్వమును, దేహాంతర ధారణను గూర్చి చెప్పినట్లు స్పష్టమగుచున్నవి.

# 4. రాముడు మరియు కృష్ణుడు అవతారపురుషులు

సాయిబాబాగారి బాల్యమును గూర్చి తెలియదు. కాని బాబాగారు చాలామంది భక్తులతో తన గురువు ఒక బ్రాహ్మణుడు అనియు, ఆయన పేరును కూడ పేర్కొనియున్నారు. ప్రధానాచార్యులు (ప్రొఫెసర్) శ్రీ జి.వి. నార్కే బాబాను గురించి సంగతులు జ్ఞప్తికి తెచ్చుకొనుచు చెప్పినవి.

ఒక్కసారి నార్కేకు తదితర భక్తులకు వివాదము వలన జనించిన కొన్ని సూక్ష్మ ప్రశ్నలను సాయిబాబా నడిగిరి.

ప్రశ్న : పురాణములు సత్యములా?

జవాబు : అవును సత్యములే.

ప్రశ్న : శ్రీరాముడు మరియు శ్రీకృష్ణుడు వీరిగురించి ఏమనెదరు?

జవాబు : వారు గొప్ప ఆత్మలు. వారు భగవంతుని అవతారములు.

ప్రశ్న : నార్కే దీనినంతయు సమ్మతింపడు. మరియు యిలా పలికెను– "నీవు భగవంతుడు కావు."

జవాబు : అతను చెప్పునది సత్యము. కాని నేను నీ తండ్రిని. నీవు అలా పలుకరాదు. నీవు నా వద్ద నుంచి ఫలితములంతయు పొందవలెను.

కొన్ని ఉత్సాహ సమయములలో బాబా యిలా పలికిరి. "నేను భగవంతుడు. నేను అల్లా. కాని బాబా సాధారణముగ ఒక భక్తుని పాత్రయే పోషించిరి. ఆయన వద్ద గొప్పశక్తులు భగవంతుని ఆజ్ఞలను నెరవేర్చుటకు యివ్వబడినవి (ఫకీరు).

**దృఢ నిశ్చయము :**

సాయిబాబాగారు వ్యక్తులతో వ్యవహరించుటలో చాలా ధైర్యముగ వుండువారు. ఒక్కొక్కసారి సుఖాధార నియమములను వుల్లంఘించికూడ భక్తులతో నమ్మకమును కలిగించువారు. ప్రొఫెసర్ జి.జి. నార్కే తన స్వానుభవమునే చెప్పుచున్నారు.





బాబాగారు నైవేద్యము కొఱకు మిఠాయిలను ఒక "హెచ్" (H) వద్దనుండి తెప్పించుకొనుచుండిరి. 1916 సం॥న ఒకరోజు "హెచ్" ప్లేగు వ్యాధితో మరణించెను. ఆ సమయమున శిరిడిలో ప్లేగువ్యాధి విజృంభించుచుండెను. బాబాగారు నన్ను "హెచ్" దుకాణము నుండి మిఠాయిలను తీసుకొని రమ్మని చెప్పారు. నేను దుఃఖించుచున్న "హెచ్" భార్యతో బాబాగారి సందేశమును చెప్పాను. ఆమె, భర్త శవమును చూపెను మరియు అల్మైరా (Almirah) నుండి మిఠాయిలను తీసుకోమనెను. నేను వణుకుచు మిఠాయిలను తీసుకున్నాను. నాకు కూడ రోగము అంటుకొనునని మరియు యితరులు కూడా రోగముచే బాధపడుదురని భయపడిపోయాను. అవి (మిఠాయిలు) నైవేద్యము చేయబడెను. బాబా నాతో యిలా పలికిరి – "నీవు శిరిడీకి దూరముగ వున్న యెడల జీవించెదవని మరియు శిరిడిలో వున్న యెడల మరణించెదవని అనుకుంటున్నావా? అని, అలా జరుగదు. ఎవరు మరణించవలెనో వారు మరణించెదరు. ఎవరు జీవించవలెనో వారు జీవించెదరు (గారాబము చేయబడెదరు).

సహజములోనే జీవించుచు ఎలా శ్రమించవలెనో అను విషయములలో బాబాగారు తననే ఉదాహరణముగ చూపిరి. గోధుమ ధాన్యములు తిరుగలిలో విసిరారు. బాబాగారు సమాజమును వదలి సన్యాసి జీవితమును గడపవలెనని గాని, వట్టి భిక్షాటనముచే జీవించవలెనని గాని కోరలేదు. బాబాగారు తన కొరకు కొద్ది మాత్రముగానే భిక్షాటనము చేయువారు. వారు దక్షిణ యడుగుటలో చాలా కారణములు కలవు. అందులో ఋణానుబంధ విముక్తియే ముఖ్య కారణము. ఆయన భక్తులను, దర్శకులను గృహస్థాశ్రమమును విడరాదని చెప్పువారు. సన్యాసమును ఆయన సమర్థించలేదు.

సాయిబాబాగారు దక్షిణ గురించి ఒక సందర్శకుడితో యిలా ఎత్తి చెప్పారు – "నేను అందరిని దక్షిణ యిమ్మని కోరుతానా? భగవంతుడు నాకు ఎవరిని చూపునో వారి వద్దనే దక్షిణ కోరుతాను బాబాగారు కొంత మొత్తమునే అనగా నిర్దేశింపబడిన పైకమునే దక్షిణగా కోరెడివారు. దానికి ఎక్కువ పైకమును గ్రహింపరు.

# 5. శ్రీమతి మేనేజరుగారి స్మృతులు

మేము మశీదులో సాయిబాబాగారి వద్దకు వెళ్లి కూర్చొనే వారము. సాధారణ సమయములందు ఎవరైనను బాబా వద్దకు వెళ్లి నమస్కరించి, అక్కడ కూర్చుండ వచ్చును. ఒకసారి నేను సాయిబాబాకు సమీపమున కూర్చున్నాను. ముదిరిన కుష్ఠురోగ వ్యాధిగ్రస్థుడు ఒకడు మశీదుకు వచ్చెను. అతను నీరసముగ వ్యాధితో దుర్వాసనతో కూడియుండెను. అతను మెల్లగ మశీదు మెట్లు యెక్కి ధుని వద్దకు వెళ్లి తర్వాత బాబా పాదములకు నమస్కరించెను. బాబా దర్శనమునకు కొంత వ్యవధి తీసికొనెను. గాఢముగ వ్యాపించిన దుర్వాసనను నేను భరించలేకపోయాను. అతను శీఘ్రముగ వెళ్లిపోవునని అనుకున్నాను. చివరకు, ఒక వస్త్రములో కప్పబడిన చిన్న మూటను (Parcel) తీసుకొని మెల్లగ క్రిందకు దిగి వచ్చెను. నాకు వుపశమనము కలిగెను. నేను నాలో "భగవంతునికి కృతజ్ఞతలు, అతను వెళ్లి పోయెను" అని అనుకున్నాను.

**తిరిగి రప్పింపబడెను :**

ఆ కుష్ఠురోగి చాలా దూరము, పోవులోపలనే, బాబా మశీదులో వున్న వారిలో ఒకరిని పిలిచి, అతనిని వెనుకకు తీసికొని రమ్మని చెప్పిరి". ఆ వ్యక్తి వచ్చెను. అతను మెల్లగ మెట్లు యెక్కి, దుర్వాసన చిమ్ముచుండగ బాబాకు మ్రొక్కెను. అతని వస్త్రములో చుట్టబడియున్న చిన్నమూటను బాబా తీసికొని "ఏమి యిది?" యనుచు, దానిని విప్పిరి. దానిలో పాలకోవా బిళ్లలు వుండెను. ఒక ముక్క తీసి బాబా నాకు మాత్రము యిచ్చిరి. అక్కడ వున్న వారిలో యెవరికి యివ్వలేదు. నన్ను తినమని చెప్పిరి. ఏమి భయంకరము? దుర్వాసనతో కూడియున్న కుష్ఠురోగి తెచ్చిన దానిని తినుట! కాని యది బాబాగారి ఆదేశము. దానిని పాటించియే తీరవలెను. కావున నేను దానిని తిన్నాను. బాబాగారు యింకొక ముక్కను తాను తిన్నారు. మిగిలిన వాటితో, ఆ వ్యక్తిని పంపివేశారు.

**సమాజమునకు ఒక పాఠము :**

బాబాగారు, యెందులకు ఆ కుష్ఠురోగి వ్యక్తిని మరల పిలిచారు, మరియు, నన్ను మాత్రమే ఆ పేడాను తినుటకు ఎందులకు యెన్నుకున్నారు, ఎవరికి అప్పుడు అర్థము కాలేదు. కాని, నేను పూర్తిగ, బాబాగారు నా అంతరంగమును గ్రహించి నాకు విలువైన పాఠములను నేర్పారు యని తెలుసుకున్నాను. అనగా, "వినయము, సౌభ్రాతృత్వము, కరుణ, ఓర్పు మరియు వ్యాధినుంచి కాపాడుటలో, నా యొక్క ఆలోచనలతో కూడిన సుఖాదారము కన్న, బాబాగారి గొప్ప పరిజ్ఞానములో నమ్మకముంచుట".

శ్రీమతి మేనేజరు, తన యొక్క బాబాగారి స్మృతులలో ఈ సంఘటను తెలిపారు. ఇది యొక అనాహ్లాదకరమైన సంఘటన. అయినను, బాబాగారు అత్యంత కరుణామయులు. చాలాసార్లు శ్రీమతి మేనేజరు దీనిని అనుభవించారు.

**గూఢమైన ఆదేశములు :**

కొన్ని సందర్భములలో బాబాగారి ఆదేశములు క్లిష్టముగ భావగర్భితములుగ వుండెడివి. ఈ క్రింది సంఘటనలో నేను బాధపడడం కూడ జరిగినది. ఒకసారి బాబాగారు, నా భర్తను యిద్దరు భక్తులను అహమ్మదునగరు, పూనాకు, ఉల్లాస ప్రయాణముగ అనుసరించమనిరి. నా భర్త నిరుద్యోగి మరియు పేదవాడు కనుక దీనిని భరించజాలడు. ఇంకయును, అతను అప్పుడే పూనా నుండి వచ్చెను. శిరిడీలో కొంత సమయము గడపాలని యనుకొనెను. అందువలన అతను బాబాగారితో తనకు, పూనా, అహమ్మదునగరులలో ఏమి కార్యము లేదని చెప్పెను. కాని బాబాగారి ఆదేశమును జవదాటరానిది. కనుక ఏమి జవాబు చెప్పలేదు.

**ఒక వింతయైన సంగతి :**

బాబాగారి ఆదేశమునకు పునర్విమర్శ లేదని భావించి బాబా ఆదేశానుసారము ఆ వ్యక్తులను నా భర్త వెంబడించెను. అహమ్మదునగరులో వారందరు సినిమాకు వెళ్లిరి. నా భర్త బాబాగారి వద్ద యిలాంటి వేడుకలను చూడలేదు కదా యని యనుకొనెను. తరువాత వారు పూనాకు వెళ్లిరి. పూనాలో ఒక వింత జరిగెను. వారు పూనాకు వచ్చుటకు ముందురోజు మిల్లులో కార్మికుల సమ్మె జరిగెను. మిల్లు యజమానులు, పరిస్థితిని సంధించుటకు, నమ్మకమైన, సామర్థ్యముగల

మేనేజరును యెదురు చూచుచుండిరి. వారు నా భర్తను జ్ఞప్తికి తెచ్చుకొని, బొంబాయి మొదలగు స్థలములకు, నా భర్త బహుశ ఎక్కడ కనబడునోయని అక్కడికి సందేశము పంపించిరి. వారు ఈ సందిగ్ధములో వున్నప్పుడు నా భర్త వారిని కలిసెను. వెంటనే వారు నా భర్తను మేనేజరుగ నియమించిరి. ఇక్కడే బాబాగారి అద్భుత శక్తి వున్నది. ఏమి జరిగినది? ఏమి జరుగును? అను వాటిని చూచుట- ఎలా నా భర్తకు తగిన వుద్యోగమునకు అవకాశము లభించును? తగిన సమయములో నా భర్తను అక్కడికి పంపుటలో ఆయన కరుణ- నా భర్త శిరిడికి వచ్చినది దీనికొరకే కదా. (వుద్యోగ ప్రాప్తికై బాబాను ప్రార్థించుటకు).





# 6. సాధువుల వ్యాధులు బాపు శక్తులు

మన సాధువులు పెక్కుమంది రోగములను కుదుర్చుటలో తమ శక్తులను ప్రదర్శించి యున్నారు. వారు వాడిన ఔషధములు వింతగా వుండెడివి.

సాయిబాబాగారి వ్యాధులను కుదుర్చు శక్తులు కూడ ఈ కోవకు చెందినవే. శ్రీమతి మేనేజరుగారు తమ స్మృతుల నుంచి కొన్ని సంఘటనలను వివరించుచున్నారు.

మాకు కష్టములు యెదురైనప్పుడు మేము వాటిని గురించి బయట చెప్పనక్కరలేదు. మేము బాబాగారి వద్దకు వెళ్లిన చాలు. వెంటనే వారికి మా సంగతి తెలియును. వారు మా అవసరములకు తగినట్లు సూచన లిచ్చెదరు. శిరిడీలో మాతో నౌకరు వుండెను. అతను నడుములో విపరీత నొప్పి వచ్చి బాధపడుచుండెను. నా భర్త సాయిబాబా వద్దకు వెళ్లి నిలబడెను. అచ్చట తక్కిన భక్తులు కూడా వుండిరి. తటాలున బాబా యిలా పలికిరి- "నాకు కాలు నొప్పిగా వున్నది. నొప్పి విపరీతముగా వున్నది" నొప్పిని తగ్గించుటకు బాబాకు ఏదైన చేయవలెను అని అక్కడున్న వారిలో ఒకరు చెప్పారు.

**పచ్చ ఆకులు :**

బాబా "అవును. పచ్చ ఆకులను వేడిచేసి దానిపైన పూసినచో, నొప్పి తగ్గిపోవును".

"ఏ ఆకులు బాబా?" అని ఒకరు అడిగారు.

" లెండి దగ్గిర వున్న పచ్చని యాకులు".

ఒక్కరొక్కరు వేరు వేరు ఆకుల పేర్లను సూచించారు. చివరకు ఒకరు "కోర్పాడు" యాకులా అని అడిగారు.

అవునని బాబా చెప్పారు. "ఆ యాకులే. ఆకును రెండుగా చీల్చి కొద్దిగా వేడిచేసి నొప్పి వున్న స్థలములో పూయవలెను. (రుద్దవలెను). అంతే" యని బాబా పలికిరి.

**నిజమైన నివారణము :**

మా నౌకరునకు బాబా ఒసగిన నివారణము మరియు ఔషధము అందిరికి చెందినవి కావు. కోర్ఫాడ్ మిగిలిన వారికి వుపయోగింపబడినది, కాని నిష్ఫలమయినది. బాబాగారి విశేషమైన ఆశీర్వాదము మా నౌకరు నివారణకు ముఖ్యకారణము. కోర్ఫాడ్ కాదు. ఇంకను కొన్ని సందర్భములలో నేల నుంచి కొంత మట్టిని తీసి ఔషధముగ నిచ్చిరి. అది అనుకూలముగ పనిచేసెను. అలాగే మాధవరావు దేశ్ పాండే యొక్క కంటివాపు మిరియాలు వాడడంతో తగ్గిపోయెను మరియు దాదాకేల్కరు యొక్క కంటిపొర పెనము అడుగున వుండు బొగ్గుమసిని నీళ్లతో కలిపి వాడడంతో వూడిపోయెను, బాబా యొక్క సూచన ప్రకారము.

**ముదిరిన వ్యాధులు :**

బాబాగారు, ముదిరిన శారీరక సంబంధమైన వ్యాధులను నివారణచేసిన విధము యింకను ఆశ్చర్యకరమైనది. ఏ ఔషధములను బాబాగారు వుపయోగించలేదు. విజ్ఞానశాస్త్రవేత్తలు, మరియు వైద్యులు వీటిని నమ్మరు. యదార్థముగ నేను అనుభవించిన ఒక సంఘటనను వుదహరించుచున్నాను. దీనిని బట్టి నేను బాబాగారు వ్యాధులను నివారించుటలో ఆయన శక్తులను నమ్మక పోవడమనునది లేదు. ఇతరుల వ్యాధులను బాబాగారు తానే ఇచ్ఛాశక్తితో స్వీకరించుట యింకను ప్రత్యేకము.

నా కళ్లు యెడతెగక బాధ కలిగించుచునే వుండెను. అలాంటి సమయములలో ఒకప్పుడు నేను శిరిడీలో వున్నాను. కళ్ల బాధ ఎక్కువగ వుండెను. కళ్లు నీరు కారుచుండెను. ఇలాంటి పరిస్థితిలో నేను బాబా ముందర కూర్చొని వున్నాను. నాకు కళ్ల నొప్పి తగిపోయెను. నీళ్లు కారలేదు. కాని బాబా కళ్లనుండి నీరు కారుచుండెను.





# 7. స్వప్న దర్శన ప్రభావము -
## సాధకుడు సాయిబాబా వద్దకు ఆకర్షింపబడిన వైనము

నాకు మాత్రము బాబాగారు సమాధిచెందినట్లు లేదు. నా దృష్టిలో వారు అన్ని పరిమితులకు అతీతులు. వారు మా మధ్య వున్నప్పుడు వారి మానవ శరీరము మా దృష్టికి గోచరించుచుండెను. ఇప్పుడు అశాశ్వతమైన ఆ దేహము మాయమై, “సాయిబాబా” యను శాశ్వతమైన అనంతశక్తి మాత్రము నిలిచియున్నది.

ఉత్తర భారతదేశములో నున్న ఒక హైకోర్టు జడ్జిగారు యిలా ఈ ప్రకటనతో, శిరిడి మహాత్ముడు “సాయిబాబా” గారిపై తన వ్యాఖ్యను ప్రారంభించియున్నారు. సాయిబాబాగారితో, జడ్జి పరిచయము ఆయన ఇటీవల యనుభవములవలె అతిశయమయినది.

జడ్జిగారు, తన తొలిప్రాయపు జీవితములోనే ఆధ్యాత్మికముగ పురోగమించారు. ఆయన ధ్యానములో విష్ణువు ప్రధానముగ వుండువారు. ధ్రువుడు – నారాయణ చిత్రపటము ఆయనపై చెఱగని ముద్రవేసెను.

**మూడు సంఘటనలు :**

నేను స్థిరముగ ఆ చిత్రపటముపై ధ్యానించెడివాడిని. కాని నేను విష్ణువుపై ఏకాగ్రతతో ధ్యానము చేయుటకు ప్రయత్నించునపుడు, ధ్రువుని రూపుము (ఆ చిత్ర పటములో వున్న) అడ్డు వచ్చెడిది. అందువలన చిత్రపటములో ధ్రువుని రూపమువున్న భాగమును తీసివేశాను. ఆ ఖాళీ స్థలములో నన్ను వుంచమని విష్ణువును ప్రత్యేకముగ ప్రార్థించాను ఇలా జడ్జిగారు వ్రాశారు మరియు యింకను చెప్పుచున్నారు :

ఈ విధముగ, నారాయణునిపై నా ధ్యానము, నా యొక్క 21వ సం॥ము వరకు కొనసాగెను.

తరువాత ఒకరోజు, నేను నిదురించుచున్నానో, కల వచ్చినదో లేక

పారవశ్యమయిన స్వప్న దర్శనము కలుగుచున్నదో, యిదమిత్తమని చెప్పలేను. కాని ఆ ఒకరోజు రాత్రి ఈ క్రింద వివరించిన మూడు యనుభవములు కలిగినవి:

నేను పడకలో పండుకొని వున్నాను. ఒక మార్పు గమనించాను. శరీరము వేరుగా వుండుటను చూశాను. నేను శరీరమునుండి వేరు చేయబడ్డాను. నా యెదుట విష్ణు-నారాయణ రూపమును చూశాను. ఇది ముగిసినది. ఒక గంట తరువాత రెండవ సంఘటన వెంబడించెను. మరల నా శరీరము పడకపైన వుంచబడెను. నేను శరీరమునకు బయట వున్నాను. శ్రీ విష్ణు- నారాయణ నా ముందర నిలబడి వున్నారు. వారి ప్రక్కన యింకొక రూపము వుండెను. శ్రీ విష్ణువు ఆ రూపమును చూపి "ఈయన శిరిడియందలి సాయిబాబా, నీ యొక్క వ్యక్తి. నీవు ఆయన వద్దకు వెళ్లవలెను" అని పలికిరి.

**వింత కలయిక :**

మూడవ సంఘటన లేక దృశ్యము కొద్దిసమయములో వెంబడించెను.

"నేను ఒక క్రొత్త మార్గములో పయనించునట్లు తలచాను" నాకు గాలిలో తేలిపోతున్నట్లు అనిపించింది. అలాగే నేను ఒక గ్రామమునకు వెళ్లడమైనది. నేను ఆ గ్రామము పేరు అడిగాను. శిరిడి అని ఒక వ్యక్తి చెప్పారు. అచ్చట సాయిబాబా యను పేరుతో ఎవరైన గలరా అని అడిగాను. ఆ వ్యక్తి అవునని జవాబు చెప్పెను, మరియు నన్ను రమ్ము, చూడుము యని పలికెను. నన్ను మసీదుకు పిలుచుకొని వెళ్లెను. నేను సాయిబాబాను దర్శించాను. ఆయన పాదములను బయట చాపుకొని కూర్చుని యున్నారు. నేను భక్తితో ఆయన పాదములకు నమస్కరించాను. సాయిబాబాగారు లేచి యిలా పలికారు "నువ్వు నన్ను దర్శించావా? నేను నీకు ఋణస్థుడను. నేను నిన్ను దర్శించవలెను, యనుచు, ఆయన శిరమును నా కాళ్లపై వుంచారు. (పాదములపై వుంచారు). తరువాత మేము విడిపోయాము.

ఈ దృశ్యములు నన్ను చాలా ప్రభావంతుని చేసినది. ఇంతకు ముందర నేను





సాయిబాబా చిత్ర పటమును, ఆయన మామూలుగ కూర్చొని యున్న రీతిలో చూశాను. నాకు ఆయనను గురించి యింకేమియు తెలియదు. నాకు బాబాగారు చాలాసార్లు పాదములను బయటకు చాపుకొని కూర్చునట్లు అప్పటివరకు తెలియదు.

కొంతకాలమైన తరువాత నేను మొదటిసారి బాబాను దర్శించుటకు వెళ్లాను. నా స్వప్న దర్శనములను నిర్ధారించుటకు యత్నించాను. మరియు స్వప్నములో సూచించినట్లు సాయిబాబా నా నియత గురువా యని తెలుసుకొనుటకు షిరిడి వెళ్లాను.

**మొదట తిరస్కరింపబడినది :**

నేను మశీదులో సాయిబాబాగారి వద్దకు వెళ్లినపుడు ఆయనతో కూడ చాలామంది వున్నారు. ఆయన పాదములపై నా శిరమునుంచి నమస్కరించాను. తరువాత సాయిబాబా యిలా పలికిరి- "ఏమి! ఎందుకు నీవు ఒక మానవునికి నమస్కరించెదవు? వెంటనే ఆయన వద్ద నుంచి కొంత దూరము వెనక్కి తగ్గి కూర్చున్నాను. బాబాగారి తిరస్కారమును చక్కగ గ్రహించాను. శాస్త్రజ్ఞాన ప్రధానమైన భావములవలన మనుజులను ఆరాధించుటలో నాకు విముఖత వుండెను. అది నిజమే. మరియు సాయిబాబాగారు ఆయన వద్దకు నేను యీ భావములతో వెళ్లుట వలన నన్ను దెబ్బ తీశారు. నాకు చాలా సిగ్గు కలిగెను. కొన్ని గంటల తరబడి నేను మశీదులో కూర్చున్నాను. బాబాను దర్శింపవచ్చిన వారందరు వెడలిపోయారు. బాబాగారు మాత్రము మశీదులో వున్నారు. అది మధ్యాహ్న సమయము. ఆ సమయములో బాబాగారి వద్దకు వెళ్లరాదు. ఏలన అనుచిత ప్రవేశము చేసిన వారికి కీడు కలుగును, అని నమ్మిక కలిగియుండిరి. కాని నా మనో పరిస్థితులు, అలాంటి కీడు కలుగునను నమ్మకమును త్రోసిపుచ్చెను. అందువలన నేను బాబాగారి మిక్కిలి సమీపమునకు వెళ్లాను. నేను కొంత దూరములో వుండగానే బాబాగారు నన్ను వారి వద్దకు రమ్మని పిలిచారు. అలా ఉత్సాహపరుచబడి నేను ఆయన పాదములకు నమస్కరించాను. వెంటనే బాబాగారు నన్ను కౌగలించుకున్నారు. ఆయన సమీపమున కూర్చుండమని, యిలా పలికారు:

నీవు నా బిడ్డవు. అపరిచుతులు కూడ వున్నప్పుడు మేము పిల్లలను దూరముగ వుంచెదము. ఆ రోజు ప్రారంభమున నన్ను తిరస్కరించిన దానికి చెప్పిన కారణములు యిలా తృప్తికరముగ తెలుపబడెను. బాబాగారికి నా యందు గాఢమైన ప్రేమను గ్రహించాను మరియు నా హృదయము అందులకు ప్రతిస్పందించెను. చివరకు నా రక్షకుని, గురువును, విధాతను కనుగొన్నాను.





# 8. పుస్తకములు (గ్రంథములు) భ్రమను ఏర్పరచును బ్రహ్మను చూపదు- సాయిబాబా బోధనలు

ఒక గురుపూర్ణిమ రోజు పెక్కుమంది భక్తులు బాబా వద్దకు వచ్చి, యెప్పటివలెనే ఆయన ముందర పుస్తకమును వుంచిరి. బాబా ఆశీర్వాదముతో తమకు ఆ పుస్తకమును యిచ్చెదరు. దానిని చదివి మంచి ఫలితములను పొందవచ్చునని అలా చేశారు. బాబాగారు ఎప్పటివలెనే, ఒక వ్యక్తి తెచ్చిన పుస్తకమును మరొకరికి యిచ్చారు. ఆ సందర్భములో నాకు తప్ప అందరికి పుస్తకములు లభించినవి. బాబా తరువాత నన్ను చూసి, ఆ పుస్తకములను చూపుతు(చూపించుచు) "వారందరు ఈ పుస్తకములలో బ్రహ్మను (భగవంతుని) చూడవలెనని కోరెదరు. కాని వాటియందు భ్రమయేగలదు. (భ్రాంతి లేక మాయ మరియు అస్పష్టత). నీవు చక్కగానే వున్నావు. పుస్తకములు(గ్రంథములు) చదువవలదు. నన్ను నీ హృదయములో వుంచుకొనుము. జ్ఞానమును మరియు హృదయమును నీవు సమన్వయము చేసిన, అదియే చాలును."

జడ్జిగారు ఈ సంఘటనను తన బాబాగారి మధుర స్మృతులలో ఈ సంఘటనను పేర్కొని యున్నారు. మరియు తాను బాబాగారు ఒసగిన ఈ సలహాను, అనుకూల్యముగ అనుసరించుచున్నారు అనియు చెప్పారు.

జడ్జి సాహేబ్ గారు యింకను యిలా చెప్పుచున్నారు– "బాబా అందరికి ఒకే రీతిగ ఆధ్యాత్మిక అభ్యాసము నివ్వలేదు" బాబాగారు భక్తుల పరిస్థితులకు అనుగుణముగ సూచన లిచ్చువారు. "నీవు అల్లానే దైవముగ భావించిన, అల్లానే కొలువుము" అని బాబా సలహా నిచ్చెడివారు.

ఎవరైనను, నన్ను, తాను బాబాను సశరీరులుగ చూడలేదు. ఎలా ఆయనకు భక్తుడనయి, ఆయన సలహాను మరియు సహాయమును పొందగలను అని ప్రశ్నించిన, బాబాను హృదయపూర్వకముగ ప్రేమతో పూజింపుము అని సలహా యిచ్చెదను. శిరిడి సంపర్కము యిందులో తోడ్పడును కాని దీనికొఱకై శిరిడీ

వెళ్లనక్కరలేదు. అతను చేయవలసిది– "పంచేంద్రియములను దాటి వాటికి అతీతుడై సాయిబాబాయందు భక్తిపూర్వకముగ ఏకాగ్రత చిత్రముతో మనసును నిలుపవలెను. అతను నిశ్చయముగ సాయిబాబాను దరిజేరి, ఆయన సహాయమును పొందగలడు – అతనికి ఉపయుక్తమైన వాటినంతను పొందగలడు.





# 9. మత తీవ్రవాదికి పాఠము నేర్పుట

అన్ని తెగలకు చెందిన భక్తులు సాయిబాబాను సేవించుచుండిరి. ఆయన వునికిలో అందరు నిశ్చయముగ సంతోషముగ నుండిరి. బాబాగారు అందరికి వారి స్వధర్మానుసారము వర్తించమని సలహానిచ్చెడివారు. ఓర్వలేనితనమును విడువవలెనని బోధించిరి. కొన్ని సమయములందు తానుగాని, యింకెవ్వరినైనగాని, హిందువులు నైవేద్యము సమర్పించునపుడు ఫాతియాను చెప్పుమనిరి. హిందువులు మరియు యవనులు తనను ప్రార్థించుటలో వారియందు ఏ బేధములు చూపెడివారు కారు. కాని కొన్ని భేదములు ఇందులో అపవాదముగా పొడసూపెను (పొడచూపెను).

1916 సం॥ము ప్రాంతమున యిద్దరు రోహిల్లాలు షిరిడీకి వచ్చి బాబా భక్తులైరి. పెద్దవాడైన రోహిల్లా ఎప్పుడు బాబాతోనే గడిపేవారు. అతను బాబా వద్ద పాదముల చెంత కూర్చొని రాత్రులయందు ఖురాను చదివేవాడు.

**మసీదులో సంగీతము :**

అతడు బాబాను 'ప్రవక్త' యని ప్రకటించెను. బాబను గొప్ప భక్తిశ్రద్ధలతో సేవించెను. కొన్ని సమయములందు అతను బాబా 'ప్రవక్త' అయినను సంప్రదాయ వ్యతిరేక సిద్ధాంతములను బోధించుచున్నారు యని చెప్పెను. బాబా మధ్యాహ్న హారతి సమయమున సంగీతమును, తనను భగవంతునిగా సేవించుటకు అనుమతించుచున్నారు మరియు శిలలకు నివేదించిన నైవేద్యమును తాను ఆరగించుట యివి మత సంప్రదాయ విరుద్ధములు యని తన ఆక్షేపణను బాబాకు తెలిపెను. బాబా మందహాసము చేయుచు యిలా పలికిరి– 'అవన్నియు (మిగతా దైవములు) అల్లా 'ఇది బాబాగారి యొక్క వొక మానసిక స్థితి. ఇంకొకసారి బాబాగారు 'మనమందరము భగవంతుడు అల్లా యొక్క ప్రాణులు/జీవులు యని పలుకువారు. వేరొకమారు 'నేను దైవము' అని పలుకువారు.

**పాఠము నేర్పబడుట :**

ఆ రోహిల్లా భావములో బాబా యొక్క సిద్ధాంతము సాంప్రదాయక విరుద్ధము. కావున ఆ రోహిల్లా ఒకరోజు బాబా ప్రవక్త అయినను ఆయన సిద్ధాంతమునకు ఆయనకు తగిన విధముగా పాఠము నేర్పవలెనని నిశ్చయించుకొనెను. బాబాగారు నడిచివెళ్ళు దారిలో, వెనుకవైపునుంచి మంచి దుడ్డుకర్రతో ఆయనను కొట్టుటకు సిద్ధమయ్యెను. బాబా రోహిల్లా వైపు తిరిగి అతని ఎడమచేతి మణికట్టును పట్టుకుని అతనిపై దృష్టి సారించెను. అంతే రోహిల్లా సీసపు ముద్దవలె ఆయన క్రింద క్రుంగిపోయెను. రోహిల్లా దుడ్డుకర్రను పైకి యెత్తలేకపోయెను మరియు తాను పైకి లేవలేకపోయెను. బాబా అతనిని అచ్చటనే వదిలిపెట్టి వెళ్ళిపోయిరి. ఇతరులు సహాయముతో రోహిల్లా పైకి లేచెను. కొద్ది రోజులలోనే బాబా వద్ద సెలవుగైకొని వెడలిపోయెను.

నిశ్చయముగా ఓర్వలేనితనము ముస్లిము భక్తునికి మాత్రము పరిమితము కాలేదు. కొందరు హిందువులు కూడా ఓర్వలేనితనమును కనబరిచిరి. కాని బాబా ఎల్లప్పుడు దీనిని ఉపేక్షించిరి.





# 10. ప్రపంచ జ్ఞానము మరియు సంపద సాయిబాబా పాఠము నేర్పుట

బాబాగారి విశేష వైఖరి తన భక్తుల వద్ద నుండి బలవంతముగా దక్షిణను కోరుట. కాని వచ్చిన పైకమును బాబా తన దగ్గర వుంచుకొనువారు కారు. వెంటనే దానిని పంచిపెట్టుచుండిరి.

సాధారణముగ పైకము ధనవంతుల వద్ద అడుగబడుచుండెను. కాని బాబాగారి లక్ష్యము యేమి? జడ్జి సాహెబ్ గారు తన జ్ఞాపకములనుంచి, ఈ క్రింది సంఘటనను వివరించుచు, అందులోని నీతిని కూడా నొక్కి చెప్పుచున్నారు.

ఒకసారి నా జేబులో వంద రూపాయాలు వుంచుకొని షిరిడీ వెళ్ళాను. బాబాగారు నన్ను 40 రూ॥లు దక్షిణ యడిగిరి. వెంటనే యిచ్చాను. కాసేపు అయిన తరువాత యింకొక 40రూ॥లు అడిగారు. ఆ పైకమును కూడా వెంటనే సంతోషముగ యిచ్చాను. ఆఖరుగా బాబాగారు నా వద్ద మిగిలిన 20రూ॥లు కూడా యడిగారు. నేను సంతోషముగానే యిచ్చాను. నా వద్ద పైకము మిగులలేదు.

**వెళ్లుము-యెవరినైనను పైకము అడిగి తీసుకొని రమ్ము :**

బాబాగారు మరల నన్ను పిలిపించి, దక్షిణ యడిగిరి. నా వద్ద డబ్బులేదని చెప్పాను. నన్ను యితరుల వద్ద డబ్బు యడిగి తీసుకొని రమ్మనిరి. నేను బాబాను ఎవరి వద్ద డబ్బుపుచ్చుకొని రావలెనని చెప్పిన వారి వద్ద నుంచి అడిగి తెచ్చెదను యని చెప్పాను. బాబా 'శ్యామా' వద్దకు వెళ్ళి యడుగుము యని చెప్పారు. నేను శ్యామా దగ్గరికి వెళ్ళి జరిగిన దానినంతయు చెప్పి డబ్బు యడిగాను. శ్యామా నేను బాబాను సరియైన రీతిలో అర్థము చేసికొనలేదని చెప్పారు. 'బాబా నీ ముష్టి డబ్బును లక్ష్యపెట్టుతారా? లేదు(కాదు) ఆయన నీ మనస్సు, హృదయము, వ్యవధి, మరియు ఆత్మను ఆయనపరము చేయమంటున్నారు. బాబా చెప్పిన దానికి యిదే అర్థము. నేను బాబా వద్దకు మరలివెళ్ళి శ్యామాగారు చెప్పినవాటిని వివరించాను.

తరువాత బాబా నవ్వుతూ, దీక్షిత్తు వద్దకు వెళ్ళి అడుగుము అని చెప్పారు.

నేను దీక్షిత్తుగారి వద్దకు వెళ్ళి బాబా నాకు అప్పగించిన కార్యమును గూర్చి చెప్పాను. దీక్షిత్తుగారు యిలా జవాబు చెప్పారు. 'బాబాగారు నాకు యిచ్చిన సూచనలను ఈ పరిస్థితులలో ఒక పాఠముగా గణించవలెను. అనగా నేను పైకము లేమిని కాని యితరువల్ల డబ్బు కోరుటగాని, లేక యింకా దేనినైననుగాని అవమానముగా యెంచరాదు మరియు యితరుల వద్ద డబ్బు కోరుట అగౌరవమని తలచరాదు'

**వ్యవహార (ప్రపంచ) జ్ఞానము :**

నేను మరల బాబాగారి వద్దకు వెళ్ళి దీక్షిత్తుగా జవాబును తెలియజేశాను. బాబాగారు చిరునవ్వుతో నన్ను నానాసాహెబ్ చందోర్కర్ వద్దకు వెళ్ళి అప్పుగా కొంత పైకమును అడుగమనిరి. నేను ఖండోబా మందిరమునకు మతగ్రంథములను పఠించుచున్న నానా సాహెబ్‌గారి వద్దకు వెళ్ళాను. నేను ఆయన వద్ద జరిగినదంతయు చెప్పి, పైకము కోరుమన్న బాబా ఆదేశమును విన్నవించాను. చందోర్కరుగారు 'నాకు తెలియును పరిస్థితి యెంత బలహీనముగా వున్నది, బాబాగారు దక్షిణ యడిగిన సమయమున, మరియు ఆయన (బాబా) మార్గముల పథకముల వలన నేను ఫలితము పొందవలయును (లాభము చెందవలెను) చందోర్కరు మరలా యిలా పలికిరి. 'నేను షిరిడీకి కొంతపైకముతో బయలుదేరుతాను. ఆ పైకములో సగము కోపర్గాంలో వుంచుతాను, ఉదాహరణకు 'ఈసారి నేను 200 రూ॥లు పైకముతో బయలుదేరాను. అందులో 100 రూ॥లు కోపర్గాంలో వుంచి, షిరిడీకి 100 రూ॥లు పైకముతో వచ్చాను. బాబా దక్షిణ యడుగునప్పుడెల్లా, నా వద్దనున్న పైకములో యిచ్చెదను. పైకము తీరిన తరువాత కోపర్గాంలో వుంచబడిన నిలువ పైకమును తెప్పించుకొనెదను. నీవు కూడా యిలాగే చేయవలయును".

**పరీక్షకు గురిచేయుట :**

నేను బాబా వద్దకు వెళ్ళి నానాగారు చెప్పిన సంగతిని చెప్పాను. నేను బాబా వద్ద కూర్చున్న సమయమున బాబా నానాగారిని పిలిపించి, 40రూ॥లు దక్షిణ యడిగారు. చందోర్కరుగారు పైకమును యిచ్చివేసి వెడలిపోయారు. బాబా మరల





నానాగారిని 40రూ॥లు అడిగిపుచ్చుకున్నారు. మరల చందోర్కరుగారిని పిలిపించి ఆయన వద్ద మిగతా వున్న పైకమును కూడా బాబాగారు తీసికొనిరి. నానాగారు వెంటనే ఒక వ్యక్తిని కోపర్గాంకు అచ్చట నిలువయున్న పైకమును తెచ్చుటకు పంపారు. కాని బాబా వెంటనే యింకనూ పైకమివ్వమని చందోర్కరు గారిని యడిగారు. కోపర్గాం నుండి నిలువపైకము వచ్చుటకు కొంత కాల వ్యవధి కావలసియున్నది. వెంటనే యిచ్చుటకు తన వద్ద పైకములేనందున చందోర్కరు సిగ్గుపడిరి.

ఈ సంఘటన వలన, నాకు, చందోర్కరుగారికి మరియు అందరికి బాబాగారు 'ఎవరికైనను బాబాగారి అవసరములను విధాతవలె తామే తీర్చెదమని తలంపు కలిగిన అది ఒక ఊహయే గాని నిజముగాదు. ఎందులకనగా ఎవరైనను బాబాగారి అవసరములను తీర్చగలరు.

ఈ మోస్తరు (విధముగా) బాబాగారు నాకు, దక్షిణను గురించి, వివిధ రీతులలో భక్తులకు అర్థము చెప్పుటను లేక అవగాహన చేసికొనుటకు తెలియబరచిరి. ఇందులో బాబా దక్షిణ యడుగుటలో నిజమైన విశదీకరణ/ అర్థము శ్యామా, దీక్షిత్తు, మరియు చందోర్కరులు చెప్పినవి కావు. అది నిజముగ మా కందరికి పాఠమును తెలుపుట కొఱకే. బాబాగారు యెప్పుడు డబ్బునుగాని, బహుమతులను గాని లక్ష్యపెట్టలేదు. ఆయన నిజముగా కోరునది ఏమనిన – ప్రేమ – లోతైన గాఢమైన, ఉద్రిక్తమైన సంపూర్ణ హృదయపూరిత ప్రేమ.

# 11. సాయిబాబా మరియు నానాసాహెబ్ భక్తుని తీర్చిదిద్దడము

ఈ రోజు వేలకొలది కాదు దానికి పదిరెట్లు వేలకొలది భక్తులు సాయిబాబాను వారివారి ఆధ్యాత్మిక లౌకిక లాభముల కొరకు సేవించుచున్నారని చెప్పిన దాని ఘనత నానాసాహేబు చందోర్కరుగారికి (నానాసాహెబ్ అని పిలువబడు) చెందుతుంది.

నానాసాహేబ్ సంపన్నులైన సనాతన బ్రాహ్మణ దంపతులకు జన్మించెను. త్వరగా పట్టభద్రుడయ్యెను. సర్కారు వుద్యోగములో చేరి త్వరగా కలెక్టరు యొక్క ఆంతరంగిక సహాయకుడిగా 1887 సం॥న పదవి వున్నతి పొందెను. తరువాత కొలది సమయములోనే బాబా వద్ద నుండి పిలుపువచ్చెను. అది నానాసాహేబ్ జీవితమును మార్చివేసెను.

**మొదటి పిలుపు :**

ఒక రోజు నానా చందోర్కరు షిరిడీ గ్రామాధికారి అప్పా కుల్కర్ణితో, సాయిబాబా తనను షిరిడీకి పిలిచారని చెప్పెను. నానాసాహేబ్ యింతకుముందు. సాయిబాబాను యెప్పుడు చూడలేదు. అందువలన ఈ వార్తను నమ్మలేదు. అప్పా పరిహసింపబడెను మరియు నానా, నిజముగ షిరిడీ నుంచి పిలుపు వచ్చియున్నను తాను షిరిడీ వెళ్ళుటకు సిద్ధముగా లేనని చెప్పెను. బాబా రెండవసారి తన ఆహ్వానమును అందించెను. కాని అది కూడా నిష్ప్రయోజనమయ్యెను. భవిష్యత్తును చెప్పు జోస్యుని వలె బాబా మూడవసారి సందేశము నందించెను. చివరగా నానా బాబాగారిని దర్శించెను. చందోర్కరు కలకండ, బాదాముపప్పులు బాబాకు యిచ్చి సాష్టాంగ నమస్కారము చేసెను. తనను బాబా యెందులకు పిలిచారని నానా అడిగెను. బాబా 'నానా ప్రపంచములో చాలామంది వున్నారు. నేను వారిలో యెవరినైనను పిలిచానా? నీకు నాకు నాలుగు తరముల నుంచి సంబంధము కలగదు. నీకు ఆ సంగతి తెలియదు. కాని నాకు తెలుసు. నీవు సమయము లభించినప్పుడెల్లా నన్ను దర్శింపుము. బాబా యొక్క తన పూర్వజన్మ వృత్తాంతము అద్భుత యెఱుకను





కని, నానా తృప్తితో మరలి పోయెను. తన ప్రస్తుత జీవితములో బాబాగారి శక్తులు ఏమి చేయగలవు అని భావించుకొనెను. అయినను విశ్వాసము అను విత్తనము నాటబడెను.

అది కనబడకుండా వికసించుచుండెను. తాను నాటిన విత్తనము నుండి వచ్చిన మొలకను బాబా అశ్రద్ధ చేయువారు కారు.

**సురక్షితమైన సహాయకుడు :**

బొంబాయిలో ప్లేగు వ్యాధి విజృంభించినప్పుడు టీకాలు వేయడమే దాని నివారణకు తెలిసిన ఔషధము. జిల్లాలోని కలెక్టర్లు అందరు జనులకు ఈ సంగతి తెలియజేయడంలో స్ఫూర్తిగా వుండిరి. ఈ రోగ నిరోధకము క్రొత్త పరిశోధన ఆవిష్కారము కనుక, దీనివలన హాని కలుగునని అపనమ్మకము వుండెను. దీని భయమును జనులలో పోగొట్టుటకు ఉద్యోగ అధికారులు మరియు ఉన్నత పదవులలో వున్న యితరులు, తామే టీకాలు వేయించుకొని ఉదాహరణ చూపాలని చెప్పడమైనది. నానాకు కూడా ఈ టీకాల భయముండెను. అప్పుడు నానాకు దీనిని గురించి సంప్రదించుటకు సాయిబాబాయే సురక్షిత సహాయకుడు అని తోచెను. నానా షిరిడీకి వెళ్ళినప్పుడు సాయిబాబా ఈ టీకాలు వేసుకొనుటవలన ఏ హానీ కలుగదు అని హామీ యిచ్చిరి. అలా ఉత్సాహపరుపబడి నానా టీకాలు వేయించుకొనెను. ఆశ్చర్యకరముగ, దీనివలన జ్వరము రాలేదు. వాపు రాలేదు మరియు యితర కీడు ఏమి జరుగలేదు. (సంభవింపలేదు) నానా చందోర్కరు ఉదాహరణ వలన జ్ఞానవంతులు చాలా మంది మరియు వారిప్రేరణచే సాధారణ జనులు టీకాలు వేయించుకొని అంటు వ్యాధి నుండి ప్రతిరక్షణ పొందిరి. బాబాయందు నానా విశ్వాసము బలపడెను. మరియు షిరిడీ వెళ్ళడము అధికమయ్యెను.

**ఒక పర్వత ప్రాంతమున చిక్కుకొనుట :**

కొన్ని రోజుల తర్వాత నానా సాహేబు నిస్సారమగు, నీడలేని నీళ్ళులేని హరిశ్చంద్ర పర్వతమునకు వెళ్ళెను. వేసవికాలపు మండుటెండలో నానా సాహేబు

సగము దూరము వెళ్లుసరికి యెండ తన ప్రభావమును చూపెను. నానా దాహముతో వేదన చెందెను. కాని నీరు ఎక్కడ కనబడలేదు. విశ్రమించుటకు నీడ లేదు. ఒక రాతి బండమీద కూర్చుని నానా, సాయిబాబా యిక్కడ వున్న యెడల ఆయన నిశ్చయముగ నాకు నీరు లభించునట్లు చేయుదురు అని గట్టిగా కేక వేసెను. నానా స్నేహితుడు, శ్రీసాయిబాబా వందల కొలది మైళ్ళ దూరమున షిరిడీలో వున్నారు కావున నీ సందేహార్థక శబ్దముల వలన లాభములేదు. నీవులేచి ముందుకుగాని, వెనుకకుగాని నడవటానికి ప్రయత్నించుము అని పలికెను. కాని దప్పిక బాధతో వున్న నానా కొంచెము కూడా ముందడుగు వేయలేకపోయెను.

ఈ సమయమునందు సాయిబాబా షిరిడీలో మసీదులో కూర్చొని వుండిరి. అక్కడ వున్నవారితో బాబా యిలా పలికెను: 'మనమేమి చేయవలెను. నానా దాహముతో వున్నాడు. అతను నీటికై తాపత్రయపడుచున్నాడు. వేసవి వేడి ఎక్కువగా వున్నది. కొద్దిగానైనను నీరు అతనికి యివ్వవలెను' మసీదులో వున్నవారికి బాబా మాటలు అర్థము కాలేదు.

**ఉపశమనం :**

పర్వతముపైన కొంత తడవు నిశ్శబ్దముగా వాడిన ముఖముతో వున్న నానా తలపైకి యెత్తి చూసి, ఒక భిల్లుడు వెళ్లుట చూసెను. 'ఓ స్నేహితుడా'యని నానా కేకవేసెను. 'నాకు మిక్కిలి దాహము వేయుచున్నది. త్రాగుటకు కొంచెము నీళ్ళు దొరుకునా?' యని యడిగెను. ఆ భిల్లుడు 'మీరు కూర్చున్న బండరాతి క్రింద నీరు వున్నది' యని చెప్పి వెడలిపోయెను. నానా స్నేహితులు చాలా ప్రయత్నముతో నానా కూర్చున్న బండరాతిని జరిపారు. ఆశ్చర్యకరముగా ఒక వ్యక్తి దాహము తీర్చుటకు సరిపోవు మంచినీరు వుండెను. ఎవరికైనను అచ్చట నీరుగలదను సంగతి యెలా తెలియును? నీరు అచ్చటికి ఎప్పుడు ఎలా వెళ్ళెను అను సంగతి ఎవ్వరికి తెలియును? నానా సాయిబాబాయే అచ్చట నీరు లభించునట్లు చేసిరి అని గ్రహించెను.





కొద్ది రోజుల తర్వాత నానాసాహేబ్ షిరిడీ వెళ్లినపుడు బాబా నానాతో పలికిన మొదటి మాటలు 'నానా నీకు నీరు దొరికినదా?' నానా ఆనందబాష్పములు రాల్చెను. నానాకు బాబాపై నమ్మకము మిక్కిలిగా బలపడెను. అచ్చటనున్న బాబా భక్తులు ఆ రోజు బాబా నానా దప్పిక ప్రసక్తిని తెచ్చారు అని నానా సాహేబుకు చెప్పారు. అప్పటి నుంచి నానా సాహేబు తనను పూర్తిగా సంరక్షణలో వుంచారు. బాబా తలంపులే యెప్పుడు కలిగియుండెను.

# 12. ఎప్పుడు లీలలు లీలలు కావు

## బాబా తన భక్తులను కనిపెట్టుకొని యుండుట

(శ్రీసాయిబాబా జీవితచరిత్రయందలి ఈ అధ్యాయము బాబా, తన భక్తుల క్షేమములను ఎలా కనిపెట్టుకుని యుండువారో అనుదానిని గురించి కొన్ని సంఘట లను తెలుపును. బాబాగారి లీలలు సంభవించుట, తన శక్తివలన కాదని చెప్పువారు. తనకేమి సంబంధములేదని పలికిరి. దీనిని తనదైన ధోరణిలో తెలుపువారు)

తీర్థయాత్రలు చేయుటకు యిష్టపడు నానా చందోర్కరు దట్టమైన అడవిలో పద్మాలయ అను స్థలమున వున్న గణపతి ఆలయమును దర్శించుటకు బయలుదేరెను. రైళ్ల రాకపోకలు ఆలస్యము వలన చందోర్కరు చేసిన ఏర్పాట్లు తారుమారయ్యెను. అందువలన నానా అడవిలో వున్న దేవాలయమును చేరుటకు కాలి నడకన బయలుదేరెను. అప్పుడు సమయము రాత్రి 7 లేక 9 గం॥లు. 7 లేక 8 మైళ్ళు దూరము వరకు నడువవలసివచ్చెను. సాధువు గోవింద్‌బువా, ఆలయమునకు కొద్ది దూరములో మఠములో నివసించుచుండెను. గోవింద్‌బువా ఆలయమును మూసివేసి, తన మఠమును రాత్రి 10గం॥ల లోపల చేరును. నానా సగము దూరము నడచునప్పటికే అలసిపోయెను. ఆకలితో నుండెను. దేవాలయముననే ఆహారము దొరుకును. కాని 10 గం॥లకు ముందు చేరుటకు వీలుకాదు. ఇట్టిక్లిష్ట పరిస్థితులలో నానా బాబాను ప్రార్థించెను. నాకు యీ ప్రయాణము చివరన ఒక గిన్నెడు తేనీరు దొరికినను తృప్తియే'

**నిండు గిన్నె :**

కష్టముతో నడక సాగించి రాత్రి 10గం॥లకు తర్వాత దేవాలయము చేరిరి. వారి రాకను ముందుగానే సూచింపలేదు కావున వారు దేవాలయమునందు దేనిని యెదురుచూచుటకు వీలుకాదు. అయినను వారు దేవాలయమునకు సమీపమున రాగానే గోవింద్ బువా యిలా బిగ్గరగా పలికెను 'నానా వచ్చారా?' వారి రాకను ముందుగానే ఎలా తెలియును అని అడిగినప్పుడు గోవింద్ బువా, శ్రీసాయిబాబా





కొంచెము ముందుగానే తనకు బుద్ధిలో తోచునట్లు చేసిరని చెప్పెను. 'నానా చాలా దూరము నుంచి కాలినడకన వచ్చుచున్నాడు మరియు చాలా అలసట చెందియున్నాడు. ఒక గిన్నె నిండుగా తేనీరు నుంచుము' అందువలన బువా నానా ముందర తేనీరుగిన్నె నుంచెను. నానా అతని స్నేహితులు త్రాగిరి.

తన మేరకు శ్రమలేనిదియు, కాలాంతరములకు అతీతమైనదియు అయిన పరిమితిలేని శ్రీసాయిబాబా యొక్క సర్వజ్ఞతమును 'దైవీక సర్వజ్ఞత'యనియే చెప్పవలెను. అది యెల్లప్పుడు సాయిభక్తుల మేలుకొరకు, అతి సూక్ష్మముగా కూడా పనిచేయును.

**సరియైన సమయములో అందిన సంగతి :**

నానా సాహేబు మరియు ఒక కీర్తనకారుడు (గ్రంథముల నుంచి సంగీత రూపమున సంఘటనలను వినిపించువాడు) ఒక రోజు షిరిడీలో వుండిరి. వారు వెంటనే కోపర్గాంలో సరియైన సమయమునకు రైలును అందుకొనవలసి వచ్చెను. కీర్తనకారుడు అహమ్మదునగరులో కొన్ని ముఖ్యమైన కార్యక్రమములకు వెళ్లవలసి వచ్చెను. కాని బాబా వారిరువురికి ఆహారము తీసికొనిన పిమ్మట వెళ్ళమనిరి. కీర్తనాకారునికి బాబాయందు నమ్మకము లేనందున వలన ఆహారము భుజింపకయే వెంటనే కోపర్గాం వెళ్లిపోయెను. నానా సాహేబు బాబా సర్వజ్ఞతయందు పూర్తిగా నమ్మకముంచి ఆయన కారుణ్యమునందు ఆనందము నొంది నెమ్మదిగా ఆహారము గైకొని అర్ధ గంట తర్వాత బాబా వద్ద సెలవు పుచ్చుకొని కోపర్గాం బయలుదేరెను. తను కోపర్గాం చేరుసరికి రైలు బండి యింకను రాలేదు. నిశ్చయముగా బాబాకు ఈ సంగతి తెలియును. నానాకు సౌకర్యము కలుగజేసెను. కీర్తనకారునికి నమ్మకమను పాఠమును బోధించెను.

నానా సాహేబు ఒక రోజు కలెక్టరుకు మరియు యితర తన సిబ్బందిని కలవవలసి వచ్చెను. దానికొరకై నానా సాయిబాబాను తనకు షిరిడీ వదలుటకు సెలవు కోరెను. కాని బాబా ఆరోజు నానాను పంపలేదు. షిరిడీలోనే వుంచెను. మరుసటి రోజు అనుమతియిచ్చెను. ఎవరైనను, నానా సర్కారు అనుమతి లేక

సెలవు తీసికొనిన యిబ్బందులు పాలగునని తలచెదరు. కాని, నానా కోపర్గాం చేరుసరికి కలెక్టరు యింకను రాలేదని తెలుసుకొనెను. కలెక్టరు తన సిబ్బందికి ఒక రోజు తరువాత వచ్చెదనని తంతి ద్వారా తెలిపెను. బాబాకు తంతిశాఖ సహాయము లేకయే కలెక్టరు రాక వాయిదా పడెనని తెలియును. ఈ సంగతిని బాబా తన అంకిత భక్తుని మేలుకొరకు వినియోగించిరి.

బాబాగారి సహాయము ఈ సాధారణ సంగతులైన బండి రాకపోకలు, తనపై అధికారి వచ్చు స్థలములకు సకాలములో చేరుట యివిగాకుండ, తన భక్తుని జీవన్మరణ క్లిష్ట సమస్యల నుండి కూడా రక్షించిరి.

సుమారు 1904 సం॥న నానా సాహేబ్, జామ్మేరులో డిప్యూటీ కలెక్టరుగా వుండెను (షిరిడీకి 100 మైళ్ల దూరమున వున్నది) నానా కుమార్తెకు ప్రసవ సమయము వచ్చెను. వైద్య సహాయము కావలసి ఒక క్లిష్టపరిస్థితిలో వుండెను. ప్రసూతి నొప్పులతో బాధపడుచుండెను. ఈ సంగతి బాబాకు తెలియబరచ లేనప్పటికిని, బాబా రామ్‌గిరి గోసావియను సాధువును పిలిచి, కొంత ఊదినియిచ్చి, జామ్నేరుకు తీసుకువెళ్ళమని చెప్పారు. సాధువు తన దగ్గర 2 రూ॥లు గలవని జలగాం వరకు వెళ్ళుటకే సరిపోవునని చెప్పెను. జలగాం నుండి జామ్మేరు సుమారు 30 మైళ్ల దూరములో వున్నదని చెప్పెను. బాబా అన్ని సరిగా అమరును, కావును వెళ్ళుమని చెప్పిరి. సాధువు జలగాం చేరుసరికి అతని వద్ద 2 అణాలు మాత్రమే వుండెను. కాబట్టి కష్ట దశలో వుండెను. ఇంతలో ఒక ఆఫీసు బంట్రోతు దవాలీ దుస్తులను ధరించి షిరిడీ నుంచి వచ్చిన గోసావి ఎవరుయని కేక వేసెను.

ఆ బంట్రోతు నానా సాహెబు కార్యాలయం నుండి పంపబడెనని చెప్పుచు, గోసావిని చక్కని టాంగాలో కూర్చుండజేసి డిప్యూటీ కలెక్టరు నానా సాహేబు బంగళా దగ్గర వదలిపెట్టెను. రామ్‌గిర్ బండి నుంచి దిగిన వెంటనే బంట్రోతు టోంగా అదృశ్యమయిపోయెను. రామ్‌గిర్ నానా వద్దకు వెళ్ళి ఊదినిచ్చెను. ఆ ఊది ప్రభావము వలన నానా కుమార్తెకు సుఖ ప్రసవమయ్యెను. సాధువు గోసావి




నానా సాహేబు వద్ద బంట్రోతు టాంగాను గురించి చెప్పెను. నానా సాహేబ్ ఆశ్చర్యపడెను. ఎందులకనగా తాను ఎవరినీ రైల్వేస్టేషనుకు పంపలేదు. షిరిడీ నుంచి ఎవరైనను వచ్చుచున్నారా అను సంగతి తనకు తెలియదు.

తన బిడ్డలైన భక్తులను లౌకిక విషయములలో మాతృసంరక్షను ఒసగిన బాబాగారు వారి ఆధ్యాత్మిక అభిరుచులను అలక్ష్యము చేయుదురా? అలాకాక వారు యెప్పుడు అట్టి భక్తులకు నమ్మకము ప్రోత్సహించి ఆధ్యాత్మిక నిచ్చెనలో పైమెట్టుకు తీసుకొని వెళ్ళెదరు. ఎందులకనగా వారు దానికి తగినవారు (యోగ్యమైనవారు) బాబాగారు అప్పుడప్పుడు తన అసంతృప్తిని యిలా వెల్లడించేవారు. జనులు నా దగ్గరకు కాకుల వలె అల్పమైన లౌకిక విషయములను కోరుటకు వచ్చెదరు. కొందఱు మాత్రమే 'హంసల వలె నా దగ్గర విలువైన జ్ఞాన రత్నములు, పరమానందము పొందుటకు వచ్చెదరు' బుద్ధుడు, జీసెస్, మరియు యితర విశిష్ట అవతార పురుషుల వలె బాబాగారు విలువైన నైతిక మరియు ఆధ్యాత్మిక బోధలను వారి వద్ద వచ్చినవారికి విశేషముగా బోధించిరి.

# 13. జనన మరణములపై అధికారము ఆపదల శ్రేణి (వరుస)

ఇంతకు పూర్వము పేర్కొనబడిన నానాసాహేబు కుమార్తె కొద్ది నెలలోనే తన శిశువును కోల్పోయెను. అంతకు కొన్ని నెలల క్రితము ఆమె భర్త మరణించెను. తాను 17 సం॥ల ప్రాయముననే సంతానములేని వైవిధ్యము వహించెను, ఈ సంఘటనలు నానా కుటుంబమును వ్యాకుల పరచెను. కొంత సమయము తరువాత నానా తన కుటుంబముతో షిరిడీ వెళ్ళి బాబా ముందర చింతక్రాంతులై కూర్చొని యుండెను.

బాబా : నీవు ఎందులకు నిశ్శబ్దముగా వున్నావు?

నానా : మీకు అన్నీ తెలుసు. మీ రక్షణలో వుండగా యిన్ని ఆపదలు, శిశువు మరియు అల్లుని మరణములు మాపై బడనేల?

బాబా : నీకు శిశువుపై మమత గలదేని, వీటి కొరకు నా వద్దకు రావలదు. ఇవి నా ఆధీనములో లేవు. ఇవి అనగా శిశువు జననము, బంధువుల మరణము, పూర్వకర్మపై ఆధారపడి యున్నవి. ఈ జగత్తును సృష్టించిన పరమేశ్వరుడు కూడా వీటిని మార్చలేడు. భగవంతుడు సూర్యుని చంద్రుని నీవున్న స్థలమునకు రెండు గజముల దూరమున వుదయింపమని చెప్ప వీలగునా? ఆయన చేయలేడు, చేయడు కూడా. అది క్రమభంగమునకు, వినాశనమునకు దారితీయును.

నానా : అలాగైనచో ఎలా మీరు ఒకరికి మగశిశువును జనించును అని చెప్పినచో అతనికి మగ సంతానము కలుగుచున్నది? మరియు ఒకనికి మీరు వుద్యోగము ప్రాప్తించును అని చెప్పిన అతనికి ఎలా వుద్యోగము దొరకుచున్నది? ఇవన్నియు మీ చమత్కారములు గావా?

**లీలలుగావు!**

బాబా: నానా అలా కాదు నేను ఏమియు లీలలు చేయుటలేదు. నీ గ్రామములో నీకు జ్యోతిష్యులు గలరు. వారు రెండు లేక నాలుగు రోజుల భవిష్యత్తును గణించి





రాబోవు దానిని సూచించెదరు. వాటిలో కొన్ని ఫలించును. నేను వీటికన్నా ముందర భవిష్యత్తును చూచెదను. నేను చెప్పునది సంభవించుచున్నది. నాది కూడా ఒక విధమైన జ్యోతిష్యమే. కాని మీరు జనులు దీనిని అర్థము గావించుకొనరు. మీకు నా పలుకులు లీలలుగా గోచరించును. ఎందుకనగా మీకు భవిష్యత్తు తెలియదు. అందువలన మీరు సంఘటనలను నా లీలలకు ఋజువుగా యెంచెదరు. నాపై భక్తి సలిపెదరు. నేను మీ మర్యాదను, భక్తిని తిరిగి భగవంతునికి అర్పించి, మీకు సత్ఫలితములు కలుగవలెనని కోరెదను.

'శరణాగతియే ఆవశ్యకమైన రక్షణ' భగవద్గీతలో చెప్పబడిన వాగ్దానము.

ఈ బాబా పలుకులు లీలలు పనిచేయునను నమ్మకమునకు ప్రతికూలముగా బుద్ధ భగవానుని నిషేధము జ్ఞప్తికి వచ్చును. ఐనను ప్రజల అభిప్రాయములో బుద్ధ భగవానులు చాలా లీలలు ప్రదర్శించిరి. బుద్ధుని మరియు కృష్ణునిలో దృశ్యమున కనబడు ఈ స్వవచన విరుద్ధము (Self-Contradiction)నకు స్పష్టీకరణ (Explanation) గలదు. ఇకముందు రాబోవు అధ్యాయములలో వీటికి ఉదాహరణలిచ్చుటకు ప్రయత్నము చేయబడును. ఇప్పటికి యిచ్చట ఈ విధముగా చెప్పినచాలును – మానవాతీతమైన కారకత్వము (Superhuman agency) కొన్ని రూఢియైన వాస్తవములను ఏర్పరచి వున్నది అని బాబా సూచించిరి. వాటిని మానవుడు అంగీకరించి మరియు ఎదుర్కొనవలెనని పలికిరి. బాబాగారు తరచుగా కబీరు పలికిన వాటిని సూచించుచుండిరి

'నీవు భగవంతుడిచ్చిన దానితో సంతృప్తి చెందవలెను'

'నమ్మకము మరియు ఓర్పు కలిగియుండుము'

మరియు సాయిబాబా ఉదాహరణలతోను/ అనుభవపరముగా యిలా సూచించిరి.

ఒక వ్యక్తికి జీవితములో ఇప్పుడు ఇకమీదట నిజమైన సంతోషము/ విజయమును తనయొక్క వాంఛలను గ్రహింపక, వాటిని వదలివేసి– భగవంతుడు లేదా గురువు

వద్ద పూర్తి శరణాగతి చేసినయెడల పొందగలడు. బాబా తన కూర్చు భక్తులకు వారి అవసరములను పూర్తి జేయుచు, వారికి ఈ శరణాగతి చేయుటలో తోడ్పడిరి. శ్రీకృష్ణుడు యిలా చెప్పియుండెను కదా– ఎవరు శరణాగతి చేసి తననే ఎల్లప్పుడు పూర్తినమ్మకముతో స్మరించుచుందురో, వారి క్షేమమును తాను గమనించుచుండును.





# 14. కామమును జయించుట యెట్లు?

**బాబాగారి నిర్దేశములు :**

తృప్తి చెందుట, పరిత్యాగము మరియు శరణాగతి– యివే కాకుండా యింకను కొన్ని పాఠములను బాబా నానాకు నేర్పిరి. కామము క్రోధము మొదలగు మనలో వున్న శత్రువులను జయించుట, స్త్రీలు, ధనములచే ఆకర్షింపబడుట, కోపము, లోభము (దురాశ) మోహము (భ్రాంతి) గర్వము, మరియు అసూయ (ఈర్ష్య) – వీటిని గురించి పూర్తిగా చెప్పి మరియు బాబా తాను బోధించిన పాఠములను త్రోసిపుచ్చినయెడల లఘు శిక్షను / లేక మందలింపు చేసిరి.

ఒక రోజు నానాసాహేబు బాబా ప్రక్కన మసీదులో కూర్చుని యుండెను. ఆ సమయమున ఒక ముస్లీము యువతి తన ముఖమునందలి ముసుగును తీసివైచి బాబా పాదములకు నమస్కరించెను. కొద్ది క్షణముల లోనే తిరిగి ముసుగు ధరించెను. నానా సాహేబు ఆ యువతి అందమునకు ఆకర్షింపబడి, మరల ముఖమును చూడగోరెను. ఆ యువతి బయటికి వెళ్ళిన తరువాత బాబా తొడను చరిచెను. బాబా, నానాను అతడి తొడను చరచుటకు కారణము తెలియునా యని యడిగెను.

**అంతర్సౌందర్యము (అంతర్ సౌందర్యము) :**

నానా : నా గురువు సర్వజ్ఞత నుండి నేను యెలా దాచగలను? నేను మీ యెదుట వున్నప్పుడు ఎలా అటువంటి అధమమగు ఆలోచనలు నా మనమును ఏలుచున్నవని అర్థము కాలేదు

బాబా : ఏమైనను నీవు మానవమాత్రుడివి, కదా నీ శరీరము కోరికలతో కూడియుండును. ఒక అందమైన వస్తువు కనుమేరలో వచ్చినప్పుడు అవి పైకి లేచును. మంచి రంగులతో కూడి పసందైన చాలా దేవాలయములు లేవా? మనము అచ్చటికి వెళ్ళి బాహ్యమైన వాటిని మెచ్చుకొనెదమా లేక లోపల వున్న భగవంతుని ఆరాధించెదమా? నీవు భగవంతుని వీక్షించునపుడు బాహ్య సౌందర్యమును నీ మనసు లక్ష్యము చేయునా? దేవాలయములో భగవంతుని చూచునట్లే అన్ని

వస్తువులయందును భగవంతుని కనుగొనవలెను. ఒక వ్యక్తి రూపమును చూచినపుడు దాని బాహ్య సౌందర్యమును గాని, వికారమునుగాని చూచుటలో నిమగ్నము కాకూడదు. భగవంతుని రూపమును, నైజమును గమనించుటలో ఏకాగ్రత వహించవలెను. బాహ్య సౌందర్యమును చూచుటలో తప్పులేదు. కాని దానిని సౌందర్య దృష్టితో భగవంతుని శక్తిని వినయముతో కూడుకున్న భక్తిపూర్వక భయములతో చూడవలెను. ఎలా భగవంతుడు అచ్చట నివసించును మరియు దానిని మెచ్చుకొనవలెనను కోరిక కలుగవలెను. నానా, నీవు ఈ విధముగా ఆలోచించి వుండినయెడల ఆ యువతి ముఖము రెండవసారి చూడవలెనను కోరిక నీ మనస్సులో ప్రవేశించియుండదు. దీనిని జాగ్రత్తగా మనస్సులో పదిలము చేయుము.

### ఒక విలక్షణమైన యువ యోగిని :

నానా బాబా చేసిన ఈ బోధను మనస్సులో వుంచుకొని జాగరూకత వహించెను. వినయ పూర్వకమగు భక్తిని ఒక అందమైన బన్నూ మాయి అను ముస్లీము యువతి యందు వ్యక్తపరచుటకు అవకాశము లభించెను. ఆమెకు వయస్సు 20 సం॥లు మాత్రమే. కాని ఆమె ఉన్నతముగా అభివృద్ధియైన ఆధ్యాత్మిక స్థితిలో వుండెను. తన తల్లిని బోడీగాంలో వున్న యింటిలో వదలిపెట్టి తాను నగ్నముగా అని స్థలములయందును తిరుగుచుండును. మరియు చాలాసార్లు తనను ముళ్ళతోకూడిన నాగజెముడు చెట్ల పొదలలో మరుగుపరచుకొనును. శరీరము ఆ చెట్ల ముళ్లు అనేకము తన శరీరములో గుచ్చుకొన్నను, వాటిని బయటకు తీసివేయుటకు లక్ష్యము చేయదు. ఆహారమును నిద్రను కూడా లక్ష్యపెట్టదు. ఆమె తల్లి మరియు గ్రామజనులు, ఆమెకు పిచ్చిపట్టినదని నమ్మియుండిరి. కొందరు వ్యక్తులు మాత్రమే ఆమెను యోగిని యని నమ్మిరి. వారిలో నానా సాహేబు వొక్కరు. ఆమెను ఒక ప్రదేశములో కూర్చుండజేసి, కొలుచుట కఠినమైన కృత్యమని నానాకు తెలియును. దీనిని నెఱవేర్చుకొనుటకు నానా బాబాగారి అనుమతిని మరియు ఆశీర్వాదమును వేడెను. బాబా ఆమెను చూడనవసరము లేదని చెప్పారు. కాని నానా పట్టుదలను





చూచి ఆమె దర్శనము లభించునని హామీ యిచ్చారు.

### ముళ్ళ పొదల్లో యోగిని :

నానా సాహేబు యోగిని వసియించు గ్రామమునకు వెళ్ళి గట్టి ప్రయత్నము చేసెను. కాని ఆమెను చూడ వీలుకాలేదు. గ్రామస్థులకు ఆమె వునికిని గురించి అడిగెను. కాని కొందరు దీనిని నిరసించిరి. నానా ఆమెను గురించి వాకబు చేయుటకు గ్రామస్థులు అయిష్టము చెందిరి. నానా తన ఈ కార్యము జయప్రదము కాదని నిరాశచెందజొచ్చెను. కళ్ళుమూసుకుని బాబాను ధ్యానించెను. కళ్ళు తెరవగానే రోడ్డు మీదు 'బన్నూమాయి' కనిపించెను. ఆమెకు నానా నమస్కరించి ఆమెపై గ్రుచ్చుకొన్న ముళ్ళను తీయుటకు యత్నించెను కాని ఆ యోగిని నాగజెముడు ముళ్ళపొదలోనికి పరిగెత్తుకొని వెళ్లెను. నానాకు ఆమెను వెంబడించుటకు వీలుకాలేదు. ఆమె కనుమరుగయ్యెను. నానా తనతో ఒక స్నేహితుని తీసుకొని వెళ్లెను. అతను నానాను అహమ్మదునగరుకు మరలి వెళ్ళుటకు ప్రేరేపించుచుండెను. కాని నానా విస్తారముగా సేవచేయుటకు సిద్ధపడి వుండెను. ఒక గుడారమును ఏర్పరచెను. అందులో వెచ్చని నీళ్ళ స్నానమునకు కావలసిన వస్తువులను సమకూర్చెను. వెచ్చని నీళ్ళు సుగంధ తైలము, కుంకుడుకాయ పొడి, క్రొత్త చీర, రవిక, కొంత బంగారముతో కూడిన మెడలోని హారము, మంగళసూత్రము మొదలగునవి. నానా బాబా ఆశీర్వాదముపై ఆధారపడి వుండెను మరియు బాబాను ప్రార్థించెను.

### వింత దర్శనము :

ఒక తృటిలో యోగిని తిరిగివచ్చి యే ఆహ్వానము లేకనే గుడారములో ప్రవేశించెను. స్నానము చేసి బట్టలు ధరించెను. హారమును కూడా ధరించెను. నానా ఆమె పాదములపై బడి పూజించెను. వెంటనే ఆమె లేచి, వస్త్రములను, హారమును తీసివేసి అదృశ్యురాలయ్యెను. గ్రామములో ఈ వార్త వ్యాపించెను. బన్నూమాయి వస్త్రములను, హారమును, ధరించి గొప్పగా మారిపోయెను అను వార్తను విని ఆమె తల్లి గుడారమును ఏతెంచి, అన్ని వస్తువులను చూచెను. తరువాత

ఆమె నానాను దుర్భాషలాడెను. నానా అల్పమగు కోరికలతో తన కుమార్తెను ఉపగమించెనని చెప్పెను మరియు తన కుమార్తె మార్పు చెందటం బాబాగారి శక్తి వలననే అని నమ్మలేదు. ఎట్టకేలకు, ఆమె కుమార్తెకు బహుకరింపబడిన అన్ని వస్తువులను తీసుకొని వెళ్లుటకు అనుమతించి ఆ తల్లిని శాంతింప జేసిరి.

నానా సాహేబు ఆ గ్రామములలో వున్న ఒక దేవాలయములో విశ్రాంతికై, ఆహారము గైకొనుటకై వెళ్లెను. గర్భగుడిలో లోపల తాళము వేసుకొని, ఆ దృశ్యముతో రాత్రియంతయు గడిపెను. ప్రాతఃకాలమున కళ్ళుమూసుకుని, నానా బాబాను యిలా ప్రార్థించెను. 'ఉదయమున గ్రామమును వదలివెళ్ళుటకు పూర్వము మరల ఆ యోగిని దర్శనమును కలిగింపుము' నానా కళ్ళు తెరవగానే లోపల తాళము వేసియున్న గర్భగుడిలో (ఏ సామాన్య మానవునికి అలా ప్రవేశించుట వీలుకానిది) బన్నుమాయి కూర్చొని యుండెను. నానా యోగిని పూజించెను. తరువాత ఆమె అదృశ్యమయ్యెను.





# 15. శ్రీసాయిబాబా జాతక జోడన

**భక్తుడు ఒసగిన 24 గం॥లు వ్యవధి :**

ఉన్నతమైన సిద్ధులు, గొప్ప ఆత్మసాక్షాత్కార సంపన్నులగు శ్రీసాయిబాబా జడజీవులను ఆధ్యాత్మిక మార్గములో నడపుటను లక్ష్యముగా గొన్నవారు. వారు ప్రజల అభిరుచులు అల్పమైనదిగా వున్నను లేక గొప్ప ప్రాముఖ్యము గలవిగా వున్నను వారి రక్షణకై విశదమైన సూత్రములను జారీ చేసిరి.

పుత్రికల వివాహము విశేషముగా ఎవరు ఎక్కువగా పుత్రికల సంతతి వలన కంపించిపోయెదరో వారిచే రెండవశ్రేణిగ పరిగణింపబడినది. సాయిబాబాగారి సహాయము భక్తులకు వారికి అత్యంత ప్రీతిపాత్రులుగా చేసినది. వారు సాయిబాబాను ప్రేమతో 'అయీ (తల్లి)' అని పిలిచిరి. బాబాగారు వివాహములను కుదిర్చినపుడు వారిని జాతకములను జోడించు 'అయీ లేక మమ్మ' అని చెప్పెడివారు. ఈ నామధేయ సార్థకత బాబాకు ఎలా కుదిరెనో ఈ క్రింది కొన్ని ఉదాహరణల వలన తెలియనగును.

కొలాబాకు చెంది జి.డి. పండిట్ అనునతడు సరియైన వరునికై రెండు/ మూడు సం॥లు వెదుకుచుండెను. చివరకు పండిట్ పదునైదు రోజులలో వరుడు దొరికిన, షిరిడీ యాత్ర చేసెదనని ప్రతిన బూనెను. తరువాత ఒక తగిన యువకుడు దూరప్రదేశమగు హైదరాబాద్ నుండి తనంతట తానే పండిట్ గృహమునకు వచ్చెను. అతను పండిట్ కుమార్తెను యిష్టపడి పదునైదు రోజులలోపున వివాహము చేసికొనెను.

**అసహాయకులకు సహాయము :**

ఒక పేద అనాథ బాలిక తనకు వరుని వెదుకుటలో చాలా కష్టములు ఎదుర్కొనవలసి వచ్చెను. తరువాత ఆ బాలికకు సాయిబాబా సచ్చరిత్రను, భక్తితో పారాయణము చేయుటకు సలహా యివ్వబడెను. ఆ బాలిక పారాయణము ప్రారంభించెను. మరుసటి దినము ఒక వ్యక్తి అచ్చటికి వచ్చి, ఆ బాలికయందు ఆసక్తి చూపి, వివరములు సేకరించి ఒక వారము లోపుగా వివాహము చేసికొనెను.

ఇవి సాధారణ సంఘటనలు. బాబాగారు నిగూఢముగ అనివార్యమగు శక్తితో నిస్సందేహముగ, జోక్యము కలుగుజేసికొనిన కొన్ని సంఘటనలు యీ కింద యివ్వబడినవి.

శ్రీసాయిబాబా భక్తుడు గణేశ్ కేశ్ రేగే దీన పరిస్థితులలో (హోల్కరు స్టేట్‌లో అమీన్‌గా వుండిరి) సాయిలీలా పత్రికలలో పుత్రిక సంతానం ఎక్కువగా గలవారి కష్టములను గురించి వ్యసనకరముగా వ్రాసెను. వివాహము చేయుటకు కుమార్తెలు లేని పరిస్థితియె స్వర్గము అనియు వ్రాసెను. ఆయన తన నాలుగవ కుమార్తె పెళ్ళి కొరకు సెలవు తీసుకుని మిక్కిలి ప్రయాసపడెను. కొన్ని సమయములందు పెళ్ళి ప్రయత్నము సఫలము అగునట్లు కనిపించును కాని ఏదో ఒక దురదృష్టము అతని నమ్మకమును చెల్లాచెదురు చేయును.

**ఆదేశవాణి :**

ఒక రోజు కేశవ్ రేగే అంజన్‌గాన్‌లలో కూర్చొని వున్నప్పుడు జిరాపూర్ వెళ్ళుము అని అదృశ్యవాణి వినిపించెను. భక్తులకు సహాయము చేయుటలో సాయిబాబాగారి విశిష్ట పద్ధతులలో అశీరరవాణి పంపుట ఒక వాడుక. అది బాబాగారు పలుకలే యని భక్తునిలో దృఢ నమ్మకము కలిగించును. అందువలన రేగే యిది వివాహము కుదుర్చుటకు బాబాగారి సందేశమే యని గ్రహించి, నిశ్చయించుకొనెను. కాని జిరాపూర్ వెళ్లుట వలన ఏమి వుపయోగము? అతనికి అచ్చట యెవరూ తెలియదు మరియు పలుకుబడి లేదు. అతను సంభ్రమ చెందుచుండగా యింకొక ఆశ్చర్యకరమగు సంగతి తెలియవచ్చెను– జియాపూర్ పనిలో చేరమని వుత్తరువు వచ్చెను. ఇచ్చట బాబా యొక్క అదృశ్య సహాయము, తన ఆదేశమును అమలుపరచుటకు రేగేకు లభించెను. ఉత్తరువు ప్రకారము రేగే జియాపూర్‌లో, పనిలో చేరెను. ఆ కొత్త స్థలములో వివాహమునకు సందర్భములు వెదుకసాగెను. తరువాత కొంతదూరములో ఉన్న సోయల్ అను గ్రామములో తగిన వరుని కనుగొనెను. బాబా యొక్క అదృశ్యవాణి వినిపించిన ఒక నెలలో తన కూతురి పెళ్లి జరిగెను.





**వరుని గురించి తెలుపుట :**

శ్రీయుతులు గణేశ్, డి. వైద్యా యొక్క చిన్న కుమార్తెకు వివాహము చేయుటకు సమయము వచ్చెను. పలుసార్లు చేసిన ప్రయత్నములు ఫలింపక కుమార్తె తండ్రి ఆందోళనచెందెను. ఒక రోజు వుదయము బాబా వైద్యకు కలలో కనిపించి యిలా పలికిరి: 'ఎందుకు నీవు ఆందోళన పడెదవు?

'కేశవదీక్షితు'కు కుమారుడు వున్నాడు, యని ఆ బాలకుని రూపమును చూపించిరి. వైద్య తనకు దీక్షిత్తు మరియు అతని కుమారుడు యెవరని తెలియనందున, మిక్కిలి ఆశ్చర్యపడెను. వైద్య యొక్క కుమారుడు తండ్రితో తన కార్యాలయములో స్వప్నమున చూచిన తీరున కేశువుని కుమారుడు దీక్షిత్ యను నతుడు గలడని చెప్పెను. అతని కులమును గూర్చి తెలుసుకొనవలెననియు చెప్పెను. తరువాత అన్ని సంగతులు అనగా కులము, యిష్టము, జాతకములు కుదురుట యివన్నియు వాకబు చేసి కేశవ్ దీక్షిత్ కుమారుని కనుగొని, రేగే కుమార్తెకు వివాహము జరుపబడెను.

**వరకట్నముపై ఆకర్షణ :**

రాబోవు సంఘటన యింకను వింతైనది. శ్రీగోపాల్‌గణేశ్ శిరియాన్ 1911 సం॥ నుండి సాయిబాబాకు కూర్చు భక్తుడు. ఇతను తన నివాసస్థలముననే బాబాగారి దర్శనములు పెక్కుసార్లు చేసెను. తన కష్టముల నుండి బాబాగారి ప్రార్థనల ద్వారానే పదేపదే ఉపశమనము పొందుచుండెను. సుమారు 1924 సం॥న ఒక మర్యాదస్థునితో అతని కుమారునికి తన కుమార్తెను కొన్ని సం॥ల తర్వాత వివాహము చేయుటకు ఒడంబడిక చేసుకొనెను. కొలది సం॥ల తర్వాత ఆ కుమారుని విలువ, కళాశాల విద్యనభ్యసించి నందున హెచ్చెను. అతని తండ్రి యింక వేరెక్కడైనను సంబంధము కుదిరిన వరకట్నము ఎక్కువగా లభించును యని యోచించి, ఒడంబడిక నుంచి వెనుదిరిగెను. ఈ సంగతి వినగానే శిరియానునకు కోపము వచ్చెను. తన దుఃఖమును తనతోనే యెప్పుడు వుంటానన్న 'అయి' దగ్గర తప్ప వేరెవరితో చెప్పుకొనగలడు? సాయిబాబా శిరియానుకు నిశ్చయమైన హామీ

యిచ్చారు – 'నీవు చింతపడవలదు. అదే వరుడు యిక రెండు నెలలో నీకు అల్లుడుగా రాగలడు' కొలది సమయము గడచిన పిదప, ఆ కుమారుని తండ్రి యింకొక వధువుకై చేసిన ఏర్పాట్లు విఫలమయ్యెను. రోజులు గడిచిన కొలది ఆ వరుని మనస్సాక్షి (బాబా ప్రేరణ వలన) దృఢ సంకల్పముతో కూడుకొన్నదై తన తల్లిదండ్రులను మొదట తాము యిచ్చిన మాటను ద్రవ్యలాభమునకు జవదాటుట ధర్మబద్ధముకాదని నచ్చచెప్పెను. శిరియాను స్నేహితుడగు ఆ వరుని తండ్రి చివరకు తాను శిరియానుకు యిచ్చిన మాటలను నిర్ధారణ పరచెను. సాయిబాబా చెప్పిన కాల వ్యవధిలోనే వివాహము జరిగెను.

**నిర్ణీత వ్యవధి :**

సాయిబాబాచే ఆయన మహాసమాధి అనంతరము వివాహము కుదుర్చబడిన యింకొక సంఘటనతో ఈ అధ్యాయమును ముగించెదము. శ్రీమోరేశ్వర్ బాలకృష్ణ చౌహాన్ యొక్క సహోదరి వివాహము చేయవలసి యుండెను. 1923 సం॥న ఒక పెద్ద మనిషి, ఆ బాలికను వివాహమాడుటకు యిష్టపడెను. కాని అతను తన సమ్మతమును ఒక లేఖ ద్వారా పంపి ఒడంబడికను పూర్తి చేయవలసి యుండెను. చౌహాన్ తల్లి 6 నెలలు. నిరీక్షించెను. తరువాత ఆమె అసంతృప్తి చెందెను. ఒక రోజు రాత్రి సాయిబాబా చిత్రపటము వద్దకు వెళ్ళి యిలా ప్రార్థించెను:– బాబా నీవు నీ అతిశయ శక్తులను యితరులు అనుభవించునట్లు చేసెదవు. మాకు ఎందులకు అనుభవ జ్ఞానము కలుగనీయవు? నా కుమార్తె యింకను వధువుగా ఉన్నది. వివాహము చేయుటకు ఆందోళన చెందుచున్నాను. నీకు ఏదేని శక్తియున్నచో వివాహము చేయుటకు సమ్మతించి జవాబు రేపు లోపల రావలెను'. ఇది వాస్తవముగా 24 గంటల వ్యవధిలో ఆయన తనదైన లీలతో భక్తుల కోరికలు నెరవేర్చవలెనని యిచ్చిన సూచన. ఇది భక్తుల పాలిట సరియైనదే. ఆ రాత్రి ఆమెకు యిలా స్వప్నము వచ్చెను. మరుసటి రోజు తాను కుమారుని పక్కన కూర్చున్న సమయమున 9గం॥లకు తపాలువాడు వివాహ సమ్మతిని తెలుపు వుత్తరము యిచ్చెను. ఈ స్వప్నమును ఆమె తన కుమారునితో మరుసటి రోజు 9





గం॥లకు వివరించుచుండెను ఆ సమయము తపాలువాడు లోనికి వచ్చి ఒక వుత్తరము పడవేసెను. ఆ వుత్తరము ఆమె చాలా రోజులుగా నిరీక్షించుచున్న సంకోచించు ఆ వరుని వద్ద నుండి వివాహ సమ్మతమును తెలుపుతూ వచ్చినది. సాయిబాబా భక్తురాలు పెట్టిన శోధనలో సఫలము చెందిరి. ఆయన స్వచ్ఛమైన బంగారం!

# 16. సంపద గర్వము

**సాయిబాబా నీతిని నొక్కి చెప్పుట :**

ఒకరోజు సాయిబాబాగారు నానాతో సంపదను గూర్చి సలహా నిచ్చెదను మరియు దానిని జాగ్రత్తగా పాటించవలెనని చెప్పారు. నానా అందులకు సమ్మతించెను.

బాబా యిలా చెప్పెను: 'నీ వశములో నున్నదానిని ఎవరైనను కోరినచో, నీ చేతనైతే ఇవ్వుము. ఇవ్వక పోయినచో కఠినముగ జవాబివ్వకుము. హేళన చేయరాదు. కోపపడరాదు. ఎవరైనను కోరిన వస్తువులు నీ దగ్గరుండియు యిచ్చుటకు నీకు యిష్టము లేకున్నయెడల ఆ వస్తువు నీ దగ్గర లేదని చెప్పరాదు. అటువంటి వక్రమార్గములో పోరాదు. జ్ఞాపకముంచుకొందువా నీవు?

కొన్ని నెలల తరువాత నానాకు కోపర్గాంలో (అహమ్మదునగర్ నుండి షిరిడీ వెళ్లు దారిలో వున్న ప్రదేశము) ఒక సాధువు, దత్త మందిరమునకు మెట్లు కట్టుటకు ధనసహాయము చేయుమనికోరెను. ఈ దత్త మందిరమును నానా షిరిడీకి వెళ్లున పుడు దర్శించును నానా 300 రూ॥లు యెచ్చెదనని చెప్పెను. కాని ఈసారి వచ్చునప్పుడు పైకము తీసుకురాలేదు. సాధువు దగ్గర పైకము తీసుకురానందుకు కారణములు చెప్పవలెను యని, దత్తమందిరమునకు వెళ్ళుటకు యిష్టపడక వేరే దారిలో వెళ్లెను. ఆ దారి ముళ్లతో నిండియుండినది. నానా మరియు అతని స్నేహితునికి ముళ్ళు శరీర యితర భాగములలో పాదములలో గ్రుచ్చుకొన్నవి.

**బాబా ఏమియు పలుకలేదు (మిత్ర దండం అభాషణం) :**

నానా అతని స్నేహితుడు షిరిడీ చేరి మసీదు వెళ్ళిరి. బాబా చాలా సేపటి వరకు నానాతో ఒక మాట కూడా పలుకలేదు. నానా మిగుల వ్యధనొంది బాబాతో 'ఈ నిరాదరణ ఎందులకు?' యని అడిగెను. బాబా ఉపదేశములను విని వాటిని ఉల్లఘించనని మాట యిచ్చి మరచిన వారితో మాటలాడుటకు యిష్టము లేదు అనిరి. నానా తాను వారి బోధనలను జ్ఞప్తి వుంచుకొని ఆచరించుచున్నానని రూఢిగా చెప్పెను.





బాబా! 'మీరు 'సర్కారు' (అనగా దత్తదేవుని)ను చూడక, తప్పించుకుని వేరే మార్గమును అనుసరించుట యెందులకు?

ఎందుకనగా సాధువు 300రూ॥లు కోరును. నా బోధనలను ఆచరించు మార్గము యిదియేనా? నీ దగ్గర పైకము లేకున్నచో సాధువు దగ్గర వెడలి అలాగే చెప్పవచ్చును కదా! ఆయన నిన్ను మ్రింగివేయునా? కాని యిది ఏమి కార్యము, దత్తదేవుని మ్రొక్కక్క వేరే దారిలో పయనించుట? మరియు ముళ్లు నీకు, నీ స్నేహితునికి గుచ్చుకొనుట. నేను అలాంటి వ్యక్తితో ఎలా పలుకను?

నానా తన తప్పుకు పశ్చాత్తాపము చెందెను. భవిష్యత్తులో తన నడవడికలో జాగరూకత వహించెదనని చెప్పెను.

**పవిత్ర వస్తువులకు మర్యాదనిచ్చుట మన కర్తవ్యము :**

దారిలో ప్రతిమలు, ఆవులు కనిపించిన ఎవరైనను వాటిని ప్రదక్షిణము చేసి ప్రార్థింపవలెనని శాస్త్రములు సూచించుచున్నవి. అలాగునే నానా సాహేబ్, కోపర్గాంలో గోదావరి తీరముల వున్న పవిత్ర దత్తదేవుని విగ్రహమును దర్శించి షిరిడీ వెళ్లుచుండెను. ఒకసారి తన బావమరిదితో షిరిడీ వెళ్ళునపుడు, తన బంధువు దత్త భక్తుడయినప్పటికిని, అతనిని గూడ వెళ్లనీయక, ఆలస్యమయిపోవునని తిన్నగా షిరిడీ చేరెను. వారు షిరిడీ చేరునపుడు బాబా నానాపై కోపించెను.

**బిచ్చగాళ్లతో :**

ఇంకొక సందర్భమున బాబా నానాకు యింకొక పాఠము నేర్పిరి.

బాబా నానా ఎవరైనను నీ దగ్గరకు వచ్చి ఏదైనను సహాయము కోరినచో, ఎంతవరకు వీలగునో అంతవరకు సహాయము చేయుము. అతను యింకను అధికముగా కోరినచో, లేదని సాదరముగా జవాబివ్వుము.

కఠినముగా ప్రవర్తింపకుము. నీ వుద్యోగ హోదాను ప్రదర్శింపకుము.

నానా బాబాకు ఆయన సలహాల ననుసరించి ప్రవర్తించెదనని వాక్కు నొసగెను.

6 నెలల తర్వాత నానా కల్యాణ్ తన గృహమున మేడపై వుండెను. ఒక బిచ్చగత్తె నానా గృహమునకు వచ్చెను. నానా భార్య భజాన్ని (వేపుడు ధాన్యముల మిశ్రమము) యివ్వమని పదేపదే తొందరపెట్టుచుండెను. నానా భార్య విసుగుచెందెను. నానా భార్యా తన దగ్గర వున్నవాటిలో సగము భాగము యిచ్చినను, ఆ బిచ్చగత్తె పూర్తిగా ధాన్యము అంతయు కావలెననెను. ఆ స్థలమునుంచి తన అర్జీ పూర్తికానంతవరకు కదలనని చెప్పెను. నానా భార్య నానాకు కబురుపంపెను. నానాకు సంగతి విశదీకరించెను. నానా సాహేబునకు కోపము వచ్చెను. తన నౌకరును పిలిచెను. ఆ బిచ్చగత్తెతో యిలా పలికెను. 'నీవు యిచ్చిన దానిని పుచ్చుకొని తొందరగా వెళ్లకపోయినచో నౌకరు నిన్ను మెడబట్టి యింటి నుండి గెంటివేయును.

**అన్నియు తెలుసు (బాబాకు) :**

నానా మరల షిరిడీ వెళ్ళినప్పుడు బాబా ఏమియు పలుకలేదు. నానా ఏమి విషయమై వుండునా యని ఆశ్చర్యపడి, చివరకు బాబాను కారణమడిగెను.

బాబా : నా సలహా పాటించుటలో గమనములేని వారితో నేను ఎలా పలికెదను?

నానా : నేను ఏ బోధనను మరచిపోయాను?

బాబా : ఆ రోజు బిచ్చగత్తె భజని కొరకు నిన్ను తొందరపెట్టునపుడు, నౌకరుని పిలిచి బయటికి పంపి ఎందులకు నీ అధికార హోదాను ప్రదర్శించావు? ఇంక కొంచెము ధాన్యము కావాలని కోరుచు, కొంత తడవు ఆగిన ఏమి నష్టము కలుగును? నీవు సాదరముగా యివ్వనని చెప్పి వుండిన యెడల తాను చివరకు శాంతముగా వెడలిపోయి వుండును. ఎందులకు ఆ బిచ్చగత్తెను బయటకు పంపుటకు నౌకరును పిలిచావు?

నానా సంఘటనను జ్ఞప్తికి తెచ్చుకొనెను. ఎలా బాబాగారికి ముందటి సలహా దీనికి సరిపోయెను అని గుర్తుకు దెచ్చుకొనెను. నానా పశ్చాత్తాపము చెంది ఇకపై జాగరూకతగా వుండుటకు నిశ్చయించుకొనెను.





# 17. శ్రీసాయిబాబా మరియు భగవద్గీత

**ఆశ్చర్యకరమైన విశదీకరణ**

గొప్ప సాధుపుంగవుడయినప్పటికి శ్రీసాయిబాబా హిందూ శాస్త్రముల పరిచయము లేదని కొందరు తలపోయుచుండిరి. ఒకనాడు భగవద్గీతలోని ఒక శ్లోకమును బాబా చక్కని యర్థములను నానాసాహేబుకు బోధించి ఆశ్చర్యము కలుగజేసిరి.

నానా సాహేబ్ చందోర్కరు భగవద్గీతను వివిధ వాఖ్యానములతో చదివియున్నందున, తన పాండిత్యము గర్వించుచుండెను. ఒక రోజు బాబా దగ్గర నానా కూర్చొని వారి పాదములు నొత్తుచు నోటిలో ఏదో గొణుగు చుండెను.

తరువాత ప్రతిరోజు నానాకు బాబా భగవద్గీతను బోధించారు. ఇది నానాకు లభించిన అరుదైన గొప్ప యదృష్టము. శీఘ్రముగ వెంటనే భక్తుల గుంపులు బాబా వద్ద గుమికూడిరి. తరువాత బాబా యెవరికి ఉచితము, స్పష్టముగా బోధనలు చేయలేదు. బాబా తరువాత చిన్నచిన్న కథల రూపములలోను, సంకేతములు చేసియు, పరోక్షముగా బోధనలు చేయసాగిరి. దానిని అర్థముగావించుకున్న భక్తులపై అవి చెరగని ముద్రవేసినవి.

# 18. అసూయను సులభముగా జయించుట

**సాయిబాబా ఒక నీతిని సూచించుచున్నారు :**

ఒక రోజు సాయిబాబా నానాసాహేబును యిలా అడిగారు 'మనుజుని, ఆరుగురు అంతశ్శత్రువులలో దేనిని సులభముగా జయింపవచ్చును?' నానా సరియైన జవాబు చెప్పలేకపోయెను. అప్పుడు బాబా అసూయను సులభముగా జయింపవచ్చునని సూచించెను. మిగిలిన గుణములలో లాభనష్టములు ప్రశ్న కొద్దిగా వున్నది. కాని మానవుడు అసూయ గుణము పొందినపుడు అతనికి భౌతికమైన లాభనష్టములు కలుగవు. ఇంకొకరి మంచి సంపదను చూసి ఓర్వజాలడు, ఇంతకు క్రితము చేసిన మంచి కార్యములు వలన ఒకనికి అదృష్టము లభించినయెడల మనము దానిని చూచి సంతోషపడవలెను. ఏ కారణమువలనను అతను మన వలన లాభము పొందలేదు. దాని వలన మనకు నష్టమేమియు కలుగలేదు. కావున ఈ సంగతులను పరిశీలించినయెడల అసూయను సులభముగా జయింపవచ్చును. ఇట్లు గట్టిగా నొక్కి చెప్పి, అభ్యుదయేచ్ఛలతో కూడుకున్న ఈ రోజులకు సరియగు పాఠమును సాయిబాబాగారు బోధించియున్నారు.

**ఇతరుల వస్తువులను గ్రహించుట నష్టము :**

సాయిబాబా పదేపదే తన భక్తులకు ఇతరులకు చెందిన వస్తువులను యిచ్చివేయుటలో కలుగు జ్ఞానమును మరియు సంతోషమును, వాటిని తమ వద్దనే వుంచుకొనుటలోని తప్పును సూచించుచుండెను. ఇతరుల వద్ద నుండి వుచితముగ, వస్తువులను సేవలను పొందుట, వారి పూర్వ పుణ్యములను క్షీణింపచేయును. సాయిబాబా నానాకు ఈ బోధనలను అనేక రీతులలో బోధించిరి.





# 19. వెనుకటి అప్పును చెల్లించుట

ఒక ముస్లీము రైతు తన పొలములోని బావిని డైనమేట్ ప్రేలుడు మందుతో యింకను లోతుగా త్రవ్వ వలసివచ్చెను. స్థానిక అధికారుల నివేదిక వలన అతడు కలెక్టరుకు పెట్టిన అర్జీ రెండు సార్లు నిరాకరింపబడెను. ఆ ముస్లీము రైతు వ్యధతో, బాబాను న్యాయము చేకూర్చుమని ప్రార్థించెను. నానా తన వద్దకు వచ్చినప్పుడు సాయిబాబా, నానాను ఆ రైతు అర్జీని సిఫారసు చేయమనిరి. నానా మూడవసారి అర్జీ పంపినను అది మంజూరు కావడమునకు ఏ ఆశ కనిపించలేదు అని చెప్పెను. అయినను సాయిబాబా నానా నీవు ఆదరించినయెడల ఈసారి అర్జీ తప్పక మంజూరు అగును' అని చెప్పిరి.

**సర్కారు అప్పు తిరిగి చెల్లించుట కొరకు :**

బాబా మరియు ఇలా చెప్పసాగిరి– 'ఈ దరఖాస్తుదారుడు మన వద్ద ఒక పెట్టె వుంచాడు. దానిని తిరిగి యిమ్మని చెపుచున్నాడు' ఇప్పుడు 'కాదని' చెప్పుట మంచిదికాదు. ఈ పలుకులు నిగూఢముగ వుండెను. బాబా వద్ద సాంగత్యము వలన నానా అర్థము చేసుకొనెను. ఈ దరఖాస్తుదారుడు ముస్లీము రైతు పూర్వజన్మములో ఒక మంచి కార్యము చేసి వుండెను లేదా బాబాకు (నానాకు కూడా) సహాయము చేసి వుండెను. ఇప్పుడు దానికి ప్రతిఫలము పొందవలెను. అందువలన సాయిబాబా యిప్పుడు నానా ద్వారా కలెక్టరు మనస్సును ముస్లీము రైతు అర్జీకి అనుకూలముగా మార్చవలెను.

నానా, ముస్లీము రైతును, కలెక్టరు వద్దకు తీసుకువెళ్లెను. నానా ముందటి ఉత్తరువులను చూపించెను. మూడవసారి దరఖాస్తును చూపించెను. కలెక్టరు రైతును అతను ప్రేలుడు మందులను ఎందులకు ఉపయోగింపవలెను అని యడిగెను. ఆ రైతు తన వాదనను నొక్కి చెప్పెను. ప్రభుత్వము తన పొలమును అభివృద్ధి చేయుటకు, అప్పుగా రూ. 500లు యిచ్చెను. బావి లోతుగా త్రవ్వబడిన (డైనమేట్‌తో) గాని, పొలమును అభివృద్ధి చేయుటకు వీలుకాదు. వెంటనే రైతు అర్జీ మంజూరు చేయబడెను.

# 20. ఈగలు మరియు చీమలు అన్నియు మానవులవలె సరాసరి జీవులు

**భక్తుని అతిథులు :**

నానాసాహేబు మిక్కిలి సాంప్రదాయకుడు మరియు ఆచారవంతుడు. వైశ్వదేవము పాటించును. అనగా వండిన అన్నమును అగ్నికి ఆహుతి చేయును. ఎవరైనను (ఆహారమును గైకొనుటకు) అతిథి కనబడుచున్నారా అని బయటకు వచ్చి నిరీక్షించును. శాస్త్రములు ఈ బాధ్యతను గృహస్థులపై వుంచియున్నవి. ఆ సమయములో నానాకు ఏ అతిథులు కనిపించలేదు. (కనబడలేదు)

శాస్త్రములు బయటకు వెళ్లి అతిథులకై ఎదురు చూచుట యను పనికిరాని కర్తవ్యమును విధించునా నిజముగ యెవరు (అతిథులు) రాని సమయమున? నానా ఒక రోజు దీనిని గురించి తెలుసుకొనుటకు బాబా వద్దకు వెళ్లెను. నానా నోరు విప్పకముందే బాబా నానాతో ఎత్తి పొడుపుగా యిలా పలికిరి–'అవును, అతిథులా? దయ్యము, వారు నీవద్దకు వచ్చెదరు?' బాబా తనయొక్క కష్టమును పరిష్కరించుటకు యత్నించుచున్నారని నానా అర్థము చేసుకొనెను. అనగా శాస్త్రములు వ్యర్థమగు ఆచరణలను విధించునా యనుట – బాబా యిలా పలికారు 'శాస్త్రములపై నింద వేయరాదు. అవి తప్పుగా ఏమియు చెప్పుటలేదు. శాస్త్ర సూచనలను సంకుచితముగా నానా నిర్వచించుటచే దోషము కనిపించును.

బాబా నానాను యిలా అడిగిరి– 'నీవు ఎందులకు అతిథి అనగా మానవుడు మూడున్నర మూరల పొడువు మరియు రెండు చేతులు గల బ్రాహ్మణుడని అర్థము గావించుకొనెదవు. నీవు వైశ్వదేవము చేయునపుడు వేలకొలది ఆకలితో వున్న అతిథులు రోజూ వెళుతున్నారు. నీవు వారిని గమనించుట లేదు అవి, చీమలు, ఈగలు, కాకులు, కుక్కలు, పిల్లులు, పశువులు మరియు యితర జీవులు. నీవు వాటి ఆకలిని తీర్చెదవని వారు నీవద్దకు వచ్చెదరు. అందువలన సాయిబాబాగారి అద్భుత బోధనను యిలా గ్రహించవలసియున్నది. అనగా వండిన ఆహారమును





యింటికి బయట ఏ స్థలమునందైనను వదలిపెట్టుము. అందరు అతిథులు, వారికి కావలసిన సమయమున ఆహారమును గైకొనెదరు. మరియు భగవంతుడు సంతుష్టి చెందును.

**అవసర అభ్యర్థన :**

ఒకరోజు నానా సాహేబు మధ్యాహ్నము 12 గం॥ల సమయమున తానొక్కడే షిరిడీ వచ్చెను. వంటవాడుగాని, కుటుంబ సభ్యులుగాని వెంటరాలేదు. సాయిబాబా నానాతో 'పూర్ణపోళి తయారు చేయుము' అని పలికెను. నానా సమయము చాలా ఆలస్యముగా వున్నది వండుటకు ఎవ్వరు లేరు యని తన అసమ్మతిని తెలిపెను. కాని బాబ పట్టు విడువలేదు. అందువలన నానా గ్రామములో ఎవరైనా బ్రాహ్మణుడు వండుటకు లభించునా అని యనుకొనెను. తరువాత పోళీలను యితర పదార్థములను తీసుకుని బాబ ముందర వుంచెను. వాటిని తాకకుండానే బాబా 'మంచిది ఈ పళ్లెములను వెనుకకు తీసుకువెళ్లుము' యని పలికిరి. నానా సాహేబు అసంతృప్తి చెంది, బాబాతో 'మీరు పళ్ళెమును ముట్టుకొనకనే ఎలా నన్ను వాటిని వెనుకకు తీసుకువెళ్లమని చెప్పెదరు? మీరు ఏమి తినక పోయినచో, నన్నెందుకు తయారుచేయమని చెప్పారు. మీరు కొంచెమైనను భుజింపని యెడల నేను పళ్ళెములను తీసుకొని వెళ్ళను మరియు నేను కూడా ఏమియు భుజింపను' యని పలికెను.

బాబా : నేను పోళీని తిన్నాను. వెళ్ళు పళ్ళెములను తీసుకొనుము. మరియు నీవు ఆహారమును భుజింపుము.

నానా : మీరు పోళీ తిన్నారా? ఎప్పుడు? పళ్ళెములో తీసుకొని వచ్చినవి అలాగే వున్నవి. మీరు తినకపోయినచో నేను యేమియు భుజింపను.

**లొంగలేదు :**

నానా యిలా బాబాతో పలికి చికాకు చెందెను. చావడికి వెడలిపోయెను. పళ్ళెములను మసీదులోనే వుంచెను. బాబా యొక్క హృదయము తన పిల్లలు

పస్తు వుండుటను ఓర్చుకొనలేదు. అందుచే బాబా నానా పిలిపించి ఆహారమును భుజింపుమని ఆజ్ఞాపించుచు యిలా పలికిరి – 'కొంతసేపు ముందర నేను పోళీని తిన్నాను. మూర్ఖత్వము వదలిపెట్టుము. పళ్ళెములను తీసుకొని వెళ్ళి ఆహారము భుజింపుము'

నానా : అలా కాదు మీరు ఒక ముక్కనైనను ఆరగించాలి. మరలా నానా చావడికి వెడలి పోయెను.

బాబా రెండవసారి నానా సాహేబును పిలిపించిరి. కోపము కనబడు కంఠముతో యిలా పలికిరి – 'ఏమి నానా! నీవు నాతో 18 సం॥లుగా వున్నావు. నీవు నా గురించి తెలుసుకొన్నది యిదియేనా? బాబా నీకు మూడున్నర మూరల శరీరముగా మాత్రమే కనబడుచున్నారా? మరి యేమియు లేదా? ఓయీ ! చీమలు ఆహారము గైకొను ప్రదేశములలో నేను భుజించెదను. ఎక్కడ ఈగలు నీటిని త్రాగుచున్నవో, నేను అక్కడ త్రాగెదను. నేను ఏ రూపమునందైనను ఆహారము భుజించెదను. నేను నీ పోళిని చాలా సేపు ముందరగానే తిన్నాను (భుజించాను) అకారణముగా మూర్ఖత్వముతో వుండరాదు'

**నీతి నొక్కి చెప్పబడినది :**

బాబా యొక్క తర్కమునకు నానా వద్ద ప్రత్యుత్తరము లేదు.

నానా దృష్టిలో బాబా భగవంతుడు అందువలన ఆయన అన్ని జీవులలోను చరాచరవస్తువులయందును అంతర్వ్యాప్తముగా వుంటారు. కావున బాబాకు వుంచబడిన పోళీలపై వాలిన ఈగలలోను వాటిపై వున్న చీమలలోను కూడా బాబా వున్నారు యని నానా గ్రహించెను. కాని ఈ నమ్మకము నానాకు దృఢముగ లేకుండెను.

నానా : బాబా! మీరు ఏమి చెప్పుచున్నది నాకు అర్థము కాలేదు. నేనేమి చేయుదును?

బాబా తరువాత తన సర్వాంతర్యామిత్వముపై సర్వజ్ఞతపై నానాకు నమ్మకము





కలుగునట్లు గావించిరి. బయటివారికి తెలియకూడని కొన్ని సంకేతములను బాబా నానాకు తెలియజేసిరి. వాటి ద్వారా నానా సాహేబు బాబా తన హృదయమందును, అందరి హృదయములలోను వున్నారని, అన్ని సంఘటనలను గమనించుచున్నారని తెలుసుకొనెను. చక్కగా అవగాహన చేసుకొనెను. నానా సంతోషముతో అన్ని పళ్ళెములను తీసుకుని వెళ్లెను. ఆ సమయమున నానాతో బాబా 'నేను చేసిన ఈ సంకేతములను చూచినచో, నీవు, నేను ఆహారమును తక్కిన జీవుల ద్వారా కూడా గైకొనెదనని తెలుసుకొనెదవు' ఈ పలుకులు నానాకు బాబాగారి బోధనలను యింకను బాగుగా అర్థము గావించినవి, అనగా 'ఎవరయితే సకల జీవకోటిలో నన్ను చూడగలుగుదురో వారే నా ప్రియభక్తులు' వారు ఏమి చేయుచున్నప్పటికిని నా హృదయములలో నివసించెదరు.

# 21. దైవత్వము చరాచర పరివ్యాప్తము (UNIVERSAL DIVINITY)

అంతర్వర్తిత్వము (IMMANENCE)

మహారాష్ట్ర ప్రాంతమునకు వెలుపల వున్న జనులు సాయిబాబాగారు బ్రహ్మానందస్థితిని తాను పొంది తన భక్తులకు బోధించిరా యని పలుమార్లు ప్రశ్నించెదరు. ప్రశ్నలోని పూర్వభాగమునకు అవునని జవాబిచ్చుటలో ఏమి సంశయము వుండజాలదు. సాయిబాబాగారి వునికి మరియు శక్తులు అవగాహనము గావించుకొనుట మరియు వర్ణించుట మన శక్తికి మించినది. కావున శ్రేష్ఠమైన బ్రహ్మానంద స్థితిని యెవరైనను పొందిన, దానిని గుర్తించి ఆనందమొందవలెను. పై ప్రశ్నకు పూర్తి జవాబు మూల వస్తువును (ఆత్మ) క్షుణ్ణముగా పరిశీలించవలసియుండును. కాని అది సాధారణ చదువరులకు రసహీనము. అంతేగాక నిజముగా కఠినముగ వుండును. అందువలన అది వదలి వేయబడినది. సాయిబాబాగారు యెలా తగిన సాధనముల ద్వారా గురుకటాక్షము పొంది అందరి మనస్సులను / హృదయములను చదువగలిగిరో, అవతలివారి సుఖదుఃఖములను పంచుకొనిరో, అలా (ఆ విధముగా) ఏ ప్రాణులుగాని జీవులుగాని భగవదనుభూతి మరియు ఆత్మానుభూతి వ్యక్తపరచు ఆత్మానందమును గ్రహించుటకు బుద్ధి కుశలత మరియు ఆత్మను తెలుసుకొని దైవికానందము పొందినవారని, యిక్కడ యింతమాత్రము చెప్పవచ్చును.

**సాధారణ కోరిక :**

రెండవ భాగము ప్రశ్నకు జవాబు యిలా చెప్పవచ్చును– అనగా బాబా వద్దకు వచ్చిన/వచ్చుచున్న వేలకొలది భక్తులు, పారమార్థిక విషయములను యెప్పుడు కోరలేదు అను వివరణతో మనము తృప్తి చెందవచ్చును. దర్శకులు/ భక్తులు బాబాను వారి ప్రస్తుత కష్టములను తొలగించమని వేడుటయే వారి హృదయ వాంఛలుగా వుండెను. ఇది బాబాకు తెలియును. కాని వారిలో మేలైనవారు కొందరు, భక్తి మరియు యితర విలువలు భగవంతుని దర్శనము, సద్గతి మరియు





ఆధ్యాత్మిక అభివృద్ధి కొరకు బాబాను ప్రార్థించిరి. బాబా వీటిని ధారాళముగ భక్తులపై కురిపించిరి.

**అందరిలోను భగవంతుడు - గురువు :**

బాబా తన కూర్చు భక్తులకు తాత్కాలికముగా వాస్తవమైన అనుభవములను యిచ్చి, అవి వారిని యింకను పైకి తీసుకొని వెళ్లుటకు సహాయపడిరి. వీటిలో గురువును చూచు శక్తి– ఇది బాబా పెక్కు భక్తులకు భగవంతుడిగా అర్థమవును– అనగా సర్వజీవులయందును, అన్ని స్థలములందును, భగవంతుని గనుట– వారు తమ గొప్పభక్తి పారవశ్యంలో బాబాను భగవంతునిగా చూచిరి. ఇంకను గాఢమైన మరియు విశదమైన అనుభవము - భగవంతుడు అన్నింటిలో వున్నాడు-యను వైజ్ఞానికముగ ఒప్పుకొనెడి సత్యము - అందరికి తాము భగవంతుని, గురువును సకల ప్రాణులలో చూసినప్పుడు, అర్థమయ్యెను. జ్ఞానేశ్వరి భగవద్గీతపై మరాఠీ వాఖ్య, గొప్పగ మహారాష్ట్ర ప్రదేశములో ప్రసిద్ధికెక్కిన గ్రంథము. భగవంతుని అన్ని జీవరాసులలోను చూచుట ముఖ్యమని చెప్పి వున్నది. అంతేకాకుండా అభిలాషి (Aspirant) యొక్క మార్గములో అది యొక ఆవశ్యకరమైన భాగము. అందువలన బాబాగారు పెక్కుమందికి, ముఖ్యముగ భగవంతుని గురువుతో సమానముగా చూచుట ద్వారా, ఆపైమెట్టును చేరుటకు సహాయపడిరి. నానా సాహెబు గురువు - భగవంతుని ఉనికిని ఈగలు, చీమలు మొదలగువాటిలో సాక్షాత్తుగా అనుభవించుట బాబా నానాకు చేసిన సహాయమునకు ఉదాహరణము.

# 22. శ్రీసాయిబాబా మొదట ప్రఖ్యాతికి వచ్చినది

**సంతానకారకుడుగ :**

'లోకోభిన్న రుచిః' అనగా లోకులు వేరువేరు రుచులు (కోరికలు) కలిగియుందురు. ఈ పురాతన సామెత మత సంబంధ వ్యవహారములకు మరియు ఇతర క్షేత్రములకు చెందును. కొందరికి భగవంతుడు ఒక గొప్ప వ్యక్తి లేదా కొందరికి రూపకల్పన నమూనా వలె దైనందిన నిరుత్సుక జీవితములో అల్పవిషయములకు అనగా తగిన వరుడు /వధువు లభించుటకు లేదా సంతానము కలుగుటకు జోక్యము కలుగజేసికొను వ్యక్తి. మిగిలినవారికి భగవంతుడు వారి ప్రయత్నములను సఫలము చేయుట, మరియు వారి వ్యవహారములను చక్కబెట్టే ఒక గొప్ప శక్తి. దీనినే భగవంతుడు సర్వశక్తిమంతమును, సర్వసాక్షివంతమును అగాధయైన దయ మరియు ప్రేమను ఋజువు చేయును. ఒక్కొక్కరు వారి వారి దృక్పథము ప్రకారము ఫలములు పొందెదరు. సాయిబాబా భక్తులు అందరు, పూజ్యశ్రీ నరసింహస్వామీజీ గారికి సాయి యొక్క శక్తిని తమ అనుభవములను గురించి చెప్పియున్నారు. వందలకొలది కాదు వేలకొలది యితరులు సాయిబాబాగారితో పొందిన అనుభవములను తెలుసుకొనవలెనని కోరుచున్నారు. ఎలాగైనను ఆ అనుభవములను చెప్పకపోయినచో సాయిబాబా గారిని గురించి వివరణ పూర్తి కాదు.

**మొదటి బహుమతి :**

సాయిబాబాగారి తొలి చరిత్రలో ఆయన అసాధారణ శక్తి, ఎక్కువగా ఆయన పేరు మరియు పలుకుబడిని నాగరికమైన మరియు ఆంగ్లములో విద్యావంతులైన వర్గమునందు ప్రభావితము చేయుటకు తోడ్పడినది. అది సంతాన ప్రాప్తికై ఆయన ఆశీర్వాదము పొందుటయే. గోపాల గుందురావుయను ఒక రెవిన్యూ ఇన్‌స్పెక్టరునకు యిద్దరు భార్యలు వున్నను, సంతానము కలుగలేదు. సాయిబాబాగారు 'అల్లా సంతానము కలుగజేయును' అని ఆశీర్వదించిరి. అతనికి సంతానము కలిగెను. అతను తన సహ వుద్యోగులకు పై అధికారులకు, విద్యావంతులు, పలుకుబడి





కలిగినవారికి అందరికి బాబాగారి శక్తిని, కరుణను గూర్చి దీప్తిమంతముగా చెప్పెను. అటు తరువాత అధికారులు చిన్న, పెద్ద, అందరు తమ ఐహిక మరియు కుటుంబ విషయములందు ఫలితము పొందుటకై సమర్థ (అనగా మానవాతీత శక్తిని పొందినవారు, తాను వాంఛించునన్నింటిని పొందు శక్తిగలవారు) సాయిబాబాగారి ఆశీర్వాదములు పొందుటకై, భక్తి శ్రద్ధలతో, షిరిడీకి రాకపోకలు సాగించిరి. మిగిలినవారు వీరి ఉదాహరణలను అనుసరించిరి. సాయిబాబా అనుగ్రహము వలన యెవరెవరు, సంతానము పొందిరి యితర ఫలితములను పొందిరి యని వివరణ పట్టీ యివ్వనక్కరలేదు. మరియు యిచ్చుటకు సాధ్యము కాదు. ఇచ్చట కొందరు భక్తులు, యితరులు పొందని ప్రత్యేక గమనార్హమగు విశేషతలను చూడవచ్చు.

**కృతజ్ఞుడగు అధికారి (The Greatful Official) :**

రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ కృతజ్ఞతతో బాబాగారి శిథిలమైన మసీదును మరమ్మతు చేయుటకు కొంత యిటుకరాళ్ళను తెచ్చెను. కాని మసీదు మరమ్మతును వేరే యితరులకు నియోగించి సాయిబాబా ఆ రాళ్ళను హిందూదేవాలయముల ఉపయోగమునకై యిచ్చిరి. గోపాల గుందురావునకు 'ఉరుసు ఉత్సవమును సాయిబాబా గౌరవార్థముగ వార్షికోత్సవముగా శ్రీరామ నవమినాడు నిర్వహించవలెనని ఆలోచనతట్టెను. ఇతరుల సహాయముతో ఈ ఉత్సవము 1895లో ప్రారంభింపబడి యిప్పటికి జరుగుచున్నది.

సుమారు ఈ సమయమునందే అహమ్మదు నగరునకు చెందిన గాజుల వ్యాపారి దామోదర్ సావ్రాం రాసనే (బాబా యితనని దామ్యా యని పిలిచిరి) బాబా వద్దకు వచ్చెను. ఇతనికి యిద్దరు భార్యలు వున్నప్పటికి సంతానము లేకుండెను. గొప్ప నమ్మకముతో బాబా వద్దకు వచ్చెను (ఇతను భక్తులలో గుర్తింపబడినవాడు– రామనవమి ఉత్సవములో చేసిన సేవల వలన ముఖ్యుడయ్యెను) బాబా యితనిని ఆశీర్వదించిన విధము దశరథ మహారాజు, ముని శ్రేష్ఠుడు ఋష్యశృంగులవారి సహాయముతో నిర్వహించిన పుత్రకామేష్టి యాగముతో పోల్చతగినది.

**నాలుగు తస్కరించబడెను (Four Filched Away) :**

సాయిబాబాగారు డజన్లు కొలది మామిడి పండ్లను కొనుచుండిరి. లేదా వారికి గంపలలో మామిడి పండ్లు పార్శిలు వచ్చుచుండెను.

1895 సం॥న ఒక రోజు బాబా చాలా మామిడి పండ్లను పంచి, ఎనిమిది మామిడి పండ్లను వేరుగా వుంచిరి. బాబా చుట్టు గుమికూడియున్న కొందరు తుంటరి తిండిపోతులగు బాలురు బాబాను వాటిని గూడా పంచమనిరి. 'లేదు అవి దామ్యాకు' అని బాబా చెప్పెను. 'కాని దామ్యా యిచ్చటలేడు' అని బాబాను పట్టుబట్టిరి. 'అతను యిక్కడ లేడు కాని కోపర్గాంలో వున్నాడు. షిరిడీ వచ్చుచున్నాడు' అని బాబా ప్రత్యుత్తర మొసగిరి (ఎవరికి తెలియపోయినను లేదు దామ్యా రాకను ఎదురుచూచుటకు కారణమేమి లేకపోయినను) మరియు ఆ మామిడిపండ్లు పంచుటకు సమ్మతించలేదు. కాని బాబా బయటకు వెళ్లినపుడు లేదా వేరే సంగతులను గమనించినపుడు, ఈ దుడుకు బాలురు, బాబా వేరుగా వుంచిన ఎనిమిది మామిడిపండ్లలో నాలుగు పండ్లను దొంగిలించిరి. తరువాత దామ్యా వచ్చెను. బాబా అతనితో మామిడిపండ్లను నీ కొరకు వేరుగా వుంచాను' అని మిగిలిన నాలుగు మామిడి పండ్లు యిచ్చుచు 'దీనిని తిని చావుము' అని పలికిరి. దామ్యా అదిరిపోయెను. కాని మహల్సపతి (బాబా ముఖ్య భక్తుడు) దానినిట్లు సమర్థించెను. 'చావుయనునది యహంకారమును గూర్చి. దానిని బాబా ముందర చంపుట యొక ఆశీర్వాదము' ఈ నిష్ఠురమైన హాస్యమును ముగింపునకు తెచ్చుచు బాబా యిలా పలికిరి: 'నీవు తినవద్దు, నీ చిన్న భార్యకిమ్ము. ఆమె నీకు సంతానములనిచ్చును. మొదటి కుమారునికి 'దౌలత్ షా' యనియు, రెండవ కుమారునికి 'నానాషా' అనియు పేర్లు పెట్టవలెనని బాబా పలికిరి. దామ్యా అలాగే చేసెను. 12 నెలల తరువాత ఒక మగశిశువు జన్మించెను. 18 నెలల తరువాత రెండవ మగశిశువు జన్మించెను. ఆమెకు ఎనిమిది శిశువులను ప్రసవించెను. అందులో నలుగురిని మరణదేవత తస్కరించెను. నలుగురు కుమారులు బ్రతికిరి. అందులో నానా సాహెబు, రానే లేక దౌలత్‌షా, శ్రీసాయిబాబా సంస్థానములో





ట్రస్టీగా వుండిరి.

**బహిరంగముగా చేయబడిన హామీ (An Open Guarantee) :**

ఇంకొక ప్రసిద్ధమైన సంఘటన, రిటైర్డు (విరమించిన డెప్యూటీ కలెక్టరు పూనా, రావు బహదూరు హెచ్.వి. సాఠే విషయములో జరిగెను. సుమారు 1900 సం॥న సాఠే గారి భార్య మరణించెను. ఒకటి లేదా యిద్దరు కుమార్తెలు వుండిరి. మగ సంతానము లేదు. ఆయనను పునర్వివాహము చేసుకొనమని ఆయన బంధువులు తొందర పెట్టుచుండిరి. కాని సాఠే, తనకు మగసంతానము కలుగుటకు అవకాశము లేదు మరియు జీవితములో ఆలస్యముగా వివాహము చేసుకొనుట క్లిష్టపరిస్థితులకు దారితీయును అని చెప్పి మరియు ఒక గొప్ప సాధువు మగసంతానము కలుగునని హామీ యిచ్చిన యెడల వివాహము చేసుకొనెదనని చెప్పెను. 1904 సం॥న సాఠే కు 49 సం॥లు వయస్సు వున్నప్పుడు అతనిని అహమ్మదునగరుకు బదలీ అయ్యెను. షిరిడీ వెళ్లెను. బాబాను దర్శించి, మరలునపుడు, స్థానిక మమలతదారుడు, బాబాతో 'సాఠేకు మగ సంతానములేదు' యని చెప్పెను. బాబా 'సాఠే వివాహము చేసుకొనిన అల్లా మగ సంతానము ప్రసాదించును' యని పలికిరి. ఇలాగు బాబాగారిచే హామీ పొంది, సాఠే మరుసటి సంవత్సరము రెండవ వివాహము చేసుకొనెను. తరువాత 7 సం॥లలో ఈ రెండవ వివాహము వలన యిద్దరు ఆడ శిశువులు జన్మించిరి. సాఠే మామగారు దాదా కేల్కరు బాబా వద్దకు వెళ్ళి మగ సంతానము లేమిని ఫిర్యాదు చేసెను. మగ సంతానముకై కుటుంబ సభ్యులందరు ఎదురుచూచుచుండిరి మరియు ప్రార్థించుచుండిరి. బాబా యిలా జవాబిచ్చెను 'కొంత తడవు ఆగుము. అల్లా ఆశీర్వదించును. నేను అల్లాను ప్రార్థించియున్నాను.' మరుసటి సంవత్సరము కుమారుడు జన్మించెను.

# 23. బాబా ఆనందాశ్రువులతో ఆశీర్వదించుట

**అద్భుత శిశువు (బాలుడు) విషయమున :**

సంతానార్థుల సంఖ్య ఎక్కువ కాజొచ్చినపుడు శ్రీసాయిబాబా ఒక విలక్షణమైన పద్ధతిని అనుసరించిరి. సంతానము కొఱకు ఆశీర్వాదమును పొందుటకు, బాబా వద్దకు వచ్చునపుడు ప్రతి యొక్క స్త్రీ ఒక పూర్తి కొబ్బరికాయను గొనివచ్చి, సాయిబాబాకు సమర్పించును. సాయిబాబాగారు కొబ్బరి కాయను తిరిగి యిచ్చిన యెడల ఒక సంవత్సరములో సంతానము కలుగును. ఆ స్త్రీ కొబ్బరికాయను తన చీరకొంగులో తీసుకొనును (గ్రహించును) కొబ్బరికాయ తిరిగి యివ్వకుండిన అది ఆశీర్వాదము కలుగలేదు యను దానిని సూచించును. కనుక సంతానము కలుగదని భావము.

శాంతారామ్ బలవంత్ నాచ్నే సుమారు 1918 సం॥న తన భార్యతో కలిసి షిరిడీ వచ్చెను. ఆయన భార్యకు అప్పటివరకు జన్మించిన శిశువులందరు పసి ప్రాయమునందే మరణించిరి. ఆ స్త్రీ వద్దనుండి కొబ్బరికాయను తీసికొనినప్పుడును, మరల తిరిగి యిచ్చునప్పుడును బాబా కలవరము చెందెను. ఆమె చీర కొంగులో నారికేళము నుంచునపుడు బాబా కళ్ళు అశ్రుపూరితము లయ్యెను.

**ఐదవయేటనే యోగి :**

ఒక సంవత్సరకాలములో ఆమెకు మగశిశువు జన్మించెను. ఇది అందరికి సంతోషదాయకముగా నుండెను. కాని ఆ సంతోషము, శిశువు తలిదండ్రులను బాధించు మూలనక్షత్రమును జన్మించుటచే మందగించెను. శిశువు తల్లి 18 నెలల తరువాత మరణించెను. బాబా ఆ యువతిని ఆశీర్వదించునపుడు కలత చెందుటకు యిది ఒక కారణముగ వుండవచ్చును. ఎలాగైనను బాబా మహా సమాధి అనంతరము జన్మించిన ఆ శిశువుకు కాలారామ్ యని నామమిడిరి. ఆ శిశువు అసాధారణముగా నుండెను. ఐదు సంవత్సరముల ప్రాయము నిడక మునుపే ప్రశాంతముగానుండి ప్రభాత సమయమున వొక మూలయందు కంటిగ్రుడ్లను పైకి త్రిప్పి, ముఖమును మూసికొని, యోగ సమాధి నభ్యసించుచుండెను. అతను





నిరంతరము 'రామ్ హరిరామ్' అను నామమును ఉచ్చరించుచుండెను. ఆ నామమును కాగితము చీట్లపై సుమారు లక్షసార్లు కన్నా యెక్కువగా వ్రాసెను. గృహమునందు శ్రీసాయిబాబా చిత్రపటమును ఆరతులతో ఆరాధించుట, 'హరి విజయము' మొదలగు పురాణగ్రంథములను వినుట మొదలగువాటిలో కాలముగడుపుచుండెను. శ్రీకృష్ణుడు తన యెదుట యెలా కనిపించెను మరియు ఆటలాడెను అను విషయములను చెప్పుచుండెను.

**తండ్రికి బోధనము :**

శ్రీగాడ్గి బువా వంటి మహాపురుషులు ఆ బాలుని చూచుటకు వచ్చిరి. ఒక రోజు తన తండ్రికి బాబాపై మనస్సును ఎలా నిలుపవలెనో (ఏకాగ్రచిత్తమును అలవరచుకొనుటను) బోధించెను. హిస్ మాస్టర్స్ వాయిస్ కంపెనీవారి ప్రసిద్ధ చిత్రప్రకటనను తీసుకొని కాలూరాం తన తండ్రిని 'ఇది యేమిటి?' యని అడిగెను.

తండ్రి నాచ్నే : అది ప్రకటనలోని చిత్రపటము.

కాలూరాం : అది శ్రీకృష్ణుని యొక్క విశిష్ట సందేశము.

తండ్రి నాచ్నే : ఆ విశిష్ట సందేశమేమి?

కాలూరం : కుక్క ఏమి వినుచున్నది?

తండ్రి నాచ్నే : ఆ గ్రామఫోన్ పళ్ళెము పాడు పాట

కాలూరాం : కుక్క తన యజమాని కంఠ ధ్వనిని (ఆజ్ఞను) వినుచున్నది. కుక్కను చూడుము, తల నుండి తోకవరకు కదలక నిశ్చలముగా జాగరూకతతో ఏకాగ్రతతో వినుచున్నది. అట్లె మనము కూడా దానివలె సమానముగ స్థిరముగ మరియు నిశ్చలముగా వుండవలెను. చూడుము నేను యెలా కూర్చున్నాను. నీవు కూడా యిలాగే కూర్చుని వినవలెను. తరువాత నీవు బాబా కంఠ ధ్వనిని వినగలవు.

తండ్రి నాచ్నే : బాబా యొక్క కంఠ ధ్వని (ఆదేశము) నీకెట్లు తెలియును?

కాలూరాం : నాకు తెలియును. నేను నీకు చెప్పజాలను. అనుభవపూర్వకముగ

నీవే తెలుసుకొనవలెను.

**అంతిమ దినములు :**

1926 సం॥న ఆ అద్భుత బాలుని చరమదశ వచ్చెను. జ్వరము తీవ్రముగా ఉండినను, కడపటి వరకు వుత్సాహముతో నుండెను. తన ఛాతీపై బాబా చిత్రముతో వున్న లాకెట్టును తీసి తండ్రికి యిచ్చెను. ఇక నాకు దానితో పనిలేదు. నేను వెళ్ళిపోతున్నాను యని చెప్పెను. తండ్రితో జ్ఞానేశ్వరిని చదువమనెను (భగవద్గీతపై మరాఠీ భాషలో వ్యాఖ్యానము). బాలకుని అంతిమ ఘడియలు సమీపించినందున తండ్రికి గొంతులో తడి ఆరిపోయెను. ఎట్టకేలకు కాలు తండ్రితో ఎవ్వరు దుఃఖించవలదు యని 13వ అధ్యాయము చదువమనెను. తండ్రి చదువలేకపోయెను. కుమారుడు పుస్తకమును తన ముందర వుంచుకొనెను. బాబాకు ఆరతి చేసి, అభంగములు పాడుచు, బాలుడు శాంతియుతముగా దేహము వీడెను. కాగితములలో బాలకుడు వ్రాసిన పవిత్ర హరి నామములను ఉపాసనీ బాబా జ్ఞాపక చిహ్నముగా తీసుకొని వెళ్లెను. అట్టి పవిత్ర జీవుని అకాలమరణము గురించి బాబాకు ముందుగానే తెలిసియుండుటచే కొబ్బరికాయ నిచ్చునపుడు సాయిబాబా కన్నీరు కార్చుటకు యింకొక కారణమై వుండవచ్చును.





# 24. సాయిబాబా తన శరీరము నుండి పుత్రునిచ్చుట

**సాయిబాబా మందలింపు :**

మనము సాయిబాబా తన జీవితములో భక్తులు సంతాన ప్రార్థనలను పూర్తి చేసిన సంఘటనలను యింకొక రెండు ఉదాహరణలతో పూర్తి చేసెదము.

షోలాపూరు నివాసియగు సఖారామ్ ఔరంగాబాద్‌కర్ భార్యకు 27 సంవత్సరములైనను సంతానము కలుగలేదు. ఆమె షిరిడీకి వచ్చి మాధవరావు దేశ్‌పాండే (శ్యామా) కు ఈ సంగతి చెప్పి, బాబా యొంటరిగా నున్నప్పుడు తన విషయములో జోక్యము కలుగజేసికొనుమనెను. శ్యామా తగిన సమయమునకై వేచియుండెను. బాబా యెప్పుడు చాలా సంతోషకరముగా వుండెదరో యని యెదురు చూచుచుండెను. ఒకనాడు శ్యామా మధ్యాహ్న భోజనానంతరము బాబా చేతులు తువాలుతో తుడుచుచుండగా, బాబా శ్యామా బుగ్గను గిల్లెను. శ్యామా కోపగించి దేవా! నా బుగ్గను గిల్లుట నీకు తగునా? యని పలికెను.

బాబా : అరె! శ్యామా! 72 జన్మల నుంచి నీవు నాతో వున్నప్పటికి, నేను నిన్ను గిల్లలేదు. ఇన్నాళ్ళకు గిల్లగా నీకు కోపము వచ్చుచున్నది.

శ్యామా : 'ఎల్లప్పుడు ముద్దులు, మిఠాయిలు, స్వర్గము యిచ్చు దైవము మాకు కావలెను

బాబా : అవును మరి నేను వచ్చినది అందుకే

**గుండ్రముగ లోపల తిరుగుచున్నది :**

బాబా పైకి వెళ్ళి తన గద్దెపై కూర్చొనెను. బాబా సంతోషముగ వుండుట చూసి, మాధవరావు ఆ స్త్రీని బాబాకు పరిచయమొనర్చెను. ఆమె బాబాకు కొబ్బరికాయ అగరువత్తులిచ్చెను.

మాధవరావు : 'ఈమెకు సంతానము కలుగలేదు. కావున కొబ్బరికాయ నీ ఆశీర్వాదముతో యిమ్ము.'

బాబా ఆ కొబ్బరికాయను తీసుకుని ఆడించెను. అది యెండుది కనుక లోపల కుడుక ఆడుచు శబ్దము వచ్చుచుండెను.

బాబా : 'శ్యామా! యిది గుండ్రముగా లోపల తిరుగుచున్నది. అది యేమనుచున్నదో వినుము'

మాధవరావు : 'ఆమె తన గర్భమునందు ఒక బిడ్డ అటులే ఆడవలెనని వేడుచున్నది. కావున కొబ్బరికాయ నీ ఆశీర్వాదముతో నిమ్ము'.

బాబా : కొబ్బరికాయ బిడ్డను ప్రసాదించునా? అట్లనుకొనుటకు ప్రజలెంత అమాయకులు?

మాధవరావు : నీ మాటల మహిమలు, ఆశీర్వాద ప్రభావము నాకు తెలియును. ఆమెకు కొబ్బరికాయ నిమ్ము.

బాబా : కొబ్బరికాయను పగులగొట్టుము.

మాధవరావు: అలా కాదు పూర్తిగా కొబ్బరికాయను ఆమె కిమ్ము.

ఆ సంవాదము కొంతసేపు జరిగెను. బాబా పదేపదే టెంకాయను పగులగొట్టమనుచుండెను. శ్యామా కొబ్బరికాయను పగులగొట్టకుండా ఆ స్త్రీకే యివ్వమని వేడుచుండెను. తుదకు బాబా లొంగి ఆమెకు కొబ్బరికాయను యిచ్చి యిలా పలికెను 'ఆమెకు 12 నెలలో సంతానము కలుగుననెను. కొబ్బరికాయ పగులగొట్టబడి రెండవ చిప్పను యిచ్చిరి.

ఆమె ఒక సంవత్సరములో కొడుకును గనెను.

**ప్రార్థనలో ఆలస్యము (మొక్కు చెల్లించుటలో ఆలస్యము)**

నారాయణ్ గోవింద్ సింధే, హెూర్ధా నివాసికి, ఏడుగురు పుత్రికలు కలిగిరి. మగ సంతానము లేదు. అతను గాణగాపూరులోని దత్తమందిరమునకు వెళ్ళి తనకు ఒక సంవత్సరపు కాలములో పుత్ర సంతానము కలిగినయెడల శిశువును దత్తపాదముల వద్దకు తీసుకొని వచ్చెదనని, మొక్కుకొనెను. ఒక సంవత్సరములో





అతనికి పుత్రుడు జన్మించెను. తన మొక్కును చెల్లించుటకు ప్రతి సంవత్సరము వాయిదా వేయుచు వచ్చెను. 1911 సం॥న ఏడు సంవత్సరములు ఆలస్యముగా అతను షిరిడీకి బాబా వద్దకు వచ్చెను. సాయిబాబా అతనిని యిలా చీవాట్లు పెట్టెను.

**అద్భుతలీల కాదా !**

ఇచట సాయిబాబా తన శరీరమును జూపెను. దీని నుండి యేమి ఊహించుకొనవచ్చును. సింధే యొక్క మగ సంతానము అతని ప్రార్థనలకు దత్తదేవుని ఆశీర్వాదఫలము. మరియు సాయి దత్తాత్రేయుడు నొక్కరేయగుటచే ఆ ఆశీర్వాదము సాయిబాబాదే. మరియు అతని (సింధే) పూర్వజన్మ కారణములవలన పుత్ర సంతాన యోగము లేక పోయినను, సాయిబాబా యొక్క అమానుష శక్తివలన ఒక సుపుత్రుని బొంది, యీ పుత్రుని తన వరప్రసాదముగ సింధేకు పరివర్తన చేయబడెను.

ఇంతకు పూర్వము ఒకసారి సాయిబాబా నానాతో సంతాన ప్రాప్తికై యివ్వబడు ఆశీర్వాదము జ్యోతిశాస్త్రము గణనమే కాని లీలలు కాదు యని నుడివిన వాక్యములకు యిప్పుడు తాను సంతాన వరము నిచ్చితిననుటయు పరస్పర విరుద్ధములుగా కనబడుచున్నవి కదా. సమన్వయము లేదే యను అనుమానమును రేకెత్తించును. దీనికి సమాధానమునకై పాఠకుడు తాను వూహించుకొనవచ్చును లేదా తగిన జవాబుకై వేచియుండదగును.

**ముద్దులపట్టి పునర్జననము (Rebirth of favorite child) :**

ఈ అధ్యాయము ముగించక పూర్వము ఎల్లప్పుడు కొబ్బరికాయ ఆశీర్వాదముతో, సంతాన ప్రాప్తికై యిచ్చుట ఆవశ్యకరము కాదని చెప్పవచ్చును. రావు బహదూర్ ఎమ్ జెట్టి యు ప్రధాన్ గారి భార్య శ్రీమతి చోటబాయి (గర్భవతి యని భావింపడు. తన వదినగారితో కలిసి) బాబా వద్దకు వచ్చెను. బాబా శ్రీమతి చోటుబాయి వైపు చేయి చూపుతూ ఈమె బాబునకు జనని కానున్నదని చెప్పెను.

బాబు షిరిడీలో నివసించు యువకుడు మరియు బాబా యొక్క అపార ప్రేమను

పొందినవాడు. సమీపకాలమున అతడు మరణించెను.

అచట వున్నవారిలో ఒకడు సాయిబాబా పొరబాటున చోటుబాయిని జూపియుండునని చమత్కారము పలికి, రెండవ యువతిని జూపి 'బాబా మీరు చెప్పిన వనిత ఈమె కదా?' యని యడిగెను. సాయిబాబా మరల చోటుబాయిని జూపించి 'నా బాబునకు తల్లి ఈమెయే' యని పలికెను.

శ్రీమతి చోటుబాయి ఆ సమయములో గర్భవతి కాకున్నను త్వరలో గర్భవతియై ఒక సంవత్సరములో పుత్రుని గనెను. బాబా ఆ శిశువును బాబుగా పరిగణించి ఆ నామమే శిశువునకు పేరుగా పెట్టబడెను.





# 25. అర్హతగలవాడే పొందగలడు

**అధికారి యెవడు? మార్గము మరియు సమర్పణ :**

ఒకప్పుడు వొక ధనికుడు బాబా వద్దకేతెంచి బ్రహ్మజ్ఞానము బోధించుమని వేడుకొనెను. బాబా నాకు భగవంతుని అనగా బ్రహ్మమును జూపుము. ఇక్కడ వచ్చినవారికి ఆలస్యము చేయక బ్రహ్మమును చూపెదనని, విని నేనింత దూరమునుంచి వచ్చితిని యని పలికెను. బాబా : నా ప్రియమైన స్నేహితుడా, ఆతురపడవలదు. త్వరలో నిప్పుడే నీకు బ్రహ్మము చూపెదను. అనేకమంది నా వద్దకు వచ్చి ధనము, ఆశీర్వాదము, పలుకుబడి, గౌరవము మొదలగు ప్రాథమిక విషయములనే యడుగుదురు. నా వద్దకు వచ్చి బ్రహ్మజ్ఞానము నివ్వమని యడుగువారు చాలా తక్కువ.

సాయిబాబా తరువాత బ్రహ్మమును గూర్చి కొంత చెప్పెను. బ్రహ్మము ప్రపంచమునకు మూల కారణము దానిని తెలుసుకొనినచో మరుజన్మము లేదు. గురువు యొక్క ఆవశ్యకత, మొదలగువాటిని గురించి చెప్పెను. బాబా ఒక బాలుని పిలిచి నందు మార్వాడి వద్దకు బోయి 5 రూపాయలు చేబదులు తెమ్మనెను. కుఱ్ఱవాడు పోయి వెంటనే తిరిగి వచ్చి మర్వాడి యింటి వద్ద లేదనెను. బాబా మరల బాలుని గ్రామములో వున్న యితర ధనికుల వద్దకు పంపెను. కుఱ్ఱవాడు వట్టి చేతులతో తిరిగి వచ్చెను. ఈ విధముగా 15 లేక 20 నిమిషములు గడిచెను. ఇంతలో ధనికుడు సహనము గోల్పోవుచుండెను. బాబా తనకు యింక యేమియు బోధించలేదు. మరియు బ్రహ్మమును చూపలేదని చీకాకు పడుచుండెను. అతను కాల వ్యర్థమును తొలగించుకొని యుండవచ్చును. ధనికుడు తాను బాబాకు 5 రూపాయలు అరువు యిచ్చినచో ఆ పైకమును బాబా వద్దనుండి రాబట్టుకొనుటకు వీలగునా యని సందేహించుచుండెను. ఇంకను తాను షిరిడికి రానుపోను బాడుగకు కట్టించుకొని వచ్చుటచే టాంగా వాలా తనను శీఘ్రముగా బయలుదేరుమని తొందర చేయునేమోనని భయపడెను.

**గ్రహింపలేదు :**

ఆలస్యమగుటచే ఓర్పును గోల్పోయి ధనికుడు 'బాబాను బ్రహ్మజ్ఞాన మివ్వమని తొందరపెట్టుచుండెను. బాబా ఓ మిత్రుడా నీవు బ్రహ్మమును చూచుటకై నేను యిదంతయు నడుపుచున్నాను. నీవు గ్రహించుచుంటివా యేమి?

ధనవంతుడు : లేదు బాబా

బాబా : నాకు ఐదు రూపాయలు కావలెను అనగా ఐదు వస్తువులు సమర్పించవలెను (బి) పంచ ప్రాణములు (లీ) పంచేంద్రియములు (బీ) మనస్సు (ఖి) బుద్ధి (లి) అహంకారము. బ్రహ్మజ్ఞానమునకు పోవుదారి చాలా కఠినమైనది. అందరును తమ జీవితములో బ్రహ్మమును చూడలేరు. ధనము, మర్యాద లేక అంతస్థు మొదలగు బంధముల నుండి విడువడవలెను. అప్పుడు జ్ఞానోదయము కలుగును. బాబా ఆ పెద్ద మనిషితో నీ జేబులో 250 రూపాయలు వున్నవి. దయచేసి దానిని బయటకు తీయుము యనెను. అతని దగ్గర పైకము ఉండియు 5 రూపాయలను గురువునకు సహాయము చేయకపోయెను. కాని గురువు వద్ద నుండి ఉచితముగా బహుమతిగా విలువైన బ్రహ్మజ్ఞానము కోరెను.

**మరియొక అభ్యర్థన (కోరిక) :**

ఒక వ్యక్తి ఎవడు ప్రాపంచిక విషయములందు అభిమానము విడువలేడో, అటువంటి వానికి, సాయిబాబా ఈ రీతిగా బ్రహ్మమును బోధించుటకు, తొందర చేయబడెను. సాయిబాబా అతనిని కొంత తడవు ఆగుమని చెప్పెను. తనకు 5 రూపాయలు అప్పుగా యివ్వమని ఒక మార్వాడి వద్దకు కబురు పంపెను. మార్వాడీ తన వద్ద పైకము లేదని బదులు పంపెను. గ్రామములో యితర ధనికుల వద్ద పైకమునకై కబురు పంపినను ఫలితము లేకపోయెను. చివరకు నానా చందోర్కరు వద్దకు పైకము కొరకు పంపెను. నానా మొదట చెప్పిన మార్వాడీకి పైకము కొరకు చీటి పంపెను వెంటనే డబ్బు దొరికెను.

ఇంతలో బ్రహ్మజ్ఞానము కోరిన వ్యక్తి బాబా ఎందులకు ఆలస్యము





చేయుచున్నారో అర్థము గాక, బాబాను పదే పదే బ్రహ్మను చూపుమనుచుండెను. బ్రహ్మమును చూపుట కొరకే నేను పైకమును కోరుటలో పనిగా వున్నాను, అని బాబా పలికెను. మరల బాబా "నీవు చూడుము" యని "ప్రపంచములో సమస్తము యిలాగే వుండును." బాబా మార్వాడీ వద్ద నుండి పైకము కోరినపుడు లభించలేదు. నానా ప్రయత్నింపగా మార్వాడీ వద్దనే దొరికెను. కనుక ఎవరు అర్హులో, వారే దానిని పొందగలరు' యని సాయిబాబా జవాబు చెప్పెను.

# అధ్యాయము - 26

**శ్రీ సాయిబాబా కానుకలు (వరములు) :**

అత్యంతమైన, వివిధములగు మరియు అనుపమ ముత్యములు మరియు హంసలబోలు శ్రేష్ఠమగు భక్తులు.

శాస్త్రవేత్త న్యూటన్, ఆయన అనుచరులు, ఆయన శునకము, వీరందరు, ప్రకృతిలో ఆపిల్ పండ్లు చెట్లనుండి నేలపై పడుటను గమనించిరి. దీనిని చూచిన శునకము ఏ లాభము పొందలేదు. అనుచరులు పరుగిడిపోయి, ఆ ఫలములను భక్షించిరి. న్యూటన్ మాత్రము భూమ్యాకర్షణ శక్తిని కనుగొనెను. అది మానవాళికి మిగుల ప్రయోజనకరమయ్యెను.

పలు రకముల పురుషులు మరియు స్త్రీలు సాయిబాబాను దర్శించిరి. కొందరు ఏ ప్రయోజనములను పొందకయే మరలిపోయిరి. మరికొందరు అతి స్వల్పమైన ఆధ్యాత్మికానుభూతిలో ఐహిక సుఖములను పొందగలిగిరి. హంసలు నీటినుండి, పాలును వేరుచేయు విధముగ, ప్రాపంచిక సుఖములను వేరుబరచి పారమార్థిక విషయములను పొందిరి. ఎవరికి ఏది తగునో, వారు దానిని పొందిరి. విశ్వమాతయగు సాయిబాబా, నిష్పక్షపాతముగ వరములను వెదజల్లిరి. కాకులు (మందమతులు) పనికిరాని చెత్తను (ఐహికవాంఛలను) ఏరుకొనగ, హంసల వలె శ్రేష్ఠభక్తులు ముత్యములకు సమముగ పారమార్థిక విషయములను ఎన్నుకొనిరి.

ఇవన్నియు సాయిబాబాను దర్శించిన ప్రతియొక్కరి, గ్రహణశక్తి కర్మ ఋణానుబంధముల ననుసరించువారికి తగిన ఫలములొసగెను. సాయిబాబా వద్దనుండి లభించిన ఆధ్యాత్మిక లాభములు వివిధ వర్ణనలకు లోనైవున్నవి. వాటిని విపులమైన సందేశములుగ యిచ్చుటకు వీలుకాదు. కావున మనము కొన్ని ఉదాహరణములను పొందుపరచి సంతృప్తి చెందెదము.

**నిరవధిక ప్రేమ :**

జనులు భగవంతుని గూర్చి పలుకునపుడు, అది ఒక మాట మాత్రముగ





మిగిలిపోవును. వారు ప్రాపంచిక ధ్యేయముకొరకే వినియోగించెదరు. వినువారికి అది యెటువంటి ప్రభావము చూపునో తెలియదు. ప్రజలు, భగవంతుని గురించిన పలుకులను, సమయ సందర్భానుసారముగ, దృఢవాక్కుతో, దూషణలయందును మరియు ప్రమాణములయందును ఉపయోగించెదరు. కాని, త్యాగశీలుడు మరియు యెనలేని అనురాగమును / ప్రేమను, చాటు ఆ భగవంతుని, కొందరు మాత్రమే భయభక్తులతో గణ్యముతో కొలిచెదరు కదా! కొందరు మాత్రము నామమాత్రమునకే భగవంతుని పూజించినను, పలువురు నాస్తిక భావములు గల కుటుంబములలో నిరానందకరము మరియు అంధకార పరిసరములయందు జనించుచున్నారు. ఇందులో కొందరు అపుడపుడు, తమ జీవితకాలమునందు, భగవంతుని అనుభూతిని పొందలేము మరియు కనుగొనలేముయని వగచెదరు.

**ఆధ్యాత్మిక పునర్జన్మము, భగవదనుభూతిలో మొదటిమెట్టు :**

సాయిబాబా, తమ అనంత శక్తి, జ్ఞానము, సౌజన్యము అను ఒండొరులను తరింపచేయు ప్రేమభావము, తనయందును, మరియు యితర ప్రదేశములందును నెలకొనియుండుటను చూపించి, మేము అనుభవించిన ఆత్మానంద లాహిరులలో (అలలలో) యింతకుపూర్వము అనుభూతిచెందని మానవాళిని తన్మయులను జేసి, వారికి మహత్తర సేవను జేసిరి, మరియు యింకను చేయుచున్నారు. ఈ విధముగ గాఢాంధకారము నుండి వారిని సాయిబాబా రక్షించుచున్నారు. దీర్ఘ నిదురయందు మరియు ఉదాసీనత యందును మణిగియున్న మానవులు, మేలుకొలుపబడి, తమ పాపపు కనులయందు కొంత కాంతి కిరణములు ప్రవేశింపగ, నిరుత్సాహ హృదయములందు కృతజ్ఞత, అనురాగము మరియు ఉన్నత భావములు, మెఱయగ ఆధ్యాత్మిక జీవితమును ప్రారంభముగావించి, తమ నిరంతర రక్షకుడైన సాయియందు భగవంతుని చూచెదరు. క్రమేపి వారు సాయియే తమకు భగవంతుని విషయములను తెలుపువారు అని గ్రహించెదరు. సాయిబాబా ఒక్కరే వారి భగవంతుడని యెంచెదరు.

పైన వివరింపబడిన లాభము యిప్పుడు వర్ణింపబడిన వర్గమునకు మాత్రమే పరిమితము చేయబడలేదు. జీవితమును చక్కగ ప్రారంభించిన వారు, వ్యక్తులు కొందరు, చెడుదారి త్రొక్కెదరు దుష్టసహవాసముతో చెడిపోయెదరు. నాటకములు – సినిమాలలోని పాటలవలనను, దుశ్శీల సంభాషణలవలనను, తమ మొదటి సుశీల మార్గమును కోల్పోయెదరు. పూర్తిగ జాదులై, విచక్షణా జ్ఞానమును జారవిడచి, పవిత్రత యనినను, భక్తియనినను హేళన చేయుచు, భగవన్మహిమ తమను చేరనేరవని ప్రకటించుచుందురు. ఇటువంటి వ్యక్తులకు, సాయిబాబా పలుమారులు తమయందు మరియు తమ భక్తుల యందు భగవంతుని దర్శించునట్లు చేసి, వారికి వారు కోల్పోయిన అమాయకత్వమును / సన్మార్గమును కొంతవరకు కలిగించిరి. ఈ గ్రంధకర్త కలిసిన కొందరు సంస్కారవంతులు మరియు ఆంగ్లవిద్యనభ్యసించినవారు, సాయిబాబా తమయందు భగద్భక్తిని పునరుద్ధరించిన భగవంతుడు యనియు, తమ పవిత్ర జీవిత పురోభాగము బాబాచే ఆక్రమింపబడియున్నదనియు ఒప్పుకొనిరి మరియు వారు, శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, శ్రీదత్తుడు మరియు శ్రీ పండరీనాధుడు, సాయిబాబా ద్వారానే వారి గొప్పతనము వెలువడినదనియు పలికిరి. ఒక వనిత యిలా పలికెను. శ్రీకృష్ణుడు నా మొరవినును మరియు నన్ను ఆకర్షించును అనుటలో సందేహము లేదు. కాని నాకు పలుమారులు కలలో కనిపించి సదుపదేశములనిచ్చు సాయిబాబా వందరెట్లు శక్తిమంతులు" తమ సమర్ధ సద్గురువుయని, భావించుచు, ఆధ్యాత్మికతలో మిక్కిలి అభివృద్ధి చెందిన అభిలాషులకు (ముముక్షువులకు) వారినుండి ఒక మానవుడు పొందగల ప్రయోజనముల నంతయు పొందుటకు అత్యున్నత "గురు శ్రేష్ఠుడు" ఎంతయో అవసరము. ఆయన భగవంతుని కనుగొనుటకు దారి చూపెదరు. ఇష్ట దైవానుభవము పొందుట, ఆయన చరణముల వద్ద నిరంతర ఆనందమును కలిగియుండుట, అద్వైతానందము లేక నిర్వాణ సుఖము రెండింటిని గురువు పాదముల వద్దనే పొందుటకు సాధ్యము మరియు అచ్చటనే వీలగును.





**ఒక హెచ్చరిక :**

శ్రీ సాయిబాబా వరములను అసంఖ్యాకుల మానవులకు, పలు విధములుగ వర్షించియున్నారు. ఈ గ్రంధకర్తకు, వీటిలో కొన్ని మాత్రమే తెలియజేయబడి యున్నవి. అవి సాయిబాబా ఒసగు వరప్రసాదములకు మచ్చువంటివి. వీటికన్న శ్రేష్ఠమగు సాయిచే యివ్వబడిన వరములు యింకను వెల్లడికాక యుండవచ్చును. ఎటులైనను, ఎవరైనను ఈ అనుభవములను గురించి క్లుప్తముగ వ్రాయుటకు పూర్వము, ఈ గ్రంధకర్త ఒక హెచ్చరిక చేయుచున్నారు. తమ యిష్టదైవములను మిక్కిలి కొనియాడువారు, ఉదాహరణకు, శ్రీకృష్ణ చైతన్యులు, శ్రీరామకృష్ణ పరమహంస, శ్రీ సమర్ధరామదాసు, హరనాధ్ లేక తాయు మానవర్ వంటి వారిని, కీర్తించువారు తమ యిష్టదైవముల జీవితములను మరియు బోధనలను ఆధారముగ గొని, యితరులను పరిశీలింపరాదు. శ్రీ సాయిబాబాను యే యితర సాధువులతోను పోల్చకుందురు గాక. సాయిబాబా ఒక అద్భుగ, అమానుష వ్యక్తి. సాయికి సాయియే సాటి. ఆయనకు మేటి యెవ్వరు లేరు. శాంత మనస్కులపై, సాయిబాబా మానవ సమూహమునకు చేసిన సేవలను సంస్మరించి చూచినయెడల ఆయనకు మన హృదయ కోవెలలో వొక ప్రత్యేక స్థానము నీయక తప్పదు. మనము లోగడ కొన్ని ఉదాహరణలను బట్టి గ్రహించిన భావములను సవరింపు చేసికొనవలసియుండును.

# అధ్యాయము - 27
# శ్రీ సాయిబాబా స్పర్శనము

**సన్యాసి అనుభవములు :**

గంగాపురి వాయిలోని, వామన్ మఠమునకు చెందిన సంస్కృతి గల సన్యాసి శ్రీ నారాయన్ ఆశ్రమ్. ఆయన శ్రీ సాయిబాబా అనుగ్రహము వలన క్షణకాలముననే తనకు ఆధ్యాత్మిక ఉన్నతి కలిగెనని చెప్పెను. ప్రభుత్వము వారి సుంకశాఖలో ఉద్యోగము చేయునపుడు 1910 సం॥న సాయిబాబాను దర్శించెను. సాయిబాబా అతనికి ఐహిక వాంఛల కన్న, విలువగల వాటియందే అభిరుచి గలదని గ్రహించెను. ఇతర బోధనలు ఏమియు చేయకనే, కరుణతో అతనిలో ఆత్మల మధ్య బేధములు అసత్యములుయను భావములను కలిగించి మరియు అంతటను వ్యాపించి యుండునది ఒక్క సత్యపదార్థము యనియు గ్రహించునట్లు బాబా చేసిరి. సాయిబాబా ఆశ్రమ్‌కు ఏ బోధలు చేయలేదు. సాయిబాబా అతనితో చాలా కొలదిగ భాషించిరి.

ఆశ్రమ్ తనపై బాబా ప్రభావము మౌనముగానే వుండెనని చెప్పెను. తన వద్దకు వచ్చు భక్తులను రూపుదిద్దుటకు సాయిబాబా స్పర్శయే ముఖ్య ప్రబలమైన అంశముగా వుండెను. "సాయిబాబా తనవద్దకు వచ్చిన వారిని తన అరచేతి స్పర్శను వారి శిరముపై వుంచిరి. ఆయన హస్త స్పర్శ, కొన్ని ప్రేరణలను, శక్తులను, భావములను కలిగించుచుండెను. కొన్ని సమయములందు సాయిబాబా భక్తుల శిరములను తనచేతితో గట్టిగ నొక్కుచుండిరి. అది భక్తుల యొక్క నీచ భావములను నలగగొట్టునట్లు వుండెను. కొన్ని సమయములందు సాయిబాబా శిరమును మీటుచుండిరి, మరియు తన అరచేతిని కొంత తడవు అలాగే వుంచిరి. సాయిబాబా ప్రతియొక్క హస్తస్పర్శ భక్తునిలో శ్రేష్ఠమైన వివిధ భావములను కలిగించుచుండెను. ఈ విధముగ సాయిబాబా హస్తస్పర్శ పలు విధములుగ కన్పించెను".

**ఆధ్యాత్మిక ఉన్నతి :**

" సాయిబాబా హస్త స్పర్శ ఒక సాధనము. ఇందులకు ప్రత్యేకముగ సాయిబాబా





తన భక్తుని భావనలను పరోక్షముగ మార్పిడి చేయుచుండిరి". ఇందులకు సమీపమున నుండ నక్కరలేదు. శ్రీ ఎన్.ఆశ్రమ్ (పూర్వాశ్రమమున టోసర్) సాయిబాబాకు దూరముగ కూర్చొనియున్నప్పటికిని అతను ఆయన ప్రత్యక్ష ప్రభావమును పొందెను.

దురదృష్టవశాత్తు, సాయిబాబా వద్దకు వెళ్ళిన వారు అనేకులు ఐహిక వాంఛలనే కోరిరి. ఏ కొందరు మాత్రమే ఆధ్యాత్మిక ఉన్నతిని కోరిరి. సాయిబాబా యొక్క శ్రేష్ఠమగు బోధనలను గ్రహించుటకు అర్హులు కారైరి. సాయిబాబా ప్రత్యక్షముగ తాను యిచ్చునది స్వీకరించువారెవరు లేరని తెలిసికొనిరి. అందువలన షిరిడీలో ఆయన స్థానమునకు వేరెవరు అనంతరము రాలేదు.

శ్రీ సాయిబాబా, శ్రీ నారాయన్ ఆశ్రమ్ కు 1914 సం॥న పరమార్ధ ఉన్నతిని కలిగించిరి. మహా పురుషుల ఆత్మలన్నియు ఒకటే కావున బాబా అతనిని సిద్ధిపొందిన శ్రీ వాసుదేవానంద సరస్వతి స్వామి వశమున నుంచిరి. ఆ ఫలితముగ ఆయన ప్రస్తుత పరిస్థితికి రాగలిగిరి.

"సాయిబాబా ప్రత్యక్ష అనుభవ సిద్ధులు" అని శ్రీ ఎన్.నారాయణ్ ఆశ్రమ్ చెప్పుచున్నారు. సాయిబాబా భక్తులు తనను దర్శించునపుడు వారికి ఆధ్యాత్మిక ఉన్నతిని కలిగించుటకు మెట్టుపైమెట్టుకు తీసికొని వెడలిరి." అట్టివారి ప్రతిమానసిక అవస్థయందు, వారికి కావలసిన సహాయము చేయుటకు యితరులు వుండెదరు.

# అధ్యాయము - 28

ఆధ్యాత్మిక లాభములు మరియు లౌకిక సహాయము అది ఆక్షేపింపదగినదా?

సాయిబాబా తన భక్తులకు గావించిన అద్భుత సహాయములను / ప్రదర్శించిన లీలలను చదివిన కొందరు, సందేహములు మరియు ఆక్షేపణలతో పీడింపబడి యున్నారు. ఈ సాధువు యెంత తెలివి తక్కువ కార్యమును ఒనరించెను. ఈయన శ్రేష్ఠ యోగియైనచో, ఎందులకు యిటువంటి అప్రధానమైన లౌకిక కార్యములను చేయవలెను? అది ఆయన శ్రేష్ఠతను తక్కువ జేయదా? ఎల్లప్పుడు సచ్చితానంద స్థితిలో వుండు జ్ఞాని కాడని ఋజువు చేయదా? తనదికాని, అన్యులయొక్క ప్రాపంచిక లాభనష్టములు మరియు సుఖ దుఃఖములను గురించి జోక్యము కలుగజేసికొనుట, వాటియందు తన పవిత్ర సమయమును వృధాచేయుట, ఒక జీవన్ముక్తునికి తగునా?

సాధు సంతులు, లీలలను ప్రదర్శించుటను గురించి ఆక్షేపించి యున్నారు కదా? ఆ విధముగ చేయుట జ్ఞానలోపముయని చూడగానే స్పష్టమగుచున్నది కదా?

ఈ ఆక్షేపణలను మిక్కిలి సన్నిహితముగా పరీక్షించుటకు యిచట వీలుకాదు కాని దీనికి పూర్తి సమాధానము నిచ్చు ఒక సంఘటన యిచ్చట యిపుడు పేర్కొనవచ్చును. శ్రీకృష్ణుడు, గౌతమ బుద్ధుడు, ఏసుక్రీస్తు, శ్రీ శంకరాచార్యులు, ప్రభువు గౌరంగ మొదలగు శ్రేష్ఠులు, లౌకిక సహాయములను, చిన్న విషమయులందు పలువురికి లీలల ద్వారా కూడ చేసియుండుట మనకు విదితమే కదా. వీరిని అజ్ఞానులని ముద్రించగలమా?

సాయిబాబాది కాదు - కాని అంతయు భగవంతునిదే

వారికి చెందినది సాయిబాబాకు సైతము చెందును. తాను చేయు క్రియలు / కార్యములు “తనవి” కావు “భగవంతునివే” యని పలుమారులు సాయిబాబా ఘోషించిరి. దీనియందు చదువరులు సత్యమును కనుగొనగలరు. సాయిబాబా





తాను ఏ క్రియలు సలుపుతు లేదో మరియు భగవంతుడే నిర్వర్తించుచున్నాడు. ఆయన అనుమతి లేనిదే ఏ లీలలు జరుగదు. భగవంతుడే యజమాని యని మరల మరల నుడివిరి. సాయిబాబా యొక్క శరణాగతి, భగవంతునిలో ఐక్యత వీటిని ఈ పుటలలోనే కాననగును మరియు సాయిబాబా పాఠకుని శ్రద్ధా సబూరిలను వృద్ధి చేసికొనుమని వచించియున్నారు. అల్పముగ కనబడు విషయమే అతి ముఖ్యమగు విషయములో ఆధారిత మగును యనియు, సాయిబాబా యొక ప్రాపంచిక వ్యవహారములన్నియు దానికి వ్యతిరేకమనియు, ఆయన ప్రయత్నములు, క్రియలు ఉన్నతమైన అనురాగముతో కూడియుండుననియు పాఠకుడు త్వరలో గ్రహించును.

శిశువులు, వారు జన్మించుటకు పూర్వము నుంచే, వానికి సాయిబాబా సంరక్షణ లభించెను. సాయిబాబా దరిలో భక్తులు తమ కుమార్తెలకు తగిన వరులను వివాహమునకై ప్రార్థించి, సఫలమందిరి. పెద్దవి కాని చిన్నవి కాని అన్ని సందర్భముల యందును, సంతతి / వంశీయులు తమ ప్రార్ధనలను మన్నించమని సాయిని వేడిరి. ప్రసవ సమయాలందు కూడ సాయిబాబా తన భక్తులకు సహాయము చేసి, వారిని ఆందోళన నుండి తప్పించిరి. ఇచ్చట ఒక ఉదాహరణము నిచ్చెదము. నిమోన్ గ్రామమునకు గౌరవ మేజిస్ట్రేటు, నానాసాహెబ్ నిమోన్కరు కోడలు గర్భవతిగానుండెను. 1916 సంవత్సరము సెప్టెంబరు-అక్టోబరు నెలలయందు ప్రసవము జరుగునని చెప్పబడెను. నిమోన్కరు మరియు అతని భార్య ప్రసవ సహాయమునకై పూనాకు బయలుదేరిరి. దారిలో సాయిబాబాను దర్శించిరి. వారు పూనాకు పోవుటకు బాబా సమ్మతింపలేదు. సాయిబాబా నిమోన్కరుతో అతను తనవద్దనే వుండవలెననియు తనను సమాధి చేసిన తరువాతనే షిరిడీ నుంచి వెళ్ళవలసినదిగా చెప్పిరి. ప్రసవ విషయమై సాయిబాబాను ప్రశ్నించగా బాబా నిమోన్కరుతో ఎందులకు నీవు ఆందోళన చెందెదవు? భగవంతుడు సహాయము చేయునని పలికిరి. అనగా సాయిబాబా శిశువు యొక్క సురక్షిత ప్రసవమును గైకొనెనుయని యర్థముగావించుకొనవలెను. నిమోన్కరు షిరిడీలోనే ఆగిపోయెను.

పూనాలో నిమోన్కరు కోడలికి ప్రసవమునకు సహాయమునకై ఏ సన్నాహములు కనబడలేదు. ప్రసవ నొప్పులు ప్రారంభమైనపుడు ఆమెను వైద్యశాలకు రాత్రి 10 గం॥ల సమయములో తీసుకొని వెళ్ళిరి. అచ్చట ఒక గంట కాల వ్యవధిలో ఏ సహాయము లేకయే ఆరోగ్యవంతముగ మగశిశువు జన్మించెను. సహాయమునకు దారి కూడా అచ్చట లేదు. సాయిబాబా షిరిడీలో నిమోన్కరుతో యిలా పలికిరి "ఒక వనిత వుండెను. ఆమెను ఒక స్థలమునకు గొనిపోయిరి ఆమె సురక్షితముగ ఒక మగశిశువును ప్రసవించెను" మరల యిచ్చట కూడ సాయిబాబా ద్వారా, వాగ్దానము చేసిన ప్రకారము భగవంతుడు సహాయము చేసెను.





# అధ్యాయము - 29

## అన్ని సందర్భములందును శ్రీ సాయిబాబా సహాయము :

సాయిబాబా తన భక్తులకు వారి కుటుంబములకు సంరక్షణ చాల ఎక్కువగా నొసగిరి. జననము మొదలు మరణము వరకు ఆ సేతుహిమాచల పర్యంతము వరకు పగలనక, రాత్రియనక అల్ప విషయముల నుండి గొప్ప విషయముల వరకు, సర్వావస్థల యందును అసంఖ్యాకులగు తన భక్తుల యోగక్షేమములను వహించిరి. అన్నము చక్కగ ఉడికినదో, లేదో యని తెలిసికొనుటకు, వేడి పాత్రనుండి, నాలుగైదు మెతుకులను తీసి చూచెదరు. ఈ విధముగ క్రింద యివ్వబడిన సంఘటనలు కొన్నింటి వలన సాయిబాబా మనకు తెలియరాని అసంఖ్య సంఘటనలయందు భక్తులకు చేసిన సహాయము తెలియవచ్చును. బాబా తనదైన సాధారణ శైలిలో భక్తులకు చేసిన సహాయములను ప్రకటించిరి. మరియు కొన్ని సందర్భములయందు ప్రత్యేకముగ భక్తులకు చేసిన సహాయమును కూడ తెలిపియున్నారు. రెండవ తెగకు చెందిన కొన్ని ఉదాహరణములను ఎన్నుకొనెదము.

నానా నిమోన్కరు కుమారుడు సోమనాథ్ శంకర్ దేశ్ పాండే (సి.ఐ.డి ఇన్స్‌పెక్టర్ – పూనా) డిసెంబరు 1917 సం॥న తన సోదరుని భార్య ప్రసవించిన శిశువును చూచుటకు నిమోన్‌లో వున్న, తన పూర్వీకుల గృహమునకు వెడలెను. మార్గమధ్యమున షిరిడీలో ఉన్న సాయిబాబాను దర్శించి ప్రణతులనందజేసెను. అతనిని సాగనంపునపుడు బాబా అతనికి ఊదిని ఎప్పటివలె నొసగి యిలా పలికిరి "పొరాలా జిలావ్" అనగా "శిశువును రక్షించు" సోమనాథ్ తనతో పయనించు ఆరోగ్యముగ వున్న మూడు సంవత్సరముల బాలుని గురించి సాయిబాబా తెలిపినారని తలచి, ఊదిని బాలుని వద్ద వుంచి నిమోన్‌కు పయనమయ్యెను. నిమోన్ కు వెడలగానే అచ్చట అప్పుడే జనించిన తన సోదరుని శిశువు చాలా అపాయస్థితిలో నుండెను. అపుడు సోమనాథ్‌కు బాబా చెప్పిన పలుకులు ఈ శిశువును గురించియని గ్రహించెను. వెంటనే ఆ శిశువును తన ఒడిలోనికి తీసుకొని

ఏకాగ్ర చిత్తముతో సాయిబాబాను ప్రార్థించెను. పదునైదు నిముషములలో శిశువు స్వస్థతనొందెను. ఆరోగ్యము చేకూరెను. సుమారు ముప్పది మైళ్ళ దూరములో వున్న తన భక్తుని శిశువు జీవితమును రక్షించుటయందు సాయిబాబా తీసుకొనిన చర్యలు ఆయన దయార్ద్ర హృదయమును తెలుపుచున్నది.

బొంబాయిలో ప్రఖ్యాతి చెందిన న్యాయవాది హరి సీతారాం దీక్షిత్ తన వ్యవహారములను పూర్తిగ వదలివచ్చి సాయిబాబా యందు శరణుజొచ్చెను. షిరిడీని తన నివాస స్థలముగ ఏర్పరచుకొనెను. ఒకరోజు ఉదయము మసీదులో దీక్షిత్తు బాబాకు ప్రణమిల్లినపుడు సాయిబాబా "అరేకాకా, నీవెందులకు ఆందోళన చెందెదవు. నీ బాధ్యతలంతయు నావి" యని పలికిరి. దీక్షిత్తు, బాబా తనను రక్షించుటకు కరములన్నియు చాచుచున్నారని భావించి, సాయిబాబాతో "నిజమే బాబా" యని తన అంగీకారమును వెలిబుచ్చెను. ఆ సమయమున బాబా సహాయమునకు అభ్యర్థించు సూచనలు ఏమియు కనబడలేదు. తరువాత విల్లిపార్లెలో తన గృహమునకు వెళ్ళినపుడు బాబా ఆరోజు పలికిన ఆ సమయమునందు తన గృహములో జరిగిన సంఘటన ద్వారా వాటి యర్థము గ్రహించెను. తన చిన్న కుమార్తె హాలులో ఆడుకొనునపుడు, అద్దముల బీరువా శిశువుపై బడెను. బీరువా లోపల గాజు సామానులు మరియు లోహపు ఆటబొమ్మలు వుండెను. శిశువుపై బడిన ఆ బీరువా ఫలితము ఎలా వుండెను? బీరువాలోని అన్ని వస్తువులు పైకి లేవదీయబడి శిశువు ప్రక్కన పెట్టబడియుండెను. శిశువునకు గాయములు ఏమియు తగులలేదు. తన చేతిలోని గాజులు విరిగి చిన్న గాయము దానివలన ఏర్పడెను.





# అధ్యాయము - 30

దురభిమానియగు పురోహితునిలో పరివర్తన తెచ్చుట సాయిబాబా యొక్క శిశువుల సంరక్షణ.

సాయిబాబా యొక్క ముద్దుల పట్టి, బాబు మరల రావు బహదూర్ ఎమ్.డబ్ల్యూ ప్రధాన్ గారికి మరల కుమారుడుగ జన్మించిన వృత్తాంతము యింతముందే వివరించబడినది. ఇదియే సనాతన భావాలు గల ఒక తెలుగు పురోహితునిలో పరివర్తన కలుగజేయుటకు దోహదమొనర్చెను. ఈ పురోహితుడు, ప్రధాన్ కుటుంబములో వారి మేలుకై విరివిగా పూజలు చేయుచుండెను. శిశువు బాబు అనారోగ్యము పాలయినపుడు, సాయిబాబా ఆరాధనయే అందులకు కారణముయని చెప్పెను. (పురోహితుడు సాయిబాబాను ముస్లిముయని భావించెను). భగవంతుడు దత్తుని పూజింపక, బాబాను పూజించుటయే కారణమనియు నుడివెను. ఒకరోజు రాత్రి మేడపయిన శిశువు మిక్కిలి అనారోగ్యముగ వుండగ తల్లి, పురోహితుని పిలువుటకు సిద్ధపడెను. ఇంతలో పురోహితుడే మేడమెట్లు ఎక్కెను మరియు ఒక అద్భుత దృశ్యమును వివరించెను. మేడమెట్లపై అంతస్థులో సాయిబాబా వలె కూర్చొనియున్న ఆకారమును చూచెను. చేతిలో ఒక బెత్తము ధరించి యుండుటను చూచెను. ఆ ఆకారము పలుకుటను వినెను. "నీకు ఏమి అర్థమైనది? నేను ఈ యింటి ప్రభువు". పురోహితుడు ఆ దృశ్యమును గని మిక్కిలి ప్రభావితుడై, సాయిబాబాను ప్రార్థింప మొదలిడెను మరియు శిశువు ఐదు నిముషములలో పాలు త్రాగి, రేపటి నుండి స్వస్థత చెందిన యెడల తాను బాబాను దత్తుడని స్వీకరించి, షిరిడీకి వెళ్ళి 120 రూపాయలు దక్షిణ యిచ్చెదనుయని తెలిపెను. శిశువు ఐదు నిముషములలో పాలు త్రాగి, కొద్ది సమయము తరువాత ఆడుకొనసాగెను. పురోహితుడు సాయి భక్తుడై దక్షిణ చెల్లించి తన ప్రతినను నెఱవేర్చెను.

**ఒక సమయస్ఫూర్తి హెచ్చరిక :**

శ్రీ ప్రధాన్ గారి యొక శిశువునకు అపుడపుడు మూర్ఛవచ్చుచుండెను. అది

వారికి బసలో ఆందోళన నిచ్చుచుండెను. ఒకరోజు రాత్రి 11 గం॥ల సమయమున శ్రీమతి చోటుబాయ్ ప్రధాన్ నిదురలో సాయిబాబా కనిపించి, ఆమెతో "నీవు నిదురించు చున్నావా? నీ బాలునకు మూర్ఛ కలుగబోవుచున్నది" యని పలికెను. ఆమె అదిరిపడిలేచి చూడగా తన శిశువు స్వస్థతగా వుండుటను గమనించెను. కాని సాయిబాబా దయా పూరితమైన హెచ్చరికను త్రోసిపుచ్చరాదు. అందువలన చికిత్సకు కావలసిన వాటిని అనగా, బొగ్గుతో రాలజేసిన నిప్పు, వేడినీరు, యు-డి-కలోను (Eu-de-Cologne) మొదలగు వాటిని సిద్ధముచేసెను. జాగ్రత్త పాటు వహించుచుండెను. 2 గం॥ల సమయమపుడు బాలుడు మూర్ఛతో నిదురలేచెను. కుటుంబ సభ్యులందరు మేల్కొనిరి. మూర్ఛ రోగమును సరిజేయు వస్తువులన్నియు సిద్ధముగా వుండుటచే అర్ధగంటలో నయమయ్యెను. సమయాను కూలముగా రాబోవు అపాయమును హెచ్చరిక జేసిన సాయిబాబా మిక్కిలి కరుణామయుడు కదా!

సాయిబాబా స్వల్ప విషయములందు కూడ తన అంతర్జ్ఞానమును ఉపయోగించి భక్తులను కాపాడిరి. బొంబాయి భక్తులు వాటిని తమ లాభములని యెంచిరి. ఒకసారి శ్రీమతి చోటుబాయి మసీదులో బాబాను పూజించుచుండెను. సాయిబాబా మధ్యలో ఆమెను పూజనాపమని ఆమె బసకు వెళ్లమనిరి అచ్చటికి వెళ్ళి, ఆమె రోదించుచున్న తన శిశువును చూచి, నిద్రపుచ్చి మరల మసీదుకు వచ్చెను. సాయిబాబా "ఇప్పుడు పూజచేయుము" యని చెప్పిరి. రోదించు శిశువుపై బాబా పట్టింపు ఏమని చెప్పగలము. శ్రీమతి చోటుబాయికి మసీదు నుంచి తన బస చాలా దూరముగా వుండెను. శిశువు రోదనలు వినబడవు. సాయి ఎక్కడనుంచి నైనను ఆర్తనాదములు వినగలరు. భక్తుల సంరక్షణకు వచ్చెదరు.

**ఆపత్సహాయకుడు సాయిబాబా :**

సాయిబాబా ధనికుల శిశువుల విషయములందు మాత్రము కాక పేదల శిశువుల యెడల కూడ భద్రత వహించువారు. షిరిడీలో బాబు కిర్వాండికర్ యను గౌరవనీయమైన కుటుంబము నివసించుచుండెను. వారియొక్క చిన్న కుమార్తె




మూడు సంవత్సరముల ప్రాయము గలది. శాంతి యని పేరు. ఆ బాలిక తాను సాయిబాబా సోదరియని చెప్పుచుండెను. సాయిబాబా కూడ ఆ బాలికపై ప్రేమ కలిగియుండెను. ఒకరోజు ఆ బాలిక బావిలో పడిపోయెను. స్థానికులందరు ఆ బాలిక మరణించి యుండునని భావించిరి. కాని నూతి దగ్గరకు వెళ్ళి చూడగా ఆ బాలిక ఒక రాతిని పట్టుకొని నీటిపై తేలుచుండెను. "సాయిబాబా నన్ను పైకెత్తి యుంచిరి" యనెను. ఆ బాలిక నిరపాయ స్థితికి సాయిబాబా సహాయము తప్ప వేరే నిర్వచనము కనిపించదు. ఆ బాలికకు గాయము ఏమియు తగులలేదు.

ఒకరోజు ఒక శిశువు షిరిడిలో నీటితో నిండిన చిన్న వీధియందు పరుగిడు చుండెను. ఆ సందు ప్రక్కగా కట్టడము పునాదికై ఐదు అడుగుల లోతుగ అగడ్త త్రవ్వియుండిరి. అదియును నీటితో పూర్తిగా నిండి యుండెను. ఆ శిశువు మంచి బట్టలు ధరించియుండెను. తలలో టోపితో మరియు గొడుగుతో నడచుచు, అగడ్తలో పడిపోయెను. ఎవరు చూడకయే యెలాగో ఆ బాలిక అగడ్త నుండి వెలుపలికి వచ్చెను. ఆ బాలికకు ఈతరాదు. ఆ శిశువు "సాయిబాబా పైకి వచ్చుటకు మెట్లను చూపిరి మరియు ఆ మెట్లనెక్కి వచ్చితిని" అని చెప్పెను.

# అధ్యాయము - 31

శిశుత్వములో బాలురకు సాయిబాబా సహాయము విచిత్రము కాని సరియగు సలహా :

శ్రీ సాయిబాబా పాఠశాలలో విద్యనభ్యసించలేదు. వ్రాయుట మరియు చదువుట ఏమియు చేయలేదు. తన పేరున సంతకము చేయలేదు. బాబాకు సామాన్యముగ ప్రజలు పిలుపు సాయిబాబా అనగా సాధువైన తండ్రి యను నామము మాత్రము వుండెను. ఇది పవిత్ర ఫకీరులకు ఎవరికైన చెందును. అయినను సాయిబాబాకు పాఠశాలలు, కళాశాలలు, చదువులు మరియు పరీక్షలు వీటిని అన్నింటిని గురించి తెలియును. పరీక్షలలో ఉత్తీర్ణులగుటకు ప్రజలకు (విద్యార్థులు) సాయిబాబా సహాయము చేసిరి. అందు మొదటి ఉదాహరణము సాయిలీల మాస పత్రికయందు ఒకటి, రెండు సంపుటములలో లోగడ ఎమ్.ఎల్.సి గా వున్న దీక్షిత్తు, సాయిబాబా గురించి వ్రాసిన వివరణల నుండి తీసికొనబడినది.

1913 సం॥న శ్రీయుతులు మరియు శ్రీమతి దీక్షితులు, షిరిడీలో బసచేసి యున్నపుడు వారి ఒక కుమారుని ఒక స్నేహితుని వద్దనుంచి విద్యకై బాంద్రాకు పంపిరి. పరీక్షకు ఒక నెలకు పూర్వము బాలుడు అనారోగ్యము పాలయ్యెను. అతనిని చూచుటకు దీక్షిత్తును వెళ్ళమనిరి. సాయిబాబాకు ఆ లేఖను చూపించగా, బాబా బాలుని షిరిడీకి పిలిచికొని రమ్మనిరి. బాలుడు అనారోగ్యముగ వున్నప్పటికిని, పరీక్షలు దగ్గరకు వచ్చినప్పటికిని (సమీపించుచున్నను) వైద్యమునకు (చికిత్సకు) మరియు చదువుటకు, షిరిడి గ్రామము అనుకూలము కానప్పటికిని, బాలుడు షిరిడికి రప్పించబడెను. షిరిడిలో త్వరలోనే బాలుడు స్వస్థత నొందెను. పరీక్ష తారీఖు ది.02-11-1913 యని తెలియబరచినను, సాయిబాబా బాలుని వెడలుటకు అనుమతించలేదు. బాంద్రా స్నేహితుడు బాలుని షిరిడిలోనే వుంచుట గూర్చి ఆశ్చర్యమొందెను. కాని, అతను పరీక్షలు 06-11-1913 తారీఖునకు వాయిదా వేయుటను తెలిసికొనెను. బాంద్రా స్నేహితుడు బాలుని వాయిదా





వేయబడిన తారీఖులోపల పంపమనెను. పరీక్షలు మరల 13-11-1913 తారీఖునకు వాయిదా వేయబడునని దివ్యదృష్టి గల సాయిబాబా, బాలుని మరల షిరిడిలోనే ఆపి, పరీక్ష తారీఖునకు సకాలములో పంపిరి. బాంద్రాలో చాలా కాలము వుండనప్పటికి, బాలుడు పరీక్షలో ఉత్తీర్ణుడయ్యెను.

# అధ్యాయము - 32

## సాయిబాబ దూషణ భూషణయే

**సాయి పద్ధతి :**

శ్రీ సాయిబాబా తన భక్తులను అనుగ్రహించుటకు, వానికి చూపు మార్గములో / ఆదేశములో నిగూఢత్వము మరియు ఘనత దాగియుండెను. ఆయన కారణములు తెలుపుటకు దిగిరారు. నిజమగు గొప్ప వరములు కఠినముగ వెలువడుచుండెను. అలాగు పూనాకు చెందిన మేనేజరు యను పేరుగల వ్యక్తి తాను ఉద్యోగము కోల్పోయినపుడు సాయిబాబా తనకు వేరు ఉద్యోగము లభించునట్లు చేయుదురను నమ్మకముతో షిరిడి వెడలెను. షిరిడిలో బాబా వెంటనే అతనిని పూనాకు, అహమ్మదు నగరు మార్గములో వెడలమనిరి. తాత్యాజీ పాటీలు మరికొందరు అచ్చటికి వ్యవహారము ఏమిలేకపోయినను వినోదించుటకై అహమ్మదు నగరు వెళ్ళుచున్నారు. వారితో కలిసిపొమ్మని ఆదేశము జారీచేసిరి. మేనేజరు యొక్క అభ్యర్ధన తనకు అహమ్మదు నగరు లేక పూనాలో పనిలేదని చెప్పినను, సాయి తన ఉత్తరువును మార్చలేదు. సాయిబాబా యొక్క ఉత్తరువును, వెంటనే పాటించినందు వలన, వెంటనే ఫలించెను. మేనేజరు పూనా చేరగానే, మిల్లులో పనివాండ్రు సమ్మె చేయుచుండిరి. కావున మిల్లు యజమానులు మేనేజరు కొరకు నిరీక్షించుచుండిరి. అతనిని మిల్లు బాధ్యతను స్వీకరించమనిరి దండించు విధముగ సాయిబాబా చేతులు పైకెత్తినను, అవి అనుగ్రహ వర్షమును కురిపించును.

**దక్షిణ :**

ఒకమారు నాసిక్‌లోని భూమి పత్రములకు (Land Records) సంబంధించిన తనిఖీదారుడు (Inspector) డి.హెచ్. లేలే యను నతడు సాయిబాబాను దర్శించుటకు షిరిడికి వెళ్ళుచుండెను. దారిలో కోపర్గాంలో ఒక గ్రంథాలయమునకు వెళ్లెను. అచ్చట ప్రభుత్వము వార్తా పత్రికలో (Gagette) తన వేతనము 125 రూ॥ల నుండి 150 రూ॥లు హెచ్చించబడియున్నట్లు చూచెను. అతను షిరిడి వెళ్ళి సాయిబాబాకు నమస్కరించినపుడు బాబా అతనిని 15 రూ॥లు దక్షిణ





యడిగిరి. లేలే తన దగ్గర అంత పైకము లేదని వాపోయెను. సాయిబాబా "నిన్ననే కదా నీకు 25 రూ॥లు యిచ్చాను" యని బదులు పలికెను మరియు పొమ్ము పైకము తెమ్ము" యని నుడివిరి. శ్రీ హెచ్.వి.సాతే వద్ద నుంచి పైకము తీసికొని బాబాకు ఒసగెను.

పూనా పోలీసు ఇన్స్‌పెక్టరు సోమనాథ్ శంకర్ దేశ్ పాండే నిమోంకరు, కోపర్గామలో సబ్-ఇన్స్పెక్టరుగా వున్నపుడు షిరిడిలో సాయిబాబాను దర్శించినపుడు బాబా 10 రూ॥లు దక్షిణ యడిగిరి. దక్షిణ యివ్వబడెను. ఆ సమయమున దాని ముఖ్యత్వము ఏదియు కనబడలేదు కాని ఆరు నెలల తరువాత అతని జీతము పది రూపాయలు హెచ్చింపబడినది అని ఉత్తరువు వచ్చెను. అతను బాబా ఆరు నెలల క్రితము దక్షిణ యిచ్చిన తారీఖునుంచే జీతము హెచ్చినట్లు ఉత్తరువ వచ్చెనని చెప్పెను.

# అధ్యాయము - 33

**సాయిబాబా నిగుఢానందము :**

సాయిబాబా తన భక్తులకు సమస్త కామితార్ధములను ఒసగును. ఐహికానందము అనుభవింపజేయుట, సంసార సుఖములు, ఐశ్వర్యములు, గౌరవములు, ప్రయత్నములను సఫలముజేయుట, అపాయము నుండి రక్షణ, రోగముల నుండి విముక్తి మరియు పలు విధములైన కష్టముల నుండి విడుదల / నివారణములు అన్నింటిని సాయిబాబా తన భక్తులకు యిచ్చిరి. పైన వివరింపబడిన విషయముల కొరకు గాని, ఐహిక కష్టములను తొలగించుట వలన భక్తులకు కలిగెడు ఆనందము కొరకు గాని ఈ వ్యాసము వ్రాయబడలేదు. సాయిబాబాచే యివ్వబడిన పవిత్రము మరియు శక్తియుతమైన జీవితము, అది ఆనందకరమగు కార్యసాధన యను భావము భక్తులయందు కలుగజేసి వాని సంతోషమును హెచ్చించుటయే గాక, వారిని స్వార్ధముతో తమ యిచ్ఛలను పూర్తిగావించుకొనుటయందే ఓలలాడనీయక, అందు నుంచి, దివ్యమైన ప్రేమ ఆధారితమైన స్వార్ధరహిత, ఆధ్యాత్మిక ఆనందమునకు లేవనెత్తి, వారి యొక్క (భక్తుల యొక్క) సంతోష భావ పరిమితిని అపరిమితముగావించెను. కాని సాయిబాబా కొందరు భక్తులకు ప్రత్యేకించి విశేషమైన నిగుడానందముల నొసగిరి. వాటిని యిప్పుడు వివరించెదము.

మొదలు నిగూఢము యను పదమును నిర్వచించెదము. ఈ పదము సర్వజనీనమై వ్యాప్తిలో నున్నందున దుర్వినియోగమునకు కూడ లోనగుచున్నది. అందువలన ఈ పదము యొక్క నిర్వచనమును అర్ధముగావించుకొని అనుసరించిన యెడల సందేహములు, అస్పష్టత తొలగును. గూఢత్వము యను పదము సహజ జ్ఞానముతో నేరుగా దృష్టిని లోనికి పోనిచ్చి (అంతర్ముఖము గావించి) ఒక వ్యక్తి వెంటనే ప్రత్యక్షముగ అనుభూతి పొందుటను సూచించుటను లేదా, ఒక వ్యక్తి లోకాతీతముగ వ్యక్తిగతము విషయాత్మకము కాని నిత్యము మరియు సత్యమగు అంతిమ వస్తువుతో సాన్నిహిత్యము పొందుటకు చేయు ప్రయత్నము యనియు అభిప్రాయ పడుచున్నారు.





పలువురు వ్యక్తులకు చిట్టచివరిది లేదా సత్యమైనది భగవంతుడు. వారి విషయములందు నిగూఢ ఆనందము అదియే లేదా వారు బ్రహ్మానందమును పొందుటకు చేయు ప్రయత్నములందు ఒక అంశము అని భావించెదరు. కాని మత సాంప్రదాయకులు / దైవ భక్తులు కూడ తమ అనుభవములయందు తెలిసికొనిన సత్యమును బ్రహ్మము లేక భగవంతునితో సరిపోల్చజాలరు.

ఉదాహరణకు ఆంగ్లకవి టెన్నిసన్ బాల్యములో లోనికి దృష్టిని పోనిచ్చి అంతర్ముఖుడయ్యెను. తన క్రైస్తవ నామమును ఉచ్ఛరించుచు దానికి తనతోగల సరిహద్దులను దాటి సమాధి స్థితిలోనికి వెళ్ళపోయెను. అందు అతని అహము అణగిపోయెను మరియు అనంతముగా హద్దులేని పరిపూర్ణమైన ఆత్మ ప్రకాశముగ విస్తరిల్లెను. అచ్చట మరణము అనునది అచింత్యమైన, హాస్యాస్పదమైన నికరకము (మూఢత) ఇదియే స్పష్టమైన ఆత్మయొక్క నిగూఢానందము. దీనికి వ్యక్తము లేక అవ్యక్తమగు భగవంతునితో సంబంధము లేదు. ఐనను కొందరు యిట్టి అవినాశముయందు అనంతమగు స్థితిని ఒక నామముతో పేర్కొనుటకు వెనుకాడెదరు.

**ఆనందము మాత్రమే మిగిలియుండును :**

ఈ గూఢమగు ఆనందము భౌద్ధులకు "నిర్వాణము" నొందుట వలనను లేక అహమును రూపుమాపుట వలనను కలుగును. వారు తమ ఆనందమును భగవంతునికి ఆపాదింపరు. అందువలన అట్టి ఆనందమును వారు నిగూఢానందమని వివరింపలేరు. అయినను వేదాంత తత్వజ్ఞాన శాస్త్ర విద్యార్థికి, భౌద్ధ పరమైన "నిర్వాణమును" వేదాంతపరమైన బ్రహ్మానందము లేక ఆత్మజ్ఞానముతో పోల్చుటకు తగిన కారణములు / హేతువులు ఉండవచ్చును.

సాయిబాబా నాటికి, నేటికి తన భక్తులపై ప్రత్యక్షముగాను, పరోక్షముగాను అనుగ్రహమును వర్షించుచునే యున్నారు. తన సమక్షమున భక్తులు వున్నపుడు విశేషముగ వారిని కటాక్షించిరి. అన్నాసాహేబు దాభోల్కరు, సాయి జీవిత సచ్ఛరిత్రలో ఈ విధముగ వర్ణించియున్నారు.

సాయిబాబా ముఖమును తదేకముగ వీక్షించునపుడు ఆకలి దప్పులను మరచెదము. ఏ యితర ఆనందము దీనితో సరితూగలేదు. ఐహిక కష్టములన్నియు మరచెదము.

మరియు

రెప్పపాటులేక, సాయిబాబా కనులలో తదేక దృష్టిని పారించినపుడు ఒకరు, తన వ్యక్తిత్వ భావమును వీడెదరు. హృదయము నుండి ఆనందము పొంగి పొరలును. మనము (మనస్సు) మధురిమ విరివిలో మునిగిపోవును.

**చింతలు తొలగిపోవును :**

హేమద్రి పంతు (దాబోల్కరు) యింకను వ్రాయుచున్నారు. వేదములందు వర్ణింపబడిన "బ్రహ్మము" పుస్తక జ్ఞానము మాత్రమే కాని షిరిడిలో అది భక్తుల యొక్క దైనందిన ప్రత్యక్ష అనుభవము. దాబోల్కరు బాబా గురించి వివరించిన ఈ విషయములు శ్రీ కపర్దే గారిచే దృఢపరుపబడినవి. సాయిబాబా అంకిత భక్తుడు షిరిడిలో తాను నివసించిన ఏడు మాసములు, 1910, 1911 మరియు 1912 సం॥లలో తన డైరీలో దాబోల్కరుతో ఏకీభవించిన విధముగ సాయిబాబా జీవిత చరిత్ర గ్రంధమునకు తొలిపలుకులో వ్రాసిరి. ఆయన "నేను బాబాను దర్శించిన క్షణముననే, అంతకు పూర్వము నాకు జీవితముపై కలిగిన విరక్తి భావము అంతయు తొలగి, ప్రాపంచిక విచారములు మరుగై పోయెను" యని పలికిరి.

పలువురు భక్తులు పైన వివరించిన విధముగనే తమ యనుభవములను తెలిపినప్పటికి అందులో ముఖ్యమైన ఇరువురు భక్తులు శ్రీమతి మేనేజరు యొక మరాఠి వనిత మరియు బొంబాయికి చెందిన జెహంగీరు యను భక్తుని గురించి తెలిసికొనెదము.

**అదియొక స్వర్గము :**

శ్రీమతి మేనేజరు యిట్లు చెప్పుచున్నది. "సాయిబాబా యొక్క మహిమలతో కూడిన ప్రేమమయమయిన సంరక్షణ" షిరిడిని యొక భూతల స్వర్గము గావించెను.





మేము నేరుగా షిరిడి వెళ్లితిమి. మాకేమియు హాని కలుగదు మరియు క్షేమముగ వుండెదమని భావించితిమి. నేను సాయిబాబా వద్దకు వెళ్లి ఆయన ముందర కూర్చొనినపుడు బాధలు మాత్రము గాక నా శరీరమును మరియు దానికి సంబంధించిన ఆందోళనలను ఎల్లపుడు మరిచిపోవుచుంటిని. చాలా సమయము గడిచిపోయినను నేను ఆనందపారవశ్యమున మునిగియుంటిని. అదియొక విశేషమైన అనుభవము – యితర భక్తులు కూడ వాటిని పొందియుందురు అని నమ్ముచున్నాను.

జెహంగీరు యిలా వివరించుచున్నారు. "సాయిబాబాతో నా అనుభవము మిక్కిలి సంతోషదాయకమైనది. ఆయనను దర్శించినంతమాత్రమున నేను చింతా రహితుడవైతిని నాకు కష్టము, ఆందోళన, భద్రత మరియు భయము ఏదియు లేకుండెను. అన్నియు తుడిచివేయబడి, ఆనందమయమయిన కాలమును గడుపుచుంటిని. అది చాలా అద్భుతమైనది. ఇప్పటికిని ఆయన (సాయిబాబా) స్వప్న దర్శనమున ఆ ఆనంద అనుభవము మరల కలుగుచుండును.

మనము యిక సాయిబాబా సాక్షాత్కారము మరియు దైవ రూప దర్శనముల వలన అనుగ్రహించిన నిగూఢానందమును గూర్చి చెప్పుకొనెదము.

శ్రీరామ భక్తుడైన ఒక వైద్యుడు తాను షిరిడికి పోయి ఒక ముస్లిమునకు నమస్కరించనని (బాబాను ముస్లిము యని భావించి) చెప్పినప్పటికి అతనిని షిరిడికి వెళ్లుటకు నచ్చజెప్పిరి. డాక్టరు షిరిడికి వెళ్ళి మసీదు నందు సాయిబాబాకు అందరికంటె ముందుగానే ప్రణమిల్లెను. అతని రామభక్తికి మెచ్చి సాయిబాబా అతనికి శ్రీరామ రూపమును ప్రదర్శించి అనుగ్రహించిరి. డాక్టరు తరువాత తనలో కలిగిన మార్పును మిత్రులకు తెలియజేసెను. భగవంతుడు శ్రీరాముని దర్శనము ప్రత్యక్షముగ కలిగినందువలన ఆయన వద్ద శ్రేష్ఠమగు బ్రహ్మానందమును పొందుటకు డాక్టరు నిశ్చయించుకొనెను. సాయిబాబా బ్రహ్మానందమును వెంటనే యివ్వనందున గట్టి పట్టుదల గల డాక్టరు దీక్ష వహించి ఉపవాస ముండెను. బాబా తనను

అనుగ్రహించు వరకు మసీదుకు పోనను నిశ్చయముతో నుండెను. ఇట్లు మూడు రోజులు గడచెను. నాలుగవ దినమున తన ప్రియ స్నేహితుడొకడు ఖాండేషు నుండి రాగా వానితో కలిసి మసీదులో బాబా దర్శనమునకై తప్పక మసీదుకు పోవలసి వచ్చెను. (అరచేతిలోని ఉసిరికాయవలె సాయికి తెలియనిది ఏమి గలదు? ఇదంతయు సాయిబాబా యొక్క సంకల్పము అని గ్రహింపవచ్చును). బాబాకు నమస్కరించగనే బాబా అతనితో "ఎవరైన వచ్చి నిన్నిక్కడకు రమ్మని పిలిచితిరా యేమి? ఇట్లు వచ్చితివి" అని ప్రశ్నించెను. ఆ ప్రశ్న డాక్టరును కదిలించెను. ఆనాటి రాత్రియే నిద్రలో అతనికి గొప్ప ఆధ్యాత్మికానుభూతి కలిగి అనిర్వచనీయమైన ఆనందమును అనుభవించెను. ఆ తరువాత అతడు తన ఊరికి బోయిననూ, ఆ యానందానుభూతి పదునైదు దినముల వరకు అటులనే యుండెను. కాని శాశ్వతానందము – జీవన్ముక్తి గల్గు యోగ్యత అతనికి కలుగు అవకాశము సిద్ధింపకుండెను. సాయిబాబా డాక్టరుకు తాత్కాలికముగ అట్టి ఆనందమునిచ్చి శాశ్వతానందమును పొందు లక్ష్యమునకు కృషి చేయునట్లు చేసిరి.

**ఒక యోగి యగు వైద్యుడు :**

పైన వివరించిన వానికంటే శ్రేష్ఠమగు ఒక యనుభవముతో ఈ శీర్షికను ముగించెదము. సాయిబాబా ఒక సిద్ధ పురుషులయినను వారు అష్టాంగ యోగములను అభ్యసింపలేదు. సాయిబాబా యోగవిద్యలు నభ్యసించి గూడశక్తులను ప్రదర్శించువారిని, వాటివలలో చిక్కుకొనరాదని వారించుచుండిరి. కొందరు యోగాభ్యాసపరులు తమ కష్టములను సాయిబాబా సలహాలను పొంది, నివృత్తి చేసికొనుచుండిరి. శ్రీ ఉపాసని బాబా యిందులకు చక్కని ఉదాహరణము. ఆయన ఊపిరి బిగబట్టి హఠయోగాభ్యాసము చేయునపుడు, శ్వాసము నిలకడగా వుండలేకుండెను. అందువలన ఊపిరితిత్తులలో ఒకదానికి పక్షవాతము వచ్చుటవే, ఉపాసని బాబాకు శ్వాశము అపుడపుడు ఆగిపోయి ఆకస్మిక మరణము సంభవించునని భయము కలిగెను. ఏ వైద్యులు గాని యోగులు గాని ఆయనకు సహాయపడలేకుండిరి. సాయిబాబా ఆయనకు షిరిడి ముప్పది మైళ్ల దూరములో





రాహూరి యందు కనిపించి, జలప్రయోగ చికిత్స నొక దానిని తెలుపగా బాధ శమించెను.

**ఆనంద వాహిని (తియ్యని ప్రవాహము) :**

సాయిబాబా ఉపాసని మహారాజ్‌ను షిరిడికి రప్పించి సూఫీలు అభ్యసించు యోగానంద రహస్యమును బోధించిరి.

ఉపాసని బాబా షిరిడికి వెళ్లుటకు పూర్వము శుష్క సమాధి స్థితిని సులభముగ పొదగలిగిరి. అది ప్రాపంచిక విషయములకు అతీతముగ వుండినను, ఆనందము కనబడలేదు. సాయిబాబా ఆయనకు సమాధిని ఆనంద అనుభూతి కలుగునట్లు చేసిరి. ఆయన (ఉపాసనిబాబా) శరీరమును శుష్కింపజేసి, దానితో ఆనందమయుడగు ఈశ్వరుని నుండి అక్షయ్యుడుగు ఆనంద ప్రవాహమును (సముద్రమును) గ్రోలునట్లు జేసిరి.

శ్రీ ఉపాసని బాబా ఈ శాశ్వతమగు బహుమతిని పొంది ఎల్లపుడు దీనినే అభ్యసింపసాగిరి. అయినను ఇదియు జీవన్ముక్తి స్థితిని పొందుటకు తయారు చేసికొనుటకు ఒక మార్గము. ఇందు ఒక వ్యక్తి చిదానందములో లీనమై అందునుండి మరలి వచ్చుటలేదు.

# అధ్యాయము - 34

**శ్రీ సాయిబాబా మరియు జాతీయ ఐక్యత :**

రాజకీయములు గాని, వాద వివాదములు గాని, సాయిబాబా సంస్థానము నందలి శాంతియుతమైన వాతావరణమును కలత చెందనీయలేదు. సాయిబాబా తమ వినమ్రమైన ధోరణిలో హిందూ దేశ సమైక్యతకు, దృఢమైన పునాదులు వేయుచు మరియు తన ఉదాహరణల వలనను, బోధనల మూలముగను హైందవ యోగ క్షేమములకు సలహాల నిచ్చుచుండిరి. ఈ కార్యమునకు నిరోధముగ, రెండు జాతులను ఒకటిగ చేర్చుటయందు కష్టములు కనిపించుచుండెను. ఈ గొప్ప కార్యమునందు సాయిబాబా ఎలా పాలు పంచుకొనిరో చూచెదము.

బొంబాయి మరియు యితర స్థలములందు ఈ ఉభయ మతస్థులు పరస్పరము శిరములు పగులకొట్టుకొనుచు, దేవాలయములు మసీదులు, మరియు గృహములను కాల్చివేయుచు, నాశనము గావించుకొనుచుండగ, షిరిడిలో ఈ ఉభయ మతస్థులు అన్యోన్యముగ మెలగుచు, దేవాలయములు, మసీదులు మరియు గృహములను నిర్మించుకొనుచుండిరి.

**చక్కని సహకారము :**

ఒక హిందు రెవెన్యూ ఇన్‌స్పెక్టరు సాయిబాబాకు తన మసీదు పునర్నిర్మాణమునకై రాళ్లనివ్వగ (అనగా ద్వారకామాయి) బాబా వాటిని గ్రామములోని హిందూ దేవాలయముల పునర్నిర్మాణమునకై యిచ్చివేసిరి. తరువాత హిందువులు వేలకొలది రూపాయలు ప్రోగుచేసి, ద్వారకమాయి (మసీదు)ను పునర్నిర్మాణముగావించిరి. సాయిబాబా భక్తుడు శ్రీ ఉపాసని మహరాజ్ షిరిడికి మూడు మైళ్ల దూరమున వున్న సకోరిలో ఒక చిన్న మసీదును స్థానిక శివ మరియు మారుతి మందిరములకు యిరువది గజముల దూరములో ప్రజల శాంతికి ఏ విధముగను భంగము వాటిల్లకుండునట్లు నిర్మించెను. హిందు ముస్లిములు కలిసి, శ్రీ సాయిబాబా ఉత్సవములందు మరియు ఊరేగింపులందు మసీదులో





ప్రార్థనలయందును పాల్గొనిరి. సాయిబాబా కొరకు శాఖాహార నైవేద్యము యిరు తెగలవారు తెచ్చిరి మరియు ప్రార్థనానంతరము స్వీకరించుచుండిరి.

**మతమార్పిడికి విముఖత :**

సాయిబాబా భావి హిందు ముస్లిముల సమైక్యతకు తనయందును మరియు తన నివాసమునందును చిహ్నముగా వెలిసిరి. సాయిబాబా తాను గతజన్మలో కబీరుయని చెప్పిరి. వారు తనలో హిందువుల సంప్రదాయమగు చెవులకు కుట్లు వేయబడియు మరియు ముస్లిములు ఆచారమగు సున్తీ తనయందు మేళవించుకొనిరి. సాయిబాబా ముస్లిము ఫకీరు వలె కఫ్ని ధరించియుండిరి. కాని ఆయన చిత్రపటము నందు పుష్పమాలతో అలంకరించబడిరి. ముస్లిములతో వారి హిందూస్థాని భాషలో సంభాషించిరి మరియు వారికి ఖురాన్ నుంచి సూక్తులు తెలిపిరి. హిందువులతో మరాఠి భాషలో మాటలాడిరి మరియు వారిని పురాణములను పఠింపమనిరి. సాయిబాబా ఎవరికి తగిన విధముగా వారికి సలహాలనిచ్చిరి. ఆయన అందరికి తండ్రి మరియు మిత్రుడు హిందు–ముస్లిములను ఉభయులను వారి మతాచారములను వీడవలదని బోధించిరి. మతమార్పిడి బాబాకు ఇష్టములేదు. ఒకసారి మాలేగామ్ ఫకీరు బడేబాబా తనతో ముస్లిము మతమునకు మారిన ఒక హిందువును తన వంటబెట్టుకొని వచ్చెను. బాబా హాస్యాస్పదముగ (బాబాకు తెలియును, మార్పు బాహ్యమునకే గాని, హృదయములో ఏ మార్పిడి లేదు) “మంచిది నీవు నీ తండ్రిని మార్చుకొనినావా?” యని ప్రశ్నించిరి.

**పూజ మరియు ఖురాన్ :**

సాయిబాబా నివసించిన స్థలము “మసీదు” ఐనను ఆయన / హిందువుల “ద్వారకామయి” యని నామమిడిరి. అందులో పడమరవైపు గోడలో “నింబారు” యనగా ఒక గూడువంటిది గలదు. అది మక్కా యొక్క “కాబా”ను సూచించును. మతాచార ముస్లిములు ప్రార్థన సమయములందు అచ్చటికి రావలెను. మరియు ఎల్లప్పుడు వెలుగుచుండు ధుని, అందలి పవిత్ర ఊది, పవిత్ర తులసి, ప్రదక్షిణ చేయుటకు వీలుగ బాట మరియు పూజకొరకు పుష్ప హారముతో అలంకరింపబడిన

బాబా చిత్రపటము వుండెను. ఆ స్థలమునందు పగటిపూట హిందూ గ్రంథములు మరియు రాత్రి వేళలో ఖురాను పఠింపబడెను. మధ్యాహ్నము నందు సాయిబాబాకు హారతి వాయిద్య ధ్వనులతో యివ్వబడెను. ఇది "బ్రాహ్మణ మసీదు" అని బాబా పలికినది సమంజసముగా వుండెను.

కాని శ్రీ సాయిబాబా తన మహత్తర శక్తులను మరియు గాఢమైన ప్రేమను / సంరక్షణను చాలా సంవత్సరములు యీ ఉభయ మతస్థులకు మిక్కిలిగా చెలాయించిన గాని, సామరస్యము కుదరలేదు. కొన్ని సందర్భములలో యిరువురికి ఘర్షణలు లేచెను. కాని వీటిని స్థూల దృష్టితో చూచి, గణింపరాదు.

**బెదరింపును అలక్ష్యము చేయుట :**

సాయిబాబాకు మసీదులో గంధము పూసి, ఆరాధించుట – ఇవి ముస్లిములకు అసంతృప్తి నొసగెను. బాబా తనకు ఇష్టము లేకున్నను ఉత్సుకతతో హిందు భక్తులు చేయు ఆ పూజను ఆయన అనురాగ హృదయము అంగీకరించునట్లు చేసెను. మొదట షిరిడి ముస్లిము భక్తులు దీనికి సమ్మతించకపోవుటయే గాక సంగమనేరు కాజితో సంప్రదించి హిందువుల ఈ ఆరాధనతో మసీదు అపవిత్రము గాకుండుటకు దౌర్జన్యముతో ఆపివేయవలెనని తీర్మానించిరి. మహల్సాపతి గావించు చందనముతో కూడిన ఆరాధనను ఆపుటకు సన్నాహములు చేసిరి. దుర్బలుడగు మహల్సాపతి దీనిని గ్రహించి బాబాను మసీదు వెలుపల నుంచే పూజచేయసాగెను. కాని బాబాకు తన శక్తియు, ఎదుటివారి బలహీనత, లోకులకు తన ఆరాధన కలిగించు లాభములు తెలియును. కావున సాయిబాబా, మహల్సాపతిని మసీదులోపలికి వచ్చి తనను గంధము పూసి ఎప్పటివలనే పూజించమనిరి మహమ్మదీయుల బెదిరింపులను లెక్కచేయవలదనిరి. షిరిడి మాంత్రికుని (సాయిబాబా) నిశ్చలత్వమును చూచి, అచ్చటికి ఏతెంచిన, మౌల్వీలు మరియు యితరులు ఏమియు చేయజాలక వెడలిపోయిరి. మహల్సాపతి గాని ఏ యితర భక్తులను అవమానించు తలంపును విరమించుకొనిరి.





**పఠాను యొక్క :**

పై సంఘటన జరిగిన తరువాత పది సంవత్సరములకు, బాబా ఆరాధన ఏ అడ్డులేక, సర్వసామాన్యముగ జరుగుచుండెను. అప్పుడు కొందరు మహమ్మదీయ మత సాంప్రదాయకులు, సాయిబాబాను హిందువుల పద్ధతిలో పూజించి, మసీదును అపవిత్రమొనర్చుటను ఆపివేయుటకు ఒడిగట్టిరి. 1915 సం॥న బాబా చావడిలో తార్ఖడు యితర హిందువులు కొందరు మరియు ఒక పఠానుతో నిదురించుచుండిరి. పఠాను మాత్రము లేచి, బాబాతో హిందువులు ఆయనను అపవిత్రమొనర్చుచున్నారు, అందువలన అచట నిదురించుచున్న హిందువులను హతమొనర్చుటకు బాబాను సమ్మతము కోరెను. తార్ఖడు మేల్కొంచి ఈ మాటలను విని వణకుజూచెను. ఎల్లప్పుడు జాగరూకుడైన సాయిబాబా వారి రక్షణకు పూనుకొని, హిందువులు తనను ముస్లిము మతమునకు విరుద్ధముగ ఆరాధించుటకు తానే బాధ్యుడు యని పలికి, కావున తన కంఠమును నరకుమని చెప్పెను. మిక్కిలి పట్టుదల గల పఠాను ఇస్లాము మత పవిత్రతకై, అంతటి కార్యమును చేయుటకు పాల్పడలేదు. అంతటితో ఆ విషయము వదలివేయబడెను.

**తక్షణమే శిక్షించుట :**

కొంతకాలము తరువాత ఫకీరు జీవితమును గడపుటకై వేరొక పఠాను, పోలీసు ఉద్యోగమును విరమించుకొని సాయిబాబాతో షిరిడిలో నివసించుచుండెను. మొదట అతను ఉత్సుకతతో "కలమ్" (కల్మా)ను, బిగ్గరగ కంఠధ్వనితో రాత్రుల యందు / పాడుచుండెను. ఇది గ్రామస్థులకు నిద్రాభంగము కలిగించెను. వారు పఠానును తరిమివేయుటకు ప్రయత్నించిరి. కాని బాబా అతనిని సమర్థించిరి. ఇతడు పొరబాటున రోహిల్లాయని పిలువబడెను. ఇతడు సాయిబాబా మహిమలను గుర్తించినను, బాబా యొక మత ప్రవక్త మాత్రమేయని భావించెను మరియు బాబా ముసల్మాను మత సంప్రదాయముల పునాదులను కదిలించి వేయుచున్నారనియు తలపోసెను. ఈ భావన అతనిలో బలవంతమై సాయిబాబాను హతమార్చవలెనని నిర్ణయించెను. సాయిబాబాను వెనుకవైపు నుంచి ఒక దుడ్డుకఱ్ఱతో

సమీపించెను. కాని బాబా సర్వజ్ఞతకు తెలియనిదేమున్నది? ఆయన వెనుదిరిగి తన చూపుతోను మరియు స్పర్శతో అతనిని నేలకొరుగునట్లు గావించిరి. ఇతరుల సహాయముచేతనే అతను లేవగలిగెను. ఈ సంఘటనకు తర్వాత షిరిడిలో సాయిబాబా ఆరాధనకు ఏ ఆటంకములు కలుగలేదు.

**మరణానంతరము :**

సాయిబాబా, అక్టోబరు 1918 సం॥న సిద్ధి పొందిన సమయమున ఆయనకు ఉత్తర క్రియలు జరుపుటలో వివాదములు ఏర్పడెను. బాబా మృతదేహమును సమాధిచేసి, తమ వశమందు ఉంచుకొనుటకు మహమ్మదీయులు కుతూహలపడిరి. కాని అధిక శాతము భక్తులు హిందువులే గనుక, వారు దీనికి వ్యతిరేకించిరి. ఇలా వివాదములు జరుగుచుండినప్పుడు, బాబా మృతదేహము సమాధి చేయబడక వుండిన సమయమున, ఆ మృతశరీరమునకే పూజలు జరుపబడుచుండెను. సాయిబాబా తనను, భక్తుడగు బూటిచే తనకొరకు నిర్మింపబడిన విశాల మందిరమున సమాధి చేయమని బాబాయే కోరిరని ఆయన కోరిన విధముగనే జరుపుట యుక్తమని అధిక సంఖ్యాకులగు భక్తులు సమర్పించిన మహజరును అచటికి వివాద పరిష్కారార్థము వచ్చిన అధికారులు స్వీకరించిరి. మసీదునకు తమ రాకపోకలకు యొట్టి అభ్యంతరము వుండకూడదను షరత్తుతో ముస్లీములు అంగీకరించిరి. ఈ సమస్య శాంతియుతముగ పరిష్కారమైన దానిని గమనించినచో సాయిబాబా షిరిడిలో ఏ విధముగ మత సహనమును మరియు ఐకమత్యమును నెలకొల్పిరో తెలియుచున్నది.





# అధ్యాయము - 35

## ఆలయ ధర్మకర్త తన తప్పిదమునకు పరిహారము చెల్లించుట

శ్రీ సాయిబాబా అపుడపుడు తన గత జన్మస్మృతులను తెలిపెడివారు. వాటిని లిఖింపకుండుటచే చాలావరకు శ్రోతలకు మరచిపోయినవి. కాని కొన్ని మాత్రము జ్ఞాపకమున్నవి. సాయిబాబా వారిచే చెప్పబడిన పావనముచేయు కథనొకదానిని ఈ దిగువ వివరించెదము. ఇందులోని ప్రతి వాక్యము విజ్ఞానము మరియు ధర్మము పరముగ పూర్ణముగ నిండియున్నదో చదువరులు గమనింతురుగాక. సమర్థ సద్గురువుగా సాయిబాబా మానవాళికి తన అమానుషశక్తులు గొప్ప ఆదర్శములతో మరియు శుభప్రదమైన నిష్పక్షపాతముతో సహాయము చేయుటను గుర్తించవచ్చును.

ఒకనాడు ఉదయము వ్యాహ్యాళికి పోయి సాయిబాబా యొక చిన్న నదియొడ్డున చేరిరి. ఒక చెట్టుక్రింద కూర్చొనిరి. ఆ వృక్షముయొక్క దట్టమైన పత్ర సముదాయములను (foliage) చూచి ఆనందించుచుండిరి. చెకుముకి రాయితో నిప్పుతీసి చిలుమును వెలిగించిరి. ఒక బాటసారి రాగా సత్కార శీలురగు బాబా చిలుమును పీల్చుటకు అతనికి అందజేసిరి. తరువాత వింతయగు శబ్దము వినబడెను.

బాటసారి : సంగతి యేమియో తెలిసికొందము.

సాయిబాబా : అది పాముచే నోటితో పట్టుబడియున్న కప్పయొక్క బాధకరమగు బెకబెక శబ్దము. ఈ జన్మయందు గత జన్మము యొక్క పాపఫలమును ఈ అనుభవించుచున్నది. గత జన్మలో చేసిన దానిఫలము నీ జన్మలో అనుభవించి తీరవలెయును. దానిని గూర్చి దుఃఖించినచో ప్రయోజనము లేదు. బాటసారి తానే స్వయముగా కప్పను చూచుటకు వెడలెను.

సాయిబాబా (తన స్థలమును వీడక) ఒక కప్ప పాముచే పట్టుకొనబడి యరచుచున్నది. గత జన్మలో రెండును దుర్మార్గులే గాన, ఈ జన్మయందు గత జన్మము యొక్క పాపమును ఈ దేహముతో అనుభవించుచున్నవి.

బాటసారి సాయిబాబా వద్దకు మరలివచ్చి, అవును, ఒక నల్లని పెద్దపాము ఒక కప్పను నోటితో పట్టుకొనియున్నది. పది లేక యిరుబది నిముషములలో పాము కప్పను మ్రింగును.

సాయిబాబా : అలా జరుగదు. నేనే దాని తండ్రిని. నేనిచటనేయున్నాను. పాముచేత కప్పనెట్లు తినిపించెదను? దానినెట్లు విడిపించెదనో చూడు ! తరువాత సాయిబాబా కప్ప వున్న స్థలమునకు వెడలిరి. ముందర నడచుచున్న బాటసారి హఠాత్తుగ భయపడెను.

బాటసారి : బాబా మనము వెనుదిరిగెదము. దగ్గరికి వెళ్ళవద్దు. పాము మీదపడి కరచునని అతని భయము.

సాయిబాబా : భయపడవలదు. సాయిబాబా అతని మాటలను లెక్కించకయే ముందుకు పోయి యిట్లనిరి. "ఓ వీరభద్రప్పా! నీ శత్రువు చెన్నబసప్ప కప్పజన్మమెత్తి పశ్చాత్తాప బడుటలేదా? నీవు సర్పజన్మమెత్తినప్పటికిని, వానియందు శత్రుత్వము వహించియున్నావా? ఛ సిగ్గులేదా! మీ ద్వేషములను విడిచి శాంతింపుడు.

సాయిబాబా యొక్క ఈ పలుకులు యింద్రజాలము వలె పనిచేసెను. సర్పము కప్పను వెంటనే విడిచి నీటిలో మునిగి అదృశ్యమయ్యెను. కప్పకూడ గంతులు వేసి చెట్ల పొదలలో దాగెను.

బాటసారి : ఏమి ఆశ్చర్యము! మీరన్న మాటలకు పాము కప్పనెట్లు వదిలి యదృశ్యమయ్యెను? ఇందులో వీరభద్రప్ప యెవరు? మరియు చెన్నబసప్ప యెవరు? దయచేసి వారివృత్తాంతమును తెలుపుడు. సాయిబాబా అతనితో కలిసి చెట్టు మొదటికి పోయి, చిలుము కొన్ని పీల్పులు పీల్చి, అతనికి వృత్తాంతమంతయు నీరీతిగా బోధించిరి.

"మా యూరికి 6, 7 మైళ్ల దూరములో ఒక శిధిలమైన శివాలయము గలదు. దానిని పునరుద్ధరించుటకై గ్రామస్తులు ఆ వూరి ధనవంతుని కోశాధికారిగా నియమించి, వసూలు చేసిన పైకమును అతని చేతిలో వుంచిరి. అతడు పరమలోభి.





ఆలయ పునర్నిర్మాణమునకై చాలా తక్కువ ధనము వ్యయము చేసెను. కొంత ధనము తను మ్రింగెను. పని ఈ విధముగ ఆగిపోవుట చూచి, మహాదేవుడు అతని భార్యకు కలలో కనిపించి "నీవు దేవాలయ మరమ్మత్తునకు ఖర్చుపెట్టుము. నీవు ఖర్చుపెట్టిన దానికి నూరురెట్లు మహేశ్వరుడు తిరిగి యిచ్చును" అని చెప్పెను. ఆమె ఈ దృశ్యమును తన భర్తకు చెప్పెను. అది ధన వ్యయమగుటకు హేతువని అతడు భయపడి, తన భార్యతో దేవుడు తనకు స్వప్నమున ఎందులకు చెప్పలేదు. తాను మాత్రము దగ్గిరలేడా? అని చెప్పుచు ఊరకుండెను. భార్యయు ఏమియు చేయజాలక వుండెను.

కొన్ని దినముల పిమ్మట దేవుడు ఆమెకు కలలో మరల కనిపించి, "భర్త దగ్గిర వున్న చందాల పైకము నిమిత్తము చికాకు చెందకుము. నీకిష్టమున్న సొంతముదేదైన య్యివలెను" యని చెప్పెను. ఆమె తన తండ్రి యిచ్చిన బంగారు నగలు దానము చేయ నిశ్చయించెను. ఆ లోభి ఆ బంగారు నగలను తక్కువ ధరకు 1000 రూ॥లకు తానే కొనిడుబ్కి యను పేదరాలు కొదువపెట్టిన వొక పొలమును దేవాదాయముగ నిచ్చెను. ఆ నేల నిస్సారమైనది మరియు పనికిరానిది.

ఈ వ్యవహారము యిట్లు సమాప్తి చెందెను. కొన్నాళ్ళకు ఒక తుఫాను సంభవించి, ఆ కుంభవృష్టిలో లోభి యింటికి పిడుగుపాటు తగిలి లోభి వాని భార్య మరణించిరి. డుబ్కి కాలగతి చెందెను.

తరువాతి జన్మలో ఆ లోభి మధురా పట్టణములో ఒక బ్రాహ్మణ కుటుంబములో జన్మించి వీరభద్రప్పయను పేరున నుండెను. అతని భార్య పూజారి కుమార్తెగా జన్మించెను. ఆమెకు గౌరి యని నామమిడిరి. ఆ చవిటి నేల పూజారికి నౌకరి యినాముగ యివ్వబడెను. పూజారి గౌరి యందలి ప్రేమచే ఆ నేలను ఆమెకే యిచ్చివేసెను. డుబ్కి మందిర గౌరవని యింటిలో మగశిశువుగా జన్మించి, చెన్నబసప్ప యను పేరుతో నుండెను. (అతనిని పూజారి దత్త స్వీకారం జేసికొనెను యని యిచ్చట చెప్పబడినది). చెన్నబసప్పకు గౌరీతో బాటు భూమి యధికారము

లభించెను. పూజారి గౌరికి వివాహమునకై సాయిబాబాతో సలహా చేసెను. దాని ప్రకారము వీరభద్రప్పయను బీదవాడు తమ కులస్థుడు వచ్చి గౌరిని వివాహమాడెను. పిల్లను కుదిర్చిరి యను విశ్వాసముతో బాబా భక్తుడుగ వుండెను. వాడు ఈ జన్మలో కూడ ధనమునకై తాపత్రయ పడుచుండెను.

ఇంతలో ధరలు హఠాత్తుగ పెరిగెను. గౌరి పొలమును ఒక లక్షరూపాయలకు అమ్మిరి. అందులో సగము నగదుగా యిచ్చిరి. మిగతా దానిని 25 వాయిదాలలో ఒక్కొక్క వాయిదాకు 2000 రూపాయలు చొప్పున యిచ్చుటకు నిశ్చయించిరి. వీరభద్రప్ప ధనమును లాగుకొనుటకు ప్రయత్నించెను. బసప్ప అతని ప్రయత్నమును అడ్డుకొనెను.

వీరభద్రప్ప, చెన్నబసప్ప సలహా కొరకు సాయిబాబా వద్దకు వచ్చిరి. ధనముపై సర్వహక్కులు గౌరికే కలదు మరియు వేరెవరు యిందులో జోక్యము కలుగజేసికొనుటకు వీలులేదు యని సాయిబాబా చెప్పిరి. వీరభద్రప్ప, సాయిబాబా మరియు బసప్పలపై కోపము చెందెను. వీరభద్రప్ప చెన్నబసప్పను ముక్కలు ముక్కలుగ నరికెదనని బెదిరించెను. పిరికి వాడైన చెన్నబసప్ప సాయిబాబాను శరణుపొందెను. బాబా అతనిని శత్రుబారి నుండి కాపాడెదనని వాగ్దానము చేసిరి. కొంత కాలమునకు వీరభద్రప్ప చనిపోయి పాముగ జన్మించెను. చెన్న బసప్ప కూడ మరణించి కప్పగా జన్మించెను. ఈ జన్మయందు కూడ వీరభద్రప్ప తన శత్రువును చంపుటకు ప్రయత్నించెను.

ఈ వృత్తాంతమును ముగించుచు సాయిబాబా యిలా పలికిరి. “చెన్న బసప్ప బెకబెక లాడుట విని, నేను చేసిన వాగ్దానమును జ్ఞాప్తికి తెచ్చుకొని, ఇక్కడకు వచ్చి వానిని రక్షించి, నా మాటను పాలించుకొంటిని. భగవంతుడు భక్తులను రక్షించుటకై వారి వద్దకు పరుగెత్తును. భగవంతుడు నన్నిచటికి పంపి చెన్నబసప్పను రక్షించెను. ఇదంతయు భగవంతుని లీల”.

ఈ పైన వివరించిన ఉదాంతమును యదార్ధమని గ్రహింపగలము. సాయిబాబా





సత్యమే నెల్లప్పుడు పలికిరి. ఈ వృత్తాంతము దాభోల్కరు వ్రాసిన శ్రీ సాయి సచ్చరిత్రముగ 47వ అధ్యాయమున ఇది పద్యరూపమున పొందుపరచబడియున్నది.

ఆ గ్రంధమును, అసంఖ్యాకులగు భక్తులు ప్రతి దినము “పారాయణ” గ్రంధముగ భావించి పఠియించెదరు. ఒక రోజు ఠాణా ప్లీడరగు జి.బి.దత్తార్, బి.ఎ.ఎల్.ఎల్.బి. గారు ఆ గ్రంధమును చదువుచుండిరి. ఇంటిలోని ఒక స్త్రీ, గ్రంధ పఠనను కునుకు పాట్లతో వినుచుండెను. అట్టి అవస్థలోనే ఆ స్త్రీ “బాబా, నీవు మూగలగు మరియు జ్ఞానహీనములగు, ప్రాణులపై అట్టి కరుణను చూపితివి. మానవ మాత్రురాలైన నాపై నీ దయ కలుగదా?” యని వేడుకొనుచుండెను.

అప్పుడామె ఆ యింటి గోడకున్న మేకు నుండి “నాకు దసరాకు ఐదు రూపాయలు దక్షిణగా యిచ్చెదవా” యని ధ్వని స్పష్టముగా వినబడెను. తనకు నయమైనచో అలాగే దక్షిణ యిచ్చెదనని జవాబిచ్చెను. వెంటనే తన కునుకుపాట్ల నుండి మేల్కొని, సాయి సంస్థానమునకు డబ్బును పంపెను. ఆమెకు స్వస్థత చేకూరెను. కొన్ని గంటలలో ఆమె బాధ చాలా భాగము నివారణ మయ్యెను. ఈ సంఘటన 1932 సం॥న జరిగెను.

# అధ్యాయము - 36

**సాయిబాబాకు దక్షిణ సమర్పించుట మరచిపోవుట :**

ముప్పది సంవత్సరములకు పూర్వము, సాయిబాబా మసీదులో ఆసీనులై వున్నప్పుడు, ఇద్దరు దక్కనుకు చెందిన బ్రాహ్మణులు వచ్చి బాబాకు సాష్టాంగ నమస్కారము చేసిరి. ఇద్దరు కలిసి వచ్చినప్పటికి, బాబా వానిలో నొక్కరిని 15 రూపాయలు దక్షిణ యిమ్మనిరి. ఇంకొకరు అడగకుండగనే 35 రూపాయలివ్వగ, బాబా దానిని హస్తములతో తాకి అతనికే యిచ్చివేసిరి.

అక్కడున్న శ్యామా బాబా నిట్లడిగెను. "ఇదియేమి? ఇద్దరు కలిసివచ్చిరి. ఒకరి దక్షిణ ఆమోదించితివి. రెండవ వానిని తిరస్కరించితివి. ఎందులకీ భేద భావము?

బాబా యిట్లు జవాబిచ్చిరి. "శ్యామా ఎందులకో నీ కేమియు తెలియదు. నేనెవరి వద్ద ఏమియు తీసికొనను. మసీదు మాయి బాకీని కోరును. బాకీ యున్నవాడు చెల్లించి ఋణ విమోచనము పొందును. ఈ 35 రూపాయలు మనది కాదు.

మరల సాయిబాబా తన విశిష్ట ధోరణిలో నిట్లనిరి. మొదట అతడు పేదవాడు. ఉద్యోగము దొరికినచో మొదటి నెల జీతమిచ్చెదనని తన యిష్ట దైవమునకు మ్రొక్కుకొనెను. అతనికి నెలకు 15 రూపాయలు ఉద్యోగము దొరికెను. తరువాత అతని జీతము 700 రూపాయలకు హెచ్చెను. అతడు ఐశ్వర్యముననుభవించు కాలము నందు తన మ్రొక్కును మరచెను. అతని కర్మ ఫలమే అతని నిచటకు ఈడ్చుకొని వచ్చెను. ఆ మొత్తమునే అనగా 15 రూపాయలు నేను దక్షిణ రూపముగ నడిగితిని".

**ఇంకొక సంఘటన :**

నేనొక సముద్ర తీరమున తిరుగుచుంటిని. అచ్చట ఒక మంచి కులమునకు చెందిన ధనవంతుడగు బ్రాహ్మణుని భవనముండెను. నన్ను చక్కగ ఆదరించి భోజనము పెట్టెను. బీరువా ప్రక్కన శుభ్రమైన స్థలము చూపి యక్కడ





పరుండమనెను. నేను గాఢనిద్రలో నుండగా ఆ మనిషి యొక రాతిపలకను లాగి గోడకు కన్నము చేసి, లోపల ప్రవేశించి నా జేబులో నున్న ద్రవ్యమంతయు దొంగిలించెను. నేను లేచి చూచుకొనగా 30,000 రూపాయలు పోయినవి. నేను మిగుల బాధ పడితిని. ఏడ్చుచు కూర్చుంటిని. పైకమంతయు నోట్ల రూపముగా నుండెను. ఆ బ్రాహ్మణుడే దానిని దొంగిలించెననుకొంటిని. భోజనము నీరు రుచించవయ్యెను. వసారాపై ఒక పక్షము కాలము కూర్చుండి నాకు కలిగిన నష్టమున కేడ్చుచుంటిని. తరువాత ఒక ఫకీరు దారివెంట పోవుచు నేనేడ్చుచుండుట జూచి, కారణమడిగెను. నేను జరిగిన వృత్తాంతమును చెప్పితిని. వారిట్లనిరి. "నేను చెప్పినట్లు చేసినట్లయితే నీ డబ్బు నీకు దొరుకును. ఒక ఫకీరు వద్దకు వెళ్లుము. వారి చిరునామా నేనిచ్చెదను. వారి శరణువేడుము. వారు నీ పైకమును తిరిగి తెప్పించెదరు. ఈలోగా నీకు ప్రియమైన ఆహారమేదో దానిని నీ ద్రవ్యము దొరుకు నంతవరకు విసర్జింపుము. నేను ఫకీరు చెప్పినట్లు నడచుకొంటిని. నా పైకము నాకు చిక్కినది. నేను ఓడను విడిచి సముద్రపుటొడ్డునకు పోయితిని. అక్కడ ఒక స్టీమరు వుండెను. జనులు ఎక్కువగా నుండుటచే జాగా లేకుండెను. అందువలన కెప్టెను వొప్పుకొనలేదు. ఒక మంచి నౌకరు తోడ్పడగా లోపలకు పోయితిని. అది యింకొక యొడ్డునకు తీసికొని పోయినది. అక్కడ రైలు బండినెక్కి ఈ మసీదుకు వచ్చితిని. సాయిబాబా మాట్లాడుచున్నపుడు శ్యామా మిక్కిలి నాశ్చర్యమునొందెను. అతిధుల మనస్సులు కరిగెను. వారు కండ్ల తడిపెట్టుకొనిరి.

కథ పూర్తి కాగానే బాబా ఆ యతిధులకు భోజనము కొరకు తీసికొని పొమ్మనగా, శ్యామా యట్లే చేసెను. భోజన సమయములో శ్యామా బాబా చెప్పిన కథ చిత్రముగా నున్నదనెను. బాబా వారెన్నడు సముద్రతీరమునకు పోయియుండలేదు. ఎన్నడు ప్రయాణము చేయలేదు. ద్రవ్యమెప్పుడు పోవుటగాని, వచ్చుటగాని జరుగలేదు యని చెప్పెను. అతిధులు బాబా పలికిన దంతయు మా గురించియే అంతయు నిజమేయనిరి.

మొదటి అతిధి తన మొదటి నెల జీతమును యిచ్చెదనని దత్త దేవునికి మ్రొక్కుకొనెను. మొదటి నెల జీతము 15 రూపాయలు, 700 రూపాయల వరకు

హెచ్చెను. అతను తన మ్రొక్కును మరచెను. కరుణాపూరితుడైన సాయిబాబా భగవానుడు అతనిని రప్పించి మ్రొక్కును చెల్లించునట్లు చేసిరి.

పిమ్మట రెండవ అతిథి సాయిబాబా చెప్పిన 30,000 రూపాయలు సంఘటనకు ధృవపరిచెను. సాయిబాబా "నేను" అని చెప్పినది ముప్పది వేల రూపాయలు పోగొట్టుకొనిన అతిథిని సూచించును. వంట బ్రాహ్మణుడు అతిథి వద్ద ముప్పది సంవత్సరములు నౌకరి చేసిన అతనికి సంకేతము. అతడే ముప్పది వేల రూపాయలను అపహరించెను. పోలీసువారికి ఫిర్యాదు చేయుట నిష్ప్రయోజనము. ద్రవ్య నష్టమునకై అరుగుపై విచారముతో కూర్చొనియుండిన అతనితో తాను షిరిడిలో సాయిబాబా యను ఔలియా యున్నారు. వారికి మ్రొక్కుము – నిశ్చయముగ ద్రవ్యము మరల లభించును. అంతవరకు ప్రియమైన ఆహారమును విడువుము యని ఒక ఫకీరు చెప్పెను.

ఆ విధముగనే ఆ అతిథి తాను బాబా దర్శనము చేసిన పిమ్మట తనకు ప్రియమైన ఆహారము అన్నము తినెదను యని మ్రొక్కుకొనెను. పదిహేను దినముల తరువాత వంట బ్రాహ్మణుడు తనంతట తానే డబ్బును తిరిగియిచ్చెను. తరువాత ఆ అతిథి బొంబాయికి మరియు గోవాకు సముద్రముపై ప్రయాణములు చేయుచుండెను. సాయిబాబా మరల స్వప్నములో కనబడి మ్రొక్కును జ్ఞప్తికిదెచ్చిరి. గోవాలో మేము బొంబాయికి పడవలో వెళ్లి అటునుంచి రైలుబండిలో షిరిడి వెళ్లుటకు నిశ్చయించితిమి. కాని గోవాలో పడవలో జాగా లేకుండెను. కాని పరిచయములేని నౌకరు ఒకడు చెప్పగా, కేప్టెను ఒప్పుకొని పడవలో బొంబాయికి చేర్చెను.

మరల ఆ అతిథి యిలా చెప్పసాగెను. "బాబా సర్వజ్ఞుడు, సర్వాంతర్యామి. బాబాయే మా ద్రవ్యమును మరల లభించునట్లు చేసిరి. పడవలో జాగా యిప్పించిరి. సాయిబాబా సర్వాంతర్యామి, సర్వ శక్తిమంతుడు. ఆయన అందరి హృదయములను పరిపాలించెదరు.





# అధ్యాయము - 37

సుమారు నలుబది సంవత్సరములకు పూర్వము యిద్దరు మిత్రులు న్యాయ పరీక్షకు తమ పాఠముల జ్ఞానము సరిగా వున్నది, లేనిది చూచుకొనుచుండిరి.

ఒకడు తాను పరీక్షకు సరిగా చదువకపోయినను తనయందు సాయిబాబా కృపయుండుటచే తప్పక ఉత్తీర్ణుడగుదునని చెప్పెను. ఇంకొకతను సపత్నేకర్ తన స్నేహితుని ధైర్యమునకు నవ్వెను. వానిని బాబాను కూడ వెక్కిరించెను.

పరీక్ష ఫలితములు వచ్చినపుడు ఉత్తీర్ణులైన వారి పట్టీలో తన స్నేహితుని పేరు వుండుటను చూచి, ఆశ్చర్యము నొందెను. అయినను అది స్నేహితుని అదృష్టము యని తలచెను. సపత్నేకరునకు సాయిబాబా యందు నమ్మకము మరియు గౌరవము వుండలేదు.

తరువాత సపత్నేకర్ అక్కల్‌కోటులో స్థిరపడి, వృత్తిని ప్రారంభించి, న్యాయవాది అయ్యెను. పది సంవత్సరములు గడిచినవి. పిమ్మట వానికి గల యొకే కుమారుడు మరణించెను. అతని మనస్సు మిక్కిలి వికలమయ్యెను. తీర్థయాత్రలు చేసినను మరియు వేదాంతములు చదివినను మనస్సునకు శాంతి లభించలేదు. ఆ సమయమున తాను బాబాను పూర్వము నిందించి యెగతాళిచేసిన ప్రతిఫలమని గ్రహించెను. ఎట్టకేలకు సాయిబాబాను దర్శించుటకు పయనమయ్యెను. షిరిడికి వెళ్లి సాయిబాబాను దర్శించి ప్రణమిల్లెను. సాయిబాబా "బయటికి పొమ్ము" యని యరచిరి. ఇలాగె బాబా రెండు / మూడు సార్లు కేకలు వేసిరి. విచారముతో / నిరాశతో షిరిడి విడిచెను.

ఒక సంవత్సరము తరువాత సపత్నేకర్ కాశీకి వెళ్ళుటకు నిశ్చయించుకొనెను. ఆ సమయమున సపత్నేకర్ భార్యకు ఒక ఫకీరు కలలో కనిపించి నా వద్దకు రమ్ము. ఎందుకు నీవు వృధా ప్రయత్నములు చేసెదవు?" యని పలికిరి. ఇదియే శుభశకునము అనుకుని యిరువురు షిరిడీకి బయలుదేరిరి. సాయిబాబా తమ్ము

అనుగ్రహించుటకు సిద్ధముగా వున్నారని గ్రహించిరి. సపత్నేకర్ భార్య తాను స్వప్నములో చూచిన ఫకీరుకు, బాబాకు భేదమేమియు లేదనెను. సపత్నేకర్ సాయిబాబాకు నమస్కారము చేయగా, బాబా మరల బయటకు పొమ్మనిరి. ఈసారి అతడు మిక్కిలి పశ్చాతాపపడి, యెక్కువ శ్రద్ధతో నుండెను. తాను బాబాను పూర్వము నిందించినందులకు, దాని విరుగుడు కొరకు ప్రయత్నించుచుండెను. బాబా నొంటరిగా కలిసికొని వారిని క్షమాపణ కోరవలెనని యత్నించుచుండెను. అట్లే యొనర్చెను. అతడు తన శిరస్సును బాబా పాదములపై పెట్టెను. సాయిబాబా తన వరద హస్తమును సపత్నేకర్ శిరముపై వుంచిరి. అపుడే అచ్చటకు వచ్చిన గొల్లస్త్రీతో, తనదైన ధోరణిలో సపత్నేకర్ నమ్మకమును బలపరచుటకు కోమటి గురించి ఒక కథ చెప్పసాగిరి. బాబా వాని జీవితములో కష్టములన్నియు వర్ణించెను. అందులో వాని యొక ఒక కొడుకు మరణించిన సంగతి కూడా చెప్పెను. సపత్నేకర్ బాబా చెప్పినది తన కథయే యని మిక్కిలి ఆశ్చర్యపడెను. బాబా సర్వజ్ఞుడని గ్రహించెను.

**తరువాత సాయిబాబా అందించిన కానుక :**

పిమ్మట బాబా ఆ గొల్లస్త్రీకే చెప్పునట్లు నటించి, సపత్నేకర్ వైపు చూచి యిలా పలికిరి. “వీడు తనకొడుకును చంపితినని నన్ను నిందించుచున్నాడు. అదే బిడ్డను వీని భార్య గర్భములోనికి మరల తెచ్చెదను”.

ఈ మాటలతో సాయిబాబా సపత్నేకర్ శిరముపై హస్తము నుంచి యొదార్చి యిట్లనిరి. “ఇక నీ కష్టములు తీరిపోయినవి. నా యందే నమ్మకముంచుము. నీ మనోభీష్టములు నెఱవేరును.” సపత్నేకర్ మైమరచెను. సాయిబాబాపై నమ్మకము మిక్కిలి దృఢమయ్యెను.

ఆ మరుసటి దినము యింటికి పోవునపుడు, బాబా సపత్నేకర్‌తో యిలా పలికిరి. “టెంకాయ తీసికొనుము నీ భార్య చీర కొంగులో వుంచుము హాయిగ పొమ్ము”.





సపత్నేకర్ అలాగే చేసెను. ఒక సంవత్సరములో అతనికి ఒక కొడుకు జన్మించెను. అతడు సాయిబాబా పలుకులు, ఎన్నటికి అసత్యములు మరియు నిష్ఫలములు కావని గ్రహించెను.

# అధ్యాయము - 38

**క్రిమి కీటకాదులు మరియు ప్రాకుడు జంతువులపై సరియైన వైఖరి :**

**అసంగతమగు అభిప్రాయములు :**

సాయిబాబా, షిరిడిలో తమ భక్తులను, పాములు మరియు పాముకాట్ల మరణముల నుండి కాపాడిరి. వీటిని సూచించు సంఘటనలు అనేకములు గలవు. కొన్ని సందర్భములలో వారు నిజముగ రాబోవు ఆపదలను ముందుగానే హెచ్చరించి భక్తులను కాపాడిరి.

నానా డెంగలే యను గొప్ప జ్యోతిష్కుడు బాపూ సాహెబు బూటీ షిరిడిలో నుండునపుడు, ఒకనాడు యిట్లనెను "ఈ దినము నీకు అశుభము. నీకీదినము ప్రాణ గండమున్నది". కొంత సమయము తరువాత యిరువురు కలిసి మసీదునకు వెళ్లిరి. వారు సాయిబాబా చెంత కూర్చొనిరి. కాని రాబోవు అపాయమును వెలిబుచ్చలేదు. కాని సాయిబాబా తమంతట తామే ఈ విషయమును కదిపి, బూటీతో "ఈ నానా ఏమి చెప్పుచున్నాడు, అరె? నీవు ఏమి భయపడనక్కరలేదు. మృత్యువు యెట్లు చంపునో చూచెదము గాక! వానికి ధైర్యముతో జవాబు నిమ్ము" యని పలికిరి.

ఆనాటి సాయంకాలము బాపు సాహెబు బూటీ మరుగుదొడ్డికి పోయెను. అక్కడొక పామును చూచెను. అతని నౌకరు దానిని చూచెను. ఒక రాయినెత్తి కొట్టబోయెను. బాపు సాహెబు పెద్ద కఱ్ఱను తీసుకొని రమ్మనెను. కాని కఱ్ఱను తెచ్చునంతలో పాము కదిలిపోయి అదృశ్యమయ్యెను. గండము వచ్చినది కాని సాయిబాబా యొక్క రక్షణ వీక్షణములు ఎచ్చట ఏమి జరుగుచున్నను, జాగరూకతతో వీక్షించి, అపాయములను తప్పించును. బూటీ రాబోవు రోజులలో బాబా కొరకు అనేక పవిత్ర కార్యములు చేయవలసి యుండెను. అందువలన సాయిబాబా బూటీ జీవితమును రక్షించిరి. బూటీ 1921 సం॥ వరకు జీవించెను.





పై సంఘటనలో సర్పము చంపబడలేదు. తక్కిన ఘటనలలో, సాయిబాబా సమక్షముననే, సర్పము కఱ్ఱతో చంపబడినది. దీనిని సాయిబాబా గారు అనుమతించిరా?

విష క్రిమికీటాదులకు మరియు సర్పముల వంటి అపాయకరమగు ప్రాకుడు జంతువులపై సాదారణముగ కనికరము చూపవలెనను ప్రశ్న జనించినపుడు దానికి జవాబులు యిచ్చుట కష్టతరము. భిన్న అభిప్రాయములు కనబడును. ఇరువైపులా అనగా చంపుట / రక్షణ యిచ్చుట యందు, సమాదానములు యివ్వవచ్చును.

మహారాష్ట్ర భక్తుడగు తుకారామ్ సర్ప వృశ్చికాదులు భగవత్స్వరూపములే యనియు, తగినంత జాగరూకతతో భద్రమగు స్థలములనందుండి పూజింపవలెననియు చెప్పిరి. దక్షిణేశ్వర యోగులు శ్రీ రామకృష్ణ పరమహంస ఈ అభిప్రాయమునే సూచించిరి. కాని పులి మొదలగు భీకర జంతువుల యెడల జాగ్రత్త అవసరము, నల్లి మొదలగు క్రిమి కీటకాదులను చంపవచ్చునని ఉదాహరణలతో బోధించిరి. శ్రీమద్భాగవతము సప్తమ స్కంధమున సర్పవృశ్చికాదుల సంహార విషయమున సంతసింపవచ్చునని కలదు. లోగడ శాసనసభ సభ్యుడగు హెచ్.ఎస్.దీక్షిత్ పరస్పర భిన్న అభిప్రాయములకు కలతనొంది, సాయిబాబాను సమీపించి మృత్యువును తప్పించుకొనుటకు సర్పములు తమకు కనిపించినంతనే మనుష్యులు వాటిని చంపుట సరియైనదేనా (ధర్మము)? యని ప్రశ్నించెను.

సాయిబాబా యిలా జవాబిచ్చిరి. "అలాకాదు. సకల జంతుకోటి పాములు, తేళ్లతో సహా సకల ప్రాణులు భగవదాజ్ఞను శిరసావహించును. వారి యాజ్ఞయైన గాని యెవరు యెవరిని ఏమి చేయలేరు. ఆ యాజ్ఞ జారీయైనచో ఆ వ్యక్తి పామును చంపుటయందు సఫలీకృతుడు కాజాలడు, మరియు ప్రారబ్ధమును తప్పించుకొన జాలడు.

అనేక భక్తులు షిరిడిలో అపుడపుడు సర్పములను చూచెదరు. కాని వాటిని సాయిబాబా స్వరూపముగా భావించి హానిచేయక వదలివేయుదురు.

# అధ్యాయము - 39

**గురువులు - భక్తులు ఉద్ధారణ :**

మెట్టుపై మెట్టుకు గొనిపోయి భక్తులకు జనన-మరణ చక్రముల నుండి స్వాతంత్ర్యము కలుగజేయుట.

(ఏ విధమైన సాధువులు లేక సమర్థ సద్గురువులు సహాయమును అందించెదరు? ఈ ఆసక్తి దాయకమైన ప్రశ్నకు సమాధానము శ్రీ బి.వి.నరసింహ స్వామిజి మరియు శ్రీ భారతానంద స్వామి వారు కలిసి, ఈ క్రింది విధముగ పొందుపరచిరి.)

పరబ్రహ్మ ఐదు అంశములు కలిగి, ఆయా కార్యములకు తగిన విధముగ నామములతో కార్యములను నిర్వర్తించుచుందురని భావింపపడుచున్నది.

1. సృష్టి - సరస్వతితో కలిసి బ్రహ్మయై జగమును సృష్టించును.
2. స్థితి - లక్ష్మి సమేతుడై నారాయణుడు / విష్ణువు జగత్తును నడిపించును.
3. లయము - కాళీతో కూడినవాడై రుద్రుడు విశ్వమును లయ మొందించును.
4. సంరక్షణ లేక పాలన : ఈశ్వరుడు మహేశ్వరి సమేతుడై లోక పాలనను జేయును.
5. విముక్తి - కృపతో సదాశివుడు ముక్తిని కలిగించును.

పై గుణములను జోడన చేసి, అనేక అవతారములు గలవు సమర్థ సద్గురు జీవిత ధ్యేయము ఒకరిని (భక్తుని) బ్రహ్మతో ఐక్యము పొందునట్లు జేయుట.

జీవులగు మనము అనేక జన్మలను పొందుచున్నాము. అందరు బ్రహ్మయే, కాని మాయచే కప్పబడి అతని నుండి వెలువడెదరు. తరువాత వరుసగ వారి కర్మలచే విస్తరింపబడిన అజ్ఞానము, వారిని సంసార వలయములో మిక్కిలి వేగిరముగ పరిభ్రమింపజేయును. అందు నుంచి తప్పించుకొనుటకు జీవులు అశక్తులై వుండెదరు. వారు గతజన్మ వాసనా ప్రేరితులై కర్మలను చేయుచుందురు.





అవి వాని కోరికలను మరింత బలపరచును. అందువలన దుష్టభూయిష్టమైన వలయములగు వాసనలు / కర్మలు జీవులను తమ శక్తివంతమైన పిడికెళ్ళలో బిగించును. వారు అందునుండి బయట పడజాలక దు:ఖితులయ్యెదరు. వారు బయట వచ్చుటకు ప్రయత్నించినపుడు అధికముగ సంసార వలయములో చిక్కుకొనెదరు. అటులయినచో ఈ జీవులు ఏ విధముగ సంసార పరిభ్రమణము నుండి తప్పించుకొనగలరు? మరియు బ్రహ్మముతో ఐక్యమునొందగలరు? అవతార పురుషులు సహాయము చేయుదురు.

కొన్ని ప్రత్యేక అవసర సమయములందు పరమేశ్వరుడు లోకోద్ధారణకై అవతారములనెత్తును. వీరు ప్రత్యేక జీవులను ఆధ్యాత్మిక ఉన్నతులుగ జేయుట తమ కార్యమని యెంచరు. వీరు అనంత శక్తులు కలిగి, దివ్య జ్ఞానానందముతో కూడినవారై, జీవులను సంసార బంధ విముక్తులను గావించి పరబ్రహ్మలో లయమొంద జేయుదురు. సమర్థులగు సాయిబాబా వంటివారు విశాలమైన సీమితముగాని, శక్తి, జ్ఞానము మరియు ఆనందము పొందియుండెదరు. కావున సమర్థులు యని పిలువబడెదరు మరియు వారు సద్గురువులుయని పిలువబడెదరు. ఎందులకనగ వారు ప్రత్యేకముగ జీవులకు గురువులై వ్యక్తిగతముగ పరబ్రహ్మ స్థితికి నడిపించెదరు. సమర్థుల శక్తులు, స్థూలముగ చూచువారికి వారు మనోభావ గ్రహీతులు (Thought Reader), ఐంద్రజాలితులు మరియు కాపాలికులు వలె కనిపించెదరు. ఈ రెండు విధములగు మహిమలకును, వాటి జననము, హద్దులు, ప్రయోగింపబడు విధములు వాటిని ఉపయోగించుటకు కారణములు మొదలగు వానియందు అనేక వ్యత్యాసములు కనిపించును. ఐంద్రజాలకుని శక్తులు దేశ కాలములకు పరిమితమైయుండును. అది వారి వ్యక్తిగతములకు చెందియుండును. సమర్థులు సిద్ధుల కొరకు ప్రయత్నించవలసిన అవసరము కనబడదు. సహజ సిద్ధముగానే వచ్చును. సమర్థులను పోల్చునపుడు అష్టసిద్ధులు పరిమితమై యందునదిగా తెలియును. సమర్థులు, తమ శక్తులను జీవుల యొక్క ఆధ్యాత్మిక ఉన్నతి కొరకు వుపయోగించెదరు.

**అవి (మహిమలు / శక్తులు) పనిచేయు విధము :**

మనమిపుడు సమర్ధ సద్గురువుయొక్క కార్య నిర్వహణలో ముఖ్య అంశములను పరిశీలించెదము.

జీవునికి సంసారిక జీవితము నుండి ఆధ్యాత్మిక ఉన్నతికి / ముక్తి మార్గమునకు యెదుగుటకు సద్గురువు సందర్శనము వొక గుర్తు. తన నిజమగు వునికి బ్రహ్మముయని మరచి జీవుడు జీవత్వమును పొందును మరియు గుణముల యొక్క సామరస్యతను చెదరగొట్టబడుట వలన సాంసారిక జీవితమును జీవుడు ప్రారంభించెను. బ్రహ్మము యొక్క నిజస్థితి ప్రశాంత సముద్రము. అందువలన కదలికలు సుడి నేర్పరచినది. ఈ సుడియే జీవుడు అని తనను సముద్ర జలమునుండి వేరుగా భావించెను. ఇదియే మొదటి అజ్ఞానము సద్గురువు ఈ అజ్ఞానమును తొలగించి జీవునకు మరియు బ్రహ్మమునకు గల సామరస్యమును మరల పొందునట్లు చేయును. సద్గురువు సుడియు జలమేనని జీవునకు ఎఱుకపరచును. జీవుడు ఈ సత్యమును తెలిసికొని శాంతిలో మునిగిపోవును. ఈ విధముగ సద్గురువు అనాది సిద్ధమగు ఐకమత్యమును కలుగ జేయును. ఇదియే సద్గురువు యొక్క కార్య సారము. ఇక ఈ కార్యము చేయు పద్ధతులను విచారించెదము.

**ప్రధమ సహాయము :**

మొదట గత జన్మల కర్మలు జీవునిపై భారము మోపి, సంసార బద్ధునిగ జేయును. తత్ఫలితములను అనుభవింపజేయును. ఈ భారమును తగ్గింపజేయుటకు పూనుకొన్న కార్యములు, భారమును మరింత హెచ్చించును. ఇవన్నియు జీవునకు స్పష్టమైన దృష్టి లేకుండుట వలనను, యుక్త మార్గమున నడచుటకు శక్తి లోపించు నందువలనను కలుగును. అందువలన తన పరిస్థితులను తెలిసికొని తనను సన్మార్గము నందు నడిపించుటకు ఒకరి సహాయమును ఆపేక్షించును. సద్గురువే అటువంటి మార్గదర్శియగును. ఐనను సద్గురువును కలియుటకు కోరిక జనించుట యే విధముగ గురువును కలియుటయను అంశములు కర్మబద్ధుడైన జీవునికి గోచరించవు. గత జన్మలలో గురువుతో వున్న సంబంధము వలన జీవునికి కలిగిన,





కొంచెము పుణ్యమును సాధకముగ జేసికొని సద్గురువు జీవునికి గురువును దరిజేరుటను సులభముచేయును. తనయొక్క అపార మహిమల వలన సద్గురువు నిస్సహాయుడగు జీవునకు, ఒక విధముగ ఐహిక విషయములందు కూడ సహాయపడును. జీవుని చెడు మార్గము నుండి బయటకు లాగి, అతనికి గురువుయందు కృతజ్ఞత మరియు భక్తి బావములను పెంపొందిచును. జీవుడు తనకు సద్గురువునకు గల భేదము నెఱిగి, సద్గురువు యొక్క దైవత్వమును గుర్తించును.

**తదనంతర అభివృద్ధి :**

ఈ విధముగ జీవుడు తయారుచేయబడి సద్గురువు యొడల మిక్కిలి ప్రేమభావముతో యుండును. గురువు యతని నమ్మకమును విస్తారమగు జ్ఞానమును శక్తియు మరియు కరుణను జూపి, అభివృద్ధి చేయుదురు. ఈ కరుణయొక్క ఒక భాగముగ గురువు, భక్తుని చేత అతని పుణ్యము ఎక్కువగునట్లు కొన్ని కార్యములను చేయించి, పాపమును తగ్గించును. మంచి కర్మలను ఎక్కువగ చేయుటవలన గత కర్మల భారములు తగ్గిపోవును. క్రొత్తవిగ ఏ పాప కర్మలను చేయుటకు పూనుకొన జాలరు. సమర్థుల యొక్క సర్వజ్ఞత సర్వ, వ్యక్తిత్వము, తమ్ము ఆశ్రయించిన వారు ఫలితములను శీఘ్రముగ పొందునట్లు చేయును.

కాని ఈ విధానమునందు జీవుడు మంచి కార్యములను చేయుట యందు ఉపయుక్తుడగును. ఇవి జీవుని రజ మరియు తమోగుణములను వీడునట్లు చేసినను, అవి అతనిని సత్త్వగుణమునందు బద్ధునిగజేయును. ఇవి పునర్జన్మలను కలుగజేయును. అందువలన ఈ సత్త్వగుణ బంధమును కూడ దాటవలెను.

కనుక గురువు అటుపిమ్మట, భక్తుని పుణ్యకర్మలు చేయుటకు కూడ మాన్పించును. దీని కొఱకు భక్తుడు పుణ్య కర్మలను చేయుట కన్న అధికముగ వేరొక ఉన్నతమైన విషయ సంబంధమును కలిగించుకొనవలెను. అదియే గురువునకు పరిపూర్ణముగ శరణాగతి చేయుట. గురువుయెడల భక్తి మిక్కిలి శ్రేష్ఠము.

కాని అది ప్రారంభమున తాను గురువునకు ఒక వ్యక్తిగ, భక్తి శ్రద్ధలతో సేవలు చేయుచున్నాడను భావమును మనమునందు కలుగజేయును. నిస్వార్థభావము వుండుటనే యించుమించు అది భక్తుని నిస్సంగత్వమునకు గొనిపోయినను యింకను అది స్వార్థపరతను తెలియజేయును. దీనిని పూర్తిగ తొలగించవలెను. ఇది లోపించిన యెడల గురువుతో సమైక్యత చెందుటను సూచించును. శరణాగతి ప్రక్రియలో వినయము మరియు వ్యక్తిత్వమును గోల్పోనవలెనను లక్షణములు కనిపించును. కాని గురువు నందు సమైక్యతకు యివి ప్రత్యేకముగ అవసరములేదు. గురువుతో తాదాత్మీకరణ, శరణాగతి చేయుటచే కలిగిన ఫలితము కాగలదు కాని అది కారణము కాదు. తాదాత్మీకరణ యొక్క ఫలితము జీవుడు, తాను శరీరము యను భావమును కలిగియుండి అది మాయచే కప్పబడి యుండుటను వినాశముగావించుటయే తాను శరీరము / జీవియను భావములతో కలతనొందిన గుణములను శరణాగతి ఐక్యత నొందించును / సామరస్యత కల్పించును.

**శరణాగతి :**

గురువుయందు భక్తునికి వాత్సల్యత / భక్తి గాఢమైనపుడు శరణాగతి కలుగును. విశ్వవ్యాప్తమగు విద్యుచ్ఛక్తి జనక యంత్రము (Dynamo) విద్యుచ్ఛక్తి కలిగియున్న అణువును ఆకర్షించు విధముగ ఈ గాఢమైన శరణాగతిని పోల్చనగును. అణువు యగు భక్తుడు ఆ మహా విద్యుచ్ఛక్తి యగు గురువువైపు తనంతట తానే పోవుచున్నట్లు భావించును. తరువాత భక్తుడు ఈ ప్రపత్తిని ఏ విధముగ సిద్ధింపజేసి, వృద్ధియగనట్లు చేయవలెనను ప్రశ్నను యడుగవచ్చును. ఈ సందర్భములో భక్తుడు (జీవుడు) అభివృద్ధిని గాంచు మరియొక మార్గము, ఎలా సాగుచున్నది యని చూచెదము. భక్తుడు గురువును తనకంటే వేరుగా (తన శరీరమునకు వెలుపల) భావించి భక్తి చేయుటను ప్రారంభించును. భక్తుడు రజ/తమో గుణములనే ప్రభావితము చెంది సద్గురువు యెడల తనను శరీరముతో సమన్వయించుకొనును. కాని భక్తి మరియు నమ్మకము అధికము కాగా ఆయనకు నిస్వార్థమైన శ్రేష్ఠమగు సేవలు చేయుట వలన రజ/తమో గుణములు కృశించి, తానే శరీరమను భావము (దేహాత్మబుద్ధి)ను





భక్తుడు వీడును.

భక్తునికి భగవంతుని గురించిన భావములు విశాలము కాగా, నిశ్చిత నొందును భగవంతుడు మరియు సద్గురువు యొక్క ఆధ్యాత్మిక వునికి అవధారణము కాగా అంతరిక్షపు పరిమితములగు హద్దులను తెగగొట్టును. గురువు స్థూల శరీరము మాత్రము గాక, బ్రహ్మాండములకు విస్తరించి సర్వాంతర్యామియై అందరి హృదయములందును ప్రవేశించును. భక్తుడు గురువు - భగవంతుని తన హృదయమునందు అంతర్యామిగ వుండుటను గ్రహించును అనగా తనలో చూచును. గురు-భగవంతుని అంతర్యామిత్వము స్థిరమై జీవుని యొక్క జీవత్వమును తనలో తీసికొనును. దీనితో పాత కర్మలు మంచి-చెడు అన్నియును నశించిపోవును.

**తుది పలుకు :**

జీవుని యొక్క అభివృద్ధియందు, వాసనలను మరియు క్రొత్త కర్మలు చేయుట యందు ఆసక్తిని వినాశము గావింపవలెను. వాసనలు అనగా కోరికలు నీచ వస్తువులకు దానిని చూపును. వీటిని ప్రాపంచిక ప్రేమతోగాక, ఉన్నతమైన నిర్మలమైన, బలమైన మరియు స్వచ్ఛమైన అనురాగముతో, నశింపజేయవలెను. ఇంతకుపూర్వము సూచించిన విధముగ భక్తుడు గురువుపై చూపు ప్రేమయే అట్టి బలవంతమైన వాంఛయగును. ఈ అనురాగము, పూర్ణమైన శరణాగతిగ వికసించును. ఈ శరణాగతియే వాసనలను పూర్తిగ ఆర్పివేయును. వాసనలను నశింపజేసినచో, అహమునకు తావు లేదు, సంసార సుడిగుండములో చిక్కనీయదు. జీవుని యొక్క బ్రహ్మైక్య పరిణామము పరిపూర్ణము.

తరవాత జీవుడు సమర్ధ సద్గురువు, లోపల, బయట ఎల్లప్పుడు తనతోనే యున్నారు యని తెలిసికొనును. జీవుడు, సద్గురువు, మరియు భగవంతుడు అందరు ఒక్కటే మరియు అదే సత్యమని గ్రహించును.

# షిరిడి సాయిబాబా మహాసమాధి సందేశములు
## 1. మహాసమాధి రోజు - 1942

దసరా నెలయందు శ్రీ శిరిడి సాయిబాబాగారు మహాసమాధి చెందారు అని చెప్పుకోవటం మాత్రముగాక, అసలు మరణము యొక్క సరియైన అర్థమును, ముఖ్యత్వమును అవగాహన చేసికొనుట సముచితము – మరణము యను పదము పలువురను భయభ్రాంతులలో ముంచును. ఏదో కొందరు మాత్రము ఈ విషయముపై చర్చించుటకు యిష్టపడెదరు. వారు మరణమును అమంగళ మని భావించి, ఆ తలంపును కూడ దగ్గరకు రానీయరు. దానిని గురించి చర్చించుటకు యిష్టపడరు. మరణమును గూర్చిన వివాదమును ఎదుర్కొనినచో, వారికి భయము తొలగి, వారి సంస్కృతిలో, పారంపర్యమునందు ముఖ్యాంశము అగును. వారు మరణము మరియు జీవితము, అద్దమునకు వున్న రెండువైపులు అని తెలిసికొనెదరు. మరణము / జీవితము యంత్రములోని భాగములు. అనగా జీవిత గమనము పుట్టుక పూర్వోత్తరాలు మరియు దానికి వెంబడి జనించునవి కలిగియుండును. ఉనికికి మార్పు స్వభావసిద్ధమైనది. మార్పు చెందుట మరణమునకు మారుపేరు. మనుజులు, మరణము పరిణామమేయని ఎదుర్కొనినచో వారు ధైర్యవంతులును / జ్ఞానవంతులును అగుదురు. వారు సమస్త కోటి జీవరాశియంతయు మార్పు చెందునని గ్రహించెదరు.

ఈ పరిణామము చెందుట ప్రతియొక జీవికి, శాకమునకు (వృక్షము) సంతోషదాయకరము. ఒక గొప్ప పరిసమాప్తిని దెచ్చుటకు మార్పు అనునది ప్రకృతిచే నియుక్తమైనదని తెలిసికొనిన యెడల పరిణామము గర్వింపదగు విషయము అగును. జీవితమును యెదుర్కొనుట యందు కృషిసలుపుటకు ప్రతి యొక్కరికి కావలసినంత శక్తినిచ్చును. విశ్వవ్యాప్తమైన జీవాత్మ అన్నింటి యందు నిగూఢముగ వ్యాపించి యుండుటయే గాక, ప్రజలచే సాయిబాబా యని పిలువబడు తన వ్యక్తిగత శరీరమునకు కూడ సంబంధితమై వున్నదని సాయిబాబా గారు పలికిరి.





వారి పలుకులను పరిశీలించిన యెడల ఈ పరిణామ తత్త్వము తేట తెల్లముగ స్ఫురించును. సాయిబాబాగారు తన ఆత్మను తీసుకొని వెళ్లి తన లీలలను ప్రదర్శించుట యందు వుపయోగించుకొన్నారు. అవి ఆయనతో సంబంధితులైన వారిని వెంటనే లేక కొంతకాలము తర్వాత మార్చి వేసెను. శ్రీ శంకరాచార్యులు వారు గూడ ఈ అహంను లోకగురువు యగుటకు కావలసినంత వరకు వుపయోగించుకొని, తాను గ్రహించిన గొప్ప సత్యములను లోకమునకు నొక్కి చెప్పారు. సాయిబాబాగారు ఈ అహంను తనతో ఋణానుబంధితులైన వారికి తన కర్తవ్యములను నెరవేర్చుటకు వుంచుకొనిరి. అసలు ఋణానుబంధము అను భావము తెలియజేయునది ఏమనగా బాబాగారు తనను లోక పరిమితులగు జీవులతో వారి వారి కర్తవ్యములను గుర్తుచేయుచు, తన వద్దనుండి వారికి తగిన ఫలితములను అందజేయుచు, వ్యవహరించు వ్యక్తియని, యెంచుకున్నారు. అందుకొరకే బాబాగారు 16 సంవత్సరముల బాలుడుగ, లోకబద్ధులుగ వచ్చారు. వేలాదివేలాది జనులు, సాయిబాబా గారితో పూర్వజన్మ ఋణాను బంధములను వీడి, ఈ జన్మలో కూడ వారి వలన అనేక సత్ప్రయోజనములు పొందుటకు అవకాశము పొందారు. 1886 సంవత్సరమున అనగా బాబాగారు మహాసమాధి చెందుటకు సుమారు 32 సం॥లు పూర్వము, భక్త మహల్సాపతితో, బాబాగారు, తాను అల్లాతో సంభాషించుటకు వెళ్లవలసివున్నది. అందుకొరకు మూడు రోజులు నేను ఈ శరీరమును వదిలి వెళ్తున్నాను, ఒకవేళ తిరిగి రానియెడల ఈ శరీరమును వేపచెట్టు దగ్గర పాతుము. తిరిగి వచ్చిన యెడల నేను నా శరీరమును గమనించుకొనెదను అని పిలికిరి. మూడు రోజులు మశీదులో బాబాగారి శరీరము శవముగా వుండెను. మూడు రోజుల తరువాత బాబాగారు సశరీరులుగా తిరిగి వచ్చిరి. బాబాగారు తన లీలలను చూపిరి. కార్యములను 32 సం॥లకు తన శరీరముతో నిర్వర్తించిరి. దీనికి సంబంధితమైన రెండు ప్రశ్నలను యిప్పుడు మనము ఎదుర్కొనవలసియున్నది. మొదట, ఆత్మ శరీరము నుండి ఏ విధముగ బయటకు వెడలి, మూడురోజుల తర్వాత తిరిగి శరీరములో ప్రవేశించుచున్నది. దీని తీరు

ఏమిటి? భగవత్పాదులు శ్రీ ఆది శంకరాచార్యులుగారు 30 రోజుల తరువాత తన శరీరములో పరకాయ ప్రవేశము చేసిన సందర్భములో చెప్పబడుతున్నది. పరకాయప్రవేశము ఏ రీతిన జరుగుచున్నది అను ప్రశ్న మనకు ఏర్పడుచున్నది. ఇది నిజముగ మరణమా, కాదా అని చింతించవలసి యున్నది. బాబాగారు 1886 నిశ్శరీరులు అయినపుడు ఈ విషయమును గూర్చి చర్చించబడెను. అధికారులు బాబా మరణించారని తమ సూచనా పత్రములో తెలిపారు. కాని అది ఋజువు కాలేదు. ఏలయనిన బాబాగారు తాత్కాలిక మరణము చెంది మరల జీవించబడమైనది. శరీరమును వదలిన తరువాత ఆత్మ ఏ స్థితిలో వుండును అనునది ముడివిడువడని ప్రశ్న. ఇక్కడ యింకొక సంఘటనను గుర్తుచేసుకొనవచ్చును. అనగా జీసస్ మరణము చెందిన 4 రోజుల అనంతరము లాజరస్ అనునతనిని పునరుజ్జీవితుని గావించిరి. ఆ సమయమున అతని సహోదరి, "సోదరుడా ఈ 4 రోజులు ఎక్కడికి వెళ్ళావు" అని అడిగెను. కాని దానికి నమోదు చేయబడిన ప్రత్యుత్తరము లేదు. కాని సాయిబాబా, తాను అల్లా పాదముల చెంతవుండినానని పలికిరి. అద్భుత శక్తులు కలిగినచో సాయిబాబా వంటి ఆత్మలు పరకాయ ప్రవేశము చేయుదురు లేక అందులో కలిసిపోయెదరు.

మహాభారతములో శ్రీ మహాభీష్ములవారు కూడ ఇచ్ఛా మరణశక్తిని కలిగియుండిరని, వారు తన శరీరమును వీడుటకు మకర సంక్రాంతి వరకు వేచియుండిరని మనకు తెలియును. తమ మరణమును క్రమబద్ధముచేసి, తాను శరీరము వీడుటకు కాల నిర్ణయము చేయు వ్యక్తులు చాలా అరుదుగ కనబడెదరు. అలాంటి వ్యక్తులు నిజమైన అవతారపురుషులు మరియు భగవంతుని విశేష అంశము కలిగియున్నవారలు. అలాంటి వారు సదాచార సంపన్నులు. తమ శరీరములను విడుచుటకు కాలనిర్ణయము చేయగలవారు. వారు ఇచ్ఛాశక్తిని వికసింపజేసికొని, శరీరము వదులుటకు తాము నిర్ణయించుకొన్న సమయము వరకు జీవించెదరు. కావున మహోన్నతులు, పరమపురుషులుయగు సాయిబాబాగారు తన శరీరమును విడుచుటకు కాలనిర్ణయము చేసుకోగలరని





వేరే చెప్పనక్కరలేదు.

సాయిబాబాగారు, తన స్థూలశరీరము శిరిడిలో వున్నప్పటికి, వేరువేరు శరీరముల ద్వారా వివిధ స్థలములలో తన లీలలను చూపుశక్తి గలవారు. ఈ అద్భుత అసాధారణ ఘటన, సహజముగ, మరణము యను ఒక ప్రక్రియ ద్వారా ఒక శరీరము నుండి మరొక శరీరమునకు మారుటను గురించి దాని అర్థమును గ్రహించుటకు మనలను లోతుగా ఆలోచింపజేయును. జీవితకాలమున ఒక శరీరమునుండి మరొక శరీరమునకు మారుటను గూడ "మరణము" అని యేల పిలువకూడదు? మరియు సాయిబాబాగారు శరీరమార్పిడి ప్రక్రియను అనేకసార్లు ప్రదర్శించుటను, ఆయన (బాబాగారు) వివిధ రూపములలో కనబడి, అందునుండి అదృశ్యమగుటను, మనము పలుచోట్ల బాబాగారు జన్మించి, మరణించుచున్నారని చెప్పవచ్చును గదా. ఉదాహరణకు భక్తమహల్సాపతి, జెజూరి యను గ్రామమునకు పల్లకి ఊరేగింపుతో వెళ్ళినపుడు, అచ్చట కలరావ్యాధి వ్యాపించి యుండుటను జూచి, మహాభయము చెందెను. సాయిబాబాగారు అకస్మికముగ, తన స్థూల శరీరముతో మహల్సాపతి కళ్ల యెదుట నిలిచారు. జెజూరి, షిరిడీకి 150 మైళ్ల దూరములో వున్నది. మహల్సాపతి, సాయిబాబాగారి రూపమును చూసి, నిర్భయుడయ్యెను. తల్లి వొడిలో వున్న శిశువునకు, నిర్భయము సహజమే గదా. పల్లకి వుత్సవములో పాల్గొని, మహల్సాపతి కలరావ్యాధి సోకకుండా క్షేమముగ తిరిగి వచ్చెను. సాయిభక్తులు చాలామంది యిలాంటి అనుభవములను పొందివున్నారు.

ఇక్కడ ఒక ఉదాహరణను పేర్కొన వచ్చును. హోర్దాయను గ్రామములో, సాధుభయ్యా, మరియు అతనితో ముగ్గురు లేక నలుగురు స్నేహితులు. నడచి పోవుచుండిరి. అకస్మాత్తుగ సాయిబాబా ఆకారమును చూడనయ్యెను. బాబాగారు వారి ముందర వచ్చి సాధుభయ్యా చేతి పిడికిలిలో తన హస్తము నుంచిరి. తరువాత వెనుకగా వెళ్లి అదృశ్యులైరి. వారిలో ఒకడు సంశయాత్ముడు లేక నాస్తికుడు. అతను సాధుభయ్యాను నీవేమి చూశావు యని అడిగెను. సాధుభయ్యా యిలా

జవాబిచ్చెను. మనము నడచి వచ్చునపుడు నా చేతులు ఖాళీగా వుండెను. నీవు నమ్మినను, లేకున్నను వాస్తవముగ నా చేతిలో యిప్పుడు పండ్లలో యిఱుకుకొను దానిని తీయు పుల్ల వున్నది చూడుము. ఆ నాస్తిక వ్యక్తి దీనిని ఋజువు చేసికొనవలెనని చెప్పెను. వారు శిరిడీకి వుత్తరము వ్రాసిరి. శ్యామా వుత్తరమును బాబాకు చదివి వినిపించెను. బాబాగారు సాధుభయ్యాను శిరిడీకి రమ్మని వుత్తరము వ్రాయమనిరి. సాధుభయ్యా శిరిడికి వచ్చి జరిగిన సంఘటనను బడేబాబా మరియు యితరుల వద్ద చెప్పెను. బాబాగారు హోర్దాకు వెళ్లారని అందిరికి నమ్మకము కుదిరెను. సాయిబాబాగారు తన యిచ్ఛానుసారము వేరువేరు స్థలములలో ప్రకటితమగుదురు, మరియు ఆయా రూపముల నుండి ఉపసంహరించు కొనెదరు అనగా సాధారణముగ (లౌకికముగ) బాబాగారు జన్మించి కొద్దిక్షణములలో మరణించెదరు గదా అని బడెబాబా తలచుకొని (తలపోసికొని) కన్నీరు కార్చసాగెను.

ఈ జననమరణములు, మనము వీటిని ఈ దృష్టితో చూచినచో, ఆహ్లాదమునకు గాని, దుఃఖమునకుగాని తావులేదు. అలా కాకపోయినచో, బాబాగారు భూమిపై ప్రకటితమై అదృశ్యులగుటను, చూచి ఏ ఒక్కరు దుఃఖించుటకు గొప్ప కారణము ఏమియు కనబడదు. బాబాగారు తామే భక్తులకు తన మరణము నిజముగ మరణముకాదని గొప్ప నమ్మకమును కలిగించిరి.

బాబాగారు మహాసమాధి చెందు సమయమున శ్రీమతి ప్రధాన్ బాబా మరణించునట్లు కలగనెను. ఆమె బాబా మరణించారు అనెను. వెంటనే బాబాగారు, కలలోనే ఆమెను సరిదిద్ది సాధువులు మరణించరు. వారిని మహాసమాధి చెందారు అని చెప్పవలెను అనిరి. సాధువులు ఎప్పుడు మరణించరు. బాబాగారు దేహావసానము గావించినపుడు వారు తమ్ములను వదలి వెళ్లిపోయారని భక్తులు ఆందోళన చెందిరి. వారిలో ఒకరైన బొంబాయి మహిళకు యిలా పలికారు. అమ్మా నేను మరణించను. నీవు ఎక్కడైనను, ఏ సమయమునందైనను నన్ను తలచినంత మాత్రమున నేను ఆ స్థలములో వుండెదను. దామోదర్ రాస్నేకు కూడ బాబాగారు యిదే హామీని యిచ్చిరి. రాస్నే, శ్రీ బి.వి.నరసింహ స్వామిజి





గారితో 1918 సం॥న బాబాగారి మహాసమాధి అనంతరము, తాను బాబాగారిని సశరీరులుగా చూచితిననియు, పెక్కుసార్లు ఆయనతో మాటలాడియున్నాననియు తెలిపెను. బాబాగారు పునరుజ్జీవులై వున్నారనుటకు దీనిని మనము ఋజువుగా గ్రహింపనిచో, వేరేమీ ఋజువును భావింపజాలము. బాబా సమాధికి పూర్వము, అనంతరము బాబాను చూసి ఆయనతో మెలగినవారు రాస్నే మున్నగు వ్యక్తులేగాక, బాబాగారి మహాసమాధి తరువాత చాలా సంవత్సరముల పిమ్మట జన్మించిన వ్యక్తులు కూడ బాబాను సజీవముగా చూసినవారు గలరు.

చెన్నైలో, పసిపిల్లలు, బాబాను చూసి జ్వరమునుండి అరోగ్యము పొందుటకు వారిచే తమ నుదుటిపై ఊదిని రుద్దుకున్నవారు వున్నారు. చెన్నైలో వైశ్యకులమునకు చెందిన వయసు మళ్లిన ఒక స్త్రీ బాబాగారిని గురించి సమీపకాలములోనే తెలుసుకొని, ఆయనను పలుమార్లు చూచియున్నది. ఈ ఉదాహరణలు, బాబాగారు మరణించలేదని ఋజువు చేయుటకు చాలా నిదర్శనాలలో కొన్ని మాత్రమే. ఆత్మ, మరణాతీతమైనదని నమ్మనివారలకే ఈ ఋజువులు ఆవశ్యకరములు.

చాలా సంవత్సరములకు పూర్వము సనత్ సుజాతీయ సనత్కుమారులు గారు మరణము అనునది లేదు, అనగా జీవించియున్న జీవునకు వినోదము లేదు. ప్రజలు ఈ పురాతన సత్యమును అలక్ష్యము చేశారు. కావున జనులు, వారికి, వారి సన్నిహితులకు మరణము సమీపించినపుడు అదరిపోయెదరు. సామాన్య మానవులు జీవితములను, అర్థము లేక అవగాహనము చేసికొననందువలన బుధులకు, వేదాంతకులకు యిది ఒక ముఖ్య ప్రశ్నగా కుదిరినది. బృహదారణ్యక వుపనిషత్తులో యాజ్ఞవల్క్యులు ప్రశ్నలను అడగమని, అన్నింటిని సమాధానము చెప్పారు. అర్ధభాగా యను వారు, యాజ్ఞ వల్క్యులను ఈ విధముగ ప్రశ్నించిరి.

"మరణానంతరము ఆత్మ ఎలా పరిణమించును?"

యాజ్ఞవల్క్యులు, ప్రశ్నకు సమాధానము చెప్పక ఆయనను ప్రక్కకు తీసికొని వెళ్లి రహస్యముగ యిలా చెప్పారు. మీరడిగిన ఆత్మను గురించిన ప్రశ్నను ఎవరు

సరిగ అర్థము చేసికొనలేదు. అందువలన ఆ సంగతి రహస్యముగా వుంచబడినది. మరియు ఆత్మలు భౌతిక జీవితమునకు అతీతముగ పయనించును. మంచి ఆత్మలు సత్ఫలితములను పొందును. దురాత్మలు, జీవితములో అవి చేసిన దుష్కార్యములకు శిక్షలు అనుభవించును.

అదే విధముగ, కఠోపనిషత్తు సాంప్రదాయములను రూపొందించునపుడు, నచికేతులు యమధర్మరాజు వద్దనుండి మూడు వరములు పొందుటకు అర్హత సంపాదించుకున్నారు. చాలా గొప్పదియగు, ముఖ్యమైన ప్రశ్నకు యమధర్మరాజు తనకు జవాబు తెలపాలని నచికేతులు కోరారు. అనగా మరణమునకు తరువాతి పరిస్థితిని తెలుపవలెను. వినాశము లేక మరణము యొక్క వునికిని, క్రమమును తెలుపవలెను. మరణము జీవమును నశింపజేసినదా లేక జీవము మరణమునకు పిదపకూడ జీవించియుండునా? అటులైనచో ఏ రూపములో వుండును? యమధర్మరాజు నచికేతులను ఈ ప్రశ్నకు జవాబునకై బలవంత పెట్టవలదని కోరెను. ఎందులకనగా దేవతలు కూడ ఈ విషయములో తేటతెల్లముగ జవాబు చెప్పలేరు. ఇది చిక్కైన, దురవహగాహమైన సంగతి. కాని నచికేతులు యమధర్మరాజును సమాధానము యిచ్చుటకు, బలవంతపెట్టారు. యమధర్మరాజు శిష్యులగు నచికేతుల మనః పూర్వకమగు ఉత్సాహమును పరీక్షించితినని చెప్పెను. నచికేతులు చాలినంత వుత్సాహమును గుర్తించి, ఆయన జవాబు తెలుసుకొనుటకు అర్హులని నిశ్చయించుకొని, యమధర్మరాజు నచికేతులలో ఆయన ప్రశ్న యింకొక సమస్యకు సమానమైనది అనగా కనిపించి, మరల మరల కనిపించు అన్ని దృశ్యములు (దృగ్విషయాలు) శాశ్వతమైనవా లేదా పరిణామశీలమైనవా? అట్లయినచో (అటులయినచో అవి వాస్తవికతను తమకు వెనుక లేక తరువాత వదలిపెట్టినవా? యమధర్మరాజు మరల యిలా చెప్పసాగెను.

రెండో పక్షముగ ఈ ప్రశ్నను, అనగా శరీర మరణమును దృశ్యపరిణామ శీలమునకు సంబంధించినదిగా పరిగణింపవచ్చును. మరియు మరణాను భవమునకు పిమ్మట ఆత్మ ఎరుకను తెలుసుకొనవలెను. రెండు అవస్థలు ప్రశ్నకు





చెందిన భాగములే అనియు చెప్పెను. యమధర్మరాజు యింకను యిలా చెప్పదొడంగెను. మొదట అన్ని దృశ్యములు అస్థిరములు. జీవము గల ప్రతి దానిని మరణము వెంబడించును. మరణాతీతమైనది, ఎప్పుడు సత్యమైనది బ్రహ్మమొక్కటే. బ్రహ్మము లేదా ఆత్మ అందరి మానవుల హృదయములలో వున్నది. మరియు మానవుల అంతరంగమునకు బయట అన్ని వస్తువులలోను అనుభవ యోగ్యమైనది. యమధర్మరాజు తరువాత మరణమునకు అర్థము చెప్పెను, అనగా మనము సాధారణముగ పలుకు మరణమును గూర్చి చెప్పెను. ఆయన యిలా చెప్పిరి. మరణమునకు తరువాత ఆత్మలు వేరు వేరు స్థితులలోనికి వెళ్లును. అవి మంచి కార్యములు చేసిన దానికి సత్ఫలితములను చెడు కార్యములు చేసిన వాటికి శిక్షను అనుభవించును. శిక్షల ద్వారా మృగములు, ప్రాకెడు జంతువుల రూపములు పొందును.

# 2. మహాసమాధి రోజు-1943

మహాసమాధి అనగా బాహ్యశరీరమును వదలివేయుటయే. సాధారణ మానవుల పరిధిలో అలాంటి రోజును మరణతారీఖు లేక మరణసాంవత్సరీకము అని పిలిచెదరు. సమీపకాలంలో మరణించిన జీవులకు అది యొక దుఃఖదినముగా అనుష్ఠింపబడును. కాలగతిలో ఆ దుఃఖము విడివడునప్పుడు, మరణించినవారి పసందైన జ్ఞాపకములను, వారు చేసిన మంచికార్యములను, ఆ రోజున మరల తలచుకొనెదరు. విడివడిన ఆత్మల సద్గతికై తగిన సంస్కారములను చేయుదురు. సాధువుల విషయములో వారు సమాధిచెందిన సాంవత్సరిక రోజును పండుగ చేసికొనెదరు. దూరపు దృష్టితో వారిని భగవంతుని అవతారముగను, సత్పురుషులుగను చూచెదరు. సాధు సత్పురుషులు మహాసమాధి చెందినప్పటికిని వారు ఎడతెగకుండ, సేవితులను లేక భక్తులను కాపాడెదరు, ప్రశ్నలకు జవాబు చెప్పెదరు మరియు సహాయ పడెదరు. సాయిబాబాగారు మహాసమాధి చెందిన ఈ దసరా ఏకాదశి రోజు, బాబాగారు సంతృప్తి చెందునట్లు మంచి తలంపులతో మరియు సత్కార్యములు చేయుచు, గడపుట శ్రేష్ఠము.

సాయిబాబాగారు యెవరు? మరియు ఆయన మనలను ఎలాంటి వారలము కావాలని కోరుచున్నారు అను సంగతిని జ్ఞాపకము చేసికొనెదము. ఒక వ్యక్తిగా బాబాగారు, ధైర్యశాలి, నిర్భయులు, సత్యము పలుకువారు, ప్రేమజూపువారు మరియు త్యాగమూర్తులు. సాధువుగ బాబాగారు తన నిజమైన వునికిని తెలుసుకున్నవారు అనగా బ్రహ్మైక్యము పొందినవారు. బాబాగారు తన భక్తులను కూడ తనలాగే పరిపూర్ణత్వమును పొందవలెనని కోరువారు. మనము మొదట మహోన్నత గుణములను పొందవలెను. తరువాత బాబాగారి వలె జీవితములో ఎల్లప్పుడు పరమావధిని గాంచవలెను. బాబాగారి నిర్భయత్వమును గమనించెదము. శ్రీకృష్ణుని, సాయికృష్ణుని సుశీలతలో మొదటిది అభయము- "దైవసంపత్తి". సదా భయముతో కూడుకున్న జీవితము, బానిస జీవితము, అన్నింటికి భీతి చెందుట-





ఇది ఒక క్రిమి కీటకాదులు జీవితము వంటిది. ఇది మానవ జీవితమునకు ఒప్పియుండదు లేదా మానవునకు అనుగుణముగ వుండదు. బాబాగారికి భయమనునది లేదు. మనకు కూడ భయము వుండకూడదు. బాబాగారు మానవునకుగాని దయ్యమునకుగాని భీతిచెందలేదు. తన స్వశక్తిపై ఆధారపడియుండిరి. మరియు ప్రేమ పూర్వకమైన తన గురువు- భగవంతుడు- వీరి దయాపూరితమగు రక్షణయందు ఆధారపడివుండిరి. మనము అలాగే చేయవలయును. మరణము బాబాగారికి ఏ భయము కలిగించలేదు. అలాగే జీవిత పరిణామములు గూడ (సుఖదుఃఖములు- మంచి చెడులు మొ॥) బాబాగారి పలుకులను, ఆయన దృష్టాంతమును (ఉదాహరణ) పదే పదే జ్ఞప్తికి తెచ్చుకొనిన యెడల, మరణముగాని, జీవిత మార్పులుగాని మనలను భయకంపితులను చేయజాలవు. మరణమనగా ఏమి? అదియొక మార్పిడి మాత్రమే. (మార్పు- Change). మరణ సంక్షోభము గాని దాని తరువాత జీవితముగాని, బాబాకు, ఏ విధమైన బాధను, చెడును కలిగించలేదు. మనము బాబాగారి నిజమైన భక్తులుగా జీవించినచో, మనకు పైన చెప్పబడిన రెండు అంశములు బాధను, కీడును, కలిగించవు. సాయిబాబాగారి దృక్కోణములో మరణము వారికి నిజమైన ఆశీర్వచనము. బాబాగారు సశరీరులుగా వున్నప్పుడు తమ దివ్యత్వమును ప్రకటించారు. కాని చాలాసార్లు దాని యొక్క పరిమితిని, ప్రతి యొక్కరి వద్దనుంచి మరిగించారు. భౌతిక దేహమును వీడిన పిదప బాబాగారి వునికిని దివ్యత్వముగా గ్రహించడమైనది. మన ప్రార్థనలను ఆలపించి, మన స్తుతులను గైకొను సాయికి భగవంతునికి ఏమి భేదము గలదు? నిశ్చయముగ ఏమి భేదము లేదు. భగవంతునికి మనము చేయు ప్రార్థనల ద్వారా లభించు ఆయన ఆశీర్వాదముల వలన అనుభవములలో ఆయనను కనుగొనెదము. సాయిబాబాగారికి చేయు ప్రార్థనలు సఫలమైనప్పుడు, ఆ అనుభవముల ద్వారా భగవంతుని గూర్చిన సరియైన అభిప్రాయములను వ్యక్తులు గ్రహించెదరు. సాయిబాబాగారు మన యెదుట సశరీరులుగా వున్నప్పుడు ఆయన ప్రతిస్పందనలు, ఆశీర్వచనములు వర్షముగా

కురిపించెడివారు. సాయి భక్తుడు షిండే గాణాపూరులో దత్తాత్రేయ మందిరమునందు పుత్రసంతానమునకై ప్రార్థించినపుడు, శిరిడిలోనే నివసించునను అభిప్రాయము వున్నను, బాబా అతనిని ఆశీర్వదించును (షిండే ప్రారబ్ధకర్మలో ఏ నిబంధనలు లేనప్పటికిని). షిండేకు ప్రార్థనలో కోరినట్లు, ఆ కాలపరిమితిలోనే పుత్ర సంతానము కలిగెను. ఇప్పుడు కూడ సాయిభక్తులు అనేకులు (పలువురు) సాయిబాబాను ప్రార్థించి తమ కోరికలను యీడేర్చుకొనెదరు. నిజముగ కోరికలను సఫలము చేయు ఆ శక్తి భగవంతుడే. సరే మంచిది. ఆ శక్తి భగవంతుడయితే, ఆయనకు మహాసమాధి రోజు లేక శ్రార్ధమిదు రోజు వుంటుందా? భగవంతునికి మరణము గలదా? అయిన భగవంతుడు యెల్లప్పుడు జీవించియుండును మరియు మరణించును. అన్ని జీవులయందును భగవంతుడు వున్నాడు, మరణ సమయమునందు కూడ గలడు. మరియు తరువాతి జీవితమునందు గలడు. మరణము ఒక వినాశము అని అర్థము చెప్పినయెడల, అది యొక్క అబద్ధమని మనకు పలుమార్లు చెప్పియున్నారు. ఏదియు వినాశము కాదు. మరణము అనునది ప్రస్తుతము మనము చూచు వస్తువునుండి చూడబడని వస్తువునకు మారుట. భగవంతుడు అన్ని ప్రాణులందును ఈ మార్పు చెందుతాడు. ఏది మరణించును లేక తీసివేయబడును, అనునది ఒక వస్త్రము మాత్రమే గాని లోపల వెలసియుండు జీవుడు లేక చైతన్యము గాదో అదియే భగవంతుడు అని పిలుచుటకు యోగ్యమైనది. లోపల వెలసియుండు చైతన్యము జీవాత్మయని పిలువబడును. ఈ జీవులు లోపలి కోశములను జీవితము తర్వాత జీవితములలో వరుసగా వదలివేయుదురు. అంతరాత్మను తెలుసుకొను నంతవరకు అనగా సచ్చిదానంద స్వరూపుడైన భగవంతుని కనుగొను నంతవరకు, యిలా జరుగును. నిజముగ భగవంతుడే జీవించి, పరమాత్మను తెలుసుకొనునంతవరకు జీవుడుగా మారుచుండును. మరణము అను మార్పు చెందుటను చూచి యెవరు భయపడవలదు.

మరణము అనునది భగవంతుని దయాపూరితమైన ముందరగా చేయబడిన ఏర్పాటు. మరణము వర్తమాన జీవితమును భవిష్య జీవితమును జోడించుటకు





గుర్తు. మరణము వలన గొప్ప వుపయోగము గలదు. అనగా అది జీవితమునకు ప్రతిష్ఠచేకూర్చును. మరణమును ఎదుర్కొనిన వాడు కథానాయకుడు. అతను తాను శరీరము కాదని తెలుసుకొనుటకు యోగ్యతగలవాడు. మరియు ఏదో వొకటి ఊహాతీతమైనది శరీరమును వుపయోగించుకొనుచున్నది అనియు గ్రహించును. కొన్ని సందర్భములలో శరీరమును శ్రేష్ఠముగ వుపయోగించుట జరుగును. అనగా ఎఱుకతో, ఇచ్ఛాపూర్వకముగ, సంతోషముతో, తగిన సమయములో శరీరమును విడుచుట. నిర్మలము, ధైర్యముతో కూడుకున్న దృక్పథము, వీటి సంబంధితమగు ప్రవర్తన వలన లౌకిక, ఆధ్యాత్మిక ఫలములు ప్రవహించును. మరణమును ఎదుర్కొనువాడు స్వర్ణలాభమును పొందునను పురాతన నానుడి గలదు. అతను శ్రేష్ఠతను, సంతోషమును కూడ పొందును. శ్రీ కృష్ణులవారు యిలా చెప్పారు. ఒక యోధునకు యుద్ధము తప్ప వేరేదియు శ్రేష్ఠమైనది కాదు. ధైర్యముతో కూడిన యుద్ధమరణము యింకను మేలు.

**హ తోవా ప్రా ప్స్య (ప్స్యా)సి స్వర్గం**
**జిత్వా వా భో క్ష్యసే మహీమ్**
**తస్మాత్ ఉత్తిష్ఠ కౌంతేయ యుద్ధాయ కృత నిశ్చయః**

అర్థము : నీవు యుద్ధములో మరణించిన స్వర్గమును పొందెదవు. నీవు విజయవంతుడయినచో లోకమును అనుభవించెదవు. (పరరాజ్యమును జయించినందువలన). కావున కౌంతేయ యుద్ధము చేయుటకు సంకల్పింపుము. (ఇది యొక బాగుగ తెలిసిన లోకోక్తి).

**ద్వావిమౌ పురు(షౌ) లోకే సూర్యమండలమేదిని**
**ఆత్మ సాక్షాత్క్రితో యోగియః చ వీరో రణే హతః**

అర్థము : ఈ జగత్తులో స్వర్గమును చేరువారు వ్యక్తులు యిద్దరు గలరు, (సూర్యుని అంతర్భాగములో వెడలుచూ).

ఒకరు తాను, దైవము వేరుగాదు అని తెలుసుకున్న పరిపూర్ణయోగి. ఇంకొకరు

యుద్ధములో మరణించు యోధుడు.

అర్జునుడు శ్రీకృష్ణుని పిలుపుకు ధైర్యముగ ప్రతి స్పందించు (క్రింద వివరించిన శ్రీకృష్ణుని ఎత్తి పొడుపు మాటల వలనను కూడ అర్జునుడు పైకెగె సెను "క్లైబ్యమ్ మా స్మగమః పార్థ" అనగా నపుంసకుని వలె ప్రవర్తింపకుము. "భయాత్ రణా దుపరతమ్ మా మ్స్యన్తే త్వమ్ మహార్థః అనగా మహారధులు, నిన్ను, యుద్ధమునుంచి భయపడి పారిపోవు పిరికివానివలె తలచెదరు.) మరియు యిలా పలికెను. "నష్టో మోహః... కరిష్యే వచనమ్ తన" – అనగా నా భ్రమ తొలగినది. నీవు చెప్పినట్లే జేసెదను. తరువాత అర్జునుడు యిలా చెప్ప దొడంగెను– "సో అహమ్ కృష్ణా రణోత్సవః" అనగా ఓ కృష్ణా యుద్ధము నావేడుక".

కొద్ది భక్తులకు సాయి కృష్ణుడు కూడ ఒక యోధుడని తెలియును. ఆయన తాను ఝాన్సీరాణి సైన్యములో వుండెడివాడినని, సేవా నాయకునిగ తానొక గొప్ప పాత్ర వహించానని తెలిపారు. సాయి తన ఉదాహరణ వలన యోధునకు శ్రీకృష్ణుడు యిచ్చిన సలహా– తన కర్తవ్యమును, భయపడకుండ మరణమును ఎదుర్కొన్నను యుద్ధము చేయుము– సరియైనదియని తెలిపెను. ఇది భగవద్గీత సారాంశము. అహింసను గూర్చిన యిచ్చిన సలహా, అది యొక, వేరే దృక్కోణములో పేర్కొనబడినది. అనగా ఎక్కడ యోధుని అవసరములేదో ఆయా స్థలములలో పాటించవలసినది, అహింస. యోధుడు మరణమును యెదుర్కొనుట అనునది గొప్పదియగు పరిపూర్ణ త్యాగము. అలాంటి యోధులు వున్న దేశము సురక్షితముగ, స్వేచ్ఛగా సంతోషముగా వుండును. అలాంటి యోధులు లేని దేశము ఎల్లప్పుడు అభద్రముగ వుండును. అది యొక బానిసలతో కూడిన దేశముగ, సదా దుఃఖపూరితముగ వుండును.

సాయిబాబా అపారప్రేమ, ఆయన మహాసమాధితో దానికి గల సంబంధమును గూర్చి క్లుప్తముగ వివరించుచు ఈ అధ్యాయమును ముగించుదము. ఒక క్షణములో యుద్ధ భూమిలో ప్రాణమును త్యజించుట సులభము. కాని దీనికన్న శ్రమమైనది,





చాలా సంవత్సరములు జీవించియుండి, బాధలను ఓర్చుకొనుచు, తమకు సహాయము చేయుమని కోరు వేలాది జనుల వాంఛలను ప్రేమతో గమనించి తీర్చుట. బాబాగారు జి.ఎస్. కాపర్దేతో యిలా చెప్పిరి. తన సహాయమును కోరు వేలాది జనులకు ఎడతెగక గమనమును సలుపుట తన శరీరమును పాడుచేయుచున్నది, మరియు స్వల్పకాలము జీవించియుండు ఈ మాంసపు గుడారము పూర్తిగ శిథిలము చెందువరకు యిలా జరుగుచుండును. కాని నేను ఈ బాధను మరియు నష్టమును లక్ష్యము చేయను. నేను నా పిల్లలకొరకు, భక్తుల కొరకు వారి రక్షణకై ఎక్కువగ జాగరూకత వహించెదను. నాయొక్క జీవితమునుగాని సుఖములనుగాని లక్ష్యము చేయను. బాబాగారు పవిత్రమగు ఈ విలువలను శిలువలా భరించిరి– శిలువకు మేకుతో గ్రుచ్చినట్టు. ఈ శిలువ నుండి బాబాగారి ఆత్మ పైకి ఎగసినది మరియు ఆధ్యాత్మిక పరిపూర్ణతను మరల సంపాదించుకొనెను. అందరు భక్తులను ఆశీర్వదించుచున్నది. బాబాగారి ఊర్ధ్వగమనమగు ఈ రోజు మనము ఆయన జీవితములోని ముఖ్యమగు సత్యమును జ్ఞప్తికి తెచ్చుకొందుము. త్యాగము, ప్రేమపూర్వకమగు సేవ, పరోపకారము వీటితో కూడుకున్న జీవితమే జీవితము. మరియు లోలత్వముతో కూడిన జీవితము మరణము "పరోపకారార్థం ఇదం శరీరం, పరోపకారయ సతాం విభూతయః యాతే సత్పురుషాః పరార్థ ఘటకాః స్వార్థాన్ పరిత్యజ్య యేహే." ఈ లక్ష్యమును చేరుటకు మనమందరము పాటు పడినచో మన వ్యక్తిగతమైన మరియు దేశము యొక్క లక్ష్యములను నిశ్చయముగ పొందగలము. అర్హుడవు– మరియు నీవు దానిని పొందెదవు అని సాయిబాబాగారు చెప్పియున్నారు.

# 3. మహాసమాధిరోజు - 1945

1945 సంవత్సరపు మహాసమాధిరోజు మనభారత దేశము మరియు ప్రపంచ చరిత్రలో విశేషముగ ఒక కీలక సమయమున వచ్చుచున్నది. రెండవ ప్రపంచయుద్ధము ముగింపునకు వచ్చెను. అన్ని స్థలములందును, పునర్నిర్మాణమునకు, తిరిగి సర్దుబాటు చేయుటకు, పథకములు చర్చింపబడుచుండెను. కాని నిజమైన ప్రపంచశాంతిని పొందుటకు నమ్మకము కుదురునా? అనగా స్థిరమైన శాంతి మరియు సామాజిక, రాజకీయ అంశలు నిలకడగా పునర్నిర్మాణము ఈ దేశమున మరియు ప్రపంచమున, చేయబడునా?

ప్రకృతి, నెత్తుటితో భీతికరముగ వుండును మరియు ప్రగతికి ముందు యెల్లప్పుడు భీకర పోరాటములు జరిగి బలహీనులను అంతమొందించి, నివాసయోగ్యమైనవారిని నెలకొనునట్లు చేయును యని, ఆధారములేనిది, భౌతిక, మానసిక, ఆధ్యాత్మికముగ ప్రాణుల పరిణామము పరిశీలనచే వ్యతిరేకింపబడినది యగు వాదనను అది యొక అత్యంతమయిన నిరాశాపూరితమగు దృక్పథముయని త్రోసిపుచ్చినను, యింకను అసంతృప్తికరమైన అంశలను యెదుర్కొనవలసియున్నది. నిష్పక్షపాతమైన సాక్షులు, దూరదృష్టిలేనితనమును ఆత్మసంయమనము (Self Control), నిజమైన పరిజ్ఞానము, విజేతల యందు లేకుండుటను గమనించారు. విజేతలు యింకొక యుద్ధము పునరుద్భవమగునని సూచించారు– మూడవ ప్రపంచ మహాయుద్ధము ముందరి రెండు యుద్ధములకన్న భయంకర ఫలితములు కలిగినవి– ఇలాగైనచో సాయిభక్తుల, మరియు సామాన్యజనుల కర్తవ్యము ఈ ఘడియలో ఏమిటి? చిరస్మరణీయమైన సాయిబాబాగారి పుణ్యతిథినాడు, బాబా భక్తులు మరియు యితరులు, భక్తుల సంరక్షకత్వము, మానవాళి క్షేమమే తన లక్ష్యముగా గొన్న సాయిబాబాగారికి ఏ విధముగ తమ తమ కృతజ్ఞతలను తెలుపుగొనెదరు, కనీసము ఈ దేశమునందు?

అందరు వ్యక్తుల దయార్ద్రహృదయరాలు వంటి మాతృసాయి, తనను ఎవరు ఆశ్రయించిరో, మరియు ఆశ్రయించుచున్నారో వారి గమ్యములను చిత్తవృత్తులను





జాగరూకతతో గమనిస్తూంటారు. వారిని భౌతిక మరియు ఆధ్యాత్మిక కష్టములనుండి కాపాడెదరు. వారికి ఉన్నత జీవితలక్ష్యమునకు దారి చూపెదరు – అనగా భగవంతుని చేరుట – మానవ సముదాయమునకు చాలా పరోపకారము సేవలు చేసిన పిమ్మట – సాయిబాబాగారి పూర్తి జీవితము దీని నిమిత్తమే అర్పించబడినది. వివేకవంతులగు భక్తులు బాబాగారి పలుకులలో యీ సంగతిని గ్రహించగలరు. సాయిబాబాగారు వేలాదివేల జనులకు సహాయ మొనరించుటలో తన జీవితమును పూర్తిగ అర్పించిరి. ప్రతి యొక్క సాయిభక్తుడు ఈ లక్ష్యమునే పాటించవలెను– తమ యొక్క పరిస్థితులకు అణుగుణముగ పాటింపవచ్చును– మానవుని యొక్క సాధారణ పరిస్థితిని అనుకరించి, దీనిని యొక్క గొప్ప అవశ్యాభ్యర్థనగ ప్రకటింపవలదు. స్వార్థత, వంచన, బలవంతులు బలహీనుల వర్గమును పీడించుట, మరియు వ్యక్తుల మధ్య లేక జనసమూహముల మధ్య, జరుగు వ్యవహారములలో అసత్యము, అన్యాయము, పక్షపాతము, వివిధరూపములలో కనబడుచున్నవి. నిరాటంకముగ కొనసాగు ఈ పరిస్థితులు మనదేశమందలి మన ప్రజలను మరియు విశ్వమును, నిరాశాజనకము, భీకరమునగు సంఘర్షణలలో దించివేసినవి. ఇవి దేశములను భేదించుటకు భయపెట్టుచున్నవి. మానవాళిని నిర్మూలించుటకు దోహదము చేయుచున్నవి. ఘోరమైన వ్యాధి నిర్మూలనకు పరిపూర్ణ చర్యలు యవసరము. వట్టి రాజకీయచర్యలు, బోధకుల నిస్సార ప్రసంగములు నిష్ప్రయోజనములు. దేహమును కాపాడుటకు వ్యాధిపీడితమైన దేహ అంగమును నిర్దయగ ఖండించి వేయవలెను. అప్పుడే దేశము, సమిష్టి పౌర వ్యవస్థ కాపాడబడును. పెద్దదిగ కనబడు ఈ విపత్తును తప్పించుటకు, ప్రతి యొక్కరు వారికి తగ్గట్టు సహాయపడవలెను. ఎలా మనము దీనిని చెయ్యగలము?

ప్రతి సాయిభక్తుడు ఈ క్షణము నుంచి యీ విధముగ సంకల్పించుకొనవలెను – అనగా తాను వ్యవహరించు యెదుటి వ్యక్తితోగాని ఒక జనసమూహముతోగాని, ఏ దేశస్థుడు యనియు, వారి కులమత రంగు, జాతి, స్థితి వీటిని పరిగణింపక, తన నడవడికలతో అందరి యెడల ప్రేమ, కరుణ, ఓర్పు, దయ, సత్యము మరియు సౌభ్రాతృత్వము, యివి గలవా యని పరీక్షించుకొనవలెను. ఈ పైన చెప్పబడిన

పరిమాణములనుంచి ఏ మాత్రము, మనలోగాని, యితరులయందుగాని, సడలింపు ఏర్పడినను వాటిని తిరస్కరించవలెను. వాటిని నివారించుటకు ప్రయత్నింపవలెను. ద్వేషమును బహిష్కరించవలెను. అసత్యము పలుకుట, కపటము, మరియు స్వలాభార్జన వీటిని పూర్తిగ తొలగించవలెను. మనము ప్రతి రోజు పురోభివృద్ధికై పాటుపడి, ప్రేమ, న్యాయము, సత్యము మరియు మానవసేవలలో విరాజిల్లు వసుదైవీక కుటుంబమును నిర్మించుదముగాక!

ఇది యొక సామాన్య సూచన. సాయిబాబాగారు చెప్పిన చేసిన వాటిని ఉదాహరణముగ చెప్పి వివరింపవలెను. ఆయన చాలా అద్భుతశక్తులు కలిగియుండేవారు. వాటిని నిర్మాణమునకుగాని, నిర్మూలమునకుగాని వుపయోగింపవచ్చును. కాని బాబాగారు తపశక్తులను ప్రజలకు వుపయోగముగ చేశారు. ముఖ్యముగ దీనులకు, నిస్సహాయులకు తన స్వంతమునకు గాకుండ, కులమత భేదములను పాటింపక బాబాగారు పరోపకారము గావించిరి. తప్పులు చేయువారు, నేరస్థులను గూడ బాబాగారు సమైక్యతతో చేరదీసిరి. బాబాగారు ప్రజలతో యిలా పలికిరి. మీ పరస్పర దూషణలు, పోట్లాటలు వైరము నా హృదయమును వేధించును. మీరు పరస్పరము స్నేహభావము కలిగి ప్రవర్తించినచో, నా హృదయము ఆనందపూరితమగును. మీరు (జనులు) పరస్పర బేధభావము ప్రకటించినచో, అది వినాశమునకు దారితీయును. అలా కాకుండ, ఐకమత్యము, దయ కలిగి ఒండొరులు కూడియున్నచో అది వికాసమునకు దారితీయును, మరియు జీవిత గమ్యమును చేకూర్చును. అందరికి గొప్ప సద్గురువగు సాయిబాబాను, ఆయన మశీదులో, హిందువులు, ముస్లీములు, క్రైస్తవులు, పార్శీకులు, ప్రక్క ప్రక్కనే నిలబడి సేవించారు. ఒకరినొకరు ద్వేషించకుండ, వారివారి దేవాలయములను, మశీదులను, పునీతమగు స్థలములను నిర్మించుకొని, ఒకే ప్రదేశములో అరమరికలు లేకుండ వేడుకలు చేసుకొనుచున్నారు. బాబాగారి మశీదును హిందువులు పునర్నిర్మాణముగావించిరి. బాబాగారి బ్రాహ్మణ సేవితుడు, ఉపాసనిబాబా, తన మందిరమునకు ప్రక్కనే ముస్లీములకు మశీదును నిర్మించెను. ముస్లీములు అదే మశీదులో యిద్ పండుగను, నిశ్శబ్దముగ జరుపుకొనిరి.





హిందువులు తమ వంతు పండుగను జరుపుకొనునపుడు ముస్లీములు బాజాభజంత్రీలను వాయించిరి.

ముస్లీములు హిందూ దేవాలయములను నిర్మించుటలో సహాయపడిరి. హిందువులు సేవించుటకై భగవంతుని రూపములను చెక్కిరి. ముస్లీము మశీదులో పశ్చిమ వైపు గోడలో వున్న నింబారు (గూడు)ను ఆరాధించును. హిందువులు దీనినే ద్వారకామాయి అని పిలిచి, తన మతాచారము ప్రకారము బాబాను, ఆయన చిత్రపటమును, ధునిని, తులసి బృందావనమును వేదమంత్రములతో ఆరాధించెదరు. ఇతర ప్రదేశములకు వెళ్లినపుడు హిందు-ముస్లీం సాధువులు మత ఐక్యమత్యమును పాటించుటను చూచునపుడు అది కనులకు విందగును. ఇంతకు ముందర, యిప్పుడు కూడ అలాంటి సాధువులు గలరు. అనంతపూరులో నాగూర్ బాబా బుడాన్ గుహలలో ముస్లీంలు, ముస్లీం రూపురేఖలు గల సాధువులు (సాయిబాబాగారివలె) హిందువులను వారి మత సంప్రదాయముల ప్రకారము ప్రవర్తించమని చెప్పుటను, అదే సమయమున ముస్లీములకు వారి మత సంప్రదాయమును చెప్పుటను, మనము చూడవచ్చును.

ఇంకను వివరములు చెప్పనక్కరలేదు. ఇంక మనము మతవాదము, ఓర్వలేనితనము, ద్వేషము, స్వార్థత, అసత్యము, మరియు మోసము చేయుట, వీటిని పూర్తిగ విస్మరించెదముగాక. అందరియెడల ప్రేమ, అందరికి సహాయము చేయుటకు, సంకల్పించుకొనెదము. ఈ సంకల్పమునందు దృఢత్వము, ఉత్సుకత వున్న యెడల, పై చెప్పిన సూత్రములను మన నడవడికలో అలవరచుకొనుట సులభసాధ్యమగును. మరియు మన తలంపులను చర్యలో ఆచరించుటకు ప్రతి రోజు చాలా అవకాశములు లభించును. మనము ఒనరించు చర్యలలో ప్రతిఫలించును. మన చర్యలు పలుకనీయుము. ఎవరు, తమ చెడు స్వభావమువలన, తమకు, మానవాళికి గొప్పకీడు కలిగించు చర్యలను వెంబడించెదరో, వారి మాటలు, చేతలు ఖండింపదగినవి, మరియు భరింపరానివి.

# 4. మహాసమాధిరోజు-1948

ఎవరు తమ ఆత్మ వునికిని తెలిసికొనెదరో, వారు, సామాన్యమానవులు భీతి చెందు మరణమునకు, భీతిచెందరు. ఎవరు స్థూలశరీరమునకు లోపల వున్న సూక్ష్మశరీరమునందలి, నిత్యానందుడగు పరమాత్మను గ్రహించగలరో, అట్టివారు శరీరము మరణము అనుపరిణామము చెందునపుడు, ధైర్యముగను, ఉత్సాహముతోను వుండెదరు. పంచభూతములతో నిర్మింపబడిన దేహము మరల వాటిలో కలసిపోవును. మట్టి మట్టిలో, నీరు నీటిలో, వాయువు వాయువులో అగ్ని అగ్నిలో లీనమొందును. పరమాత్మను తెలుసుకున్న ఆత్మ, ఈ పంచభూతములు మరలివచ్చినను, మార్పు చెందదు. సామాన్య సాధకుడు ఆత్మజ్ఞానమును సంపాదించుకొని మరణసమయమున శాంతివంతుడై వుండగా, గొప్ప జ్ఞానులు బుద్ధుడు, సాయిబాబా 1918 సం॥న మరణమును పరిపూర్ణ ఉత్సుకతతో సమీపించి వుండాలి గదా. జీవుల యొక్క నిజ తత్త్వమును యెరిగిన సాయిబాబాగారు, మరణము ఆసన్నమై దానివలన భయపడువారలకు, తగిన సూచనలను, ఉత్సాహమును యిచ్చువారు. ఉదాహరణకు, అప్పా కులకర్ణిగారి భార్య, తన భర్త మరణ పిడికిలో వున్నారని సాయిబాబా వద్దకు రోదిస్తూ వచ్చినపుడు, ఊదినివ్వమనినపుడు, బాబాగారు ఆమెను శాంతపరచి, ఎడబాటును ధైర్యముగ యెదుర్కొనమని చెప్పారు. ప్రాణము, మరణము యివి రెండు వేరు చేయుటకు వీలుకాని భగవంతుని చర్యలు యనియు సూచించిరి. శరీరము శిధిలమైనప్పుడు, పనికిరాని గుడ్డ పీలికల వలె వదలివేయబడును. అప్పా, నాకు ముందరబట్టలు (కఫ్నీ) మార్చుకోవాలను కుంటున్నాడు. అతనిని వెళ్లనీయుము. ఆపవద్దు. ఊదిని అడుగకుము. మరణము సమీపించునప్పుడు దుఃఖింపవలదు. బుద్ధి మంతులు మరణమునకు దుఃఖింపరు. జ్ఞానహీనులు భయపడెదరు. పంచప్రాణములు జీవితమును కొనసాగించుటకు యివ్వబడినవి. ఇప్పుడు, పంచప్రాణములను యిచ్చినవాడు, తను యిచ్చిన వాటిని, మరల యివ్వమంటాడు, మరియు అవి యివ్వబడివేయును. వాయువు, అగ్ని





మరియు అన్ని పంచభూతములు వాటి వాటి గమ్యములను చేరుకొనును. శరీరము మట్టితో చేయబడినది. అది, మరల మట్టితో కలియుటను దుఃఖింపరాదు, అని సాయి చెప్పారు. బాబా పలుకుల నుండి వెలువడిన ఈ సత్యము ప్రశ్నింప వీలుకానిది మరియు తర్కింప జాలనిది. ఇలాంటి సత్యవాక్యములను చక్కగా పలుకు పండితులు గలరు. కాని వారు వారి జీవితములలో అనుభవయోగ్యమునకు రానివారు. నిజతత్వమును గ్రహింపనివారు. "పరోపదేశ పాండిత్యము, స్వస్యభరే, న, దృశ్యతే" అను నానుడి వారికి చెందును. అనగా వారు పరులకు వుపదేశము చేయుదురు తాము పాటించరు.

బాబాగారు ఈ కోవకు చెందినవారు కాదు. తాను ఆచరించనిది యితరులకు బోధించెడివారు కారు. మరణము యొక్క స్వభావమును తెలిసినవారు బాబాగారు – ముఖ్యముగా అప్పా కులకర్ణి వంటివారి అపాయకర మరణ పరిస్థితి– యిలా చాలా బాబాగారి చెంతకు తీసుకొని రాబడినవి. బాబా మరణించు వ్యక్తులను, జీవించియున్న వారిని, యిద్దరిని సమానముగ ఉత్సాహపరచేవారు. మరణించు వ్యక్తి వేలకొలది మైళ్ల దూరమున వున్నను తన అద్భుతశక్తి, మరియు కరుణతో అతనిని సమీపించుచుండువారు ఆ వ్యక్తి నూతన జగమునకు వెళ్లుటకు సహాయపడువారు. బాబా ప్రపంచమునకు దాని అతీతమునకు తోడు. మరణించిన వ్యక్తుల శేషజీవులను కాపాడెదనని బాబా హామి యిచ్చువారు. ఆయన ఎల్లప్పుడు తన మాటను నిలబెట్టుకొనువారు. బలరామ్ మన్కర్ బంధువులకు హామి యిచ్చెను. మన్కర్ నలుగురు కుమారులు వారు ఆర్థిక దుస్థితిలో వున్నప్పుడు, యితరులు ఎవరు సహాయపడనప్పుడు, బాబా యొక్క అదృశ్య హస్త స్పర్శ వారిని కాపాడెను. ఇప్పుడు వారందరు వ్యాపారములలో, మంచి పదవులలో సుభిక్షముగ వున్నారు.

బాబాగారి భక్తుల దృక్కోణములో ఆయన మహాసమాధి విచారించదగినది కాదు. బాబాగారు, వారి దృష్టి కోణములో, ఆయన నారాయణుడు, లేక కబీరు మొదలగువారు. తన శక్తినంతయు యితరుల మేలు కొఱకే వెచ్చించువారు. "పరోపకారాయ సతాం విభూతయః". సాధువులు, గురువు– సద్గురువుగా మరల

మరల జన్మించుట యితరుల శ్రేయస్సు కొరకే. బాబాగారు జన్మజన్మల యందు తన భక్తుల ఆధ్యాత్మిక అభివృద్ధిని గమనించి, వారు చివరకు భగవస్సాన్నిధ్యమును చేరుటకు సహాయపడెదనని ప్రకటించిరి. "తద్విష్ణోః పరమం పదం సదా పశ్యంతి సురయః" బాబాగారి, వారి భక్తుని యొక్క దృక్పథములో, తుల్యముగ, వారి పరహితచర్యలు వారి (బాబాగారి) వ్యక్తిత్వము యొక్క సారము మరియు అవి యింకను కొనసాగుచునే వుండును. బాబాగారు శరీరమును విడుచుటకు ముందు తన భక్తులకు యీ విధముగా హామి యిచ్చిరి – "నాకు మరణము లేదు – మరణము అనబడు క్రియకు తరువాత కూడ ఎప్పటివలెనే శక్తివంతముగా సహాయము చేయుదును". 1918సం॥ నుండి భక్తులు బాబాగారి వాక్కుయందలి ఈ సత్యమును అనుభవించియున్నారు. బాబాగారు లౌకిక సహాయము కాకుండ, ఆధ్యాత్మిక సహాయము కూడా చేసి వున్నారు. ఒక భక్తుని మరణ శయ్య పక్కన వుండి, అతని ఆత్మకు మరుజన్మకు దారిచూపిరి.

రావుసాహెబ్ పాపయ్య చెట్టియారు భార్య బాబాగారి వలన పొందిన ఆధ్యాత్మిక సహాయము సమీపకాలములో జరిగిన ఒక సంఘటన. ఆమె మరణించునపుడు చాలా వయసు మళ్లిన స్త్రీ కాదు. ఆమె మరణము, ఆమె భర్త హృదయమును వేధించెను. ఆయన దుఃఖమును ఊరడిల్లుంచుటకు, ఆమె, తరువాత ఒక సందేశమును భర్తకు యిలా తెలిపెను – "నేను మరణించినపుడు బాబాగారు నా వద్ద వున్నారు. ఆయన నన్ను స్వర్గలోకములో వుంచారు. ఆయన (బాబాగారి) పర్యవేక్షణలో నేను సంతోషముగా వుంటున్నాను".





# 5. మహాసమాధి రోజు-1949

బాబా యొక్క కరుణయే ఆయన వినయపూరిత సేవకుడుయగు యితనికి (పూజ్యశ్రీ నరసింహస్వామిజి) బాబాగారి మహాసమాధి రోజు తోటి సాయిబంధువులతో ప్రసంగించుటకు యింకొక అవకాశమును కల్పించినది. మహాసమాధి, ముఖ్యమగు ఒక ప్రత్యేక విలువైన సంభవము. బాబాగారి మహాసమాధి, వేలాది వేల జనులు ఆయన పాదముల చెంత వ్రాలి, ఆయనను సేవించిన వారి భౌతిక శరీరము మరిగిపోయినను అది బాబా వద్ద భక్తుల ప్రేమను సంస్కరించి, పవిత్రీకరించుటకు, యొక సాధనము. అదే సమయమున సాయిభక్తితో ఒక నూతన శతాబ్దము ప్రారంభింపబడి, సంతోషదాయకమైన వాస్తవికతను ఏర్పరచి, అందులో భారతదేశములోని ప్రజలేగాక, విశ్వమంతయు ఈడ్చబడెదరు. బాబాగారు సజీవులైయుండినపుడు ఆయన భౌతిక శరీరము యొక్క అసాధారణత్వమును, మరియు పరిసరములను చూచి అసహ్యించుకొనిన వారు కూడ గలరు. ఇప్పుడు పరిపూర్ణమైన ఆధ్యాత్మిక దృశ్యము లేదా ఆధ్యాత్మిక వాస్తవికత ఆ స్థలమును గ్రహించి యున్నది. అది గొప్పగ సంస్కరింపబడిన ఆధ్యాత్మిక వర్గము ఒకటిగా చేరి బాబాగారి పేరుతో చర్యలను చేయుటకు ఆధారభూతమైనది.

నిర్గుణ సాధకులు యెంతగా శరీరమును ఉపేక్షించినను సగుణ ఆరాధనయే సాధ్యముగా గల అనేకులు దానిని గొప్పగా పరిగణించెదరు. సాయిబాబా దేహమునకు పరిమితముగారు. మనము బాబాగారిని గుర్తుచేయునపుడు వారి శరీరమునే తెలిపెదము. కొత్తగా బాబా దరిచేరినవారు. ఆయన తలంపు కలుగుటకు ముందు ఆయన శరీరమునే తలచెదరు. శ్రీ కృష్ణుని గురించి చెప్పినవి సాయిబాబాకు కూడ వర్తించును. బాబాగారు, చాలా సంవత్సరములు సశరీరులుగా వుండి దానితో చాలా లీలలు ప్రదర్శించి, శరీరము విసర్జించుటకు సమయము ఆసన్నమైనదని గ్రహించారు. బాబాగారు ప్రారంభించిన ఆధ్యాత్మిక గమనము వికసించి, పరిపూర్ణత చెందుటకు, మానవాళి అభ్యుదయమునకు, వారు సశరీరులుగ వుండి చేసిన

చర్యలు, బోధలు, వీటి జ్ఞాపకములు సరిపోవును. ఆయన (బాబాగారు లేక శ్రీకృష్ణుడు) నశించు శరీరము గాదు కాని వినాశములేని, జీవితము ఉద్దేశము మరియు ఆచరణ ధ్యేయమైనవి. ఇవియే బాబాగారి బోధనలను, లీలలను అందజేసినవి. కాలాంతము వరకు యివి కొనసాగుచునేయుండును. శ్రీకృష్ణుడు ఆయన జన్మించిన 125 సం॥లకు తరువాత తన దేహమును త్యజించినను, ఆయన మరణించలేదు, మరణింపజాలడు. ఆయన సజీవులు, మన పిలుపులను వింటున్నారు. మనతో మసలుచున్నారు మరియు మనలోపల నిగూఢముగ వున్నారు. సాయిబాబా కూడ ఆయన సమాధి చెందిన అనంతరము (75 నుండి 125 సం?వరకు, వయస్సు వుండవచ్చు) కూడ జీవించియున్నారు. ఆయన అద్భుత శక్తులను చూపెదరు, అందరికి సహాయము చేయుచున్నారు మరియు వారి వద్దకు ఎవరు ఏతెంచెదరో వారిని రక్షించెదరు. దీనిని గురించి ప్రత్యేకముగ చెప్పనక్కరలేదు, ఋజువు చెయ్యనక్కరలేదు. ఏలన సాయి బిడ్డలమగు మనకు ఆయన చాలా మార్గములలో మనతో వుంటూ, ప్రదర్శించు లీలలను చవిచూచియున్నాము.

ఈ గొప్ప పర్వదినములో (మహాసమాధి రోజు) నేను మీకు చెప్పునది ఏమన, సాయి భక్తిలో జీవనము ప్రారంభించినందులకు, మీరే దానిని యింకను చాలా రెట్లుగ వికసించునట్లు చేయవలయును. సాయిబాబాపై భక్తి యొక్క గొప్ప శక్తి మీ మంచికి మరియు అన్నిదెసలయందును, మీ అన్ని ప్రయత్నములందును కాపాడును. సాయి తన ప్రియమైన పిల్లల కొఱకు సాధింపజాలనిది ఏమున్నది? సాయిబాబాను మనము భగవంతునిగా కొలిచెదము. ఆయనకు సాధ్యముకానిది ఏమియు లేదు అని పూర్తిగ నమ్మెదము. ఒకవేళ మన కోరికలు నెఱవేరనిచో అది దైవ సంకల్పము వేరే విధముగా వుండుటయే. కాని అది చివరకు శాశ్వతముగా మన మేలు కొరకే అని గ్రహించెదము. బాబాగారి కరుణ, భవిష్యత్తుపై ముందుచూపు వీటియందు మనము గట్టి నమ్మకము వుంచెదము. ఆయనను విధాతగ సేవించెదము. కొన్ని యిబ్బందులు కలిగినను వాటిని మనము సంతోషముగ, అవి తుట్టతుద సత్ఫలితములకు మొదటిమెట్టు అని స్వీకరించెదము. వాస్తవికతగ, మనము ఒక మత సిద్ధాంతమును అన్వయించెదము – అనగా భగవంతునిచే సృష్టింపబడిన మంచితనముతో కూడిన ఈ విశ్వమందు చెడు కనిపించినను అది చివరకు సత్యములో మరిగి పోవును. కష్టములను యెదుర్కొన్నను, బాబాయందు, వారి బోధనల యందు నమ్మకము అధికము కావలెను. కుంతీదేవి చెప్పిన విధముగ "ఎక్కువ మంచితనము భగవంతుని మరచునట్లు జేయును. కష్టములు సంభవించినప్పుడు భగవంతుని మనసులో తలచెదము". అందువలన ఒక్కొక్కసారి కష్టములు సంభవించినప్పుడు, దాని నుండి గట్టెక్కుటకేగాక, అధిక శక్తితో ఆయన నిజమైన కరుణను గుర్తించుటకు, ప్రార్థించెదము. ఈ ప్రార్థన మెట్టునుంచి పై మెట్టుకు మనలను ఆయన (బాబా) వైపు వారి విశిష్ట ధోరణిలో, దరిజేర్చును. మంచిని చెడును ఓర్చుకొనుటకు అధిక శక్తికై ప్రార్థించెదము. మరియు గీతలో చెప్పబడిన, సాయిబాబాచే ఆచరింపబడిన గొప్ప తత్త్వము– అసంగమునకు దారితీయు సమత్వమును సమీపించుటకు వేడెదము. జీవితములోని ఈ గొప్ప నిబంధనలను తలచి కూడ చూడలేనివారికి, వేరొక సలహా యిచ్చెదము. నీకు ఏమి కావలెనో వాటి కొరకు ప్రార్థించుచుండుము మరియు దాని కొరకై పూర్తి నమ్మకముతో ప్రయత్నించుచుండుము. సాయి యొక్క మాతృదయ అధిక సత్ఫలితములను వర్షించును. సాయి భక్తుల వర్గము అధిక సంఖ్యలో పెంపొందునపుడు, కరుణతో కూడుకొన్న కొన్ని హృదయములను కనుగొనగలము. వారు ఆధ్యాత్మికముగ కాకుండ లౌకికముగ కూడా సహోదర, సహోదరిల మధ్య వుండు ప్రేమతో భ్రాతృత్వముతో సహాయము చేయుదురు. వాస్తవముగ సమయోచితముగ వీరి సాంగత్యము సాయిబాబా పాదముల చెంత సాయిబాబా భ్రాతృత్వము లేక సహోదరత్వము ఏర్పడుటకు, ఒక వాస్తవికత రూపము పొందవలెను. ఇది సాయి బ్రహ్మచారులు, సాయిస్వాముల ద్వారా దేశమందలి సాయి మఠములు, సంస్థానములు వీటికొరకు కార్యములు చేయుచుండవలెను. సాయిభక్తుల పూర్తి సముదాయము పై చెప్పబడిన ప్రధాన సాధనములతో, మన దృష్టికి గోచరించు ప్రార్థనాలయముగ రూపొందును.

సర్వాంతర్యామియగు సాయికి సర్వము, (మనము కోరు వాంఛలతో సహా) తెలియును కదా. అటువంటప్పుడు ప్రత్యేకముగ మనము కోరికలు తీరడానికి కోసరము ఏల ప్రార్థించవలెను అను ప్రశ్న చాలాసార్లు లేపుతారు. దానికి సమాధానము యిలా చెప్పవచ్చు. మన అత్యవసర కార్యము సిద్ధికై బాబాను ప్రార్థించుట ఆయన ప్రేరణయే చంచలమనస్కుడు, మనోవికాసములేని మానవుడు. దీనిని గురించి వేదాంత పరముగాగాని, ఆది భౌతిక శాస్త్ర పరముగాగాని, తర్కించుటలో మునిగిపోరాదు. ఎలాగో మనలోపల మనకు తెలియకనే ప్రారంభములోనే అనేక విషయాలు జరిగి పోతూ వుంటాయి. వాటిని గూర్చిన ప్రేరణలు మనలో హత్తుకు పోయి వుంటుంది. బాబాగారి పాదముల చెంత చేరుటకు, మనము క్రింద పడిపోయినను, చేయూత నిచ్చు కఱ్ఱల సహాయముతో తిరిగిలేచి, శ్రమతో ముందుకు సాగిపోవుటకు, ప్రారంభించవలెను దారిలో లౌకిక వస్తువులను పొందుచు వెళ్లెదము – మన లక్ష్యమును చేరుటకు కాలపరిమితిలేని చాలా సమయము సమృద్ధిగా వున్నది. నేను ఉద్దేశపూర్వకముగానే లక్ష్యములు యని చెప్పుచున్నాను. ఏలన మన గమనములో లక్ష్యములు మారును. మనము ప్రయాణమునకు ముందరనే పవిత్ర గ్రంధములు, మహాత్ముల బోధనలు వివరించు, చివరి లక్ష్యమును గుర్తింపజాలము. మనము ఒక్కొక్క మెట్టుయెక్కి పైకి వెళ్లుతున్న కొలది ఎత్తగు శిఖరమును దూరముగ కనబడు భవిష్యత్తులో చేరగలము.

నేను నమ్ముచున్నాను మంచి జరుగును చివరకు అల్లంత దూరాన చిట్ట చివరకు అందరికీ హేమంతము వెడలి వసంతము వచ్చును గదా!

ఎవరికి డేగవలె (సంపాతి వలె) వాడి చూపుగలదో, దూరపు భవిష్యత్తుకు, అంతరిక్షమును, చూడగలరో వారికి నా దగ్గిర నుండి ఒక మెచ్చుకోలు గలదు. నీవు (మీరు) వెళ్లవలసిన అధికోన్నత ప్రదేశములు ఏ చిత్ర పటములోను తెలియజేయబడలేదు. ఒక వ్యక్తి యొక్క దృష్టికోణముననుసరించి వాటిని ముందుగానే వర్ణింపలేము. కాని వీటి లేమిని శ్రద్ధతో కూడిన భక్తుడు పట్టించుకోడు. ఎందుకనగా అతని యిష్టదైవము తనతోనే వుండి, అన్ని ప్రదేశములలోను, అన్ని





సమయములందును, దారిలో వెలుతురు చూపి, అపాయములను తప్పించి, చేరుకొనవలసిన గమ్యమును జూపి, కావలసిన ఉత్సాహమును, ధైర్యమును కలిగించును. లక్ష్యమును చేరుటకు తెలివిని, ప్రకాశమును యిచ్చును.

ఎవరు ఉన్నతమైన ఆధ్యాత్మిక ప్రయాణమును సాగింపలేరో, వారికి మాత్ర సాయి, యింకను, యింక మీదటను అభివృద్ధి చెందుటకు అనుకూల మయిన వేరు వివిధ మార్గములను పొందుపరచి, దానికి కావలసినంత శక్తిని యిచ్చెదరు. ఇవి అసంఖ్యాకములు గనుక, నేను ఒక దానిని మాత్రము స్పష్టముగా చెప్పి యీ అధ్యాయమును ముగించెదను. మన జీవితమునకు కావలసిన కనీసమైన అవసర వస్తువులు మరియు సౌఖ్యప్రద వస్తువులు సంపాదించుకొని, యితరులకు నిస్స్వార్థముగ సహాయము చేసి, ఆ పరోపకారములో కలుగు ఉన్నతమైన సంతోషమును చవిచూచుటకు ప్రయత్నించెదము గాక, సాయిబాబా దీనిని వేలకొలది ప్రజలకు చేసివున్నారు మరియు యింకను చేయుచున్నారు. బాబాగారు చాలామందికి చేసిన సహాయము నీకును చేయుదురు. మీ ప్రతి యొక్కరికి చేయుదురు. సదా సర్వవేళల యందు సాయిబాబాను తలచుటయే ముఖ్య ఉద్దేశ్యముగా వుంచుకొనుము. ఆయనను గురించి చదువుము. బాబాను నీ జీవితములోనికి తీసుకొని రమ్ము. నీవు ఏమిచేయుచున్నను, భుజించుచున్నను, సంపాదించు చున్నను, నీ ఆరోగ్యమును గమనించునపుడు లేక ప్రార్థించునపుడు, సాయిబాబానే గుర్తువుంచుకొనుము. సాయిబాబా పుస్తకములు– సాయిభక్తుల అనుభవములు మరియు బాబా యొక్క ప్రణాళికలు లేక శాసనములు మరియు సూక్తులు వీటిని వివరించు పుస్తకములు చదివిన, అవి నిన్ను మార్గములో నిలకడగ వుంచి, జీవితములో నీ యొక్క వివిధ లక్ష్యములు నెఱవేరుటను సమకూర్చును.

మరల శ్రీ సాయి నామముతో, నీ అన్ని ప్రయత్నముల యందును, సంతోషము, కార్యసిద్ధిని పొందుటకు, ఆశీర్వాదములను పంపుచున్నాను.

# 6. మహాసమాధి రోజు - 1950

జీవితములో విజయము ధైర్యవంతులకే కలుగును. వారు తమ విజయమునందు పట్టుదలతో వుండెదరు. తమకు యిష్టమగు లేక ప్రియమగు తలంపులను, చిన్న చిన్న విముఖతలను, ఆశలను త్యాగము చేయుటకు సిద్ధముగ వుండెదరు. అన్నింటిలోను కఠినమైనది ఒక వ్యక్తి తన బలహీనతను వదిలిపెట్టుట యను దానిని అందరు సామాన్యముగ ఒప్పుకొనెదరు. అది మనుజుని, అసలైన సత్యములను ఎదుర్కొనుటను అడ్డగించును. చాలాసార్లు, వ్యక్తులు తమ విజయమునకు దారిలో ఏదో ఒక పెద్ద ఆటంకముగలదని తలచి భయపడి పోయెదరు. కాని వారు ధైర్యము పుంజుకొని ఆటంకములను ముఖాముఖి పట్టుదలతో ఎదుర్కొని, వాటి లోతును కనుగొని, అది నిజముగ తమ ముందంజను, నిరోధిస్తున్నదాయని కనుగొనవలెను. అలాంటి సున్నితమైన పరీక్ష ఆటంకముల యొక్క శూన్యత్వమును, వాటిని సులభముగ పారద్రోలుటను తెలియ జెప్పును. ఎవడు తాను నిస్సహాయుడను తలచుకొని నిరాశపాలగునో, అట్టివాడు తనను విదల్చుకొని, ప్రార్థన భావములో యిముడ్చుకొని, గమ్యమును ఎలా పొందాలో జాగ్రత్తగ పరీక్షింపవలెను. ఎవరు తన రక్షణకు వచ్చెదరో దాని సంభావనీయతను (Possibility) విచారించవలెను. ఒకటికి పదివంతులు, అతను యింకను నిజముగ ఆశాపూరితుడు మరియు అభ్యాస సిద్ధుడుగ కాగలడు. ఎవరి సహాయముతో కనీసము కొంత విజయమును పొందవచ్చునని తెలుసుకొనగలడు. కొన్ని సందర్భములలో మన అభివృద్ధికి నిరోధకముగ ప్రభావము జూపి మనలను పైకిరానీయకుండ జేయు, మనము చేయు చాలా అవగాహనములు, నిర్ధారణలు, నమ్మకములు, మతవిశ్వాసములు, వివాదములు, వీటి నిజమైన అర్థములను నిర్భయముగ ఆలోచించవలెను. మనము మనలోని లోపల వున్న వునికికి వెళ్లవలెను. మనయొక్క లక్ష్యములు, గమ్యములు, ప్రమాణములు, వీటిని మరల విలువ కట్టవలెను. మనము సాహసముతో మనలనే ప్రశ్నించుకొందుము. మనము





నిజముగ ఏ వుద్దేశ్యమును లక్ష్యముగా వుంచుకొన్నాము - ఆ ఉద్దేశ్యములు నెఱవేరుటకు మనము పడు కష్టములకు అవి సరియైన విలువలు గలవా? అలాగయినచో మనము విజయము సాధించుటకు యెట్టి ప్రయత్నములు చేయవలెను? మరియు కావలసిన ప్రతి ముందడుగు వేయుటకు, అది గొప్ప త్యాగముతో కూడుకొన్నదైనను, సంకల్పించుకొనెదము. ఎందుకనగ త్యాగమునకు కారణము విలువైనదిగ వుండవలెను. త్యాగమునకు అది విలువగలదిగా వున్నచో, అలాంటి త్యాగము నుంచి విడివడుట పిరికితనము. జీవించడము మాత్రమే మన ధ్యేయము కాని యెడల, కేవలము జీవనము కన్న గొప్ప లక్ష్యములు, వున్న యెడల, మనము జీవితముకే, గొప్ప వుద్దేశ్యములను పొందుటకు, త్యాగముచేయుటకు సిద్ధముగ వుండవలెను. మరియు ప్రతి సుఖము, సౌకర్యము, దేనిని మనము మన హృదయములందు పదిలముగ వుంచెదమో వాటిని యిప్పుడు త్యాగము చేయుటకు సిద్ధముగ వుండవలెను. ఉదాహరణకు మనకు జీవితము పైగల పూర్తి దృక్పథమును తీసికొనెదము మొదట వ్యక్తి తరువాత సాంఘికము, రాజకీయము లేక యితర మార్గములు. ఈ ముఖ్య సంగతికై ఏకాగ్రత చిత్తముతో ప్రతిరోజు 15 లేక 30 నిమిషములు, మనకు ఏల వెచ్చింపరాదు? మన దర్యాప్తు మనలను వేదాంత విషయములపైకి మళ్లించి, పిచ్చి వారినిగా చేయునని భయపడనక్కరలేదు. మనలను కారణ రహితులుగా జేయుటకు అది యొక జ్ఞానాన్వేషణ కాదు. అది యిప్పుడు పిరికితనముగ వివిధ తలంపుల ప్రవాహములో తేలుచున్నది. మనలను ప్రజాభిప్రాయము అనునది వాస్తములో చక్కగ అరగని మరియు విశ్లేషించని, బాగా ఆలోచించని వివిధ వ్యక్తుల అభిప్రాయములు మరియు ప్రతి యొక వ్యక్తి ప్రస్తుత భావములుయని పిలుచుచు, వాటిని పుచ్చుకొని, వెల్లడి చేయుచుందురు. మనము సాహసించి యీ ప్రవాహమునకు ఎదురుగ నిలిచి, దానిని పట్టుకొని తానుగ వహించిన అధికారమునకు న్యాయమునకు కారణములు అడిగెదము. జీవితమును తేలికగా తీసుకొను ప్రజలు వారి కల్పనలలో పొందువారి యోగ్యతలు, కర్తవ్యములు, సాధ్యతలు, నిజముగ న్యాయ సమ్మతము కాదని చెప్పలేము. మనము

దేనిని పొందుటకొరకు జీవించుచున్నాము యను ప్రశ్నను వేసుకొనెదము. ఆహారము కొరకు పరుగెడుతున్నామా? లేక ఐశ్వర్య సంపాదన కొఱకు యత్నించుచున్నామా? సమాజములో, అంతస్తు, బలము లేక కీర్తి సంపాదించుటకొరకా? వేలాది జనుల గుర్తింపులో ఎప్పుడు వుండటానికి ప్రాకులాడుచున్నావా? ఒక తటస్థమైన న్యాయాధీశుడు నిర్ణయించునట్లు, వీటిలో వేటికి నేను బానిసను యని నిశ్చయించవలెను. నన్ను నాలోపల ధైర్యముగ దృష్టి సారించిన తరువాత, నేను ఏ బాటలో పయనించుచున్నాను అని పరిశీలించుచు ఏ భావన లేక శక్తి ప్రస్తుత పరిస్థితులలో నాపై ఆధిక్యము చెలాయిస్తున్నదని నేను నిర్ణయించుకోవాలి. తరువాత పారమార్థికముగ, జీవితము దీనినే నాకు యివ్వవలెనా లేక వేరే సాధ్యమగు లక్ష్యములు గలవా లేక ఇదే అన్నింటిలోను శ్రేష్ఠమైనదా యని నేను ప్రశ్నించుకొనవలెను. జీవితము ఒసగు ఈ వస్తువుకొరకు జీవించుట లాభకరమా అనగా జీవితము నంతయును దీనికై ఖర్చుచేయుట, నా శక్తులనంతయును దీని కొరకు వెచ్చించుట శ్రేయస్కరమా? ఏమి ఆనందము, సంతోషము లేక తృప్తి నేను పొందెదను – మొదట దీనికై అనగా లక్ష్యమును గుర్తించి, తరువాత దీనిని చేరుటకు చాలా ప్రయత్నములు సలిపి చివరకు వాస్తవముగ ఈ వస్తువును (లక్ష్యమును) పొందుటకు?'

మనము ప్రజల మధ్య నవ్వుల పాలగుదుమేమోనని ఈ ప్రశ్నలను గురించి, సిగ్గుపడనక్కరలేదు. జనసమ్మతమైన సంప్రదాయములకు, మన ఆలోచనలు విరుద్ధమైనవియగును, మరియు మనయొక్క ప్రవర్తన అందరిని ఎదుర్కొనవలసివచ్చి, ఏకాకిగ మిగిలి పోయెదమను భయమక్కరలేదు, ఇందులో యిమిడిన తీక్షణమైన బుద్ధిపూర్వక యత్నములు, ఒకరి భౌతిక మరియు మానసిక స్థితులను దెబ్బతీసి, అనారోగ్యపాలు చేయును. లేక పిచ్చాసుపత్రికి పోవునట్లు చేయుననియు భయపడనక్కరలేదు. దేనిని ఎదుర్కొనవలసివచ్చినను మనము సాహసముతో, గొప్ప విలువలను చేరుటకు ప్రయత్నించవలెను. ఒకవేళ క్రిందపడినను, నూతన ప్రయత్నములను దైవమునందు, గురువునందు గాఢ





విశ్వాసముతో మరల మరల చేయవలెను. వీర్యవంత ప్రయత్నములు జీవితములో గొప్ప విలువలను పొందునట్లు చేయును.

పై చెప్పబడిన తీక్షణమైన స్ఫూర్తితో సాయిబాబాగారు తన 70 సం॥ల జీవితకాలంలో పనిచేశారు. మరియు ఆయన గుణగుణములకు చక్కని సమ్మేళనమైనది. ఆయన గుణములు దైవప్రకృతికి చెందినవి. బాబాగారి ఏకీకృత గుణము (శీలము) దైవీకమని చెప్పవచ్చును. బాబాగారు మహావాక్యముల సత్యమును ధైర్యముతో పలికారు –

ఉదా:– "అయం ఆత్మ బ్రహ్మ" "తత్వమసి"

అహంబ్రహ్మాస్మి– దీనినే అరేబియా భాషలోను, ఉర్దూలోను యిలా చెప్పారు. "అనల్ హక్" మరియు "మైమ్ అల్లాహుమ్". విశ్వమునుంచి వచ్చిన తనను మరల విశ్వములో కలసిపోవుటకు (బింబమునుంచి ప్రతిబింబము వచ్చినట్లు) అనుభావనను ప్రతి వ్యక్తి నిజముగ అసాధ్యమని అనుమానించుచుండగ తన బాహ్యరూపమును ఉత్సుకలతో వదలివేసి విశ్వములో అల్లాలో కలిసిపోయిరి. మనలో అనేకులు భౌతిక కోశములతో నిండిన మనలను శరీరముతో గుర్తించెదము. కాని బాబాగారు కోశములను దాటి శరీరమునకు అతీతముగ వెళ్లారు. ఆయన పలుకులలో "శరీరము నా యిల్లు." నా గురువుగారు చాలా సంవత్సరముల క్రితమే నన్ను అక్కడినుంచి తీసుకువెళ్లారు". గురువుగారి కృపవలన బాబాగారు దేహాత్మ బుద్ధిని, వివేకముతోనే కాకుండ, నిజముగ గుర్తించిరి. బాబా తనదేహమును చూపి, ఈ శరీరమును చితిలో పెట్టి కాల్చండి మరియు దానికి బాధింపుకాకుండ నేను సాక్షిగ వుండెదను అని చెప్పారు. బాబాగారు సశరీరులుగా వున్నప్పుడు, తనను అశరీరులుగా గుర్తించారు అనగా జీవన్ముక్తుడుగ తన దైవీక ప్రకృతిని గుర్తించారు. ఆయన జీవన్ముక్తుడు. అక్టోబర్ 1918 సం॥న ఆయన తన శరీరమును వదిలివేసినపుడు ఆయన విదేహముక్తులు అయ్యారు కాని ఒక సంకల్పముతో– భక్తులకు యెల్లప్పుడు సహాయము, ఈశ్వరతత్వముతో, చేసెదను. ఇదియే బాబాగారి

మహాసమాధి తత్త్వము. ఆయన యొక్క ఈ మహాసమాధిలో భక్తులగు మనము పూర్తి ఫలితములను పొందుచున్నాము.

దీనికి మనము ఉప్పొంగెదము. దీనిని మనము పూర్తిగ వుపయోగించు కొనెదము. ఎట్లన మన మనో నేత్రములముందు, సాయి రూపమును, ఆయన చర్యలను ప్రకాశించు దైవ చిహ్నములుగ భావించెదము. రూపము ప్రతి దినము స్పష్టముగ, కాంతి వంతముగా రూపొంది, మనలను మన వివిధ ప్రయత్నములలో ఆశీర్వదించుటయే గాక, మన పూర్తి జీవితమును ఆయనవిగా (బాబా) లేక ఆయనగా మార్చివేయును.

సాయిబాబాగారు యిప్పుడు అందరిని ఆశీర్వదించుగాక.





# 7. మహాసమాధిరోజు - 1952

నేను మరొక్కసారి శ్రీ సాయి మహాసమాధి రోజు సందర్భమున మీతో ప్రసంగించుచున్నాను. సహజ సిద్ధముగానే సాయిబాబాకు కృతజ్ఞత తెలుపుతూ ప్రారంభించుచున్నాను. ఎందుకనగ, ఈ శరీరమునకు ఆయువును పెంచి కావలసినంత ఆరోగ్యము నొసగి, ఆయనకు సేవలు చేయుటకు, ఉద్యమమును కొనసాగించుటకు మిక్కిలి తోడ్పడుచున్నారు. నాయొక్క తదుపరి కర్తవ్యము, మీరందరు బాబాగారి యందు భక్తి, వారికి సేవలు చేయుటలో చూపు శ్రద్ధకు మీకు కృతజ్ఞత తెలుపుట. సాయిబాబాయందు నమ్మకము, గాఢ నమ్మకము, చాలాసార్లు ఆ నమ్మకపు శక్తి ఆవిర్భావము, మనము బాబాకు మరియు లోకమునకు కర్తవ్యము చేయుటను సులభము జేయును. మనయొక్క స్వప్రయోజనము, అధికోన్నతలో మరియు తక్కువ శ్రేణితో, అదే నమ్మకమును కలుగజేయుటకు ప్రోత్సహిస్తున్నది. పైన తెలుపబడిన ఆవిర్భావములు, కొందరిలోనే కలుగవచ్చును. అనగా ఎవరిలో ఆధ్యాత్మిక శక్తులు విస్తరించి, అవి వారికి యితరులకు సహాయము చేయుటలో తోడ్పడుతుందో, ఉదా: సరియైన సూచనలు, వ్యాధులు నయము చేయుట, (భౌతిక / మానసిక రోగములను) మరియు బాబా పేరుతో యితర చెప్పుకోదగ్గ చర్యలు గావించుట. సాయిబాబా అనుగ్రహమునకు యివి చక్కని నిదర్శనములుగ గణింపబడుతాయి. అవి గొప్ప విలువగలవి. మనము ఈ విధమును శక్తులకు కృతజ్ఞాపూర్వకముగ వుండెదము. అవి మనలోను, యితరులలోను సమానముగ ఆవిర్భవించినపుడు, కాని అదే సమయమున యివి కలుగుటకు సకారణములు, ముఖ్యత్వము, వీటి విలువలు మరియు ప్రయోజనములు గురించి అవ్యవస్థితమైన (అస్పష్టమైన) పరస్పర విరుద్ధమైన అపోహలు గలవు. కావున విస్తారమగు సాయిభక్తుల జన బాహుళ్యమునకు, త్రోవ చూపుటకు వెంటనే కొన్ని మాటలు చెప్పవలసియున్నది. ఏ సాయి భక్తునిలో శక్తులు ఆవిర్భించి, అవి నిస్వార్థ సేవలకు వినియోగింపబడతాయో, అట్టి భక్తునికి నిస్సందేహముగ గొప్ప

మర్యాద చూపవలెను. వాస్తవముగ యిది యితరులు అనుసరించుటకు మార్గము చూపవలెను. అనేకమంది సాయి భక్తులు తమలో గాఢ విశ్వాసమును పెంచుకొని, ఎంతవరకు కావలెనో అంతవరకు యోగశక్తులను ఆవిర్భించుకొనవలెను. ఈ శక్తుల ఆవిర్భావము వారి వారి ఆరోగ్యము, వయస్సు మరియు యితర పరిస్థితులపై ఆధారపడియుండును. వయస్సుచేత లేక రోగములవలన మరియు యితర పరిస్థితుల వలన ఆరోగ్యము క్షీణించిన వ్యక్తులలో భక్తి తీవ్రతను క్లిష్టపరిస్థితులు వెంబడించును– అవి, ఆరోగ్యమును, వివేకమును మరియు జీవితమును కూడ బాధించును. అందువలన యోగశక్తులు గలవారిని అనుకరించవలెనని, కోరు భక్తులు గురువు సహాయము పొందుట మంచిది. ఆధ్యాత్మిక కృషిలో యోగశక్తుల ఆవిర్భావమే మూలహేతువు అని యెంచరాదు. అదియే గమ్యమనియు చెప్పరాదు. ఈ యోగ ఆవిష్కరణలు కొన్ని సమయములలో దిగ్భ్రమమైనదిగా లేక చికాకుగా కనిపించును. ఆధ్యాత్మికతయే లేనిదిగా కనబడును. కాని ఎంత చెప్పినను, ఏమి చేసినను, అటువంటి ఆవిష్కరణలు లేక లక్షణములతో గూడిన నమ్మకమును కలిగియుండుట శ్రేయస్కరము. ఈ స్థాయికి ఎదగవలెనను కోరిక చాలా శ్రేష్ఠము. ఈ ఆధ్యాత్మికమునకు సంబంధించిన లక్షణములు గల వ్యక్తికి తప్పుగా అభిప్రాయము ఏర్పడినప్పుడు యివి ఆపదల పాలగును. మీలో ప్రతియొక్కరు బాబాగారి యందు గొప్ప గాఢమగు విశ్వాసమును వర్ధిల్లజేయుటకు త్వరపడెదరని నమ్మిక వున్నది. మీరందరు మానవసేవలు చేయుటలో సాయిభక్తులుగా చాలా ప్రయత్నములు చేయుదురు. ఎన్నెన్ని దారులు గలవో, వాటి మూలముగ, సహజీవులకు అన్నిదెసలయందును సహాయము చేయగలరు. ఇచ్చట కొన్ని ఉదాహరణలు ఇచ్చెదను. సాయిబాబాపై భక్తి పాటలను కూర్చువారు, గ్రామఫోనుద్వారా వాటిని నమోదు చేయువారు, ఉత్తేజపరచు చక్కని సాయి నాటకములను ప్రదర్శించువారు యితర సాయిభక్తుల కన్న తక్కువైన వారు కారు. కాని అందరికి యిలాంటి ప్రతిభ వుండదు. ఇంకొక నిదర్శనము లేక దారి కనబరచవచ్చును. అఖిల భారత సాయి మందిర భవనము జనులకు సహాయము





చేయుటకు యింకొక దారిగ ఎన్నుకొన వచ్చును. అది మైలాపూరులో ప్రారంభింపబడినది. కాని కార్మికుల కొఱత వలన భవన నిర్మాణము కొన్ని నెలలకు పూర్వమే ఆగిపోయినది. గోడలు తొమ్మిది యడుగుల ఎత్తుననే నిలబడి యున్నవి. పది లేక యిరవై వేల రూపాయలు, భవనమును పూర్తి చేయుటకు యింకను కావలసియున్నది (భవన నిర్మాణము 1953లో పూర్తిచేయబడెను). సాయి ఉద్యమమునకు సహాయము చేయుటకు ఆతురతో వున్నవారు, వారికి వీలయినంత ఆర్థిక సహాయము చేయవచ్చును. ధర్మాత్ములైన వారిని, పురుషులను, స్త్రీలను కూడ సహాయము చేయుటకు ప్రేరేపింపవచ్చును. ఈ ప్రకరణమును, అభ్యర్థనను సాయిబాబా ప్రార్థనతో ముగించెదము – సాయిబాబా తన బిడ్డలకు దారి చూపి సహాయము చేయవలెను. ఆయన యిచ్చు జ్ఞానముతో కరుణతో, జీవితమును సంతోషముగ మరియు వుపయోగముగ గడపవలెను. సాయిబాబా యందలి గాఢ విశ్వాసము వలన చేకూరు అద్భుత సత్ఫలితములను యితరులకు విశదీకరించు దీపములుగా మనము వుండవలెను.

# 8. మహాసమాధి రోజు - 1954

సాధారణ మానవులకు మరణము అని మనము సూచించుదానిని, శ్రీ సాయినాధ్ మహారాజ్ వలె పరమజ్ఞానులు మరియు పరమభక్తుల సంగతిలో మహాసమాధి యని పేర్కొనెదము. ఈ పరిభాషలో మార్పు అవసరము, ఎందులకనగా సాధువులు శరీరము విడిచిపెట్టుటను సాధారణ మానవుల మరణముతో ముడిపెట్టుటను నివారించవలెను. సామాన్య మానవుల విషయములో మరణము యొక భయపడవలసిన సంఘటన, జీవితపు సుఖానుభవములకు అసమ్మతమైన పరిసమాప్తి మరియు తెలియరాని స్థితిలోనికి మార్పు (ఆ కనుక్కోబడని దేశము సరిహద్దునుంచి ఏ ప్రయాణీకుడు మరలిరాడు). పరమజ్ఞానికి మరియు సమర్ధ సద్గురు శ్రీ నాయినాధ మహరాజ్ వంటి వారలకు, సరిహద్దుకు అవతల యుండు స్థితి ప్రస్థుతస్థితి వలె తేట తెల్లము. అది భయపెట్టుటకు ఏ కారణము వుండదు. జీవిత లక్ష్యములను కొనసాగించుటకు క్రమబద్ధ పరచవచ్చును. చాలా (ఎక్కువ) జ్ఞానులు లేక భక్తులకు, ఆ స్థితి ఒక సమానముగ, యెడతెగని, మిశ్రితముగాని దైవ సంబంధము గలదిగా వుండునది. మరియు తరచుగా, వైకుంతము, కైవల్యము, ముక్తి మొదలగు పేర్లతో పిలువబడునది. వారు ఆ స్థితినే కోరెదరు.

**వైకుంఠే పరే లోకే**
**శ్రియా సర్ధమ్ జగత్ పతిః**
**అస్టే విష్ణుః అమేయాత్మ**
**భక్తైర్ భాగవతైస్ సహ॥**

అనగా, ఆ శ్రేష్ఠమైన స్వర్గము, వైకుంతములో జగత్ప్రభువు విష్ణువు, అగణితుడు, అనంతుడు, తన ప్రియురాలితో మరియు, భక్తులు, భాగవతులతో వుండును.

ఆ ప్రభువు యొక్క సాహచర్యములో ఆనందించువారు భక్తులు భాగవతులు





అనబడువారు, ప్రభువు యొక్క కీర్తిని అందరికి చాటి చెప్పువారు. ముక్తిస్థితి అను నది నిర్గుణ స్థితి. అది సగుణస్థితికి యెదురైనది. స్వేచ్ఛపొందిన ముక్తుడికి, అతని యొక్క నిజవ్యక్తిత్వము పరమాత్మలో లీనమగును మరియు అక్కడ దుఃఖము గాని, మార్పుగాని వుండదు. అలా పరమజ్ఞాని లేక పరమ భక్తుని మహాసమాధి యొక పరమానంద స్థితి, భగవంతుని జేరుట– "అల్లా మిల్నార్ – మహాసమాధి యను పరిభాష దాని ఆహ్లాదకరమైన సంబంధముతో, పరమజ్ఞాని లేక పరమ భక్తులగు శ్రీ సాయినాధుల వంటి వారికి ఏమవును యని చెప్పుటకు వుపయోగించబడినది. ఇచ్చట సాధారణ మరణము యను మాట చెప్పబడదు. వాస్తవముగ వారిలో ఏ నిజమైన మార్పు వుండదు. జి.జి. నార్కేయనువారు 1936లో యీ విధముగ చెప్పారు– బాబా సశరీరులుగా వున్న స్థితిలోనే యిప్పుడు వున్నారు. ఆయన సశరీరులుగా వున్నప్పుడు యిప్పుడు వుండు స్థితిలోనే వుండువారు.

ఇలా బాబా భక్తులు ఆయన సంవత్సర వార్షికోత్సవ సందర్భమున పైన చెప్పబడిన సత్యమును అనగా బాబా యందు ఏ మార్పు లేదు అను గొప్ప సత్యమును స్మరించవలెను. బాబా వుండేవారు, యిప్పుడు వున్నారు మరియు ఆయన యెల్లప్పుడు ఒక అపాంతరాత్మ. శ్రీకృష్ణ పరమాత్మ అన్ని ఆత్మల గురించి యిలా చెప్పి వున్నారు మరియు పరమభక్త పరమ జ్ఞాని యగు సాయిబాబావంటివారు దీనిని పొందియున్నారు.

**నత్వేవాహమ్ జాతు నాశం (నాసం)**
**నత్వం నేమే జానాధిపాః**
**న చైవ న భవిష్యమః**
**సర్వే వయం అతఃపరం.**

అనగా, నేను లేని సమయమే లేదు, నీవు లేనప్పుడు గాని, ఇతరులు (పరిపాలకులు) లేనప్పుడు గాని లేదా మనము ఇక మీదట భవిష్యత్తులో వుండబోవునప్పుడు గాని.

**దేహినోస్మిన్ యతా దేహె**
**కౌమారం, యవ్వనం, జరా**
**తతా దేహాంతర ప్రాప్తిః**
**ధీరాస్తత్ర నముహ్యతి**

అనగా, శరీరములో వున్న జీవుడికి, కౌమారము, యవ్వనము, మరియు వృద్ధాప్యము యను దశలు వుండు విధముగ, అలాగా దానికి తరువాత కూడ వుంటాయి, అనగా నూతన శరీరము పొందినప్పుడు ధీరులు, జ్ఞానులు, వీటిచే కలత నొందరు.

సాయిబాబాగారు తన జీవిత చివరిదశ ఎలా గడిపారని ఆయన అందరి భక్తులకు తెలిసినదే. ఎప్పటిలాగే తన పనులను నిర్వర్తించుచుండెను. అన్ని స్థలములలోను తన భక్తులను కాపాడుచుండిరి. దానము చేయుచుండిరి. ఇవన్ని చేయుచు తన శరీరము వదిలిపెట్టిరి. సీమోల్లంఘనము చేసిరి. శాంతముగ నెమ్మదిగ భౌతిక దేహము వీడిరి. వివేకవంతులందరికి, అనుకరించుటకు ఉదాహరణ నిచ్చిరి. బాబాగారు అదృశ్యస్థితిలో వుంటూ వున్నారు. బాబాగారు వారి భక్తుల మేలుకై చేయు కార్యకలాపాలు, దసరా 1918కి ముందర వున్న వారి భక్తులతో ముగిసినదియనికాని, తర్వాత ఆయన భక్తులైన వారితో ముగియును యనికాని, అర్థము కాదు. దురదృష్టవశమున పెక్కుమంది బాబాగారు సమాధిచెందుటను, శాశ్వతముగ అదియొక నష్టమని తప్పు అభిప్రాయము చెందారు. మరియు సాయినాధులవారు ఆ తలంపును సరిచేయవలసివచ్చెను. బాపు సాహెబ్ జోగ్ బాబా మరణించెను మరియు ఆరతి నివ్వక్కరలేదు అని తలచెను. అందుకే బాబాగారు లక్ష్మన్‌కు కనిపించి జోగ్ యొక తప్పు అభిప్రాయమును దెలిపి, అతనిని, ద్వారకామాయిలో వుంచబడిన తన శరీరమునకు ఆరతి చేయమని పంపిరి. లక్ష్మణ్ అలాగే చేసెను. సాయిబాబాగారు తను సమాధి చెందుటను, ముందుగానే సూచించిరి. కాని అవి ఆయన మహాసమాధి అనంతరమే జ్ఞప్తికి వచ్చెను. చోటాఖాన్ చెప్పెను– "బాబా చెప్పారు యిలా" – "తుర్బాటే హన్





దండె హనిన్" (Turbate Hun Dande Hanin) అనగా "నా సమాధి నుండే క్రియాశీలుడుగ వుండెదను". బాబా యింకను, శ్రీమతి తార్ఖడు, దామోదర్ రాస్నేకు, ఉద్ధవ్ బువాకు, నా సమాధి అనంతరము ఎవ్వరు భయపడనక్కరలేదు. వీరిలో ప్రతియొక్కరు బాబా సమాధి అనంతరము తమకు సహాయము లభించదని భయపడిరి. బాబాగారు వారికి ఈ విధముగ హామి యిచ్చిరి– "మీరు యెక్కడ వున్నను, నన్ను తలచినంత మాత్రమున మీ వెంటనే వుండి సహాయపడెదను". వేలకొలది బాబా భక్తులు ఈ సంగతి నిజమని తమ అనుభవాల ద్వారా కనుగొని వున్నారు. వాస్తవముగ భగవద్గీతలో శ్రీకృష్ణపరమాత్మ ప్రకటించినది, మరియు బాబాగారి స్వంత ఘోషణ, వేరే విధముగ వుండజాలదు.

శ్రీ ఎస్.బి.ధుమాల్ మరియు యితర భక్తులు చెప్పెదరు బాబా – ఎక్కడికి వెళ్లారు? ఆయన యింకను వుంటున్నారు. సహాయము చేయుచున్నారు. (మహాసమాధి అనంతరము కూడ). బాబాగారి పుస్తకములు (గ్రంథములు) సూక్తులు – సూత్రములు, సాయి లీలా మాసిక పుస్తకములో వెలువడిన భక్తుల అనుభవములు, సాయిసుధ, సాయి సచ్చరిత్ర మరియు యితర పుస్తకములు చదువునపుడు పైన చెప్పిన సంపూర్ణమైన నిజము మనసులో నాటుకొని పోవును. సాయి సచ్చరిత్ర గ్రంథమునకు పీఠికలో శ్రీ ఎమ్. బి. రేగేగారు సాయి భగవంతుడు– నా వరకు ఆయన మరణించలేదు అని చక్కగ విశదపరచియున్నారు. చాలామంది జనులు, ఎవరు వారి మనస్సులలో యీ వివరణలను విశ్వసించెదరో మరియు సాయిపూజ, సాయి భజన, సాయి ధ్యానము వీటిని అవలంబించెదరో వారు శ్రీ సాయి యిప్పుడు యిచ్చు యెల్లప్పుడు, యిచ్చిన, సంపూర్ణమైన శాంతిని, రక్షణను పొందెదరు. చదువరులు, ఎవరు, మూడు సంవత్సరముల మహాసమాధి సందేశములను చదివి వున్నారో, ముఖ్యముగ వారికి ఈ సంగతులను నొక్కి చెప్పనక్కరలేదు. ఇక ఈ సందేశమును, 23.8.1954న ఉదయమున బాబాగారు, అహమ్మదాబాదు న్యాయవాది శ్రీ చంపర్లాల్ చిమన్లాల్ మన్నెనాలా గారికి సాక్షాత్కరించి తన స్వంతపలుకలతో అందించిన సందేశముతో ముగించుట వుచితముగా వుండును.

శ్రీ నరసింహస్వామికి యిలా వ్రాయుము– "నేను (బాబా) ఎల్లప్పుడు నా భక్తుల ముందర ప్రత్యక్షముగా వుంటాను. నేను నా భక్తులకు దారిచూపి, వారి లక్ష్యములను రూపుదిద్ది మరియు విశ్వమునకు కూడ అనంతశక్తిగా వుండెదను.

ఏ భక్తుడైనను పదిలముగ వుంచుకొనుటకు, యిది యొక్క గొప్ప విలువగల సత్యము. ప్రతి యొక్క భక్తుడు యెప్పుడు దీనిని జ్ఞాపకముంచుకొని సాగని (సాగిపోనీ). అతను బాబాను సదా జ్ఞాపకముంచుకొని, ఆయన రక్షణలో అభివృద్ధి చెందును.





# 9. మహాసమాధిరోజు-1955

ఈ పత్రికలో మరియు అన్యత్ర మహాసమాధి గురించి సందేశములు, సంవత్సరానికి సంవత్సరము వ్రాయబడి యున్నవి. ఈ సారి సందేశమును మిక్కిలి అభ్యాససిద్ధము మరియు చాలా సంగ్రహముగ చేయుదము. సాయిభక్తుడు తన హృదయ కుహరములో పదే పదే సాయిని నివాసముగ చేసుకొనక, సాయి జీవితంలోని విశేషతను తనలో ఆస్వాదించుకొనక, వాటిని తనవిగా చేసికొనక, తాను సాయిభక్తుడుయని వాపోవుటలో యేమి ప్రయోజనముగలదు? ఒక్కసారి, అన్ని మానవశరీరములకు, సాయికి మరియు యితర శరీరములకు సంభవించు మరణమును యెంచుకొనుము. బాబాగారు మరణమును గురించి యేమి చెప్పారు, దానిని తాను ఎలా పాటించారు? బాబా తన సూత్రములలో శ్రీ కృష్ణ పరమాత్మ భగవద్గీతలో చెప్పిన దానిని నొక్కి చెప్పియున్నారు – అనగా మరణము ఒక రూపమును విడిచి ఇంకొక రూపమును దాల్చుట లేదా వొక రూపము నుండి యింకొక రూపమునకు బోవుట – గోచరము నుండి అగోచరమునకు. మరణమున శిక్షను సంభవింపజేయు దురలవాట్లు మరియు నేరము లేని జీవితమును ఒక వ్యక్తి గడిపినచో అతను జీవితపు చరమదశ మరణమును గూర్చి భయపడుటకు కారణమేమియు వుండదు. ఎవ్వరు బట్టలు మార్చుకొనుటకు, ఒక గది నుంచి మరొక గదికి వెళ్లుటకు భయపడరు. మరియు, ప్రార్థనతో, నిస్వార్థ జీవనముతో, మోక్షమునకు సమీపమున రాగలవు. ప్రార్థన హృదయమును తేలికపరచును, మనస్సును శాంతితో, బలముతో, పవిత్రతో నింపును. ప్రార్థనలు గొప్పశక్తితో కూడుకొన్న ఆధ్యాత్మిక ప్రవాహములు. ప్రార్థన కన్న పవిత్రము చేయునది వేరొకటిలేదు. ప్రార్థన ఉదయతాళము మరియు సాయంత్రపు గడియ.

హృదయ పూర్వక ప్రార్థనలు భగవంతుని ఆకర్షించును. ప్రార్థన బుద్ధిని, తెలివిని వాడిగ చేయును. (పదునుగ చేయును)– ప్రార్థన మనస్సును పై స్థాయికి తీసుకు వెళ్లును. అది ఒక రాజ్యమును చేరును. అచ్చట కారణములు / హేతువులు

భగవంతుని రాజ్యమును ప్రవేశించుటకు సాహసింపవు. ప్రార్థన గొప్ప ఆధ్యాత్మిక వేగముతో కూడుకొనినది. ప్రార్థన చక్కని ఆధ్యాత్మిక ప్రవాహములు కలుగజేయును, మరియు మనస్సునకు ప్రశాంతత కలిగించును. నీవు క్రమబద్ధముగ ప్రార్థన చేసిన యెడల నీ జీవితము క్రమక్రమముగ మార్చబడును మరియు మలచబడును. ప్రార్థన మనస్సును పవిత్రమొనరించును మరియు మానవుని వివేకమును కూడ. వాటిని సత్త్వగుణముతో నింపును.

ఎప్పుడు మనస్సు ప్రార్థనశక్తి వలన సాత్వికము, పవిత్రముగ మారునో, అప్పుడు వివేకము పదునుగ, మరియు చురుకైనదిగా అవుతుంది. ప్రహ్లాదుని భగవత్ప్రార్థనయే శిరముపై పోయబడిన వేడి నూనెను చల్లగ చేసెను. బంధనములు లేని ప్రార్థన చివరకు ముక్తికి మార్గము జూపును. భగవంతుడు నిరాకారుడు. కాని ఆయన తన ఇచ్ఛాశక్తితో, భక్తుల మనఃపూర్వక ప్రార్థనల ద్వారా వివిధ రూపములను ధరించును. ఉత్త ప్రార్థన యిత్తడి పాత్రను మ్రోగించుటలేక బేతాళము ధ్వనించుట వంటిది (ధ్వనిచేయుట). ఎచ్చట ప్రార్థన గలదో అచ్చట సోమరితనమునకు స్థలము లేదు. తీవ్రమైన ప్రార్థన ఒకరికి తరువాత వున్న మెట్టును చూపును. శ్రమతో కూడిన ముక్తి మార్గమునకు ప్రార్థన నమ్మిన బంటు. ప్రార్థన యొక్క శ్రేష్ఠమైన రూపము గాయత్రి మంత్రము. ప్రేమ విహీనమయిన జీవితము మరియు ప్రార్థన, యెడారిలో నిస్సారమగు చెట్టు వంటిది. కపటముతో కూడిన, కుటిలమైన, దుష్టుని ప్రార్థన ఎక్కడను వినబడదు. ప్రతిరోజు, నీవు లేచిన తరువాత, మరియు నిద్రించుటకు ముందు కనీసము ఐదు నిమిషములు ప్రార్థన చేయుము. మొదట ప్రపంచశాంతికి, సుభిక్షముకు కొరకు, తరువాత నీ కొరకు ప్రార్థన చేయుము. నీ యొక్క శ్రద్ధతో కూడిన లోతైన ప్రార్థనలో. ప్రతిరోజు భగవంతునితో సంభాషింపుము. అది పెదవి మాత్రమున చేయు ప్రార్థనగా వుండరాదు. నిష్కపట, నిజమైన హృదయమునుంచి వచ్చు ప్రార్థన భగవంతునిచే వెంటనే ఆలకింపబడును.

సద్భావముగ, ఉత్సుకముగా, హృదయపూర్వకముగ హృదయ కుహరము నుంచి ప్రార్థింపుము. అప్పుడే భగవంతుడు నీ ప్రార్థనను వినును. బాధ విముక్తి





కొఱకు ప్రార్థింపకుము. బాధను ఓర్చుకొనుటకు, ఓర్పును, బలమును యివ్వమని ప్రార్థింపుము. నీ లోపములను అధిగమించుటకు ప్రార్థింపుము. ప్రార్థన అమ్ములను అన్ని దెసలకు పంపుము. నిజముగ ఏ ఒక్కటైనను భగవంతుని హృదయమును చేరును. నీయొక్క కర్తవ్యము ప్రార్థించుటయే తప్ప యింకొకటి లేదు. భగవంతుడు ఆలకించునో, లేదోయని విచారింపకుము. ఎన్ని దురాకర్షణలు నీపైబడినను ఫరవాలేదు, నీవు ప్రార్థనను విడువక గట్టిగా పట్టుకొనుము. నీవు ఛేదించుటకు వీలుకాని, కోటను, ప్రార్థన ద్వారా నిర్మాణించెదవు. ప్రార్థనయే నీకు శరణము మరియు ఆధారము.

# 10. మహాసమాధిరోజు - 1956

ఈ సంవత్సరము సాయిబాబా మహాసమాధిరోజు అక్టోబరు 15 వ తారీఖున వచ్చుచున్నది. సాయిసుధ అక్టోబర్, 1956, సంచిక మహాసమాధి సందేశమును చదువరులకు 15 అక్టోబర్ ముందు అందివ్వజాలదు. కనుక, సెప్టెంబరు సంచికలోనే సందేశమును యివ్వవలసియున్నది. ఇంతకు ముందర చాలా సందర్భములందు విశదీకరించి చెప్పినట్లు, సాయిబాబా యొక్క మహాసమాధి పశ్చాత్తాపపడు సంగతి కాదు. సామాన్య వ్యక్తి శరీరము నుండి ఆత్మ వెలువడుట, అది యొక బాధాకరమైనదిగా పరిగణించబడును. అలాంటి సందర్భములలో అది దుఃఖభావములతో నిండియుండును. సాయిబాబాగారి సంగతిలో, భౌతిక శరీరమునుండి శ్వాసవీడుటను, బాబాకుగాని, ఆయన సంబంధింతులకు గాని, బాధాకరమైన విషయముగ గ్రహింపకూడదు.

సాయిబాబా, ఆత్మను సంపూర్ణముగ యెఱింగినవారు మరియు పరిపూర్ణ ఆత్మజ్ఞానమునకు ప్రభువు లేక గురువు. ఆత్మ వునికిని గురించి వట్టి పుస్తకములను చూచి నేర్చుకొనునది కాదు. అది యొక సంపూర్ణసిద్ధి. బాబా తన జీవితమును తాను శరీరముగాదు అనుభావనతో, లేదు ప్రజలు తమ భావ సహచర్యముతో తనను విలక్షణ వ్యక్తిగా భావించిన, మరియు చాలావరకు శరీరము దాని చర్యలతో ఆధారితమైన తన స్వంతభావనలతో జీవితమును గడిపిరి. కొన్ని సందర్భములలో బాబా, గురు మౌషాద్ (హౌషాద్) తనను శరీరము నుంచి దూరముగ తీసుకొని పోయిరి అని చెప్పారు. మరియు సాధారణముగ మనము – శరీరము అని శరీరముతో ఐక్యము చెందెదము. బాబాగారి గురువు బాబానుండి నేను – శరీరము అను తలంపును చాలాకాలము పూర్వమే తొలగించిరి. ఆయన నిరంతరము భగవంతుని యందే నివసించుచుండిరి.

అల్లా మరియు హరియు ఆయన హృదయమునందు, పెదవులందు ఎల్లప్పుడు మెదలుచుండిరి. దీని ఫలితముగ, బాబా శరీరము నుండి శ్వాస వెడలునపుడు





వారు సమానముగా వుండిరి. భగవద్గీత ప్రకారము దీని ప్రభావము ఆయనను పరిపూర్ణ బ్రహ్మము లేక భగవంతుడిగ, (శరీరము వదలిన పిమ్మట) చేయును. బాబా యొక్క ఒక్కొక్క కూర్చు భక్తునికి, బాబా యిప్పటికి అప్రమత్తముగ శక్తి వంతులుగ, వున్నారను సత్యము తెలిసినదే. చాలినంత ప్రమాణములు వారి వద్దగలవు.

**సమోహమ్ సర్వభేతేషు**
**నమె ద్వేష్యో అస్తి న ప్రియః**
**యే భజంతి తు మామ్ భక్త్యా**
**మయితె తేషు చ అపి అహమ్.**

అర్థము : భగవంతుడు యిలా చెప్పుచున్నాడు: –

నేను అన్ని ప్రాణుల యెడల, సంపూర్ణముగ, సమముగ సమానముగా వున్నాను. నాకు మిత్రుడు లేడు, శత్రువు లేదు. కాని ఎవరు భక్తితో నన్ను శరణు జొచ్చెదరో, వారు నాతో గలరు, నేను వారిలో వున్నాను, "నమె భక్తాః ప్రణశ్యతి (అనగా భగవంతుడు చెప్పుచున్నాడు" నా యొక్క భక్తుడు యెప్పుడు మరణించడు– ఎందులకనగా, గొప్పకారణము, భక్తుని యోగక్షేమములను చూచుకొనుటకు భగవంతుడు గలడు). సాయిభక్తులు చాలామంది ఆయన శాశ్వతమగు, యెడతెగని సంరక్షకత్వము, రక్షణ మరియు సహాయము అని విషయములందు అనుభవించుచున్నారు. అందువలన, ఈ నిజమును యింకను గ్రుచ్చి చెప్పుటకు ఆవశ్యకత లేదు (అనగా సాయిబాబా, ఆయన మహాసమాధి అనంతరము యింక మనతోనే ఉన్నారు, ఆయన యెక్కడికి వెళ్లలేదు అని తెలుపుటకు). భగవంతుడు ఎలా వెళ్తారు? ఎక్కడికి వెళ్తారు? కాని ప్రతి యొక్కరు ఆయన యెడతెగని రక్షణము, వునికిని పొందలేరు.

భక్తుడు కొంత ప్రయత్నముతో సాయిబాబాతో సంబంధపరచుకొనవలెను. తరువాత పూర్తి ఫలితమును పొందవచ్చును. అతను పాపి అయినప్పటికిని,

పూర్వకర్మమువలన క్రిమి కీటకమైనను, యితర ప్రాణియైనను సాయి సంబంధముతో క్రొత్త జీవితమును ప్రారంభింపవచ్చును.

**అపిచెత్ అసి పాపేభ్యో**
**సర్వేభ్యో పాపక్రిత్ తమః**

అర్థము : భగవంతుడు ఈ విధముగ ప్రతిజ్ఞ చేయుచున్నాడు. ఎంత పాపాత్ముడైనను, తాను తొందరగ పరిపూర్ణ భక్తుడు లేక జ్ఞాని యగుటకు తన జీవితమును మార్చుకొన వచ్చును. అందువలన ప్రతియొక్కరు ఎవరు సాయిబాబాను యిప్పుడు జాగరూకతతో తలచెదరో, ఆయనను గురించి పఠించుట, ఆయన భక్తులను కలియుట, ఆయన కార్యకలాపములను, పూజ, భజన, కథలు మొ॥ వాటిలో పాల్గొనెదరో, సాయి యొక్క గుణ గుణములతో ప్రజలను తృప్తిపరచెదరో, వారు నిస్సందేహముగ సత్ఫలితములను పొందెదరు. ప్రతి పాఠకుడు (సాయిభక్తుడు) సాయిబాబాతో నిండుగ, పరిపూర్ణముగ, సాన్నిహిత్యము కలిగియుండవలెనని అది వారలకు గొప్ప ఫలితమునిచ్చునని మన చదువరులందరిని ఈ వాస్తవ్యమునకు లాగి, ఈ సంవత్సరపు మన మహాసమాధి సందేశమును పూర్తిజేసెదము. సాయిబాబా జీవితము రెండవ భాగములో, తొలిపలుకులో, భారత ప్రభుత్వపు హోంశాఖ మంత్రి శ్రీ బి.ఎన్ దాతర్ (B.N.Datar) గారు, తన జీవితపు ప్రతి అంశము సాయిబాబాచే ఆవరింపబడియున్నది, మరియు సంతోషము, సఫలతయే వాటి పర్యవసానము యని తెలిపియున్నారు. అదే విధమగు సంపర్కము, జయము, మరియు ఆశీర్వచనములు చదువరుల భాగ్యము అగుగాక.

**సర్వం సాయి అర్పణమస్తు.**